# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, ఫిబ్రవరి **21, 2003**

**11**వ శా. స. X స. వాల్యూం -- I నంబరు -- **4**

శక సంవత్సరము - **1924,** ఫాల్గుణం - **2**

## FRIDAY, THE 21st FEBRUARY, 2003

**11 L.A. X S. VOL-- I No. - 4**

2 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )

## శుక్రవారము, ఫిబ్రవరి 21, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. స్పెషల్ మెన్షన్స్
6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
7. గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

(కొనసాగింపు)

8. అనధికార తీర్మానము

నెల్లూరు జిల్లా పేరును '' పొట్టి శ్రీరాములు జిల్లా'' గా మార్చుటకు పరిపాలనా పరమైన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ

-------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## సింగరేణి కాలరీస్‌లో బొగ్గు ఉత్పత్తి

ప్రశ్న నెం . 31(6146 )

శ్రీ కె . హరిబాబు(విశాఖపట్నం) :– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో కొత్త థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్న దృష్ట్యా పెరుగుతున్న డిమాండును తట్టుకోవడానికి సింగరేణి కాలరీస్‌లో బొగ్గు ఉత్పత్తిని అధికంచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**ఇంధన శాఖ మంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు):**

అ మరియు ఆ) అవునండీ. 2001-02 సంవత్సరంలో వున్న 30.81 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని 10 ప్రణాళిక చివరి సంవత్సరం నాటికి ఉత్పత్తి స్థాయిని 36.127 మిలియన్ టన్నులకు పెంచడానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రణాళికలు రూపొందించింది.

డా. కె.హరిబాబుః అధ్య క్షా, సింగరేణి కాలరీస్‌లో బొగ్గు ఉత్పత్తిని 30.81 మెట్రిక్ టన్నుల నుండి పదవ పంచ వర్ష ప్రణాళిక నాటికి 36.127 మెట్రిక్ టన్నులకు పెంచుతామని మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం . నేను అడిగిన ప్రధాన ప్రశ్న ఏమంటే ఈ రోజు రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా వున్నాయి. కాబట్టి దీనిని కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. మనకు ప్రధానంగా విద్యుదుత్పత్తి మూడు రకాలుగా జరుగుతుంది. అది థర్మల్ విద్యుత్, జల విద్యుత్ మరియు గ్యాస్ ఆధారిత విద్యుత్. ఈ రోజు రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గిపోవడం వల్ల జల విద్యు దుత్పత్తి బాగా తగ్గిపోయింది. మనకు ఈ థర్మల్ విద్యుత్తు అనేది గ్యాసు మరియు జల విద్యుత్తులకంటే చౌకగా లభిస్తున్న సంగతి మనం గమనించాము. కాబట్టే చౌకగా విద్యుదుత్పత్తి చేసే అవకాశం వున్న థర్మల్ ప్రాజెక్టుల మీద మనము ఎక్కువగా ఆధారపడవలసిన అవసరమున్నది. ముఖ్యంగా విశాఖపట్టణంలోని సింహాద్రి థర్మల్ ప్రాజెక్టు బ్రహ్మాండంగా పనిచేస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అలాంటి థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేసి చౌకగా విద్యుత్తును తీసుకురావడానికి ప్రయత్నాలు ఏమైనా జరుగుతున్నాయా? విశాఖపట్నంలో అదనంగా మరొక వెయ్యి మెగావాట్ల విద్యుత్ ప్రాజక్టును హిందూజా వారి ప్రాజెక్టు స్థానంలో సింహాద్రి ప్రాజెక్టు తరహాలో స్థాపించడానికి అనుమతించే ప్రతిపాదన ప్రభుత్వానికి ఏమైనా వున్నదా?

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా గౌరవ సభ్యులు రాష్ట్రంలో ఉన్న వనరులను ఉపయోగించుకొని పవర్ జనరేషన్‌ను అధికం చేయడానికి, కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి ఏవైనా అవకాశాలున్నాయా అని అడిగారు. ప్రభుత్వం కూడా ఈనాడు మనకున్న హైడెల్ జనరేషన్ తగ్గి ఇబ్బందులు పడుతున్న విషయాలను దృష్టిలో పెట్టుకొని కోల్ ద్వారా పవర్ జనరేషన్‌ను అధికం చేయడానికి మరియు కొంతవరకు గ్యాస్ ద్వారా కొత్తగా ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటూ మనం ముందుకు సాగుతున్నాము. కోల్ ద్వారా ఎక్కువ పవర్ జనరేషన్ పెంచాలనే ఆలోచనతో ఈనాడు RTPP II phaseని ముద్దనూర్‌లో నాలుగు వందల ఇరవై మెగావాట్ల సామర్థ్యం గల కోల్ ప్రాజెక్టును కొత్తగా మనం ఏర్పాటు చేస్తున్నాము. దీనికి అవసరమైన రెండు మిలియన్ల ఎనభై వేల టన్నుల బొగ్గును సింగరేణి కాలరీస్‌తో టైయప్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు 2006-07 నాటికి జనరేషన్‌లోకి తీసుకువస్తాము. అదేవిధంగా 520 మెగావాట్ల సామర్థ్యంగల బీపీయల్ ప్రాజెక్టును రెండు మిలియన్ల ఆరు లక్షల టన్నుల బొగ్గును వినియోగించుకోడానికి టైయప్ చేసుకోవడం జరిగింది. దీని యొక్క జనరేషన్ కూడా 2006-07 లో స్టార్టవుతుంది. అదేవిధంగా ఎన్టీపీసీ వారు 500 మెగావాట్ల సామర్థ్యంతో ఏడవ యూనిట్‌ను రామగుండంలో ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం వారు గతంలో South Eastern Coal Field నుండి లింకేజి పెట్టుకున్నందున వారికి మా కోల్ మీకు తక్కువ దూరంలో వున్నందున ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు తగ్గడం వల్ల మీ టారిఫ్ కూడా తగ్గే అవకాశముంది కాబట్టి మా సింగరేణి కాలరీస్ నుండి కోల్ సప్లయ్ కొరకు టైయప్ చేసుకొమ్మని కోరుతూ 15.10.2001 నాడు ఒక లెటర్ రాయడం జరిగింది. ఈ విధంగా రకరకాలుగా మన కోల్‌ను బాగా ఉపయోగించుకొని మన రాష్ట్రంలో పవర్ జనరేషన్‌ను పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఇకపోతే హిందుజా వారు పవర్ ప్రాజక్టు అడిగిన సమాచారం ఏదీ లేదు.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్): మేడమ్ స్పీకర్, మంత్రి గారు కోల్ ప్రొడక్షన్‌ను 30.81 మెట్రిక్ టన్నుల నుండి 36.127 మెట్రిక్ టన్నులకు పెంచుతామని చెప్పారు. సింగరేణి కాలరీస్‌లోని 12 ఓపెన్ కాస్ట్ మైన్స్ మరియు 54 అండర్‌గ్రౌండ్ మైన్స్ నుండి కోల్ ఉత్పత్తి జరుగుతున్నది. గత దశాబ్ద కాలం నుండి ఈ రాష్ట్రంలో కోల్ ప్రొడ్యూస్ చేయడానికి థర్మల్ పవర్ ప్లాంట్లలో కాని ఇతరత్రా కాని 10 శాతం మ్యాన్ పవర్‌ను తగ్గించి ఈ కోల్‌ను ప్రొడ్యూస్ చేస్తామని చెప్పడం వాస్తవమేనా? ఓపెన్ కాస్ట్ మైన్స్

ద్వారా లాభాలు  గడిస్తున్నామని, అయితే అండర్‌గ్రౌండ్ మైన్స్ ద్వారా నష్టాలు వస్తున్నాయన్న సమాచారం మా వద్ద వుంది. అది నిజమేనా?

ఉ. 8. 40

అటువంటప్పుడు ఓపెన్ కాస్ట్ మైన్స్ ప్రొడక్షన్  అదనంగా చేస్తున్నాము అని చెబుతున్నాము. ఓపెన్ కాస్ట్ ద్వారా ఏ మేరకు అదనంగా ప్రొడక్షన్ చేస్తున్నారు? అండర్ గ్రౌండ్ మైన్స్ ద్వారా ఏ మేరకు చెయ్యడానికి ఆలోచిస్తున్నారు. మ్యాన్‌పవర్ రిడక్షన్ లేకుండా కోల్ ప్రొడక్షన్ చేయడానికి మెకనైజ్ చేస్తున్నారా? ఆ విధంగా ఏ ఆలోచన ఉంది? రెండోది, రామగుండంలో మూతపడిన దానిని కూడా థర్మల్ పవర్ ప్లాంట్ ద్వారా పవర్ జనరేట్ చేసి, పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు(కొత్తగూడెం): మేడమ్, సింగరేణి సంస్థ దేశ ప్రజల, రాష్ట్ర ప్రజల అవసరాల కోసం, కొత్త పరిశ్రమలు స్థాపించే ఉద్దేశంతో 113 సంవత్సరాల క్రితం స్థాపించారు. ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తిలో సరైన అవగాహన లేకుండా కార్మికులను పరిగణనలోకి తీసుకోకుండా, వారిని నష్టపరిచే పరిస్థితిలో ఉంది. కార్మికుల కృషి వల్ల, కార్మికుల కష్టం వల్ల లాభాలు వస్తున్నాయి. అందువల్ల నేను కోరేది, ఇంకా కొత్త పరిశ్రమలు రాష్ట్ర అవసరాల కోసం రావాలి. కనుక త్రవ్వకాలు చేసే అవసరం ఉంది. దీనిలో భాగంగానే థర్మల్ పవర్ కావాలంటే, కొత్త పరిశ్రమలు స్థాపించి, దేశంలోని యువకులకు వాటిలో ఉద్యోగావకాశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది.

మేడమ్ స్పీకర్: చాలా మంది మాట్లాడాలి. ప్రశ్న అడగండి.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు: అడుగుతున్నాను. నేను కోరేది కొత్త పరిశ్రమలు కావాలంటే, ఇంకా బొగ్గు పరిశ్రమలకు కావాలి. ఈ మధ్యనే ఆ సంస్థలో సమ్మె జరిగింది. దానిలో భాగం అది. కార్మికులకు, యాజమాన్యానికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం డివిజన్ ఏర్పాటు చేసింది. కార్మికులను, యాజమాన్యాన్ని విభజించే కార్యక్రమం జరుగుతోంది. వారిని నియంత్రించే విధానంతో విభజించే కార్యక్రమాన్ని తీసుకున్నారు.

మేడమ్ స్పీకర్: మీరు ప్రశ్న అడగడం లేదు. కూర్చోండి. డిమాండ్స్‌లో మాట్లాడండి. నర్సింహయ్యగారూ మాట్లాడండి.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు:  చెప్పనివ్వండి. ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం కార్మికులు కష్టపడుతున్నారు. ఆ ప్రాంతాన్ని డెవలప్ చెయ్యాలి. కొత్త పరిశ్రమలు రావాలి. వాటిలో యువకులకు అవకాశం ఇవ్వండి. మెషినరీతో చెయ్యవచ్చు కానీ ఎక్కువగా యువకులకు అవకాశం ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారి, జిల్లా మంత్రిగారితో, సంబంధిత మంత్రిగారితో చాలా సార్లు చెప్పాము. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యాలి. ఓపెన్ కాస్ట్ మైన్స్ వచ్చాయి. కోల్ మైన్స్ వచ్చాయి. రోడ్లు, డ్రైనేజి వంటి సదుపాయాలు కల్పించాలి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రికల్): మేడమ్ స్పీకర్, రెండు విషయాలకు క్లారిటీ రావాలి. ఖమ్మం జిల్లాలో చెర్ల మండలంలో బొగ్గు నిక్షేపాలున్నాయని అన్నారు. వాటిని త్రవ్వడానికి వీలు ఉందని రిపోర్టు వచ్చింది. కానీ పని మొదలు కాలేదు. ఎప్పటి వరకూ మొదలు పెడతారు? మంత్రిగారు ఎలాబరేట్ చేశారు కానీ మరొకటి దాచిపెట్టారు. ఎన్.టి.పి.సికి సంబంధించి వారు వెళ్లి చేసుకుంటాము, అన్ని రకాలుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మిగతా సౌకర్యాలు కావాలని అడగడం జరిగింది. మనం ఇస్తున్న ప్రోత్సాహం ఎట్లా ఉంది? ఏ రకంగా ఇస్తున్నారు? బి.పి.ఎల్‌కు ఎట్లా ఇస్తున్నారు? మెగావాట్‌కు వారు ఎంతకు తయారు చేస్తున్నారు? ఎన్.టి.పి.సి వారు ఎంతకు తయారు చేస్తున్నారు?

శ్రీ వి. వేణుగోపాల రెడ్డి(రాయదుర్గ్): అధ్యక్షా, పవర్ జనరేషన్‌కి బొగ్గు ఉత్పత్తి చాలా ముఖ్యం. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారు. బొగ్గు ఉత్పత్తిలో ముందుగు పోతున్నాము. సంతోషం. సింగరేణి కాలరీస్ కార్మికుల కంటే కోల్ ఇండియా కార్మికులకు ఎక్కువ సదుపాయాలు ఏవయినా ఇస్తున్నారా? బి.ఐ.ఎఫ్.ఆర్‌కు తీసుకుపోయారు. ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): చౌకగా విద్యుత్ ఉత్పత్తి కావాలంటే బొగ్గు కావాలి. బొగ్గుకు సంబంధించిన మైన్స్ అన్నీ మూసి వేస్తున్నారు. నష్టాలు రావడానికి కారణం ఏమిటి? ఏ రకంగానయినా బొగ్గు ఉత్పత్తి పెంచడానికి కొత్త ప్రాజెక్టులు ఏమయినా ప్రారంభిస్తున్నారా? ప్రారంభిస్తే వాటిని మ్యాన్‌పవర్‌తో నడుపుతున్నారా, మెషినరీతో నడుపుతున్నారా?

శ్రీ ఆర్. రవీంద్రనాధ రెడ్డి(అలంపూర్): తక్కువ రేటుకు కరెంటు ఉత్పత్తి చేసి ప్రజలకు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది. రామగుండంలో రాష్ట్ర ప్రభుత్వం నడిపే యూనిట్స్ రెండు ఉన్నాయి. ఎ అండ్ బి థర్మల్ యూనిట్స్. ఎ యూనిట్ డిస్‌మ్యాంటిల్ అయింది. బి యూనిట్‌ను నడుపుతున్నారు. 63 మెగా వాట్స్ ఉత్పత్తి అవుతుంది. 500 మెగావాట్లకు పెంచాలని అంతకు ముందు బి.పి.ఎల్‌తో అగ్రిమెంట్ కుదిరింది. ఏం ఇబ్బందో కానీ రు. 8 నుంచి రు. 10 కోట్ల వరకూ ఖర్చు చేసి సివిల్ వర్క్ చేసిన తరువాత మానుకున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. ల్యాండ్, వాటర్, కోల్ ఉంది. పిట్స్ మీద థర్మల్ స్టేషన్ కడితే తక్కువ రేటుకు కరెంటు ఉత్పత్తి చెయ్యవచ్చని గతంలో అనుకున్నాము. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. దూర ప్రాంతాలయిన ముద్దనూరు, విశాఖపట్నంలలో అయితే రవాణా ఖర్చులు వస్తే, కన్స్యూమర్ మీద రేటు భారం పడుతుంది. పిట్స్ మీద థర్మల్ యూనిట్స్ పెట్టడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా? రామగుండంలో 500 మెగావాట్ల యూనిట్‌కు బి.పి.ఎల్ వెనక్కి పోయింది కనుక రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయానికి వస్తుంది?

శ్రీ ఎన్. దివాకర రావు(లక్సెట్టిపేట్): మీ ద్వారా మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. మంత్రిగారి సమాధానంలో 30.81 మిలియన్ టన్నుల బొగ్గు ఉంది. 36.127 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తామని చెప్పారు. దానికి నాలుగు సంవత్సరాల క్రితం కార్మికులు 1,04,000 మంది ఉంటే ఈ మధ్య కాలంలో ఆ సంఖ్య 94 వేలకు వచ్చింది. ఉత్పత్తి పెరిగితే కార్మికుల సంఖ్య పెరగదా? మ్యానిఫెస్టోలో చాలా మంది యువకులకు ఉద్యోగావకాశాలు ఇస్తామన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో ఎంతో మంది నిరుద్యోగుల ఆలోచనలు ఏ రకంగా మారుతున్నాయో అనేది దృష్టిలోపెట్టుకుని, ఉత్పత్తి పెరిగితే పెద్ద యెత్తున ఉద్యోగాలు ఇవ్వవచ్చు కనుక ఆ రకంగా చెయ్యాలి. ఇది ప్రభుత్వ సంస్థ అయినప్పుడు ప్రైవేటు యాజమాన్యానికి సర్వీస్ మైన్స్ ఇవ్వడం మంచిది కాదు. వాటిలో సింగరేణి కార్మికులు పని చెయ్యాలి. ప్రైవేటు వారికి ఇస్తే, కార్మికులకు, వారి పిల్లలకు నష్టం జరుగుతుంది. యువకులకు ఉద్యోగావకాశాలు ఇవ్వాలి. ఖచ్చితంగా మంత్రిగారు సమాధానం చెప్పాలి. సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థ కనుక ఎంత మంది అవసరం అయితే అంత మందిని తీసుకుంటామని చెప్పాలి.

డా. ఎస్. అరుణ(గుంటూరు-2): ఈ రోజున హైడల్ పవర్‌తో పాటు థర్మల్ పవర్‌కు కొత్తగా సింగరేణి కాలరీస్ ఓపెన్ చెయ్యాలని అనుకుంటున్నాము. అవుట్ సోర్సింగ్ పద్ధతి వల్ల కంపెనీకి కానీ కార్మికులకు కానీ ఫలితాలు ఎట్లా ఉన్నాయి?
ఉ. 8.50

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ గనులలో మనకు ప్రాఫిట్స్ వస్తున్నాయి కనుక భవిష్యత్తులో కూడా సింగరేణి కాలరీస్‌ను లాభాల బాటలో నడిపించడానికి సింగరేణి కాలరీస్‌పరంగా కొత్తగా ఓపెన్ కాస్ట్ గనులను ఏర్పాటుచేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకొంటున్నారని అడగడం జరిగింది. ప్రభుత్వం కూడా లక్ష్మణ్‌గారు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఓపెన్ కాస్ట్ గనులను పెంచడానికి అన్ని రకాలైన చర్యలు తీసుకొంటున్నది. ఆ విధంగా 10వ పంచవర్ష ప్రణాళికలోనూ, 11వ పంచవర్ష ప్రణాళికలోనూ మనకు ఉన్న అండర్‌గ్రౌండ్ మైన్స్‌కు నష్టాలు వచ్చి పూర్తి స్థాయిలో

అండర్‌గ్రౌండ్ మైనింగ్ సరిగా జరగడానికి అవకాశం లేకుండా వున్నటువంటి పరిస్థితిలో వున్న 6 గనులను ఓపెన్ కాస్ట్ గనులుగా మార్పు చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అంతేకాకుండా కొత్తగా చేస్తున్నటువంటి గనులు ఏవైతే వున్నాయో ఆ 40 గనుల విషయం తీసుకొంటే సింగరేణి కాలరీస్‌పరంగా ఖమ్మం జిల్లాలో కొత్తగా మూడు
ఓపెన్ కాస్ట్ మైన్స్ ఏర్పాటుచేస్తున్నాం . మణుగూరులో మూడు, సిద్ధపల్లిలో ఒకటి ఏర్పాటుచేస్తున్నాం . అదేవిధంగా ఆదిలాబాదు జిల్లాలో 5 ఓపెన్ కాస్ట్ మైన్స్‌ను ఏర్పాటుచేస్తున్నాం – 1. డోర్లీ సెక్టార్లో ఒకటి, 2. 2 అండ్ 2–ఎ లో ఒకటి, 3. అబ్బాపూర్ ఓ.సి.పి., 4. ఖాజీపేట ఓ.సి.పి., 5. కైరగుర్ ఓ.సి.పి. , అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక అండర్‌గ్రౌండ్ గోలేటి 1–ఎ క్రింద ఏర్పాటుచేస్తున్నాం . అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో రెండు అండర్‌గ్రౌండ్ మైన్స్ ఏర్పాటుచేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఇక వరంగల్ జిల్లాలో కూడా సింగరేణి కాలరీస్‌ద్వారా రెండు అండర్‌గ్రౌండ్ మైన్స్ ఏర్పాటుచేస్తున్నాము. ఈవిధంగా ఉన్నటువంటి మైన్స్‌ను లాభాల బాటలో నడిపించడానికి, అదేవిధంగా కొత్త మైన్స్‌ను కూడా ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకొంటున్నామని తెలియజేస్తున్నాను. ఇక ఎన్.టి.పి.సి. వారికి ఇవ్వకుండా బి.పి.ఎల్. వారికి ఇస్తున్నారని నోముల నర్సింహయ్యగారు అన్న విషయం వాస్తవం కాదు. గతంలో ఎన్.టి.పి.సి. వారిని అడిగితే వారి ప్రతిపాదనలన్నింటినీ పూర్తిగా ఒప్పుకొని ఇవ్వడం జరిగింది. కాని ఈనాడు ఎన్.టి.పి.సి. నుంచి మనకు ఎలాంటి ప్రతిపాదనలు లేవని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఇక వేణుగోపాల్‌రెడ్డిగారు మన దగ్గర కార్మికులకు కోల్ ఇండియాతో పోల్చినప్పుడు ఏమి అదనపు సదుపాయాలు ఉన్నాయని అడగడం జరిగింది. సింగరేణి కాలరీస్‌లోని కార్మికులకు ఏమేమి సదుపాయాలు వున్నాయో తెలియజేస్తాను. కోల్ ఇండియాలోనూ, మరే ప్రభుత్వ రంగ సంస్థలోనూ లేనివిధంగా సింగరేణి కాలరీస్ కార్మికులకు కంపెనీకి వచ్చే లాభాలలో 10 శాతం బోనస్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఇస్తున్న విషయాన్ని మీకు తెలియపరుస్తున్నాను. అదేవిధంగా సింగరేణి కాలరీస్‌లో డిపెండెట్స్‌కు ఇళ్లు ఇస్తున్నాం, కోల్ ఇండియాలో అలాంటి అవకాశం లేదని మనవిచేస్తున్నాను. సింగరేణి కాలరీస్‌లో పండుగ అడ్వాన్స్ ఇస్తున్నాం, కాని కోల్ ఇండియాలో ఇవ్వడం లేదు. సింగరేణి కాలరీస్‌లో నెల నెలా ఫ్రీ గ్యాస్ ఇస్తున్నాం, కోల్ ఇండియాలో అలాంటి ఫెసిలిటీ లేదు. సింగరేణి కాలరీస్‌లోని కార్మికులకు ఇ.ఎస్.పి. అలవెన్స్ ఇస్తున్నాం, కోల్ ఇండియాలో ఆ సదుపాయం లేదు. సింగరేణి కాలరీస్‌లో లూప్‌హోల్డింగ్ అలవెన్స్ ఇస్తున్నాం, కోల్ ఇండియాలో ఆ సదుపాయం లేదు. ఇక కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ పద్ధతి వుంటే సింగరేణి కాలరీస్‌లో ఆ విధంగా లేదు, తేడా వున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా సింగరేణి కాలరీస్‌లో గాలి గోడల్ని కట్టడంలో మనం కాంట్రాక్ట్ పద్ధతిని అమలు చేయడంలేదు, కాని కోల్ ఇండియాలో గాలి గోడల నిర్మాణానికి కూడా కాంట్రాక్ట్ పద్ధతిని అమలుపరుస్తున్నారు. ఇక 12 సర్ఫేస్ మైనర్స్ కోల్ ఇండియాలో వున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అక్కడ 1999 నుంచి అక్కడ దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నారు, కాని సింగరేణి కాలరీస్‌లో రీసెంట్‌గా ఒక సర్ఫేస్ మైనర్‌ను మాత్రమే ఏర్పాటుచేయడం జరిగింది. ఈవిధంగా కోల్ ఇండియాలో లేనటువంటి అనేక ఫెసిలిటీస్‌ను మనం సింగరేణి కాలరీస్ కార్మికులకు అందజేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక అరుణగారు ఔట్‌సోర్సింగ్ విధానం ఏవిధంగా ఉందని అడగడం జరిగింది. ....

(అంతరాయం)

వెంకటేశ్వరరావుగారూ, కూర్చోండి, వినండి. ఔట్‌సోర్సింగ్ పద్ధతిని మొట్టమొదటిసారిగా 1993 వ సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.
కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాకే ఔట్‌సోర్సింగ్‌లో కాంట్రాక్ట్ పద్ధతి వున్నట్టుగా బయట ప్రచారం చేయడం జరుగుతోంది. ఓపెన్ కాస్ట్ మైన్స్‌ను త్రవ్వించడానికి మొట్టమొదటిసారిగా 1993 లోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోనే ఔట్‌సోర్సింగ్ పద్ధతిని మొదలుపెట్టడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇక పనులు చేయడానికి క్యూబిక్ మీటర్‌కు రూ.120 ఖర్చయ్యేది వుంటే ఓ.బి.సి. విధానాన్ని ప్రవేశపెట్టడం మూలంగా , ఓ.బి.సి. విధానంలో ఔట్‌సోర్సింగ్ చేయడం మూలంగా రూ. 40

లకే పనులు జరగడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. 1997 నుంచి ఇప్పటివరకూ ఓవర్‌బర్డెన్ ఏదైతే వుందో దానిలో 50 పర్సెంట్ ఔట్‌సోర్సింగ్ చేయడం మూలంగా రూ. 1200 కోట్లు ఆదా అయిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీని మూలంగానే లాభాలు వచ్చి కార్మికులకు వాటాలు పెంచబడినాయని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఒక విధానాన్ని పెట్టి కార్మికులకు, యాజమాన్యానికి మధ్య గ్యాప్‌ను ఏర్పాటుచేసిందని వనమా వెంకటేశ్వరరావుగారు అనడం సమంజసం కాదు. క్వశ్చన్ అవర్‌లో కూడా మీరు కేవలం రాజకీయపరంగానే మాట్లాడడం సరైన విధానం కాదు.

ఉ. 9.00

ముఖ్యంగా నేను చెప్పేది యాజమాన్యానికీ, కార్మికులకు ప్రభుత్వం ఎప్పుడూ కూడా గ్యాప్ పెట్టే ప్రయత్నం చెయ్యలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ఖచ్చితంగా ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సుకే ఉంది. కానీ కాంగ్రెస్ పార్టీ వారు చేసిన విధానం – వారికి తెలియక ఏదో జరిగిందని అంటున్నారు. తెలుగు దేశం పార్టీకి వ్యతిరేక భావం లేదు. కార్మికులకు ఏది న్యాయమో ఆ రకంగానే తెలుగు దేశం ప్రభుత్వం వ్యవహరిస్తుంది. కార్మికుల శ్రేయస్సుకే ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల చప్పట్లు)

రాజకీయం చేసే దుస్థితి మాకు కానీ ప్రభుత్వానికి కానీ లేదు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు మంచిగా ఉండాలని , భవిష్యత్తులో కూడా వారికి మంచి అవకాశం ఇవ్వాలనేది ఉంది. ఆ ఉద్దేశంతోనే ఈ నాడు బి.ఐ.ఎఫ్.ఆర్ కు పోయే దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి చొరవతో కేంద్రంతో మాట్లాడి రు. 660 కోట్ల మారిటోరియం ఇవ్వడం వల్ల , ఆ నాడు రు. 1240 కోట్ల నష్టం ఉన్న సింగరేణి సంస్థ ఈ రోజున లాభాల బాటలో ముందుకు పోతోంది. మొదటిసారిగా ఈ సంవత్సరం డివిడెండ్ ప్రకటించిన విషయం తెలియచేస్తున్నాను. దివాకర రావు గారు చెప్పారు. 1 లక్షా 4 వేల మంది గల కార్మికుల సంఖ్య ఈ నాడు 98 వేలకు వచ్చిందనడం సరైనది కాదు. మా వద్ద వి.ఆర్.ఎస్ సిస్టమ్ ఉంది. ఏ ఒక్క కార్మికుడిని బలవంతంగా బయటకు నెట్టడం లేదు. ఉన్న కార్మికులందరికీ కూడా కోల్ ఇండియా కంటే ఎక్కువ బెనిఫిట్స్ ఇచ్చి, ఎప్పుడూ లేని విధంగా 10 శాతం బోనస్ ఇచ్చిన విషయం దివాకర రావుగారు గమనించాలని తెలియచేస్తున్నాను. భవిష్యత్తులో సింగరేణి సంస్థ ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోవడానికి ఆ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్యడానికి చంద్రబాబు నాయుడు గారు రోడ్లకు, డ్రైనేజికి, మంచినీటికి ప్రత్యేకంగా నిధులిచ్చి, ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

భవిష్యత్తులో సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

( కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు శ్రీ డి. నాగేందర్, శ్రీ పొన్నాల లక్ష్మయ్య, శ్రీఎన్. దివాకర రావుల నుండి అంతరాయం)

శ్రీ డి. నాగేందర్(ఆసెఫ్‌నగర్)ః ముఖ్యమంత్రి గారూ ఆయన చెప్పింది మీకయినా అర్థం అయిందా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నాగేందర్ గారూ, ఒకటి, మీరు ఉద్దేశ ప్రకారం ఆయన చెప్పేది వినబడనీయకుండా మీరు గొడవ చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఇది వాస్తవం. దివాకర రావు గారు, వెంకటేశ్వర రావు గారు చాలా ఇంట్రస్ట్‌గా

ఉన్నారు ఈ సబ్జెక్ట్ మీద. ఒక గంటో, రెండు గంటలో డిస్కషన్ పెట్టుకుంటే బాగుంటుంది. ఇది బెస్ట్ ఎగ్జాంపుల్ మనకు. లాస్‌లో ఉన్న కంపెనీ ప్రాఫిట్‌కు వచ్చిందంటే ఏ మెథడ్స్ ఎడాప్ట్ చెయ్యాలి, రాబోయే రోజులలో ఎట్లా ఉండాలి అనేది డిస్కస్ చెయ్యాలంటే, డిస్కస్ చేస్తే హౌస్‌కు క్లారిటీ వస్తుంది. క్లారిట్టీ రావడం అవసరం. నాగేందర్‌గారు లేట్‌గా వచ్చారు. మంత్రిగారు చెప్పవలసిందంతా చెప్పాలనుకుంటారు. వాస్తవాలు వారికి ఉన్నాయి. వేరే అవకాశం లేదని, రికార్డ్‌కు, ప్రజలకు పోవాలని చెప్పారు. చాలా సంతోషం. నాకు అభ్యంతరం లేదు. మీరంతా ఎంతైనా కంట్రోల్ చెయ్యాలనుకున్నా ఆయన స్పీడ్‌గా పోతున్నారు. ఇక్కడే కాదు. సింగరేణి సంస్థలో కూడా అంతే స్పీడ్‌గా పోతున్నారు. లాభాలు వచ్చాయి. అరగంటో, గంటో డిస్కస్ చేద్దాము. ఇది బెస్ట్ కేస్. ఇండియా పూర్ కాదు. మనందరం కలసి పేదలను మరింత పేదరికం లోకి నెట్టేస్తున్నాము. ఇది బెస్ట్ ఎగ్జాంపుల్ అవుతుంది. ఫ్లోర్ లీడర్స్ అంతా ఒప్పుకుంటే డిస్కస్ చేద్దాము. మంచి ఆలోచన వస్తుంది. తప్పకుండా ఒప్పుకోవాలి.

మేడమ్ స్పీకర్ః అరగంట చర్చకు ఎలవ్ చేస్తాను. గౌరవ సభ్యుని కోరిక మేరకు ప్రశ్న నెం . 32(67488) వాయిదా వేయడమైనది.

## అనకాపల్లి పట్టణ పురపాలక స్థలాల దురాక్రమణ

ప్రశ్న నెం.33( 5960 )

శ్రీ ఎం. మారెప్ప (ఆలూరు)– గౌరవనీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఆదోనిలో అదనపు కోర్టును నెలకొల్పే ప్రతిపాదన ఏదయినా వున్నదా?
ఆ) నిందితులు ఆదోని వంటి దూర ప్రాంతాల నుండి కర్నూలుకు వెళ్లడానికి భద్రత లేదని భావిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే దానిని ఎప్పటిలోగా నెలకొల్పడం జరుగుతుంది.

**న్యాయ, కోర్టుల శాఖ మంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్)ః**

అ) అవునండీ
ఆ) ఆదోని వంటి దూర ప్రాంతాల నుండి కర్నూలుకు వెళ్లడానికి భద్రత లేదని నిందుతులు భావిస్తున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు.

ఇ) ఈ విషయం హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిశీలనలో ఉంది. హైకోర్టు ఈ ప్రతి పాదనను సిఫారసు చేసినపుడు ఈ ప్రతిపాదనపై నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. మారెప్పః అధ్యక్షా, న్యాయ శాఖ మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు. ఆదోనిలో అదనపు కోర్టును ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్కడి పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా అవసరం. కర్నాటక సరిహద్దు చాలా దగ్గరగా ఉంది. చిట్టచివరి గ్రామాలయిన ఆదువాసి, ఆలూరి నుంచి ప్రజలు కర్నూలుకు రావాలంటే ఎంతో ఇబ్బంది పడవలసి వస్తోంది. ఆదోని నుంచి కర్నూలుకు రావాలంటే 100 కి.మి పడుతుంది. సౌకర్యాలు సరిగ్గా లేని పరిస్థితి ఉంది. అక్కడకు పోవాలంటే ఒక రోజు ముందుగానే ప్రజలు వెళ్లవలసి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో అదనంగా ఆదోనిలో కోర్టు ఏర్పాటు చెయ్యాల్సిన పరిస్థితి ఉంది. రాయలసీమ జిల్లాలలో కడపలో పొద్దుటూరులోను, చిత్తూరులో మదనపల్లిలోను, తిరుపతిలోను, అనంత పూర్‌లో హిందూపూర్‌లోను ప్రజల సౌకర్యం కోసం అదనపు కోర్టులు ఇచ్చారు. ఆదోనిలో కూడా ఇవ్వాలని కోరుతున్నాను. సంవత్సరాల తరబడి కేసులు ఉంటాయి. ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

మేడమ్ స్పీకర్ః ప్రశ్న అడగరు. ఉపోద్ఘాతాలు చెబుతారు. కావాలంటే డిమాండ్స్‌లో చెప్పండి.

శ్రీ ఎన్. దివాకర రావుః మంచిర్యాల చాలా ప్రాధాన్యత గల పట్టణం. మా వద్ద మొబైల్ కోర్టు ఉంది. మంచిర్యాల ప్రాంతంలో,లక్సెట్టిపేట కోర్టులో దాదాపు 5 వేల కేసులు పెండింగ్ ఉన్నాయి. ఏన్నో సార్లు హోం మంత్రిగారికి రిప్రజెంట్ చేశాము. మొన్న కూడా సి.ఎంగారు మా ప్రాంతానికి వస్తే అక్కడ గల అడ్వకేట్స్ రిప్రజెంట్ చేశారు.
ఉ.9.10

శ్రీమతి పి . సబితా ఇంద్రా రెడ్డి (చేవెళ్ల)ః- పోలీసు కమిషనరేటు మరియు ఎస్‌పి . కార్యాలయం వేరు వేరుగా ఏర్పాటు చేశారు . వికారాబాదు ప్రాంతంలో ఏర్పాటు చేశారు . ఆదేవిధంగా జిల్లా అదనపు కోర్టు కూడా వికారాబాదులో ఏర్పాటు చేస్తే బాగా వుంటుంది . ఆ ఆలోచన వుందా? ఎప్పటిలోగా చేస్తారు?

డా . జి . ఉమ (తెనాలి)ః- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో, తెనాలిలో రెవెన్యూ కేసులు చాలా పెండింగులో వున్నాయి . గవర్నమెంటుకు ఎప్పటినుంచో ఆడగడం జరిగింది . ఇప్పుడు వస్తున్న ఫాస్టు ట్రాక్ కోర్ట్సు జిల్లాలకు కూడా కేటాయిస్తున్నట్లు తెలిసింది . తెనాలిలో కేటాయించే ఆలోచన వుందా?

శ్రీ నోముల నర్సింహయ్య ః- మంత్రిగారికి గతంలో కుడా చెప్పాను . లాంగ్ పెండింగు కేసులు డిస్‌పోజు కాకుండా వున్నాయి . అక్కడ మూడు కోర్టుల్లో ఎపిపి లేరు .

శ్రీ పి . చంద్రశేఖర్ ః- అధ్యక్షా, శ్రీ మారెప్పగారు అడిగారు - అక్కడ ప్రజలకు ఇబ్బంధి వుంటుందని చెప్పారు . గతంలో హైకోర్టు 2002లో ప్రతిపాదన చేయడం జరిగింది . సొసైటీ రిప్రజెంటేషన్ చేసిన తరువాత తిరిగి హైకోర్టు కేసును ఒపెన్ చేయడం జరిగింది . అది పరిశీలనలో వుంది . దానిని పంపిస్తే పరిశీలన చేయడం జరుగుతుంది .

శ్రీ డి.గోపాల్ (సూర్యాపేట్)ః- మేడమ్ స్పీకర్, నల్లగొండ జిల్లా, సూర్యాపేట పట్టణానికి ఎడిషనల్ జిల్లా కోర్టు గురించి హైకోర్టు రెకమండు చేసింది . బిల్డింగు కూడా వుంది . అన్ని ఫెసిలిటిస్ వున్నాయి . మంత్రిగారు దీనిని ఎప్పుడు చేస్తారు చెప్పాలి?

శ్రీ డి.గోపాల్ (సూర్యాపేట్):- మేడమ్ స్పీకర్, నల్లగొండ జిల్లా, సూర్యాపేట పట్టణానికి ఎడిషనల్ జిల్లా కోర్టు గురించి హైకోర్టు రెకమండు చేసింది . బిల్డింగు కూడా వుంది . అన్ని ఫెసిలిటిస్ వున్నాయి . మంత్రిగారు దీనిని ఎప్పుడు చేస్తారు చెప్పాలి?

శ్రీ పి . చంద్రశేఖర్ :- ప్రస్తుతం ఇన్‌ఫర్‌మేషన్ లేదు అధ్యక్షా ....

శ్రీ డి. గోపాల్ :- అధ్యక్షా.......

మేడమ్ స్పీకర్ :- మీరు వేరే ప్రశ్న వేస్తే ఎట్లా చెప్పుతారు? మంత్రిగారు నోటు చేసుకోండి?

శ్రీ పి . చంద్రశేఖర్ :- నోటు చేసుకున్నాను .

## ప్రజా సాధికారతపై సలహా సంఘం ఏర్పాటు

ప్రశ్న నెం.34( 6439)

SRI KOLLA APPALA NAIDU(Uttarapalli) AND SRI K. HARI BABU - Will the Hon'ble Chief Minister be pleased to state

a) whether any Advisory Commission on People's Empowerment has been set up in the State;
b) if so, the objective of such Commission;
c) whether the Commission has any statutory power to achieve the objectives; and
d) if so, the details thereof?

MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU) (DEPUTISING THE CHIEF MINISTER)

a) Yes Madam.
b) According to the orders issued in GO.Ms.No.507 GA (GPM & AR) Dept. dt. 11-12-2002 constituting the Advisory Commission on People's Empowerment (COPE), the Commission shall make recommendations for effective implementation of People - Centered Administrative Reforms.
c) & d) No Madam. But as per the orders issued, the Advisory Commission will have independent Status and may have interface with Citizens, Business, Government Depts., etc., and receive complaints/obtain independent feed backs.

శ్రీ కోళ్ల అప్పలనాయుడు :- స్వాధికారిత సలహాసంఘం చాలా అవసరం – చాలా సంతోషం . కాని, ఈ సాధికారిత సలహాలు ఇవ్వడం కాకుండా వీరికి అధికారయుతమైన కమిటిని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది . ఎందుకంటె, నూటికి 30 శాతం ప్రజానీకం ఈ సాధికారిత ఉపయోగాన్ని పొందడానికి అవకాశం వున్న ఈ రాష్ట్రంలో తగినటువంటి సదుపాయాలు కల్పించడం గురించి అధికారిక కమిటిని ఏర్పాటు చేసి, వారికి కావలసిన సాధకబాధకాలను తీర్చడం కోసం

మనకు చాలా అవసరం వుంది . ముఖ్యంగా గ్రామాలలోగాని, పట్టణాలలోగాని, అనేక కేసులు అడ్రసు లేని పరిస్థితి లో వున్న ప్రజానీకం కూడా చాలా మంది వున్నారు . వారికి కావలసిన అవసరాలు తీర్చడానికి కూడా నిర్దుష్టమైన ప్రణాళికతో కమిటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను .

శ్రీ పి . అశోక గజపతిరాజు :- అధ్యక్షా, ఇది ఒక నాన్ స్టాట్యుటరి కమిటి అని తమద్వారా గౌరవసభ్యులకు తెలియపరుస్తున్నాను . It was constituted in December. అధికారులు కూడా కొందరు ఈ కమిటిలో వున్న మాట వాస్తవ . అయితే, ఫోకస్ ఎక్కడ వుండాలి అనేది కావాలి . The focus is on various aspects viz., rendering services to citizens , controlling of corruption in service departments, increasing productivity of Government machinery, reducing cost in provision of services and time bound implementation of reforms concerned with the people. They have to oversee and advise on implementation of citizens' charters and empowerment of citizens, rendering cost-effective transparent and qualitative service, providing information to them and involving them in decision making process, effective disposal of public grievances and monitoring such disposal, simplication of systems, rules and procedure, to provide simple transparent and corruption free administration of the people, application of scientific methods in improving the Government process, application of e-Governance, to reduce interference between people and the Government departments etc., etc., The idea is to have a smart Government, simple, moral, accountable and transparent Government. We are seeking ideas from them. Already the Committee has visited three districts viz., Medak, Visakhpatnam and Srikakulam in a short span. It has already inter-acted with officials, non-officials, NGOs, Peoples' Representatives etc., It has already interacted with Revenue, Municipal Administration and Home Departments. We are looking forward to lot of changes in the functioning of this Committee.

డా. కె . హరిబాబు :- అధ్యక్షా, ప్రభుత్వం స్మార్టు గవర్నమెంటు పని చేస విధానానికి అనుకూలంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ, ప్రజలు కేంద్రీకృతంగా పరిపాలనా సంస్కంణలను అమలు చేయడానికి ఈ సలహా సంఘాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు- చాలా సంతోషం . ఈ సంఘానికి చట్టపరమైన, అధికారం లేదు అనే విషయాన్ని మంత్రిగారు చెప్పారు . ఈ సంఘం పని చేసిన తరువాత వారు ఇచ్చే సలహాలు అన్నిటిని అమలుపరచడంలో చట్టబద్ధమైన హక్కు లేకోవడం వల్ల ఇబ్బంధులు వచ్చినట్లయితే, ఈ సంఘానికి చట్టపరమైన హక్కు కల్పించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె.ఆర్ . సురేష్‌రెడ్డి (బాలకొండ):- అధ్యక్షా, I welcome any move for people's empowerment. కాని, ఎంపవర్‌మెంటు చేస్తామనే పేరుతో -- మా అనుభవం ఏమిటంటె అధ్యక్షా, ఈ డెమక్రాటిక్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నిటికి కూడా డైల్యూట్ చేస్తున్నారు . గతంలో కూడా జన్మభూమి పేరుతో నోడల్ ఆఫీసర్సు అని అక్కడ వున్న ప్రజల సమస్యలను డైల్యూట్ చేశారు . ఇప్పుడు ఈ రోజు కమిషన్ ఏర్పాటు చేస్తామనే మాటచెప్పుతున్నారు . ఇక్కడ, ఈరోజు శాసనసభ వుంది . శాసనసభతోపాటు, విజిలెన్సు కమిషనరేటు అని వుంది . ఎసిబి. వుంది . There are so many institutions which are functioning. వారు ఇచ్చిన నివేదికలపై ఎంతవరకు ఏక్షన్ తీసుకున్నారు? రెండవది - ఈరోజు అధికారులను ఎకౌంటెబిలిటి చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను మీరు ఏమైనా - Are you bringing any new legislation to make the officers accountable? మూడవది- Every Monday with the concerned officers, Head of Departments at the District level పబ్లిక్ హియరింగు అని పెట్టారు ముఖ్యమంత్రిగారు . డయల్ యువర్ సి .ఎం . కార్యక్రమం పెట్టారు . In spite of so many programmes being taken up, our main anxiety is - ఇటువంటి కమిషన్‌ను పెట్టడం జరిగింది . For example to day in this Legislative Assembly we have so many Committees. For Example, అసెంబ్లిలో అనేకమైన పిటిషన్స్ ప్రజలకు సంబంధించినవి ఇస్తున్నాము . పిటిషన్ కమిటి కాకుండా ఇతర కమిటిలు నివేదికలను ఇస్తున్నవి, ఆ నివేదికలపై ఎంతవరకు చర్య తీసుకుంటున్నారు? అది అమలు చేసే పరిస్థితి లేదు . You always try to divert people's attention. It is our opinion.

శ్రీ కె.ఆర్ . సురేష్‌రెడ్డి (బాలకొండ):- అధ్యక్షా, I welcome any move for people's empowerment. కాని, ఎంపవర్‌మెంటు చేస్తామనే పేరుతో -- మా అనుభవం ఏమిటంటె అధ్యక్షా, ఈ డెమక్రాటిక్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నిటికి కూడా డైల్యూట్ చేస్తున్నారు . గతంలో కూడా జన్మభూమి పేరుతో నోడల్ ఆఫీసర్సు అని అక్కడ వున్న ప్రజల సమస్యలను డైల్యూట్ చేశారు . ఇప్పుడు ఈ రోజు కమిషన్ ఏర్పాటు చేస్తామనే మాటచెప్పుతున్నారు . ఇక్కడ, ఈరోజు శాసనసభ వుంది . శాసనసభతోపాటు, విజిలెన్సు కమిషనరేటు అని వుంది . ఎసిబి. వుంది . There are so many institutions which are functioning. వారు ఇచ్చిన నివేదికలపై ఎంతవరకు ఏక్షన్ తీసుకున్నారు? రెండవది – ఈరోజు అధికారులను ఎకౌంటెబిలిటి చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను మీరు ఏమైనా – Are you bringing any new legislation to make the officers accountable? మూడవది– Every Monday with the concerned officers, Head of Departments at the District level పబ్లిక్ హియరింగు అని పెట్టారు ముఖ్యమంత్రిగారు . డయల్ యువర్ సి .ఎం . కార్యక్రమం పెట్టారు . In spite of so many programmes being taken up, our main anxiety is - ఇటువంటి కమిషన్‌ను పెట్టడం జరిగింది . For example to day in this Legislative Assembly we have so many Committees. For Example, అసెంబ్లీలో అనేకమైన పిటిషన్స్ ప్రజలకు సంబంధించినవి ఇస్తున్నాము . పిటిషన్ కమిటి కాకుండా ఇతర కమిటీలు నివేదికలను ఇస్తున్నవి, ఆ నివేదికలపై ఎంతవరకు చర్య తీసుకుంటున్నారు? అది అమలు చేసే పరిస్థితి లేదు . You always try to divert people's attention. It is our opinion.

ఉ.9.20

డా. ఎం .వి. మైసూరా రెడ్డి (కమలాపురం): మేడమ్ స్పీకర్, రైట్ టు ఇన్‌ఫర్మేషన్ గురించి గత శాసనసభ సమావేశాల్లో ఒక ప్రయివేట్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. గత సంవత్సరపు గవర్నర్ ప్రసంగంలో కూడ రైట్ టు ఇన్‌ఫర్మేషన్ బిల్లు తీసుకొని వస్తామని చెప్పారు. కాని ఇంతవరకు ఆ బిల్లు గురించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దాని గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, స్టాటిట్యూరీ స్టాటస్ ఈ ఆర్గనైజేషన్‌కు ఇవ్వాలన్నారు. We are looking forward to ideas. ప్రజాస్వామ్యంలో ఐడియాలు అన్ని చోట్ల నుండి వస్తాయి. కమిటీల నుండి వస్తాయి, ఈ గౌరవ శాసనసభ నుండి వస్తాయి, స్టాటిట్యూరీ, నాన్ స్టాటిట్యూరీ ఇనిస్టిట్యూషన్స్ నుండి వస్తాయి, సిటిజన్స్ నుండి వస్తాయి. అన్ని సైడ్‌ల నుండి వస్తాయి. ఎక్కడి నుండి వచ్చినా అవి ప్రాక్టికబుల్‌గా ఉండి ప్రజలకు లాభం కలిగే విధంగా ఉంటే We are open for that. It can come from any quarter and even if it comes from Congress. అధ్యక్షా, డెమక్రాటిక్ ఇనిస్టిట్యూన్స్‌ను ఎవరూ డైల్యూట్ చేయడానికి ప్రయత్నించడం లేదు. కాని కొందరు ప్రీ కన్సీవ్ నోషన్‌తో కొన్ని అభిప్రాయాలు చెప్పారు. I have nothing to say that. Democratic institutions have to be strengthened. People have also to be empowered. I don't think, this is contradictory in terms. There should not be any mis-conception.

అధ్యక్షా, రైట్ టు ఇన్‌ఫర్మేషన్ గురించి , if the Hon'ble Member wants, he can put a separate question and I will definitely answer it.

## రాష్ట్రంలోని ఉర్దూ మాధ్యమ డి.ఐ.ఇ.టి. కళాశాలల్లో సీట్ల పెంపుదల

ప్రశ్న నెం.35(5905 – జె)

శ్రీ అసదుద్దీన్ ఓవైసీ (చార్మినార్), శ్రీ సయ్యద్ సజ్జాద్ (కార్వాన్)- గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రకింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఒక్కొక్క కళాశాలలో 60 మంది విద్యార్థులతో తొమ్మిది ఉర్దూ మీడియం డైట్ కళాశాలు మాత్రమే ఉన్న విషయం వాస్తవమేనా?

(ఆ) ప్రస్తుతం ఉన్న కళాశాలలో కనీసం 10 సీట్లు పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీ ఎం . వేంకటేశ్వరరావు ):**

(అ)ఒక్కొక్క డైట్‌లో 40 సీట్ల సామర్థ్యం గల ఉర్దూ మీడియం సమాంతర సెక్షన్‌లతో 9 డైట్‌లున్నాయి. ఒక్కొక్క డైట్‌లో 40 సీట్ల సామర్థ్యంతో ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, నెల్లూరూ జిల్లాల్లో మరో 4 డైట్‌లలో ఉర్దూ మీడియం సమాంతర సెక్షన్‌లను కూడ మంజూరు చేయడం జరిగింది.

(ఆ) అవునండీ. ఎన్.సి.టి.ఇ. నుండి అనుమతిని పొందాలన్న ఆదేశాలతో ఒక్కొక డైట్ ఉర్దూ సెక్షన్‌లో వున్న 40 సీట్లను 50 సీట్లకు పెంచడానికి ఉత్తర్వులు జారీ చేయడమయింది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister. What is the vacancy position in all the nine DIETs? As far as I know, there are 22 vacancies. Because of non-filling up of these vacancies, the students are suffering. Secondly, every-where especially in Hyderabad and other areas, SGBT posts are lying vacant and they are not being filled up. Thirdly, there is a DIET in Hyderabad. It is located in Neredmet. It is 40 kms. away from the city. Whether the Government is seriously considering to bring it back to Hyderabad ie., either Chanchalguda or Falaknuma or Nampally. How do they expect girls to travel 40 kms. every day? I want a specific reply on this. Lastly, the DSC 2002 has been conducted. But on account of stay and legal problems, in Hyderabad it has been stopped. I want to know what steps the Department is taking in this regard. There are a number of vacancies in many Government schools and because of the Government not taking any action, the schools are suffering.

جناب سید سجاد - منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ ابھی جو اسدالدین اویسی صاحب نے آپ سے جو سوالات پوچھے ہیں اس کے واضح جوابات دیں اور حکومت کی کیا پالسی ہے اس کی بھی وضاحت کریں تو مہر بانی ہوگی -

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ( నర్సాపురం): అధ్యక్షా, మా నర్సాపురంలో దాదాపు రెండు సంవత్సరాల క్రితం డైట్ ఉర్దూ కాలేజ్‌ను స్టార్ట్ చేయడం జరిగింది. అయితే ఇంతవరకు దానికి లెక్చరర్ల పోస్టులను శాంక్షన్ చేయలేదు. పేరేంట్స్ కమిటీల వాళ్లు కొందరు డొనేషన్లు ఇవ్వడంతో, దానితో కొంత మంది లెక్చరర్లను అపాయింట్ చేయడం జరిగింది. అయితే ఈ మధ్య ఆ నిధులు అయిపోవడంతో, లెక్చరర్లకు జీతాలు చెల్లించలేకపోవడంతో, వారు కాలేజీలో బోధించడం లేదు. ఈ సమస్య గురించి మంత్రిగారి దృష్టికి, కమీషనర్ దృష్టికి తీసుకొని వెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదు. కాబట్టి వెంటనే ఉర్దును ఎంకరేజ్ చేసే విధంగా ఉండాలంటే, వెంటనే లెక్చరర్లను అపాయింట్ చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా ఈ కాలేజీలో గర్ల్స్ స్టూడెంట్స్ కూడ ఎక్కువుగా ఉన్నారు. కాబట్టి గర్ల్స్ ఉన్నత చదువులు చదువుకొనేందుకుగాను వారిని ఎంకరేజ్ చేసే విధంగా ఆ ఉర్దూ మీడియం డైట్ కాలేజీలో లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SMT. R. SHOBHA(Madanapalli): Madam Speaker, the candidates who were undergoing the course in DIET colleges are definitely going to improve their efficiency. I would like to know from the Hon'ble Minister whether the Government is contemplating to set up DIET colleges in private sector.

శ్రీ ఎం . వేంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా డైట్స్‌ల్లో దాదాపు 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందులో సుమారు 15 డెప్యుటేషన్ మీద భర్తీ చేయవలసి ఉన్నాయి. గతంలో ఈ పోస్టులను కాలేజీ సర్వీస్ కమిషన్ భర్తీ చేసేది, అయితే దానిని తీసివేయడం వల్ల, ప్రస్తుతం పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా జరగవలసి ఉంది. ఇప్పటికే కొన్ని పోస్టులను నోటిఫై చేయడం జరిగింది, మిగతావి కూడ నోటిఫై చేయడం జరుగుతుంది. రెగ్యులర్ లెక్చరర్లు అపాయింట్ కాకపోవడం వల్ల ఎస్.జి.టి., స్కూల్ అసిస్టెంట్స్ నుండి క్వాలిఫికేషన్స్ ఉన్న వారిని డెప్యూటేషన్ మీద తీసుకోవలసిందిగా మొన్ననే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే డైట్స్‌లో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేయడం జరుగుతుంది. అలాగే ఓవైసీ గారు కాలేజీ గురించి చెప్పారు. అకామడేషన్ లేకపోయినా, సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోయినా ఎన్.సి.టి.ఇ. పర్మిషన్ ఇచ్చే పరిస్థితి లేదు. గతంలో చెప్పినట్లుగా, వారు కోరిన కాలేజీ షిఫ్ట్ చేయడానికి టెక్నికల్ ఇబ్బందులున్నాయని వారికి తెలియచేస్తున్నాను.

## హైవేల పై ఆటోల నిషేధం

ప్రశ్న నెం.36(6790)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట) – గౌ. రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ప్రభుత్వం జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రయాణికులను తీసుకు వెళ్లుతున్న ఆటోలపై నిషేధం విధించిన విషయం వాస్తమేనా?
(ఆ) రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్న దృష్ట్యా నియమాలను ఉల్లంఘించి ప్రయాణీకులను తీసుకువెళ్లుతున్న లారీలను స్వాధీనపరచుకుంటున్న విషయం కూడ వాస్తవమేనా?
(ఇ) అయితే, జాతీయ రహదారులపైన, రాష్ట్రంలోని ముఖ్యమైన రోడ్ల పైన ప్రమాదాలను నివారించడానికి తీసుకొనే చర్య ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎం . దామోదర్ రెడ్డి ):**

(అ) అవునండీ, . మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధుల్లో మినహా జాతీయ రహదారులపై మాత్రమే నిషేధం విధించడమయింది.
(ఆ) లేదండీ

(ఇ) ప్రమాదాలను తగ్గించడానికి రవాణా  శాఖ మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలను, అందులో రూపొందించిన నియమాలను ఖచ్చితంగా అమలుపరస్తున్నది.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, నేషనల్ హైవేస్ మీద ఆటోలు తిప్పవద్దంటూ ప్రభుత్వం నిషేధం విధించింది. ఆటోలు  నడుపుకొని జీవనం సాగించే వారిలో ఎక్కువుగా బలహీన, బడుగు వర్గాల ప్రజలు .  అటువంటి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం సి.ఎం .ఆర్. వై. ద్వారానే కాకుండా, ఎస్.సి., ఎస్.టి., బి.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ల ద్వారా ఆటోల కొనుగోలుకు లోన్లు ఇప్పించి ప్రోత్సహించింది.  అయితే ఈ రోజున నిషేధం విధించడం వల్ల  ఆటోలు తిప్పుకొనే అవకాశం లేక, లోన్స్ కూడ తిరిగి కట్టే పరిస్థితిలో లేరు.  అంతగా అయితే మనమందరం కూర్చొని మాట్లాడుకుందాం .  ఎవరైనా  ఎక్కువ మంది ప్యాసెంజర్స్‌ను ఎక్కించుకుంటున్నట్లయితే,  వద్దని ఆటో డ్రైవర్లకు నచ్చ చెపుదాం .   ఈ రోజున మీ నిషేధం వల్ల వారంతా రోడ్డు మీద పడ్డారు.  కాబట్టి నిషేధపు  ఉత్తర్వులను విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

అంతేకాకుండా ఇసుక లారీలు అనేకం ప్రతి రోజూ కరీంనగర్‌కు వస్తుంటాయి.  వాటి వల్ల కూడ విపరీతంగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి.  వాటి మీద  ప్రభుత్వ పరంగా చర్య తీసుకోవలసిందిగా కోరుతూ, ఆ విధంగా మంత్రిగారు సమాధానం ఇవ్వాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.
ఉ.9.30

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం):  అధ్యక్షా, ఈమధ్య జరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం అయినప్పటికీ, చాలామంది నిరుద్యోగులు ఈ ఆటోలపై ఆధారపడి జీవిస్తున్నందున , ప్రభుత్వం దీన్ని దృష్టిలో వుంచుకొని  కొంతవరకు నిబంధనలకు సడలింపు చేయవలసిన అవసరం వుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.  ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి పోవాలంటే నేషనల్ హైవేస్ పైన 60, 70 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వుంటుంది.  అంతేకాకుండా ఒక్కొక్క ఆటోలో 30, 40 మందిని కుక్కి తీసుకువెళ్లడం వల్ల కూడా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.  మంత్రిగారు కొన్ని నిబంధనలను స్పష్టంగా వుండే విధంగా  పెట్టాలి.  ఎందుకు చెబుతున్నానంటే, శ్రీకాకుళం జిల్లాలో సుమారు 150 కిలోమీటర్ల నేషనల్ హైవే వుంది.  అందువల్ల  ఒక గ్రామానికి మరొక గ్రామానికి మధ్య తప్పకుండా నేషనల్ హైవే వస్తుంది.  అందువల్ల స్పష్టమైన నిబంధనలు విధించడమే కాకుండా, నిబంధనలలో కొంత సండలింపు చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని, ఇందుకుగాను ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు(కడియం):  అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హైవేస్ మీద ఆటోస్ తిరగకూడదనే నిబంధన పెట్టడంవల్ల సుమారు నాలుగైదు లక్షలమంది ఆటోలు నడుపుకునేవారు ఎంతో ఆందోళనతో యాజిటేషన్ చేస్తున్నారు. వీరు  మిడిల్ క్లాస్, లోయర్ మిడిల్ క్లాస్ వారు కావడంవల్ల, వీరి విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.  రాజమండ్రిలో  మూడు రోజులు బంద్ పాటించడమే కాకుండా, రాస్తారోకో కూడా నిర్వహించి వారు తమ ఆందోళనను వ్యక్తపరచారు.  విశాల దృక్పథంతో ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  ఆటోలలో ఎక్కువ మందిని ఎక్కించుకునే కార్యక్రమాన్ని కంట్రోల్ చేయండి.  రూల్స్ సడలించే విషయంలో సముచిత నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):  అధ్యక్షా, ఆటోలను  నేషనల్ హైవేస్‌పై నిషేధించడంవల్ల ఆటోలను నడిపే నిరుద్యోగులుఎంతో యిబ్బందులుపడుతున్నారు.  లారీలు మాత్రం వోవర్ లోడ్‌తో తిరుగుతున్నాయి.  ఐరన్, యిసుక తీసుకువెళ్లే

లారీలు వోవర్ లోడ్‌తో తిరగడం వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. నా నియోజకవర్గంలో ఛత్తీస్‌ఘడ్ నుండి వచ్చే లారీ యాక్సిడెంట్ వల్ల ఆరుగురు గిరిజనులు చనిపోయారు.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, నేషనల్ హైవేస్ మీద ఆటోలు వెళ్లకూడదనే నిబంధన వచ్చిన తరువాత శ్రీకాకుళం జిల్లాలో , హెడ్‌క్వార్టర్స్‌లో ఆటోస్ నడిపేవారు పెద్ద ర్యాలీ తెచ్చారు. యస్‌సి, యస్‌టి, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్స్ వారు యిచ్చిన ఆటోలను చాలామంది యువకులు నడుపుకుంటున్నారు. నన్ను, తమ్మినేని సీతారాం గారిని , నేషనల్ హైవేస్ మీద నడుపుకోవడానికి అనుమతించవలసిందిగా వారు కోరారు. నేను, మంత్రిగారు ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తామని చెప్పాము. అందువల్ల ఈ విషయంలో పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, నేషనల్ హైవేస్ మీద ఆటోలను నడపకూడదని అన్నారు. కొన్ని పట్టణాల్లో టౌన్ గుండా నేషనల్ హైవేస్ పాస్ అవుతూ వుంటాయి. నెల్లూరు పట్టణం మధ్యగా నేషనల్ హైవే వుంది. అటువంటి చోట ఈ నిబంధన వుంటే యిబ్బందిగా వుంటుంది. హైదరాబాద్‌సిటీలో ఆటోస్ తిరగకుండా బ్యాన్ చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? ఏయే రాష్ట్రాలలో ఈ నిబంధన వుంది?

శ్రీ కె. దయాకరరెడ్డి(అమరచింత): అధ్యక్షా, బీద, బలహీన వర్గాల వారు ఆటోల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న విషయం వాస్తవం . అందువల్ల ఈ నిబంధనకు సడలింపు యివ్వాలని కోరుతున్నాను. మునిసిపల్ లిమిట్స్‌లో నేషనల్ హైవేస్ మీద కనీసం 5 నుండి 10 కిలోమీటర్స్ వరకు ఆటోలు తిరగడానికి అనుమతిస్తూ సడలింపు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. గోవర్ధన్(ఆర్మూర్): అధ్యక్షా, నా నియోజకవర్గంలో నేషనల్ హైవే నంబర్ 7 మరియు 16 వుంది. నా కాన్స్టిట్యుయెన్సీలో సుమారు 5000 ఆటోలు తిరుగుతున్నాయి. అన్ని గ్రామాలు నేషనల్ హైవేని టచ్ అవుతూ వుంటాయి. ప్రభుత్వం జారీ చేసిన జీవో విషయంలో పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం . దామోదరరెడ్డి(కమలాపూర్): అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రభుత్వ నిర్ణయాన్ని సరిగా అర్థం చేసుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా వున్న రోడ్ లెంగ్త్‌లో మూడు నుండి నాలుగు శాతం రోడ్ డిస్టెన్స్‌లోనే బ్యాన్ చేశాము. రాష్ట్రంలో మొత్తం 1 లక్షా 90 వేల పంచాయతీ రోడ్స్, 4 లక్షల 64 వేల ఆర్ అండ్ బి రోడ్స్ వున్నాయి. 4,100 కిలోమీటర్ల నేషనల్ హైవే వుంది. నేషనల్ హైవేస్ పైన ఎక్కువగా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. గత సంవత్సరం డిసెంబర్ వరకు 5,100 మంది సామాన్య ప్రజానీకం మరణించారు. నేషనల్ హైవేస్ మీద హెవీ వెహికిల్స్, యింటర్ స్టేట్ వెహికిల్స్ చాలా స్పీడ్‌తో పోతుంటాయి. ఆటోలు గ్రామాల నుండి నేషనల్ హైవేస్‌కు వెళ్లి క్రాస్ చేయడం వల్ల ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఇతర వాహనాల వల్ల కంటే కూడా ఆటోల వల్ల ఎక్కువగా మన రాష్ట్రంలో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. మూడు సీట్ల ఆటోస్‌లో10 మందికి పైన, ఏడు సీట్ల ఆటోలో 20 నుండి 30 మంది దాకా ప్రయాణీకులను రవాణా చేయడం జరుగుతోంది. ఇంతమందిని తీసుకువెళ్లడానికి కెపాసిటీ సరిపోకపోవడమే కాకుండా, బ్యాలెన్స్ కూడా వుండదు. అయినా ఈ విధంగా తీసుకుపోవడం వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. యాక్సిడెంట్‌లో మరణించిన సామాన్య ప్రజలు కుటుంబాలు వీధిన పడుతున్నాయి. అందువల్లనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ నిర్ణయానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

## కడప జిల్లా, సాలిగ్రామంవద్ద రోడ్డు ప్రమాదాల నివారణ

ప్రశ్న నం . 37( 6620 )

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట్), శ్రీమతి కె. విజయమ్మ(బద్వేల్) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కడప జిల్లాలో రోడ్లు, భవనాల శాఖకు చెందిన రాజంపేట– చిట్యాలి రోడ్డుపై రాజంపేట నుండి ఒక కిలోమీటర్ దూరంలో సాలిగ్రామం రోడ్డు టర్నింగ్ వల్ల ప్రతి సంవత్సరం సుమారు పదిమంది వ్యక్తులు మరణిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సదరు రోడ్డుపై ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రోడ్లు, భవనాలు శాఖామంత్రి( శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):**

అ, ఆ) షార్ప్ కర్వ్ వాలు ఎక్కువగా వుండడం వల్ల ఆ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి. అలైన్‌మెంట్‌ను, రోడ్డు వాలును సరిచేయడానికి జియోమెట్రిక్ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ పి. బ్రహ్మయ్య: అధ్యక్షా, కడప జిల్లాలోని రాజంపేట – చిట్యాలి రోడ్డులో వుండే ఒక మలుపు వల్ల సంవత్సరానికి కనీసం 10 నుండి 20 వరకు యాక్సిడెంట్స్ జరగడం, చాలామంది దుర్మరణం పాలు కావడం జరుగుతోంది. మంత్రిగారు తమ సమాధానంలో జియోమెట్రిక్ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇది చాలా ఫెమిలియర్ రోడ్. మైసూర్ మహరాజా వారు దుగ్గిరాజుపట్నం, తుముకూరు, కోలార్, మైసూర్ మీదుగా వేసిన రోడ్డు యిదని చెబుతారు. గత 40, 50 సంవత్సరాలుగా యిదే పరిస్థితి వుంది. బడుగు బలహీన వర్గాలవారు యిక్కడి నుండి పది ట్రాక్టర్స్ తీసుకువెడుతూ వుండగా ప్రమాదానికి గురియై 20, 30 మంది దుర్మరణం పాలయ్యారు. రాజంపేటంలో సౌకర్యాలు లేక ప్రతి నెల రెండు, మూడు ఆర్‌టిసి బస్సులు ప్రమాదానికి గురవుతున్నాయి. ఇది కోట్ల విలువైన విషయం కాదు. రు. 10 లక్షలు ఖర్చు చేసి కర్వ్ స్ట్రెయిటెన్ చేస్తే సరిపోతుంది. ఆపద్బంధు పథకం క్రింద యిచ్చే డబ్బంతా ఈ రకంగా పోతోంది. ఒంటిమిట్టపల్లి – దర్శి రోడ్డును నాబార్డ్ నుండి కోటి రూపాయలు తెచ్చి ఖర్చు చేసి వేశారు. దానికి ముందు తలకాయ లాగా వుండే బ్రిడ్జ్ కొట్టుకుపోయింది. దాన్ని రిస్టోర్ చేయవలసిందిగా కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు బ్రహ్మయ్యగారు చెప్పినట్లుగా కర్వ్‌ను సరి చేయడానికి ఈ సంవత్సరమే అమౌంట్ శాంక్షన్ చేసి, వెంటనే పనులు మొదలు పెట్టడం జరుగుతుంది.

## కృష్ణా జిల్లాలో వ్యవసాయ ఎగుమతుల జోన్‌ను నెలకొల్పుట

ప్రశ్న నెం. 38 (6414)

శ్రీమతి పి. వరలక్ష్మి(విశాఖపట్నం), శ్రీ కె. హరిబాబు – గౌ. చక్కెర, ఉద్యాన వన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) ప్రత్యేకించి మామిడి పండ్ల ఎగుమతులను అభివృద్ధి పరచేందుకు కృష్ణా జిల్లాలో వ్యవసాయ ఎగుమతి జోన్‌ను నెలకొల్పాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?
(ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**చక్కెర, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ పి. నారాయణస్వామి నాయుడు ):**

(అ) అవునండీ
(ఆ) జిల్లా నుండి మామిడి పండ్ల ఎగుమతిని అభివృద్ధి పరచేందుకు ఎంపెడాతో ఎం .ఓ. యు . కుదుర్చుకోవడం ద్వారా 2002 సెప్టెంబరు 27వ తేదీన విజయవాడలో వ్యవసాయ ఎగుమతి జోన్ ప్రారంభమయింది. ఎగుమతుల కోసం మామిడి పండ్ల ఉత్పత్తి నాణ్యతను అంతర్జాతీయ ప్రమాణాలను మెరుగుపరచడమే వ్యవసాయ ఎగుమతి జోన్ నెలకొల్పడంలో గల ఉద్దేశ్యం . 5 సంవత్సరాల కాలానికి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 17.90 కోట్లుగా ఉంది.

SRI P. VARALAKSHMI: Madam Speaker, Krishna District is well-known for the production of mangoes which are being cultivated in about more than 1.06 lakh acres. In this connection, I would like to know from the Government, through you Madam Speaker, that what steps are proposed by this Government to take to improve the quality of mangoes being produced in that area. Secondly, whether there is any proposal with the Government to establish mango processing units and also to provide any solar related devices to the DWACRA groups so as to enable them to improve their economic position.

(అంతరాయం)

MADAM SPEAKER: If nobody is interestest in this question, I will switch over to the next question.

SRI P. VARALAKSHMI: Thirdly, whether this Government is contemplating to export mangoes to the Gulf countries, U.K. and other European countries?

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినటువంటి విషయాన్ని పరిశీలిస్తాం .

## వాల్మీకి అంబేద్కర్ ఆవాస యోజన క్రింద విశాఖపట్టణం నగరపాలక సంస్థకు గృహాల కేటాయింపు

ప్రశ్న నెం. 39(6659)

సర్వశ్రీ  వి. వరద రామారావు(తెర్లాం), కె. హరిబాబు, కె. శ్రీనివాసరావు(విజయవాడ-తూర్పు), టి. వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి) – గౌ.గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ప్రభుత్వం 2002-03 సంవత్సరంలో వాల్మీకీ అంబేద్కర్ ఆవాస్ యోజన క్రింద విశాఖపట్టణం మున్సిపల్ కార్పోరేషనుకు గృహాలను కేటాయించిందా?

(ఆ ) అయితే  ఆ సంవత్సరంలో ఎన్ని గృహాలను కేటాయించారు, ఎన్నింటిని పూర్తి చేశారు?

(ఇ) మిగిలిన గృహాల నిర్మాణాన్ని  పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యానికి గల కారణములెవ్వి?

**గృహనిర్మాణ శాఖ మంత్రి (శ్రీ పి. రామసుబ్బారెడ్డి ):**

(అ) అవునండీ

(ఆ) విశాఖపట్టణం మున్సిపల్ కార్పోరేషన్‌కు 1700 గృహాలను మంజూరు చేయడమయింది.  కేంద్ర మంజూరు సంఘం 17-12-02 తేదీన  ఈ గృహాలను మంజూరు చేసింది.  హడ్కో 1-1-2003 తేదీన స్కీమ్ నం . 17812 కు మంజూరునిచ్చింది.

(ఇ) ఈ పథకం మార్గదర్శక సూత్రాల ప్రకారం లబ్దిదారుల వ్యక్తిగత పేర్లతో రుణ దరఖాస్తులను దాఖలు చేసే ప్రక్రియ జరుగుతున్నది.  ఈలోగా, ఈ పథకాన్ని  ప్రతిపాదించిన మధురవాడలో 12 ఎకరాల భూమిని చదును చేయవలసిందిగా విశాఖపట్టణం పట్టణాభివృద్ధి సంస్థను కోరడమయింది.  వుడా  ఈ పనిని, విశాఖపట్టణంలోని ఎస్.బి.ఐ., ఎ.డి.బి. బ్రాంచి దరఖాస్తుల ప్రాసెసింగ్ పనిని పూర్తి చేసిన వెంటనే పనులను ప్రారంభించడమవుతుంది.

శ్రీ వి. వరదరామారావు : అధ్యక్షా, హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరం విశాఖపట్టణం. అటువంటి నగరానికి కేవలం 1700 గృహాలను మాత్రమే శాంక్షన్ చేయడం శోచనీయం .  కాని రాజమండ్రికి 3 వేలు, విజయవాడకు 2 వేలు ఇచ్చారు. అసలు దీనికి గల గైడ్‌లైన్స్ ఏమిటి?  ఏ ప్రాతిపదిక మీద విశాఖ నగరానికి 1700 ఇళ్లు మాత్రమే కేటాయించారు?

శ్రీ పి. రామసుబ్బారెడ్డి : అధ్యక్షా, అన్ని మున్సిపాలిటీలను దృష్టిలో పెట్టుకొని, అక్కడ ఉండే స్లమ్ ఏరియాలను దృష్టిలో పెట్టుకొని, అన్ని మున్సిపాలిటీలను కవర్  చేసి, మోడల్ హౌసెస్‌ను నిర్మించాలని ఉద్దేశ్యంతో  ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.  విశాఖనగరానికి తక్కువ ఇచ్చి, మిగతా ప్రాంతాకు ఎక్కువుగా ఇచ్చారని గౌ.సభ్యులు అన్నారు.  అధ్యక్షా, ఈ స్కీమ్ కంటిన్యూస్‌గా జరుగుతుంది కాబట్టి వచ్చే సంవత్సరంలో మరిన్ని ఇళ్లు కట్టించుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి అవసరమైన చోట్ల , స్లమ్స్‌ను బట్టి ప్రయార్టీ ఇచ్చి తీసుకోవడం జరుగుతుంది.

## పొగాకుపై ప్రవేశ పన్ను

ప్రశ్న నెం. 40 (6957)

సర్వశ్రీ గద్దె బాబూరావు(చేపురుపల్లి), కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం), డి. వి. బాలవర్ధనరావు(గన్నవరం) – గౌ. వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) కర్నాటక రాష్ట్రం నుండి మన రాష్ట్రానికి రవాణా అవుతున్న పొగాకుపై ప్రవేశ పన్నును విధించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాధిస్తున్నందు వల్ల కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య తీవ్ర వివాదం ఏర్పడగలదనే విషయం వాస్తవమేనా?
(ఆ) కర్నాటక రాష్ట్రంలో అనధికారికంగా సాగుచేస్తున్న పొగాకును క్రమబద్దీకరించడానకి పొగాకు మండలి నుండి కర్నాటక ప్రభుత్వం ఇటీవలనే అనుమతి పొందినందున మన రాష్ట్రం సదరు ప్రతిపాదన చేసిన విషయం వాస్తవమేనా?
(ఇ) అయితే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తుది నిర్ణయం ఏమిటి?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ కె. విజయరామారావు ):**

(అ) లేదండీ
(ఆ)లేదండీ
(ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, పొగాకు పంటను కర్నాటక రాష్ట్రంలో అనుమతి లేకుండా చాల ఎక్కువుగా పండిస్తున్నారు. అది ఎంతవరకు వాస్తవం ? అదే విధంగా కర్నాటకలో పండించిన పొగాకును అక్కడి రైతులు మన రాష్ట్రానికి తీసుకొని వస్తున్నారు ఎందుకంటే ఇకడ ప్రాసెసింగ్ యూనిట్స్ ఎక్కువుగా ఉన్నాయి కాబట్టి . కాబట్టి నేను తమరి ద్వారా మినిస్టర్‌గారిని కోరేదేమిటంటే, దీని వల్ల మన రాష్ట్రంలో పొగాకు పండించే రైతుల ప్రయెజానాలు దెబ్బ తినడమే కాకుండా చాల నష్టపోతున్నారు. కాబట్టి మన రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా వారిని కాపాడటం కోసం మీరేమైనా చర్యలు తీసుకొంటున్నారా? వాటిని ఎప్పటి నుండి తీసుకొంటారు?

శ్రీ కె. విజయరామారావు : అధ్యక్షా, మన రాష్ట్ర పొగాకు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాను పొగాకు మీద ఎంట్రీ ట్యాక్స్ వేయడానికి వీల్లేదు. ఎందుకంటే పొగాకు ఎంగ్జంప్టెడ్ గూడ్స్ క్రిందకు వస్తుంది. మన పరిశ్రమలను కాపాడుకొనేందుకు గాను చాల చోట్ల ఎంట్రీ ట్యాక్స్ వేస్తున్న మాట నిజమే. కాని పొగాకు విషయంలో అది సాధ్యం కాదు. అయితే ఇక్కడి రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు గాను అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌తో మాట్లాడి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొంటాం . అయితే ట్యాక్స్ మటుకు వీలు కాదు.

## బూర్గం పహాడ్, భద్రాచలం నియోజక వర్గాల కొరకు ఎత్తిపోతల పథకాలు

ప్రశ్న నెం. 40-ఎ(7612-ఎ)

శ్రీ టి. వేంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)- గౌ. భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) ఖమ్మం జిల్లాలోని బూర్గంపహాడ్, భద్రాచలం నియోజక వర్గాలు గోదావరి నది పరివాహాక ప్రాంతంలో వున్న విషయం వాస్తవమేనా?
(ఆ) గోదావరి నది జలాలు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్న విషయం వాస్తవమేనా?
(ఇ) వ్యవసాయ ప్రయోజనాల కోసం కొత్తగా ఎత్తిపోతల సాగునీటి పథకాలను మంజూరు చేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?
(ఈ ) అయితే, ఆ పథకాలను ఏయే ప్రదేశాలలో ఎప్పటిలోగా మంజూరు చేస్తారు?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి ):**

(అ) అవునండీ

(ఆ) అవునండీ . వరదల సమయంలో జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.

(ఇ) అవునండీ. బూర్గంపాడ్ నియోజకవర్గంలోని బూర్గంపాడ్, అశ్వాపురం మండలాల ప్రయోజనం కోసం అశ్వాపురం మండలంలోని పాములపల్లి గ్రామంలో గోదావరి నది మీద నుండి నీటిని ఎత్తిపోయడానికి ''దుమ్ముగూడెం ఎత్తిపోతల సాగునీటి పథకం '' అనే పేరు గల ఒక ప్రతిపాదన ఉన్నది.

(ఈ) సవివరమైన దర్యాప్తు జరుగుతున్నది. సవివరమైన ప్రాజెక్టు నివేదిక 2003 జూన్ నాటికి అందగలదని ఆశించడమయింది. కేంద్ర జల సంఘం నుండి ఆమోదం లభించిన వెంటనే ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని చేపట్టడమవుతుంది.

శ్రీ టి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని చెప్పి మంత్రిగారు ఒప్పుకున్నారు. బూర్గంపాడ్, భద్రాచలం నియోజకవర్గాల్లో గోదావరి పరివాహక ప్రాంతం చాల ఎక్కువుగా ఉంది. దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకం ప్రతిపాదన ఉంది అన్నారు. దానిని త్వరలోనే ,రిపోర్టు రాగానే మంజురారు చేస్తామని చెప్పడం జరిగింది. బూర్గంపాడ్ నియోజకవర్గంలో ఆరు , భద్రాచలం నియోజకవర్గంలో 7 మండలాల్లో గోదావరి పరివాహక ప్రాంతాలున్నాయి. కాబట్టి అక్కడ మినీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ మంజూరు చేయగల్గితే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి గోదావరి నీరు సముద్రంలోకి పోకుండా కాపాడినట్లు అవుతుంది. కాబట్టి తప్పనిసరిగా ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య ; అధ్యక్షా, భద్రాచలం, బూర్గంపాడ్ నియోజకవర్గాల పరిధుల్లో సుమారు 300 కి.మీ.ల పొడవున గోదావరి నది ప్రవహిస్తుంది. అటు ఛత్తీస్‌గడ్ నుండి ఇటు పాపికొండల వరకు ప్రవహిస్తుంది. కాని చాలనన్ని ఎత్తిపోతల పథకాలు లేవు. అయితే ఇప్పుడు మంత్రిగారు దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకం పరిశీలనలో ఉందంటున్నారు. నా నియోజకవర్గంలోని 8 మండాలల్లో గల అనేక గ్రామలు ఇంకా వాణిజ్యపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. వాజేడు మండలంలోని చంద్రపట్ల వద్ద కోటి రూపాయల అంచనతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిర్మించాలని అనుకొన్నారు. అది ఏమైన ప్రస్తుతం పరిశీలనలో ఉందా లేదా తెలియచేయవలసిందిగా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.50

అలాగే వెంకటాపురం మండలంలో అంకన్న గూడెం దగ్గర గోదావరి నదిపై ప్రాజెక్ట్‌కై అంచనా వుంది. అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్ట్ గురించి మంత్రి గారు చెప్పారు. అది చాలా పెద్ద ప్రాజెక్ట్. దాదాపు 2,3 జిల్లాలకు సాగునీరు అందించే స్కీమని ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదన చెబుతున్నది. కానీ భద్రాచలం నియోజక వర్గంలోని దుమ్ముగూడెం ప్రాజెక్ట్ ఏదైతే వుందో అది ఎప్పుడో కాటన్ దొర నిర్మించినటువంటి ప్రాజెక్ట్.

శ్రీ కడియం శ్రీహరి ః- అధ్యక్షా, గోదావరి నదిపై మేజర్ ఇరిగేషన్ టేకప్ చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. అదే విధంగా ఎపి.ఎస్.ఐ.డి.సి. ద్వారా టేకప్ చేసే చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి. వెంకటేశ్వర రావు, రాజయ్య ఆ రెండు నియోజక వర్గాలకు మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ద్వారా ప్రస్తుతం 12 పథకాలు ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయి. అవన్నీ చిన్న పథకాలు. ఇన్వెస్టిగేషన్స్ పూర్తికాగానే, ఎకనామిక్ టై అప్ చేసుకుని, ఫైనాన్షియల్ టై అప్ చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

## డ్వాక్రా గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.40 – బి(7612–ఓ)

సర్వశ్రీ ఎన్.నరసింహయ్య(నక్రెకల్), ఎస్.రాజయ్య – గౌరవనీయులైన ఉపాధి కల్పన, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డ్వాక్రా శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) రివాల్వింగ్ ఫండును మంజూరు చేయవలసి వున్న డ్వాక్రా గ్రూపుల సంఖ్య ఎంత?
ఆ) డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఇచ్చిన శిక్షణా వివరాలు ఏమిటి?
ఇ) బ్యాంకులు, సహకార సంఘాలు ఇతరులకు సంబంధించిన దీర్ఘ కాలిక బకాయిలలో చేసే ఏదేని బలవంతపు తగ్గింపులను డ్వాక్రా గ్రూపులు మంజూరు చేసిన రుణాల నుండి లేదా సమర్పించిన చెక్కుల నుండి చేయడం జరిగిందా? లేదా చేస్తున్నారా?
ఈ ) అయితే, డ్వాక్రా సభ్యుల ప్రయోజనాలను సంరక్షించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఉపాధికల్పన, డ్వాక్రా శాఖల మంత్రి (శ్రీ బి . గోపాల కృష్ణా రెడ్డి ):**

అ) 22 గ్రామీణ జిల్లాలలో అర్హత గల 86,844 గ్రూపులకు రివాల్వింగ్ ఫండును ఇంకా మంజూరు చేయవలసి వుంది.
ఆ) డ్వాక్రా గ్రూపు సభ్యుల కింది అంశాలలో శిక్షణను ఇవ్వడమవుతున్నది. సామర్థ్యాల పెంపుదల, సోషల్ ఇన్‌పుట్ ఖాతాల నిర్వహణ కుటుంబనియంత్రణ ఇమ్యునైజేషన్, శిశు ఆరోగ్యం, విద్య, ఆదాయం వనగూర్చే కార్యకలాపాల పరిజ్ఞానం మొదలైనవి. డ్వాక్రా గ్రూపు సభ్యులకు, ప్రభుత్వ సంస్థలు అలాగే ప్రభుత్వేతర సంస్థలు శిక్షణను ఇస్తున్నాయి.
ఇ) అట్టి కేసు ఏదీ ప్రభుత్వ దృష్టికి రాలేదు.
ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య :– అధ్యక్షా, మంత్రి గారిని నేను ప్రశ్నలో వివరంగా అడగడం జరిగింది. వారు డ్వాక్రా గ్రూపులను గురించి మాట్లాడుతూ, దానిని గురించి బయటపడేస్తే అది మొత్తం వివస్త్రలాగా వుంటుందనేలా చేశారు. దీనికి నేను అబ్జెక్ట్ చేస్తున్నాను. నేను సూటిగా వారిని ఒకటే అడుగుతున్నాను. డ్వాక్రా మహిళలలో దళితుల సంఖ్య ఎంత? ఇప్పుడు మీరు చెబుతూ నాలుగున్నర లక్షల గ్రూపులు ఉన్నాయి అన్నారు. అందులో దళితుల గ్రూపులు ఎన్ని? మీరు ఎంత మంది దళిత మహిళలకు సభ్యులుగా ట్రైనింగ్ ఇచ్చారో దానిని గురించి చెప్పాలి. ఇంకా ఇవ్వవలసింది మాత్రం 86 వేల చిల్లర అంటున్నారు. ఇది చాలా బాధాకరం . ఎందుకంటే , నాకు తెలిసిన 4 మండలాలు వున్నాయి. అవి నారేకల్, కేతిపల్లి, కట్టంగూడెం, శాలిగౌరారం . అక్కడ 1219 మండలాలు వున్నాయి. అయితే అన్ని మండల్స్‌కు కలిపి 600 ఇచ్చారు. అందులో ఇప్పటికీ బ్యాంకు వారితో సంబంధం వున్నవి 95 వుండగా అందులో 50కి కూడా గ్రౌండు చేయలేదు. ఈ విధంగా లెక్క చెబితే, మీరు చెప్పేది ఎలా వుంటుందంటే, అది పేరుకు పెద్ద ఊరికి దిబ్బ అన్నట్లు వుంది. దయచేసి నేను అడిగేది ఏమంటే , అసలు ఎస్‌సి, ఎస్‌టి దళిత మహిళలకు ఎంతమందికి మీరు ఎన్ని ఇచ్చారు? అలాగే దళిత సంఘాలు ఎన్ని ఉన్నాయి? ఈ మధ్య కాలంలోని వివరాలు తెలుప వలసిందిగా కోరుతున్నాను. నిజానికి వలసలు పోయే వారిలో ఎక్కువ మంది, అంటే మొత్తం దళితులే ఉన్నారు. మరి మీరు ఇచ్చింది ఎవరికి? వేరే వారికి . అలా వారికి ఇవ్వాల్సినవి మీరు ఇవ్వక పోతే అవి

బ్యాంకులో అయినా వుండాలి, లేకపోతే ఖజానాలో అయినా వుండాలి. కాబట్టి దయచేసి ఆ వివరాలను చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు) :- అమ్మా నమస్కారం, తమ ద్వారా మంత్రి గారిని నేను కోరేది ఈ డ్వాక్రా మహిళా పొదుపు లక్ష్మి సాంప్రదాయబద్ధం అయినటువంటి వృత్తులలో కాకుండా వేరే వాటికి శిక్షణ ఇస్తున్నారు. అటువంటి వాటిలో శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. మా నెల్లురు జిల్లాకు సంబంధించి నేను ప్రశ్నిస్తున్నాను. నెల్లూరు జిల్లాలో 2002-03 వార్షిక ప్రణాళికలో రూ. 15 కోట్ల రూపాయలు ఎస్.జె.ఎస్.వై, స్పెషల్ ప్రాజెక్ట్ స్కీం కింద కార్యక్రమం ఇస్తున్నాం అని చెప్పారు. ఆ కార్యక్రమం పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం, మత్స్యాలకు తప్ప వేరే వాటికి ఇస్తున్నాం అన్నారు. కానీ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో మాత్రం వాటి మీద శిక్షణ ఇస్తున్నాం అని అన్నారు. అలాగే గృహిణి పథకంలో ఎంతమందికి హౌసింగ్ ఎలాట్‌మెంట్ ఇచ్చారు? నెల్లూరు జిల్లాలో ఎంతమందికి ఇచ్చారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాము. అదే విధంగా డ్వాక్రా మహిళలకు రోడ్స్, పైప్‌లైన్స్ వేయడంలో వర్క్స్ వస్తున్నాయి. ఎన్.ఎస్.డి.పి. కింద ఎస్.జె.ఎస్.ఆర్.వై. కింద కానీ ఆచరణలో పెట్టడమూ, అకౌంటబిలిటీ, ట్రాన్సపరెన్సీ ఏదీ లేదు.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి (వెంకటగిరి) :- అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు వారి సమాధానంలో 86,844 గ్రూపులకు ఇంకా రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేయవలసి వుంది అన్నారు. దానిని ఎప్పటిలోగా మంజూరు చేస్తారు? అలాగే ఇప్పుడు ఇస్తున్న రూ. 10 వేల రివాల్వింగ్ ఫండ్‌ను ఇంకా పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారా? అలాగే అదనంగా వెలుగు ద్వారా కూడా కొన్ని కొత్తగా గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. మరి వారికి కూడా ఈ రివాల్వింగ్ ఫండు ఇచ్చేందుకు అవకాశం వుందో లేదో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. గోపాల కృష్ణా రెడ్డి :- అధ్యక్షా, మీకు తెలుసు. ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. 4,36 లక్షల గ్రూప్స్ ఉన్నాయి. అందులో యాభై ఎనిమిదిన్నర లక్షల విమెన్ ఉన్నారు. ఈ రోజు బడ్జెట్ కేటాయింపులలో గానీ ,అదే విధంగా వాళ్లకు ఇచ్చే ట్రైనింగులో గానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకుని పని చేస్తున్నది. అన్ని రంగాలలో మహిళలను ముందుకు తీసుకు రావాలని రాజకీయంగా, సాంఘికంగా, అదే విధంగా ఆర్థికంగా వారిని ముందుకు తీసుకు రావాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీని వల్ల ఎన్నో ఫలితాలను మనం సాధించాము. ఫ్యామిలీ ప్లానింగ్ , లిట్రసీ రేటు పెంచడం వంటి విషయాలలో మనం ఈ రోజు దేశంలోనే మనం ప్రథమ స్థానంలో వున్నాము. ముఖ్యంగా నర్సయ్యగారు రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేయవలసిన డ్వాక్రా గ్రూపుల సంఖ్య ఎంతని అడిగారు. అలాగే సభ్యులకు ఇచ్చిన శిక్షణ వివరాలను తెలుపమన్నారు . అంతే తప్ప వారడిగిన ప్రశ్నలలో డ్వాక్రా గ్రూపులు ఎన్ని అని అడగలేదు. ముఖ్యంగా వారు అడిగినదానికి దళిత గ్రూపులకు ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

సభ్యులు వివేకానంద రెడ్డి గారు ట్రెడిషనల్ స్కీమ్స్ లోనే మీరు శిక్షణ ఇస్తున్నారు. అలా కాకుండా న్యూ టైప్‌లో అప్రోచ్‌లోపోతారాని అడిగారు. రాజ్య లక్ష్మి గారు రివాల్వింగ్ ఫండ్ రూ. 10 వేలు ఇస్తున్నారు. దానిని పెంచడానికి అవకాశం వుందాని అడిగారు. మీకు తెలుసు, ఈరోజు మనం దాదాపు రూ. 363 కోట్లు రివాల్వింగ్ ఫండ్ ఇచ్చాము. దానిలో ఇప్పుడు ఒక లక్షా,28 వేల గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్‌ను ఇవ్వవలసి వుండగా ఎలిజిబిలిటీని బట్టి 86 వేల గ్రూపులకు ఇవ్వడం జరుగుతోందన్నారు. అది కూడా ఆ గ్రూప్ సంవత్సరం పూర్తి అయిన తర్వాత, వాటి అకౌంట్స్ మెయిన్టెనెన్స్‌ను చూసి, వాళ్ల సేవింగ్స్ మెయిన్టెనెన్స్ చేసే వారికి అర్హత కల్పించడం జరుగుతోంది. ఐతే మనం ప్రతి సంవత్సరం రూ. 40 కోట్లకు తక్కువ లేకుండా అసిస్టెన్స్ ఇస్తున్నాము. 1998-99 సంవత్సరంలో దాదాపు రూ. 41 కోట్ల లోనును 12 వేల గ్రూపులకు మొబిలైజ్ చేయడం జరిగింది. 1999-2000 సంవత్సరంలో 44 వేల గ్రూపులు వచ్చాయి. అలాగే 2000-01 సంతవ్సరంలో ఒక లక్షా

మూడు వేల గ్రూపులకు రూ. 173 కోట్లు, 2001-02 సంవత్సరంలో ఒక లక్షా 17 వేల గ్రూపులకు రూ. 261 కోట్లు ఇచ్చాము. ఆ విధంగా రూ. 363.91 కోట్ల దాకా ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు వెలుగు పథకాన్ని మనం తెచ్చాము. అది కూడా పేదరికం నిర్మూలన కొరకు మనం తీసుకున్న పెద్ద కార్యక్రమం .
ఉ.10.00

వినండి సార్ . ప్రభుత్వ ఉద్దేశ్యం పూర్తిగా విన్న తరువాత...... మీకు ఓపిక లేకపోతే ఎట్లా ? డ్వాక్రా గ్రూపు సభ్యులకు వెలుగు ద్వారా అసిస్టెన్స్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నాము . నిరుపేద మహిళలకు వెలుగు పథకం ద్వారా రు 10 కంటే ఎక్కువగా కనీసం రు 15 వేలు రివాల్వింగ్ ఫండ్, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ఇవ్వాలని అనుకున్నాము . ప్రతి మహిళకు రు 30 వేలు తక్కువ కాకుండా సహాయం చేయాలని అనుకున్నాము . పెద్దఎత్తున ఈ కార్యక్రమం చేపట్టారని మీకు తెలియజేస్తున్నాను .

మేడమ్ స్పీకర్ ః క్వశ్చన్ అవర్ ఓవర్ .

శ్రీ నోముల నర్సింహయ్య ః మేడమ్, రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామంలో ఫోర్సిబుల్‌గా వసూలు చేశారు .

శ్రీ బి గోపాల కృష్ణా రెడ్డి ః అధ్యక్షా, గర్వంగా చెబుతున్నాము . ఈ రోజు డబ్బులు ఉన్న మహిళలకే కాకుండా డబ్బు లేని మహిళల్లో కూడా 99 శాతం రికవరీ ఉంది .Bankers are very happy with the recoveries. ఏదన్నా స్పెసిఫిక్‌గా వుంటే ఇంకా ఎక్స్‌ట్రా లోన్ ఇప్పించేదానికి ప్రయత్నం చేస్తాము . ఫోర్సిబిల్ కలక్షన్ ఎక్కడా జరగడంలేదని మనవిచేస్తున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, నేను అడిగింది ఇది కాదు . మంత్రిగారు దయచేసి మీరు వేరే రకంగా కాకుండా ఈ నక్కల ముత్తయ్య, రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామంలో తండ్రి కొడుకులు బాకీ ఉన్నారని తల్లిదగ్గర నుండి వసూలు చేశారు . దీనిపై అధికారులకు పిర్యాదుచేసినా ఇంతవరకు ఎటువంటి చర్య లేదు .

శ్రీ బి గోపాలాకృష్ణా రెడ్డి ః అక్కడ లేబర్ బ్యాంకర్స్ కమిటీ ఉంది . దాంట్లో ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట చెబుతున్నాను . రైతు కుటుంబాలలో క్రాప్‌లోన్ బాకీ ఉన్నారనే కారణంతో లోన్ ఇవ్వకుండా ఉండే ప్రశ్న లేదు . దానికి దీనికి సంబంధం లేదు . ఆయన వేరే బకాయి ఉన్నారని రికవరీ చేశారని అన్నారు . వారు చెప్పిన ముత్తయ్య కేసు నోట్ చేసుకున్నాను . డీటెయిల్స్ తెలుసుకుని చర్య తీసుకుంటాము .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడిగినా కూడా మంత్రిగారు ఆ గ్రూపుల నుండి డబ్బులు వసూలు చేయడంలేదు అని చెప్పడం కరక్టు కాదు . ఇది రాష్ట్రం మొత్తం మీద జరుగుతున్నది . మంత్రిగారికి ఈ విషయం తెలియదా ? ఇది తీవ్రమైన అబద్ధం . వాస్తవాలు చెప్పకపోవడానికి వ్యతిరేకంగా మేము సిపి ఐ - ఎం పార్టీ పక్షం తరఫున ప్రొటెస్ట్ చేస్తున్నాము .

MADAM SPEAKER: Question hour is over. Now let us go to Zero Hour.

## జీరో అవర్

డా ఎం వి మైసూరా రెడ్డి (కమలాపురం): అధ్యక్షా, ఈ సమస్య విద్యుత్ శాఖ మంత్రిగారికి సంబంధించిది . వారుల సభలో లేరు . మీరు పిలిపించండి మేడమ్ . ఈ రోజు వారికి ప్రశ్న కూడా ఉంది . హాజరు కాలేదు . సభలో లేకుండా బయకు వెళితే ఎట్లా ? ఇంకా క్వశ్చన్ అవర్ కూడా ఐ పోలేదు .

శ్రీ బి గోపాల కృష్ణా రెడ్డి : వారు హాస్పిటల్‌కు పోవాలని నాకు చెప్పి వెళ్లారు . వారు చెప్పిన విషయాలు నోట్ చేసుకుంటాను మేడమ్ .

డా ఎం వి మైసూరా రెడ్డి : ఒక గంట క్రింద శాసనసభలో అనర్గళంగా అరగంట ఉపన్యాసం ఇచ్చారు . ఇంతలో ఆరోగ్యానికి ఏమి వచ్చింది ? నేను 9 గంటలకు నోటీసు ఇచ్చాను . లేకపోతే ముఖ్యమంత్రిగారిని రమ్మని చెప్పండి . ఇది చాలా సీరియర్ ఇష్యూ .

మేడమ్ స్పీకర్ : ఆయన హాస్పిటల్‌కు వెళ్లారు . మీరు ఆయన లేకపోతే మాట్లాడను అంటే ఎట్లా ? నోట్ చేసుకుంటారు కదా ?

డా ఎం వి మైసూరా రెడ్డి : క్వశ్చన్ అవర్లో అరగంట క్రితం పాలసీ నిర్ణయాల గురించి మాట్లాడారు .

మేడమ్ స్పీకర్ : చెప్పి వెళ్లారు . జీరో అవర్లో నోట్ చేసుకోవడం మాత్రమే కదా ?

డా ఎం వి మైసూరారెడ్డి : ఈ రోజు బిజినెస్‌లో ఇది ఉంది .మేము నోటీసు ఇచ్చాము . చాలా సీరియస్ మ్యాటర్ . ముఖ్యమంత్రినయినా పిలిపించండి .

మేడమ్ స్పీకర్ : మీరు మాట్లాడండి . మ్యాటర్ నోట్ చేసుకుంటారు కదా . జీరో అవర్లో అంతకంటే ఏమి చేస్తారు ? వేరే వారికి అయితే రూల్స్ చెప్పాలి . మీకేమి చెప్పాలి చెప్పండి .

డా ఎం వి మైసూరా రెడ్డి : కొన్ని ముఖ్య విషయాలలో పాలసీ నిర్ణయాలు అత్యవసరం విషయాలలో ముఖ్యమంత్రిగారయినా సమాధానం చెప్పాలి . ఇది రాష్ట్రానికి అత్యంత అవసరమయిన విషయం, ఏడుకోట్ల ఆంధ్రులకు సంబంధించిన ఇష్యూ . చాలా తీవ్రమైన, ఆందోళనకరమైన సమస్య . ఎందుకంటే ఇటీవల విద్యుత్‌బిల్లు 2001, పార్లమెంట్ సెలక్ట్ కమిటీలో పాస్ అయింది . పార్లమెంట్ ఇంట్రడ్యూస్ చేస్తునారు, చేయబోతున్నారు .మార్చిలో విద్యుత్ బిల్లు పాస్ చేస్తున్నామని పవర్ మినిస్టరుగారు వారే స్టేట్‌మెంట్ ఇచ్చారు . విద్యుత్ బిల్లు పాసై పార్లమెంట్‌లో వస్తే విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్స్‌లను, ఎలక్ట్రిసిటి జనరేటింగ్ స్టేషన్లను ఎవరయినా నిర్మాణం చేసుకోవచ్చు . ఎవరికయినా అమ్ముకోవచ్చు . ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు పే చేయవచ్చు . దీనితోపాటు ఈ మధ్యకాలంలో విద్యుత్ సెల్ ఫోన్లకు ఏవిధంగా అయితే ధర తగ్గిందో ఆ విధంగా విద్యుత్ ట్యారిఫ్ తగ్గే అవకాశం ఉంది . దీనివలన రాష్ట్రానికి మేలు జరుగుతుంది . అటువంటి బిల్ రాబోయే సందర్భంలో ఇటీవల కాలంలో రెగ్యులేటరీ కమీషన్ జివికె ఎక్స్‌ప్యాన్షన్, వేమగిరి, కోనసీమ, ఓక్‌వెల్, గౌతమి ప్లాట్స్‌కు డిలేచేసి పెండింగ్‌లో ఉం చారు . పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు రెగ్యులేటరీ కమీషన్ మీద ప్రెషర్ తెచ్చి 2, 3 రోజులలో బిల్ పాస్‌కాకముందే వీటిని నడిపేందుకు అనుమతి పొందాలని వత్తిడి చేస్తున్నారు . ఇది తీవ్రమైన సమస్య . ప్రస్తుతం ఐపిఎస్ విద్యుత్ కొనేదానికి బిల్లు పెరిగి ప్రజలు మోయలేకపోతున్నారు . విద్యుత్ ట్యారిఫ్ పెరుగుతుంది అని ఈ సభలో అందరం ఆందోళన వ్యక్తం చేశాము . ఇటువంటి తీవ్రమైన సమస్య, ఇందులో గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుకు 15 వందల ఎంవి కి గాను ప్రతి సంవత్సరం రు 11 వందల కోట్లు ఫిక్స్‌డ్ కాస్ట్ పే చేయవలసి ఉంటుంది . దానిని ట్రాన్స్‌కో పే చేస్తే ఈ భారం ప్రజల మీద పడుతుంది కాబట్టి ఇది తీవ్రమైన

సమస్య . మంత్రిగారికి అనారోగ్య పరిస్థితిలో అర్థగంట ఉపన్యాసం ఇచ్చిన తరువాత అనారోగ్యం అంటే సమస్య నుండి తప్పించుకునేదానికే అని అర్థం అవుతున్నది . మిగతా మంత్రులు నోట్ చేసుకుంటాము అంటే సమస్య పరిష్కారం కాదు . ముఖ్యమంత్రిగారితో నయినా సమాధానం చెప్పించండి . జీరో అవర్ అని సింపుల్‌గా వదిలివేయడం కాదు .

శ్రీ బి గోపాలాకృష్ణా రెడ్డి : నోట్ చేసుకుంటాము . తప్పకుండా పాసాన్ చేస్తాము .
ఉ.10.10

అధ్యక్షా, వారు చెప్పేది, వారి క్వశ్చన్ వస్తుంది కాబట్టి దానిని తప్పించుకునేందుకు మంత్రిగారు వెళ్లిపోయారని అంటున్నారు The State Electricity Authority is independent authority. Nobody can bring pressure on the Regulatory Commission. Attributing motives is not correct.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఎ.పి. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు ప్రభుత్వం విధాన నిర్ణయాలను, యాక్ట్ ప్రకారం, నిర్దేశించే హక్కు వుంది. ఇది తీవ్రమైన సమస్య. ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్య. మంత్రిగారు కేవలం నోట్ చేసుకున్నారంటే కరెక్ట్ కాదు. నేను గంట ముందే మీకు నోటీసు ఇవ్వడం జరిగింది.

మేడమ్ స్పీకర్ : జీరో అవర్‌లో మీరు అడిగి, మళ్లీ ఆన్సర్ రాలేదు అనేదానికంటే ....

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఈ రాత్రికి రాత్రే సంతకాలు అయిపోతాయి. మీరు నిబంధనలను ప్రక్కన పెట్టవలసిన సమస్య ఇది. వారు అనుమతి మంజూరు చేసాక మనం ఇంకేమీ చేయలేము.

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, I will allow.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఘోరం, ఈ రాష్ట్రం చాలా అంధకారమై పోతుంది, రాష్ట్ర ప్రజలకు మోయలేని భారం అవుతుంది. మీకు నేను ఆల్‌రెడీ నోటీసు ఇచ్చాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ గారూ, ఒక ఇంపార్టెంట్ సబ్జెక్ట్‌ను వారు లేవదీశారు. హౌజ్ లో సి.ఎం. గారూ లేరు, మినిస్టర్ గారూ లేరు. మీరు ఇంపార్టెంట్ అనుకున్నపుడు కనీసం 304 క్రింద నోటీసు ఇచ్చి వున్నా డిబేట్ జరిగి వుండేది, ఆన్సర్ ఇచ్చి వుండే వారం. అట్లా కాకుండా జీరో అవర్‌లో ఇప్పటికిప్పుడు రెయిజ్ చేసి ఆన్సర్ చేయాలంటే అది కరెక్ట్ కాదు, టైమ్ కూడా మాకు సరిపోదు. మధ్యాహ్నం గవర్నర్ గారి అడ్రస్ మీద సి.ఎం. గారి రిప్లై వుంది. ఆ టైమ్‌లో You can ask for clarifications. ఇప్పుడే చెప్పమంటే, Without giving notice discussing in this way is not proper.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్ : గవర్నర్‌గారి ఎడ్రస్ మీద సి.ఎం. గారి రిప్లయ్ మధ్యాహ్నం వుంది .......

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇది జీరో అవరే, We are aware. మేము సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం, సమస్యను తప్పకుండా చూస్తామని, తగు విధంగా పరిశీలిస్తామని గవర్నమెంట్ చెప్పడం మామూలుగా, అత్యంత

సామాన్యంగా జరిగే ఆనవాయితీయే, మేమేమీ కాదని అనడం లేదు. ఇంకొక విషయం కూడా వారు చెప్పారు. ఇది అంత సీరియస్ ఇష్యూ అయితే మీరు 304 లో తీసుకు రండి, మేము రిప్లై చెప్పేవారం కదా అన్నారు.

బి.పి.ఎల్. కు సంబంధించిన పి.పి.ఎ. లపై మేము 304 లు ఇచ్చి ఇప్పటికే 4 రోజులైంది. గడచిన 2 రోజులుగా 304లు వస్తూనే వున్నాయి. గవర్నర్ గారి అడ్రస్ మీద డిస్కషన్ వల్లనో, మరొకటో అవి పోస్ట్‌పోన్ అవుతూనే వున్నాయి. ఈవాళ 2 304లు పూర్తి అయితేనే తప్ప మా బి.పి.ఎల్. కు సంబంధించిన పి.పి.ఎ. లపై మేము ఇచ్చిన 304 రాదు. అందులో కూడా మాట్లాడడానికి అవకాశం వుంది, కాని ఈ లోపలే ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ వారు సంతకాలు పెడతారనే అనుమానాలు వున్నాయి. మొన్ననే బి.పి.ఎల్. పి.పి.ఎ.ల విషయంలో రు.6 కోట్లు మెగావాట్‌కు క్రియేట్ చేస్తూ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ ఏ విధంగా క్లియరెన్స్ ఇచ్చిందనే విషయం దేశానికంతా తెలుసు, రాష్ట్రానికంతా తెలుసు, ఈ శాసన సభకూ తెలుసు. ఇంత అడ్డగోలుగా ఇచ్చేస్తున్నారు, రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ : జీరో అవర్‌లో వారు మెన్షన్ చేసారు, మళ్లీ మీరు మెన్షన్ చేస్తే ఎట్లా ?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ ఇండిపెండెంట్ బాడీ అంటున్నారు. అది ఎంత ఇండిపెండెంట్ బాడీయో మాకందరికీ తెలుసు. అది ఏ మేరకు వచ్చిందో కూడా మా అందరికీ తెలుసు. ఈవాళ ఇది సీరియస్ ఇష్యూ అయినందువల్ల Let the Government come forward with a statement before this evening. ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. లేకపోతే, ఈ సబ్జెక్ట్ హౌజ్‌లో డిస్కస్ అయ్యేటంత వరకూ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ పి.పి.ఎ.ల పై సంతకాలు చేయకుండా చూస్తామని వారిని హామీ ఇవ్వమనండి, ఎప్పుడో అప్పుడు డిస్కషన్ చేద్దాము.

మేడమ్ స్పీకర్ : నిన్న 304 లను పోస్ట్‌పోన్ చేసుకుని, గవర్నర్స్ అడ్రస్ మీద డిస్కస్ చేయడం జరిగింది. నిన్నంతా మీరే మాట్లాడారు. ఈవాళ మిగిలిన పార్టీల వారు మాట్లాడాల్సి వుంది, ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇవ్వవలసి వుంది. మీరు క్లారిఫికేషన్స్‌లో అడిగితే ముఖమంత్రి గారు తప్పకుండా సమాధానం ఇస్తారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట): మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్ : స్టేట్‌మెంట్ ఇస్తే, మిగిలిన పార్టీల వారు మాట్లాడాలి కదా. మినిస్టర్ ఫర్ హోమ్ క్లియర్‌గా చెప్పడం జరిగింది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : నిన్న 2 1/2 గంటలు మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు అప్పుడే చెప్పవచ్చు కదా. ఈ విషయాన్ని ఈ రోజు రెయిజ్ చేసి స్టేట్‌మెంట్ ఇవ్వమని అడగడం ఎందుకు ?

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : అప్పటికి మాకూ తెలియదు. ఆ తరువాత నిన్న రాత్రి జరిగిన విషయం. ఈ రోజే మా నోటీసుకు వచ్చింది.

మేడమ్ స్పీకర్ : 4 రోజుల క్రితమే నోటీసు ఇచ్చామని రాజశేఖర రెడ్డిగారు చెప్పారు కదా.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఈ ఇస్యూ ఇంతకు ముందే జరిగి వుంటే, నిన్న మేము అడగకపోతే మాది తప్పు. కాని జరిగిందే నిన్న రాత్రి కదా.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, జీరో అవర్ అనేది వారి యొక్క హక్కు. వారు రెయిజ్ చేసారు, తప్పేమీ లేదు. మనకు వుండే ప్రొసీజర్ ప్రకారం ఎంత ఇంపార్టెంట్ అయినప్పటికీ కూడా జీరో అవర్‌లో ఆన్సర్స్ చెప్పడం అంత సబబైనది కాదు, అంత సులువైంది కూడా కాదు. అందుచేత మనం సమయం వృధా చేయకుండా వుండాలంటే, మనకున్న ఆపర్ట్యునిటీస్ అన్నిటినీ ఉపయోగించుకోవాలి. ....

( శ్రీ డి.నాగేందర్ చే అంతరాయం )

ఇంపార్టెంట్ కాదని మేము అనడం లేదు. అది ఇంపార్టెంటే. 304 క్రింద ఇచ్చామని అన్నారు. 304 క్రింద ఆప్షన్స్ సెలక్ట్ చేసుకునే బాధ్యత వారిదే. ఆ ఆప్షన్స్ ప్రకారం మీరు పోస్ట్ చేస్తారు. That is left to you. మనకు మధ్యాహ్నం గవర్నర్స్ అడ్రస్‌పై రిప్లై వుంది.

( శ్రీ డి.నాగేందర్ చే అంతరాయం )

మేడమ్ స్పీకర్ : వాట్ హాపెండ్ టు యు ఏమిటండీ ఈ రన్నింగ్ కామెంటరీ I am not allowing.

SRI D. NAGENDER: What happened to him? He is not supposed to question me. How can you ask me?

MADAM SPEAKER: It is not proper. You should not question me.

శ్రీ వై.రామకృష్ణుడు : 2 గంటలకు గవర్నర్స్ అడ్రస్ మీద రిప్లై వుంది. అప్పుడు అన్ని పాయింట్స్ మీద ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారు. ఇదే పాయింట్ మీద మైసూరా రెడ్డిగారు అడగవచ్చు. ఉన్న ఆపర్ట్యునిటీస్‌ను ఉపయోగించుకోవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులు చాలా ఇంపార్టెంట్, చాలా ఇంపార్టెంట్ అంటున్నపుడు, రాజశేఖర రెడ్డిగారు నిన్ననే రెయిజ్ చేసి వుండాల్సింది. వారికి నిన్నటికీ ఈవాల్టికీ పెద్ద తేడా లేదు. అటువంటప్పుడు ప్రొద్దుటికీ సాయంత్రానికీ పెద్ద తేడా వుండదు. ఒకవేళ వారు శాటిస్‌ఫై కాకపోతే మీరు 304 అలౌ చేయండి, We will answer.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందుల): నిన్న ఈ విషయం మాకు తెలిసి వుంటే, మేము తప్పకుండా మాట్లాడేవారం. మాకు నిన్న తెలిసిన విషయం మాట్లాడాము. బి.పి.ఎల్. పి.పి.ఎ. ల గురించి మాట్లాడాము, ఎన్‌రాన్ గురించి మాట్లాడాము, ఎన్‌రాన్ ఎక్స్‌పీరియన్స్ తరువాత జి.వి.కె., స్పెక్ట్రమ్ ఎక్స్‌పీరియన్స్‌ల తరువాత కూడా ఇదేమిటండీ ఇంత అన్యాయం, బి.పి.ఎల్. కు పి.పి.ఎ. ఇచ్చారని అడిగాను, కావాలంటే నా స్పీచ్‌ను రిఫర్ చేసుకోండి. ఈ 4 పి.పి.ఎ.లకు సంబంధించీ చాలా తీవ్రమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి, 5 స్టార్ హోటల్స్‌లో అగ్రిమెంట్స్ జరుగుతున్నాయి, ట్రాన్స్‌ఫర్స్ జరుగుతున్నాయి. ఈవాళ వార్తాపత్రికలలో వచ్చింది. మాకు రాత్రిళ్లు ఈ విషయాలు తెలుస్తున్నాయి.

ఉ.10.20

ఈ విషయం తెలిసే మీ ముందుకు వచ్చింది. జి.వి.కె., స్పెక్ట్రమ్‌లపైన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చెప్పినా, ఎ.పి.జి.సి.ఎల్.కి కంపేర్ చేస్తే సంవత్సరానికి 200 కోట్ల రూపాయలు ఈ రెండు కంపెనీలకు ఎక్కువగా ఇస్తున్నారని చెప్పినా, దొంగకు తేలు కుట్టినట్లు ఈ ప్రభుత్వం ఊరకే ఉంది. అటువంటి పరిస్థితులు ఈ నాలుగు కంపెనీల్లో జరుగుతున్నాయన్న విషయం ఈ రోజు తెలిసే మీ ముందకు వచ్చాము. You must protect our interest. time waste చేయవద్దు. ఈ రోజు సాయంత్రం లోపు

స్టేట్‌మెంట్ ఇప్పించండి. ముఖ్యమంత్రి గారు వారు చేసే ప్రసంగంలో, దీనికి సంబంధించిన స్పెసిఫిక్‌గా చెపుతారైనా అస్యూరెన్స్ అయినా ఇప్పించండి.

SHRI Y.RAMAKRISHNUDU: Governor's reply covers everything including Power sector. అప్పుడు క్లారిఫికేషన్ అడగడానికి ఛాన్స్ ఉంది. అప్పుడు ముఖ్యమంత్రి గారు straight away answer చెపుతారు. ఇంతకంటే అవకాశం వేరే ఉండదు. నిన్న గౌ. ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన వాటిపై కూడా సమాధానం చెపుతారు. ప్రతి ఒక్క విషయానికి సమాధానం చెప్పడానికే గవర్నర్ రిప్లయి ఉంది. ఆ అవకాశాన్ని ఉంచుకొని, ఇప్పుడు ప్రొసీడింగ్స్‌ని స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్ :- జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమి ఉంటుంది. మీకు కూడా నేను చెప్పాలా.

Dr. M.V.MYSOORAREDDY: Page 49 of Koul and Shakdar. Where the matter is very important the Speaker may permit the Minister to make a statement in the House. నిన్ననే జరిగి ఉంటే, మేము ప్రస్తావించకపోయినట్లైతే అది మా తప్పు. కానీ రాత్రికి రాత్రి జరిగితే, నేడు వెలుగులోకి వచ్చింది. ఈ రోజో, రేపో సంతకాలు అయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యమంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగ పాఠం పై సమాధానం చెపుతూ, ఈ విషయం చెపితే సమాధానం స్ట్రెయిట్‌గా రాకపోవచ్చు. రెండు, మూడు నిమిషాల లోపు మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చు. మీరు స్టేట్‌మెంట్ ఇప్పించవచ్చు.

శ్రీ వై.రామకృష్ణుడు :- మైసూరారెడ్డి గారు చాలా సీనియర్ మెంబర్. ఆయనకు నేను చెప్పక్కరలేదు. వారు చదివిన పోర్షన్ గవర్నమెంట్‌కి వర్తిస్తుంది. ఏదైనా అంశమై గవర్నమెంట్ అర్జెంటుగా అనౌన్స్‌మెంట్ చేసినప్పుడు Minister may be permitted by the Speaker to make a statement. దానికి అట్లా వర్తించవచ్చు. కానీ ముఖమంత్రి గారే డైరెక్టుగా రిప్లయి ఇస్తున్నారు. ఆయన రిప్లై ఇచ్చేప్పుడు either it is oral or written both are deemed to have been only statements. అందుచేత, ముఖ్యమంత్రి గారి రిప్లై అంటేనే స్టేట్‌మెంట్ క్రింద లెఖ్ఖ. మంత్రి గారు వేరు, ముఖ్యమంత్రి గారు వేరు అనే పద్ధతి కాదు. Chief Minister is directly going to give reply on the Governor's Address. Whenever you have got points you can raise by way of clarifications and the Chief Minister is likely to answer.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- ముఖ్యమంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగంపైనే రిప్లయి ఇస్తారు. ఈ పాయింట్‌పై కూడా క్లారిఫికేషన్ ఇస్తారా. Let them assure, Madam.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఇది హెల్త్ మినిస్టర్ గారికి సంబంధించిన అంశం. నిన్న తెల్లవారుజామున 5 గంటలకు మా మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షునికి యాక్సిడెంట్ జరిగింది. ఆయన్ని వెంటనే సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేర్పించాము. పేషంట్ ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, రాత్రి 8 గంటల వరకు ఆసుపత్రిలో వెంటిలేటర్స్ పనిచేయడం లేదన్న నెపంతో ఆపరేషన్ చేయలేదు. అటు పిమ్మట 'నిమ్స్' కి తీసుకువెళ్లమని చెప్పారు. మేము అక్కడకి తీసుకువెళ్లగా, అక్కడ కూడా వెంటిలేటర్స్ పనిచేయడం లేదని ఆపరేషన్ నిర్వహించలేమని చెపితే, రాత్రి పది గంటల సమయంలో యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకు వెళ్లాము. అక్కడ 50వేల రూపాయలు డిపాజిట్ చేయమనగా చేశాము. తరువాత, ఆపరేషన్ నిర్వహించాలంటే, లక్ష రూపాయలు డిపాజిట్ చేయమని అన్నారు. రెండు గంటల పాటు యశోదా ఆసుపత్రిలో ఉంచాము. పేషంట్ సమాన్యమైన వ్యక్తి. మన ప్రభుత్వాలు కార్పోరేట్ ఆసుపత్రిలో పేదలకు వైద్యం చేస్తామని

చెపుతున్నప్పటికి వారు లక్ష రూపాయల డిపాజిట్ చేయకపోతే , వ్యక్తి చనిపోయే పరిస్థితుల్లో ఉన్నా అతనికి ఆపరేషన్ చేయకుండా ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుపొమ్మన్నారు. రాత్రి 1.30 సమయంలో ఉస్మానియా ఆసుపత్రిలో కూడా వెంటిలేటర్స్ పని చేయడం లేదని చెప్పి ఆపరేషన్ నిర్వహించలేదు. ఈ పద్ధతి కొనసాగుతోంది. సకాలంలో ఆపరేషన్ జరగనందువల్ల పేషంట్ యొక్క కాళ్లు చేతుల ఫంక్షనింగ్ ఫెయిల్ అయింది. అతను జీవితంలో ఏ పని చేసి బ్రతికే పరిస్థితి లేదు. బాధాకరమైన పరిస్థితుల్లో చితికిపోతున్నాడు. ప్రతి ఒక్కడికి జీవించే హక్కు కల్పిస్తామని రాజ్యాంగం చెపుతున్న, ప్రభుత్వ నిజంగా కల్పిస్తోందా. ప్రమాదకరమైన పరిస్థితిలో ఒక పేషంట్ ఉంటే, అతనిని రక్షించాల్సిన ఆసుపత్రి, అది కూడా టీచింగ్ ఆసుపత్రి లో వెంటిలేటర్స్ పనిచేయడం లేదని, నిజామ్ ఆసుపత్రిలో కూడా అదే పరిస్థితి ఉండి పేషంట్‌ని పంపించివేస్తే, సామాన్య మానవుణ్ణి బ్రతికించలేని పరిస్థితిల్లో వైద్య శాఖ ఉందని తెలియజేస్తున్నాను. కార్పోరేటు ఆసుపత్రిలో రూ.50 వేలు కట్టినప్పటికీ, లక్ష రూపాయలు డిమాండ్ చేసి, ఆపరేషన్ చేయకుండా పంపించినందుకు ఆ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ కార్పోరేట్ ఆసుపత్రులన్ని డబ్బు కోసమే పనిచేస్తున్నాయి. వైద్య వృత్తి కేవలం సంపాదన కోసమే అన్నట్లు పెట్టుకొంటున్నారు. పేదలను బ్రతికించలేని పరిస్థితుల్లో ఈ ఆసుపత్రులు ఉన్నందున వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా కార్యకర్త సురేష్‌రావుని కాపాడాల్సినదిగా మంత్రి గార్ని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ముందు పేషంట్‌కి మంచి వైద్యం అందేట్లు చూస్తాను. మిగతా విషయాలపై తరువాత చర్యలు తీసుకొంటాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- రోగిని తీసుకొని నాలుగు ఆసుపత్రులు తిరిగారు. నాలుగు ఆసుపత్రుల్లోనూ వెంటిలేటర్స్ పనిచేయకపోతే ఎట్లా. నేను ఫోన్ చేశాను. మా సహచర శాసనసభ్యులు శ్రీ రాథోడ్ గారు పర్సనల్‌గా వెళ్లారు. గవర్నమెంట్ ఆసుపత్రుల పరిస్థితి ఈ విధంగా ఉంటే ఎట్లా.

డా. కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఎవరు ఫోన్ చేసినా ట్రీట్‌మెంట్ విషయంలో వెంటనే చెపుతున్నాను. ముందు పేషంట్‌కి మంచి ట్రీట్‌మెంట్ వెంటనే ఇవ్వాలి. తరువాత ఆ వివరాల్లోకి వెళ్లి చర్యలు తీసుకొంటాను.

جناب سید سجاد - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر محصول کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدرآباد و سکندرآباد میں مساجد، مدارس اور درگاہوں کے قریب شراب خانے کھولے جارہے ہیں اکسائز قانون کے مطابق مقدس مقامات سے 200 میٹر کی دوری پر شراب خانے کھولنے کی اجازت دی جاتی ہے لیکن یہ لوگ جھوٹے N.O.C. لیکر مقدس مقامات پر شراب خانے اور سیندھی خانے کھول رہے ہیں- ظفر روڈ یاقوت پورہ پر مریم اسکول، مدینہ اسکول محمد حسین صاحب کی درگاہ اور محمدی مسجد واقع ہیں یہاں پر ایک شراب خانہ اور سیندھی خانہ ہے - ان شراب خانوں کی وجہ سے بچوں کی تعلیم متاثر ہو رہی ہے اور معاشرہ میں خرابی پیدا ہو رہی ہے - مقدس مقامات کے صرف 20 فٹ پر شراب خانے کھولے جارہے ہیں لوگ شراب پی کر خالی شیشے مساجد کے اندر پھینک رہے ہیں ایسی غیر شائستہ حرکتوں کی وجہ سے لا اینڈ آرڈر بگڑنے کے خدشات پیدا ہو سکتے ہیں - حکومت کو چاہئے کہ ان شراب خانوں کے لائسنس منسوخ کردیں اور حکومت کو چاہئے کہ مقدس مقامات کی بے حرمتی ہونے سے بچائیں -

---

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సమాచారం చెప్పారు. తప్పనిసరిగా ఈ దేవాలయాలు, విద్యాలయాల దగ్గర నిషేధం ఉంది. వారు చెప్పింది పరిగణలోకి తీసుకొని వెంటనే యాక్షన్ తీసుకొంటామని చెపుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Near primary schools wine shops are opened. What is the Government doing? Is he going to take action? Near schools and mosques wine shops are opened. How can they permit, Madam Speaker?

SRI T.SEETARAM: Definitely I will take action. Action తీసుకొన్న వెంటనే సమాచారాన్ని వారికి పంపిస్తాను.
ఉ.10.30

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, ఇది విద్యా శాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్సు జీతాలు లేక గత జూన్ నుంచి దయనీయమైన పరిస్థితులలో జీవిస్తున్నారు. మన ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు నాలెడ్జి సొసైటీ గురించి చెబుతున్నారు. విజ్ఞానాన్ని అందించే ఈ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్సు దళితులు, బడుగు బలహీనవర్గాల వారు, గిరిజనులు. వీరికి రూ.70 అని చెప్పి, ఇప్పుడు రూ.675 ఇస్తామని చెప్పి, మండల అధికారులు, జిల్లా అధికారులు ఇవ్వకుండా కంటింజెన్సీ ఫండ్సు లేవని, ముఖ్యమంత్రి గారి ఆదేశాలని అంటున్నారు. గతంలో మండల ప్రజాపరిషత్తులో నరసింహయ్య గారున్నపుడు జనరల్ ఫండ్సు నుంచి ఇప్పించారు. 6 నెలల నుంచి సంవత్సరం నుంచి 2002 జూన్ నుంచి పస్తులున్నారు వీరు. అప్‌గ్రేడ్ అయితేనేమో వసతులు కల్పిస్తున్నారు. కాని జన్మభూమి, చదువుల పండగ, అక్షర సంక్రాంతి, క్లీన్ అండ్ గ్రీన్ అన్ని పనులకు ఎండిపోయిన డొక్కలతో అర్థాకలితో పని చేస్తున్న ఈ స్వీపర్సును ఆదుకోవాలి. నా ఖమ్మం జిల్లాలో 250 మంది స్వీపర్సు ఉండగా ఒక్క వైరా మండలంలోనే 14 మంది ఉన్నారు. రాష్ట్రంలో చూస్తే 4 వేల పైచిలుకు స్వీపర్సున్నారు. వీరందరికీ బేషరతుగా నెలనెలా జీతాలివ్వాలి. అదే పద్ధతిలో జీతంతో నిమిత్తం లేకుండా 5 ఏళ్లు, 10 ఏళ్లు ఉన్న వాళ్లని సీనియారిటీ ప్రకారం అప్‌గ్రేడ్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎప్పుడు చేస్తారు?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. లోకల్ బాడీస్ ద్వారా లేదా కంటెంజెన్సీ ద్వారా ఆ విషయాన్ని పరిశీలిస్తాను.

డా. పి. సుభద్ర (ఆసిఫాబాద్):- అధ్యక్షా, బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి వారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన దుకాణాలలో చాలా మంది వ్యాపారస్థులు వివిధ రకాల బిజినెస్సులు చేసుకుంటున్నారు. ఈ మధ్య సింగరేణి వారు ఈ వ్యాపారస్థులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా టెండర్లు పిలిచారు. ఈ వ్యాపారస్థులు అక్కడ జీవనోపాధి చేసుకుంటున్న తరుణంలో ఇప్పుడు టెండర్సు అనడంతో వీధుల్లో పడతారు వారంతా. వారికి వన్‌టైం సెటిల్మెంటు కింద షాప్సును అమ్మడం గాని, లీజుకి ఇవ్వడం గాని చేస్తే వారికి జీవనోపాధికి అవకాశం ఉంటుంది. పవర్ మినిస్టరు గారిని దీనిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. బెల్లంపల్లి ఏరియాలో ఉన్న ఓసిపి గాని, సిఎస్‌పి గాని పక్కనున్న మందమర్రికి తరలిస్తున్నారు.

శ్రీ కె. సుబ్బారాయుడు :- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

శ్రీ కె. దయాకరరెడ్డి :- అధ్యక్షా, ఇది హోం మినిస్టరు గారికి సంబంధించింది. మీ ద్వారా వారి దృష్టికి తెస్తున్నాను. ఎం. కవిత అనే 15 సంవత్సరాల బాలిక చింతలూరు గ్రామం, నర్రా మండలం నుంచి 4 వ తేదీ నుంచి కనిపించ□ డం లేదు. 9 వ తరగతి చదువుతున్న ఈ అమ్మాయి స్కూలుకు పోయి వస్తూవుంటే ఎవరో కిడ్నాపు చేశారు. 14వ తేదీన వారు కంప్లయింటు ఇచ్చారు. మూడు రోజుల క్రితం ఆ గ్రామానికి చెందిన నలుగురు అబ్బాయిలు ఈ అమ్మాయిని ఎత్తుకుపోయారని తెలిసి, వారిని పట్టుకు వస్తూ వుంటే దారిలో ఒకే ఒక కానిస్టేబులు ఉండి అతడు వారిని వదిలివేశాడు. అప్పుడు వారు చెప్పిందేమిటంటే మరో ముగ్గురు బాలికలను కిడ్నాపు చేయాలనే ఉద్దేశంతో వారున్నారని. 4వ తేదీన ఈ సంఘటన జరిగితే వారి పేరెంట్స్ తెలిశాక 14 వ తేదీన కంప్లయింట్ ఇచ్చారు. ఆమెకు తల్లి లేదు. తండ్రి ఉన్నాడు. ఇంకో ముగ్గురు పిల్లలను కిడ్నాపు చేయాలని వారు

సమాచారం చెప్పారు. దీని వల్ల వారంతా అల్లాడిపోతున్నారు. అక్కడ అట్టుడికిపోతోంది. 14వ తేదీ నుంచి ఇప్పటి వరకూ యాక్షను లేదు. గ్రామంలో ఉన్న ఆడపిల్లలు స్కూళ్లకు పోయే పరిస్థితి లేదు. హైస్కూలు 10 కిమీ దూరంలో ఉంది. దయచేసి హోం మినిస్టరు గారు ఇమీడియెట్ గా స్పందించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :-మేడమ్ స్పీకర్, నాకు ఇప్పుడే ఇక్కడ చెబుతున్నారు. తప్పనిసరిగా సీనియర్ ఆఫీసర్సుతో మాట్లాడి ఇమీడియెట్ చర్య తీసుకుంటాను.

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, ఇది ట్రాన్స్‌పోర్టు మినిస్టరు గారికి సంబంధించింది. ప్రతిరోజూ వేలాదిమంది హైవే మీద యాక్సిడెంట్సు వల్ల చనిపోతున్నారు. యుద్ధంలో సైనికుల కంటే ఎక్కువ మంది యాక్సిడెంట్సులో చనిపోతున్నారు. వీటి నివారణ కోసం గతంలో రెండుసార్లు సూచనలు చేశాను. నోట్ చేసుకున్నాం అని చెప్పడమే కానీ ఒక్క సూచనను కూడా ఆచరణలో పెట్టలేదు. ఇప్పటికైనా ఈ ప్రమాదాలను 95 శాతం నివారించవచ్చు. రాత్రిపూట చెడిపోయిన వెహికిల్సు మీద ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వెహికిల్సు గుద్దుకుని యాక్సిడెంట్సు ఎక్కువ అవుతున్నాయి. హైవేలో ఒక క్రేన్‌ను పెట్టి చెడిపోయిన వెహికిల్సును పక్కన పెట్టే ఏర్పాటు చేయడం, దానితో బాటు ప్రతి వెహికిల్‌కి రేడియం స్టిక్కర్‌ను అతికిస్తే ఆ లైటులో వాటిని గుర్తించే అవకాశం ఉంటుంది. దానితో బాటు పార్క్‌బేస్, డోపింగ్ టెస్ట్, టర్నింగ్స్ వద్ద ఓవర్‌టేకింగ్ చేయకుండా డ్రైవింగ్ శిక్షణ ఇస్తే యాక్సిడెంట్సు నివారించవచ్చు. అలాగే టర్నింగ్ పాయింట్సు వద్ద బుష్‌లు ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వెహికిల్సు కనబడటం లేదు. వెహికిల్ ఇన్స్‌పెక్టర్సు ఎక్కువగా డబ్బు కలెక్షన్సుకే తప్ప మిగిలిన వాటికి అటెండర్సును పెట్టి కరప్షన్స్‌కు పాల్పడుతున్నారు. కాబట్టి వీటి నివారణకు చర్యలు తీసుకోవాలి. స్పీడ్ బ్రేకర్సు, జీబ్రా మార్కింగ్సు లేకుండా ఉండటం, లైటింగు లేకపోవడం జరుగుతోంది. మనం ఒకవైపు భద్రతా వారోత్సవాలు జరుపుతూ, నినాదాలకే సరిపెట్టే పరిస్థితి ఉంది. ఈసారైనా నోట్ చేసుకుని యాక్సిడెంట్సు నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం . దామోదరరెడ్డి :- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాను.

## అర్జీల సమర్పణ

శ్రీ కె. హరిబాబు :- అధ్యక్షా, ప్రకాశం జిల్లా అద్దంకి గ్రామంలో దళితుల పట్టాలకు సంబంధించిన విషయం.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ డి. గోపాల్ :- అధ్యక్షా, సూర్యాపేట పట్టణానికి పాలేరు నది ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించడం గురించి పిటిషను.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ ఎం. బుద్ధప్రసాద్ (అవనిగడ్డ):- అధ్యక్షా, రాష్ట్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ల చెల్లింపు విషయంలో నిర్లక్ష్య వైఖరికి రాష్ట్రం అంతా ఆందోళన జరుగుతోంది. దీనికి సంబంధించిన పిటిషను.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు.)

## స్పెషల్ మెన్షన్స్

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- ఇది హోం మినిస్టరు గారికి సంబంధించింది అధ్యక్షా. నాకు స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

అనంతపురం జిల్లాలో గోరంట్ల నియోజకవర్గంలో ఎక్స్ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి గారింటి మీద అర్ధరాత్రి 1.45 గంటలకు దుండగులు దాడి చేసి బాంబులు వేసి, అతనిని కొడవళ్లు, గొడ్డళ్లతో నరికారు. అతను ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ఈ 7 సంవత్సరాలలో ఇలా జరగడం ఇది రెండవసారి. 1995లో వారి ఇల్లు బ్లాస్ట్ చేశారు. నిన్న కూడా దుండగులు అదే విధంగా రెండవసారి దాడి చేశారు. ఇప్పుడు రవీంద్రారెడ్డి గారు ఏ స్థితిలో ఉన్నారు? దీనికి కారణం ఏమిటి? ఆ వివరాలు హోం మినిస్టరు గారు చెప్పాలి. ఈ సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తూ ఒక పక్క ఈ విధంగా ఉంటే, ఒక మహిళా ఆఫీసరు ఎస్పీగా ఆనెస్ట్‌గా కమిట్‌మెంటుతో పనిచేస్తూ వుంటే వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. దీనికి కారణం ఏమిటంటే ..
ఉ.10.40

ప్రభుత్వానికి సపోర్టు చేస్తున్నట్టి బి.జె.పి. , ప్రభుత్వం మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకొని వస్తున్నారు.

మేడమ్ స్పీకర్: ఇన్సిడెంటుపైన చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇటీ ఈజ్ రిలేటెడ్, ఆమెను ట్రాన్స్‌ఫర్ చేయాలని బిజెపి వాళ్లు ప్రభుత్వం మీద ప్రెజర్ తెస్తున్నారు. కాబట్టి వాళ్లు ట్రాన్స్‌ఫర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా తప్పు, ఆమెను ట్రాన్స్‌ఫర్ అంటేనే అప్పుడే అసాంఘిక శక్తులు బయటకు వస్తున్నాయి అని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు తెలియచేసినట్టుగా రాత్రి 1.45కి 6గురు దుండగులు రవీంద్రారెడ్డిగారి పైన దాడి చేశారు. కంట్రీ బాంబ్సు ఉపయోగించారని చెప్పి తెలియచేశారు. ఎర్లీ మార్నింగ్ మావాళ్లు నాకు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. అదే గ్రామంలో రంగారెడ్డి అనే అతని పైన వీళ్లు వెళ్లి వాళ్ల పైన దాడి చేశారు. కేసు బుక్ చేశాము, కల్‌ప్రిట్సును ఖచ్చితంగా పట్టుకోమని చెప్పాము. తగిన విధంగా చర్య తీసుకోవడం జరుగుతోంది. ఎస్.పి.గారికి సంబంధించినంతవరకు వారు చెప్పినట్టుగా షీఈజ్ హార్డు వర్కింగ్ లేడీ, అయితే ట్రాన్స్‌ఫర్సు ఎప్పుడు ఇక్కడ డిస్‌కషన్ జరగదు. ట్రాన్స్‌ఫర్ బేసిడ్ ఆన్ వేరియస్ రీజన్సు వుంటాయి తప్పా ఒకరి ఒత్తిడితో ట్రాన్స్‌ఫర్ చేసే ప్రసక్తి లేదు, అప్పుడు ఎన్నడు జరగలేదు, జరగదు కూడా. అ ఇన్సిడెంట్సు ఎప్పుడో జరిగాయి, వీరిని ఒక్కరినే కాదు అడ్మినిస్ట్రేటివ్ సెట్ అప్ కోసం ఎప్పుడు ట్రాన్స్‌ఫర్ చేస్తావుంటాము. దానికి అనవసరంగా ఒక ఆఫీసరుని తీసుకొచ్చి ఈ సభలో చెప్పడం అంత భావ్యం కాదు, వారి సర్వీసెస్ ఎక్కడెక్కడ అవసరం వుంటుందో అక్కడ ఉపయోగించుకుంటాము. వారికి అవసరం ఉన్నవాళ్లను అందరిని అక్కడ వేస్తామా ఏమిటి? రెండున్నర సంవత్సరాలు అయినది, ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారు ఎక్స్‌ఎంఎల్ఏ ఆరోగ్యం గురించి చూడండి.

DR. KODELA SIVA PRASADA RAO: I will enquire into it, Madam.

మేడమ్ స్పీకర్: మెడికల్ అండ్ హెల్తు మంత్రిగారు చెప్పాలి కాని హోం మినిష్టర్‌గారు ఎట్లా చెబుతారండి ఎక్స్ ఎంఎల్‌ఏ ఆరోగ్యం గురించి.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, ఈ రోజు ఫిబ్రవరి 21వ తేదీ పురస్కరించుకొని మాతృభాషా దినోత్సవంగా ప్రపంచం మొత్తం కూడా జరుపుకుంటున్నారు. యునెస్కోయొక్క విజ్ఞప్తి మేరకు అన్నీ దేశాలు కూడా ఈ రోజు మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ నేపద్యంలో పొట్టిశ్రీరాములు యొక్క త్యాగ ఫలితంగా దేశంలోనే మొదట భాషాయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు జరిగింది. యునెస్కో యొక్క హెచ్చరికలు కూడా చూసినట్లయితే రాబోయే 20 సంవత్సరాలలో 6 వేలపైగా మాతృ భాషలు అన్నీ కూడా పూర్తిగా కనుమరుగయ్యేటటువంటి ప్రమాదం వుంది. ప్రభుత్వం యొక్క తప్పుడు విధానలవల్ల మాతృభాష అమలులోకి రాలేదు. ఉన్నటువంటి వైఫల్యాలవల్ల అనేక రాష్ట్రాలలో దేశాలలో ఈ పరిస్థితి రాబోతుంది . రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను అమలు చేస్తునందుకు అభినందిస్తున్నాను. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో తెలుగును విధంగా మొదటి భాషగా పాఠ్యాంశాలలో పరిగణించాల్సిన అవసరం వుంది. తెలుగేతర భాష ఉన్న వారికి ప్రభుత్వ పరంగా ఏదో ఒక రకంగా సహాయం పొందేటటువంటి ప్రతి పాఠశాలలో కూడా కనీసం రెండవ భాషగా తెలుగును పరిగణించాల్సిన అవసరం వుంది. లేనట్లయితే పూర్తిగా పాఠశాలల్లో తెలుగు భాష చదవకుండానే ఉత్తీర్ణులయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. ఈ రోజు జాతీయ భాష హిందీ, కేంద్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుంది, కొత్త పదాలు నేర్చుకోడానికి అన్నీ ప్రభుత్వ శాఖలు కృషి చేస్తున్నాయి. రాష్ట్రంలో అన్నీ శాఖలో తెలుగును అమలు చేయడానికి అట్లాగే శాసన సభ దీని మీద ప్రతిజ్ఞ తీసుకొనే విధంగా చేయాలని మిమ్ములను కోరుతున్నాను. పొట్టిశ్రీరాములు పేరు మీద నెల్లూరు జిల్లాను ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు: అధ్యక్షా, యునెస్కో వారు కూడా మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించడం జరిగింది. మన రాష్ట్రంలో వారు చెప్పినట్లుగా పాఠశాలల అన్నిట్లో ప్రతిజ్ఞ చేసేటటువంటి కార్యక్రమం తీసుకోవడం జరుగుతోంది. ఈ సంవత్సరం ప్రాథమిక పాఠశాలల్లో తెలుగును తప్పకుండా అధ్యయనం చేసే విధంగా చర్య తీసుకుంటాము. అంతే కాకుండా మన అసెంబ్లీ ప్రొసిడింగ్సు అన్నిటిని కూడా ఖచ్చితంగా తెలుగును అమలు పర్చే విధంగా మన ప్రతిజ్ఞే కాదు ఆచరణలో అందరం అనుకొంటున్నాము. ఆ రోజు ఆవేశంగా పెద్దలు ఎన్.టి. రామారావుగారు ఉన్నప్పుడు నిర్ణయం తీసుకున్నాము, ఆచరణలో మాత్రం కొద్దిగా తగ్గుతావుంది. వీలైనంతవరకు కూడా మనం అమలుపర్చడానికి ఈ సభ కూడా ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని ముందుకు వెళ్లాలని మిమ్ములను, లక్ష్మణ్‌గారు చెప్పినట్లు అందరిని నేను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: Tea break for ten minutes.

(The House adjourned for tea break for ten minutes, at 10.46 a.m.)

(తేనీటి విరామానంతరం సభ ఉదయం **11.03** గంటలకు తిరిగి సమావేశమైనది. గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. DEPUTY SPEAKER: All the papers deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Report of the Commission of Inquiry on the incident of murder of Sri Mohammed Azam Ali, S/o. Khasim Ali, R/o. Nalgonda Town on 18-2-2001 together with the memorandum of action taken thereon, as required under Section 3 (4) of the Commissions of Inquiry Act, 1952.

2. A copy of the 39th Annual Report of Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 1999-2000, in compliance with Section 619-A (2) of the Companies Act, 1956.

3. A copy of the 27th Annual Report of Sponge Iron India Limited for the year 2001-2002, in compliance with Section 619-A (2) of the Companies Act, 1956.

## గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన పై చర్చ

(కొనసాగింపు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, కొత్త గవర్నర్‌గారు వచ్చారు. వారి మొదటి ప్రసంగం గురించి మేము చాలా ఆశించాము. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న కరువు తదితర సమస్యలకు, సవాళ్లకు వినూత్నమైన పరిష్కారాలు లభిస్తాయని రాష్ట్ర ప్రజలు గంపెడు ఆశతో ఎదురుచూశారు. కాని వారి ప్రసంగం మమ్మల్ని నిరాశపరచిందని చెప్పటానికి విచారిస్తున్నాను. వరుసగా గత 4 సంవత్సరాలనుండి కరువుతో విలవిల్లాడుతున్న ప్రజలు రోజురోజుకు మరింతగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్న

విషయం తెలిసిందే. మన పెండింగ్ ప్రాజెక్ట్‌ల విషయంలో ఏవిధమైన కదలిక లేదు. విద్యుత్ పరిస్థితి చూద్దామంటే చాలా ఇబ్బందికరంగా ఉంది. అదేవిధంగా సాగునీరు, త్రాగునీరు పరిస్థితి తక్కువేమీ కాదు. నీరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన తరువాత కూడా పంటలు వేసుకున్న రైతులను దగాచేసినట్లు కనపడుతోంది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చుకాకుండా పోయాయి. తీవ్రవాద కార్యకలాపాలు పెచ్చుమీరిపోయి అమాయక ప్రజలను మతోన్మాదం పేరుతో ఊచకోతకు గురిచేస్తున్నారు. ప్రాధాన్యతా ప్రాతిపదికన లేక పనితీరు ప్రాతిపదికన, ఏ ప్రాతిపదికన కేటాయింపులు జరపాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకుండా ఉన్నది. రోజురోజుకు ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఈ రకమైన సమస్యలు మన ముందుంటే గవర్నర్‌గారి ప్రసంగంలో వాటికి పరిష్కారాలు, సమాధానాలు మనకు కన్పించలేదు. గవర్నర్‌గారి ప్రసం గం నిరాశ కల్గించిందని తెల్పటానికి విచారిస్తున్నాను. రాష్ట్రంలోని కరువును చూస్తే చాలా భయం వేస్తున్నది. చాలా గ్రామాల్లో త్రాగటానికి నీరు లేదు. కనీసం దూర ప్రాంతాలనుండి తెచ్చుకుందామన్నా పశువులకు ఏవిధంగా నీరు ఇవ్వాలో అర్థంకావటంలేదు. వాటికి పశుగ్రాసం కూడా లేదు. అందుకే వాటిని కబేళాలకు తరలిస్తున్నారు. ఇక పనులు లేక మనుష్యులు సమీపంలోని పట్టణాలకు వలసలుపోతున్నారు. అక్కడ కూడా త్రాగునీరు లేక వారు ఇబ్బందులుపడుతున్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న ఈ నీటి సమస్యను ఏవిధంగా పరిష్కరించాలో గవర్నర్‌గారి ప్రసం గంలో తెలియచేయలేదు. కరువు వచ్చినప్పుడు మనం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాము. అందులో దీర్ఘకాలిక కార్యక్రమాలు కొన్ని, తాత్కాలిక కార్యక్రమాలు కొన్ని. మనం దీర్ఘకాలిక కార్యక్రమాలు ఏవైతే చేపట్టాలని అనుకుంటున్నామో వాటిని చేపట్టకపోవటం కేవలం టెంపరరీ ఇష్యూస్ మీదనే ఖర్చు పెట్టటం జరుగుతోంది. అందుకని ఈరోజు త్రాగటానికి కూడా నీరులేకుండా పోతున్నది. గ్రామాల్లోని పరిస్థితి చూస్తే గత 4, 5 సంవత్సరాలుగా కరువుకు గురికావటంవల్ల వందలు, వేలు, కోట్లు ఖర్చుపెట్టి పనికి ఆహారంవంటి పథకాలద్వారా పనులు కల్పించటానికి రూ.4,000 కోట్లు విలువైన పనులు కల్పించటం జరిగింది. కాని ఆ పనులు సక్రమంగా జరిగాయా, లేదా అన్నదానిగురించి ఇంతవరకు ఎటువంటి పర్యవేక్షణ లేదు. దానిగురించి మేము చాలాసార్లు ప్రస్తావించటం జరిగింది. అదేవిధంగా సోషల్ ఆడిట్ చేయాలని కూడా కోరటం జరిగింది. అలా చేయనందువల్లే ఆ పనులు సక్రమంగా జరగక నాణ్యతా లోపాలు జరిగాయని తెలియచేస్తున్నాను. గ్రామాల్లో జరిగే పనులలో మనం ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలని ప్రభుత్వం కూడా విశ్వసిస్తున్నది. కాని ఆ పనుల పర్యవేక్షణలో సరైన చర్య తీసుకోనందువల్ల అనేక అవకతవకలు బయటకు వచ్చాయి. అదేవిధంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పనులలో పర్యవేక్షణ లేదు. అదేవిధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాల్లో కూడా ప్రభుత్వ పర్యవేక్షణ లోపించింది.

ఉ.11.10

కాబట్టి వీటిని మనం లోకల్‌గా సోషల్ ఆడిటింగ్ చేయటంవల్ల కొన్ని ఇంపార్టెంట్ పనులు ప్రాపర్‌గా జరగటానికి వీలుంటుంది. కరువు వచ్చిన ఈ సందర్భంలో మనం రెండు ఇష్యూస్‌క్రింద దీనిని డీల్ చేయాలి. అందులో 1) టెంపరరీ మెజర్స్ 2) పర్మనెంట్ మెజర్స్. అక్కడ ఉన్న కూలీలు వలసపోకుండా వారికి టెంపరరీగా పనులు కల్పించేందుకు ప్రయత్నించాలి. బేసిక్ ఎమినిటీస్, త్రాగునీరు సౌకర్యం కల్పించాలి. ముఖ్యంగా త్రాగునీరు సౌకర్యం కల్పించాలి. ఈ కరువువల్ల అనేకమంది రైతులు నష్టపోతున్నారు. పంట నష్టపోయేవారికొరకు కేంద్రప్రభుత్వం పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. పంటల భీమా పథకంలో జిల్లాను యూనిట్‌గా తీసుకోవాలా, మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలా అనేది మనం నిర్ణయించలేదు. కొన్ని ప్లేసెస్‌లో రెండు జిల్లాలను ఒక యూనిట్‌గా, కొన్ని ప్లేసెస్‌లో మండలాలను యూనిట్‌గా తీసుకుంటున్నారు. దానివల్ల రైతులు నష్టపోతున్నారు. దీనిని సరిచేయాలి. పంటల భీమా పథకానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రీమియం చెల్లించకపోవటంవల్ల ఈనాడు రైతులకు కొద్దిపాటి ఉపశమనం కూడా లభించలేదు. ఆ ఉపశమనం వారికి కలుగచేయాలి. ఈ పథకం ఈరకంగా ఉంది, దీనిని సద్వినియోగం చేసుకోండనే ప్రచారమే లేదు. చాలా విషయాలపై మనం ప్రచారం చేస్తున్నాము. దీనిని ఎందుకు ప్రచారం చేయటంలేదు? మనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ప్రీమియం ఎందుకు చెల్లించటంలేదని అడుగుతున్నాను. నష్టపోయిన పంటలకు, రైతులకు

సబ్సిడి ఇస్తామని అంటున్నాము. క్రొత్తగా వేసుకున్న పంటలు నష్టపోయినట్లయితే వాటికి మాత్రమే సబ్సిడి ఇస్తామని అంటున్నారు. పోగొట్టుకున్న పంటకు కూడా నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాము. దీనిగురించి ఆలోచించాలి.

గ్రామాలలో త్రాగునీరు లేదు. ఎంత దుర్భరమైన పరిస్థితి ఉందంటే మన ఛీఫ్ విప్ వెంకటరావుగారి నియోజకవర్గంలో బోర్లు వేద్దామంటే ఉప్పునీరు పడుతున్నాయి. బోర్లు వేస్తే పైసలు ఇస్తామంటున్నారు. బోర్లలో ఉప్పునీరు వస్తే ఏమి చేయాలి? వెనుకబడిన తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోని కొన్ని గ్రామాల్లో మాత్రమే ఇంతకుముందు ఫ్లోరైడ్ సమస్య ఉండేది. కరువు మూలంగా నీరు అట్టడుగున వెళ్లటంవల్ల ఈ ఫ్లోరైడ్ సమస్య నేడు ఇంకా ఎక్కువ గ్రామాలకు వ్యాపించింది. మనం ఎంతో డబ్బు ఖర్చు చేస్తున్నాము కాబట్టి త్రాగునీటి సమస్యను పర్మనెంట్‌గా సాల్వ్ చేసే పద్ధతిలో పనులు ప్రారంభించాలి. ఈ సమస్య మూలంగా గ్రామాలకు గ్రామాలు ఖాళీచేసి వెళ్లే పరిస్థితి రాకుండా చూడాలి.

గత సంవత్సరం కేంద్రప్రభుత్వం పనికి ఆహార పథకం క్రింద రూ.4000 కోట్లు విలువైన బియ్యం ఇచ్చింది. కొన్ని గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తి అయినప్పటికీ వారికి బియ్యం ఇవ్వటంలేదు. పనులు కావలసి ఉన్న గ్రామాల్లో బియ్యం ఉన్నప్పటికీ పనులు చేయటంలేదు. బియ్యం ఇంకా లిఫ్ట్ చేయలేదని పేపర్లలో వార్తలు రావటం చూస్తున్నాము. బియ్యం ఉన్నప్పటికీ పనిచేసినవారికి ఇవ్వటంలేదు. కూపన్స్ ఇచ్చి నెలలు గడుస్తున్నా బియ్యం ఇవ్వటంలేదు, వాటిని సద్వినియోగం చేయటంలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఎసెట్స్ క్రియేట్ చేయమని కేంద్రప్రభుత్వం చెప్పింది. ఆవిధంగా ఎన్ని ఎసెట్స్ క్రియేట్ చేశారు, ఏవిధంగా లబ్ది చేకూర్చారనే విషయం ఒకసారి ఎసెస్ చేసుకోవాలి.

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో సాగునీరు తక్కువగా ఉంది కాబట్టి ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, నీటి చుక్కలద్వారా ఇరిగేషన్ చేయాలనే ఆలోచన చేయటం జరిగింది. దానిని బాగా పెంచాలి. స్ప్రింక్లర్స్‌ద్వారా చేసే డ్రిప్ ఇరిగేషన్ ఆవశ్యకత ఎంతో ఉంది. దీంట్లో పారదర్శకతతో నిజమైన లబ్దిదారులు ఎంపికయ్యేట్లు, వారికి పని దొరికేట్లు చూడాలి. ఇవన్నీ గ్రామాల్లో చేపట్టవలసిన టెంపరరీ వర్క్స్.

పర్మనెంట్‌గా ఈ రాష్ట్రం సస్యశ్యామలం కావాలంటే, ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా కావాలంటే మనవద్ద పెండింగ్ ప్రాజెక్ట్స్ టేకప్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉనది. పెండింగ్ ప్రాజెక్ట్స్ అనగానే మనం పెద్దపెద్ద ప్రాజెక్ట్‌లనే ముందు మాట్లాడతాము. కాని మన చేతుల్లో ఉండే చిన్నచిన్న సమస్యలను సాల్వ్ చేసుకునే దిశవైపు ఆలోచన చేయటంలేదు. చిన్నచిన్న సమస్యలను సాల్వ్ చేసుకుని చిన్నచిన్న ప్రాజెక్ట్‌లను పూర్తిచేసుకుంటే ఎన్నో ఎకరాలు సారవంతమవుతాయి. అనేక సంవత్సరాలనుండి వాటిని మనం పూర్తిచేసుకోవటంలేదు. మనకు నెయిబరింగ్ స్టేట్స్‌తో పరిష్కారం చేసుకోవలసిన చిన్నచిన్న ఇష్యూస్ ఉన్నాయి. సింగూర్ ప్రాజెక్ట్ ఉన్నది. అక్కడ ముంపు ప్రాంతంలో ఒక వంతెన నిర్మాణం చేయమని కర్ణాటక వారు అడిగారు. అందుకు రూ.5.3 కోట్లు ఖర్చవుతుంది. ఇప్పటికి 20 సంవత్సరాలు అయినది. రూ.20 కోట్లకు ఖర్చు పెరిగిపోయిందిగాని ఇప్పటివరకు వంతెన నిర్మాణం పూర్తికాలేదు. ఈవిధంగా చేస్తే వారితో మనకు సఖ్యత ఎట్లా ఉంటుంది? ప్రక్క రాష్ట్రాలతో పేచీ లేకుండా ఉండాలంటే ఇటువంటి చిన్న చిన్న నిర్మాణాలు పూర్తిచేయాలి. మనకు కమిట్‌మెంట్ ఉండాలి. రూ.20 కోట్లు వరకు అది పెరిగేదాకా ఎందుకు చేయలేదు? జూరాల ఉంది. అక్కడ రూ.560 కోట్లు ఖర్చుపెట్టాము. 11 టి.ఎం.సి.ల నీరు మనకు రావాలి. కేవలం 6 టి.ఎం.సి.ల నీరు మాత్రమే ఈనాడు నిల్వ చేసుకుంటున్నాము. కారణం ఏమంటే కర్ణాటక ముంపు ప్రాంతంలో ఉన్న భూమికి రూ.12.5 కోట్లు మనం ఇవ్వాలి. ఆ డబ్బు అడినప్పుడే ఇచ్చి ఉంటే మనకు సమస్య తీరిపోయేది. అప్పుడు ఇవ్వలేదు కాబట్టి ఇప్పుడు రూ.45 కోట్లు కావాలని వారు అంటున్నారు. దీనికి ఎవరు బాధ్యులు? నిర్ణయం తీసుకునేప్పుడే సక్రమంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. లక్షా ఇరవై వేల ఎకరాలు సాగులోకి రావలసి ఉండగా దీనివల్ల కేవలం డెబ్బై వేల ఎకరాలు మాత్రమే పరిమితం కావటం జరిగింది. 50,000 ఎకరాల్లో సంవత్సరంపాటు పంట పండించి ఉంటే ఈనాడు ఆ రూ.5.3 కోట్లు ఒక్క

సంవత్సరంలోనే వచ్చేవి. దీనికి బాధ్యులు ఎవరు? కాబట్టి ఆలోచించాలి. రాజోలుబండ డైవర్షన్ స్కీమ్ ఉన్నది. 85,000 ఎకరాలు సాగులోకి రావలసి ఉండగా 50,000 ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చింది. కాలువల్లో పూడిక తీయకపోవటంవల్ల 35,000 ఎకరాలు సాగులోకి రాలేదు. ఆ పూడిక మీరు తీయాలంటే, మీరుతీయాలనే పేచీ ప్రక్క రాష్ట్రం వారితో ఉన్నది. పూడిక తీయకపోయినట్లయితే సపరేట్‌గా మరొక కెనాల్ త్రవ్వుకుంటామంటున్నారు. ఆ 35,000 ఎకరాలు సాగులోకి వచ్చినట్లయితే పెట్టిన పెట్టుబడి ఎప్పుడో వెనక్కు వచ్చి ఉండేది. వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు నీరు దొరికేది, రైతు కూలీలకు పని దొరికేది. ఈ విషయాలన్నీ మనం ఎందుకు పరిగణనలోకి తీసుకోవటంలేదు? జంఘావతిపై ఒరిస్సాతో సమస్య ఉన్నది. గత 20 సంవత్సరాలుగా 100 ఎకరాల భూమి ఎవరిదంటే ఎవరిదనే పేచీ ఉన్నది. 100 ఎకరాలు ఎవరిదైతే వారు తీసుకుందాం, మీకు వస్తే మేము కాంపెన్‌సేషన్ ఇస్తాము, మాకు వస్తే మీరు కాంపెన్‌సేషన్ ఇవ్వండని ఒక మాట అనుకుని దానిని పూర్తిచేయవచ్చు కదా? ఏదో ఒకరకంగా ఒక వంతెన అక్కడ కట్టాలి. ఒరిస్సా వారు అడుగుతున్నారు. దీనిని పరిష్కరించలేమా? పెద్దపెద్ద ప్రాజెక్ట్‌లు, నదులకు సంబంధించి ముఖ్యమంత్రుల మీటింగ్స్ పెట్టుకుని సాల్వ్ చేసుకుంటున్నాము. చిన్నచిన్నవి ఎందుకు సాల్వ్ చేసుకోవటంలేదు. దీనివల్ల వేల ఎకరాలు సాగులోకి రాకుండా ఎన్నో సంవత్సరాలనుండి నష్టపోతున్నాము. ఎన్ని పంటలు నష్టపోతున్నామో ఒక్కసారి ఆలోచించాలి.

ఉ.11.20

అదే రకంగా లెండి ప్రాజెక్టు వుంది . ఎంత నీటిని ఎవరెవరు ఏవిధంగా పంచుకోవాలి, ఎంత భూమిని పరిహారంగా ఇవ్వాలనే విషయంపై దశాబ్దాల తరబడి మహారాష్ట్రతో పేచీ వుంది. అదే రకంగా పెనుగంగ, వంశధార ఫేజు-2 కూడా వున్నాయి. వీటన్నింటిని పరిష్కారం చేసుకోలేదు. ఉన్న చిక్కులను, సమస్యలను ఎందుకు సత్వరమే పరిష్కారం చేయడం లేదు, దీనికి బాధ్యులెవరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అడుగుతున్నాను . ఇవి కాకుండా గవర్నమెంటు కొన్ని ప్రాజెక్టులకు కమిట్‌మెంటు ఇచ్చింది. మేము మాపార్టీ తరఫును మొదటి నుంచీ చెబుతున్నాం, గోదావరీ నదీ జలాల సద్వినియోగమే ఈ ఆంధ్ర రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని. వాటిని సద్వినియోగం చేసుకోనంతవరకు మనం ప్రోగ్రెసివ్‌గా ముందుకు పోలేమని చెప్పాం, ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా తయారుచేయలేమని అంటున్నాం . అందుకుని పాద యాత్రలు చేశాం, సస్యశ్యామల యాత్రలు చేశాం . మేము ముందు పాద యాత్రలు చేసినపుడు గోదావరి అథారిటీ వేశారు. కాని దానికి ప్రత్యేకమైన ప్రతిపత్తిని కల్పించలేదు. ఇంతకు ముందు కూడా ఈ విషయం గురించి అడిగాము. కాని ఇంతవరకు జవాబు లేదు. తర్వాత దేవాదుల ప్రాజెక్టుకు పునాది వేశారు. దానికి పునాది వేసి ఒకటిన్నర సంవత్సరం అయింది. దాని ప్రోగ్రెస్ ఏమిటి? దానికి వంద కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు. కాని తర్వాత పేపర్లతో చూస్తే, ఆ వంద కోట్లు ఎస్టిమేట్ చేయడానికి, ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడానికని చెబుతున్నారు. కాబట్టి మనం చెబుతున్నది ప్రజలు విశ్వసించాలంటే మనం పనులు చేపట్టాలి. అంతేగాకుండా ప్రాజెక్టులకు సంబంధించిన నీటి విషయంలో ఏ సంవత్సరానికి సంబంధించిన నీరున ఆ సంవత్సరంలోనే సద్వినియోగం చేసుకోవాలి. సద్వినియోగం చేసుకోకపోతే అది తిరిగి వచ్చేది కాదు. అదే మినరల్స్ అయితే ఎన్ని సంవత్సరాల తర్వాతైనా వాడుకోవచ్చు . కాని నదిలో వున్న నీరు ప్రతి సంవత్సరం వృథాగా సముద్రంలో కలిస్తే ఆ నీటిని తిరిగి సముద్రం నుంచి తెచ్చుకోలేము. ఆవిధంగా జరిగే వృథాను నివారించడానికి చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం చాలా నీరు సముద్రంలోకి వృ థాగా పోతోంది. కాబట్టి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆ నీటిని సద్వినియోగం చేసుకోవడానికి గోదావరి నదిపై ప్రాజెక్టులను వెంటనే ప్రారంభం చేసి పూర్తి చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఆలమట్టి కి సంబంధించిన విషయంలో కొత్త ట్రిబ్యునల్ అవసరంపై డిస్కస్ చేసి వేయాలని చెప్పి చివరికి నిర్ణయం చేశా ం . ఆ సందర్భంలో కొన్ని ఇష్యూస్ రెయిజ్ చేయడం జరిగింది. దాని విషయంలో కూడా................

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, గోదావరి వాటర్ యుటిలైజేషన్‌పై ఏవైతే చర్యలు తీసుకోవాలో వాటిని తీసుకోలేదని చాలా స్పష్టంగా చెప్పారు. గోదావరి వాటర్‌కు సంబంధించి నేషనల్ ప్రాజెక్ట్సు ను తీసుకోవాలన్నది చాలా పొలిటికల్ పార్టీస్‌కు, పొలిటికల్ లీడర్స్‌కు కలిగిన అభిప్రాయం . కాబట్టి దీనిపై బిజెపి ఏవిధంగా రియాక్ట్ అవుతోందో చెప్పాలని వారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, నేషనల్ ప్రాజెక్టులు అనేవి లేవు. ఆవిషయాన్ని సురేష్ రెడ్డిగారు గుర్తు పెట్టుకోవాలి. ఇంతకుముందే సెంట్రల్ గవర్నమెంట్ ఈవిషయాన్ని చెప్పడం జరిగింది. ఈ హౌస్‌లో కూడా చర్చించాం . ఇటువంటి ప్రాజెక్టులు లేవని చెప్పినప్పటికీ, దాన్ని మళ్లీ అడిగి ప్రొలాంగ్ చేయడానికో, పోస్ట్‌పోన్ చేయడానికో, కేంద్ర ప్రభుత్వం మీద బురద చల్లడానికో మీరు ప్రయత్నం చేస్తే అది అయ్యేది కాదు. ఏదైతే చేస్తామో అదే చెబుతాం . భీమా ఎత్తిపోతల పథకం, హంద్రీ-నీవా ల విషయంలో కూడా వెంటనే ప్రభుత్వం చర్యలకు చేపట్టాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఏ ప్రాజెక్టులో అయితే నీళ్లున్నాయో అక్కడ నీటిని కాల్వల ద్వారా ఇస్తున్నాం . అయితే భూమిలో వున్న నీటిని పైకి తోడి వ్యవసాయం చేసుకునే రైతులకు ఇచ్చే కరెంటుకు సంబంధించి మనం ఇచ్చిన కమిట్‌మెంట్ ఏదైతే వుందో దాన్ని మనం సక్రమంగా నెరవేర్చడం లేదు. దాన్ని సరిగా ఇప్లిమెంటు చేయడం లేదు. కాబట్టి దీని గురించి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. గ్రామాలలో మాకు కరెంటు రాత్రి పూట కాదు, పగలు పూట ఇవ్వాలని అన్నారు. రాత్రి పూటైతే పురుగు పుట్రా వుంటాయి కాబట్టి సరిగా చేయలేకపోతున్నాం, పగలు పూట ఇవ్వండని అడిగితే, లేదు రాత్రి, పగలు మొత్తం తొమ్మిది గంటలు ఇస్తామన్నారు. కాని ఆ తొమ్మిది గంటలు కూడా ఎక్కడ ఇస్తున్నారు? మేము టైమింగ్స్ డిక్లేర్ చేసి సక్రమంగా ఇస్తామన్నారు కాని ఇంప్లిమెంటేషన్‌లో మాత్రం అది జరగడం లేదు. ఒకవేళ మీరు కరెంటు ఇచ్చినా క్వాలిటీ కరెంటు ఇవ్వడం లేదు. మీరు చెప్పిన తొమ్మిది గంటల పాటు రావడం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు కొన్ని ప్రాంతాలలో ఐదారు గంటలు కూడా సక్రమంగా కరెంటు రావడం లేదు. లో ఓల్టేజీ సమస్య వల్ల మోటార్లు కాలిపోతున్నాయి. ఇంతకు ముందు కూడా చెప్పాం, ఎలక్ట్రిసిటీ సక్రమంగా ఇవ్వడానికి సంబంధిత అధికార్ల మీద రెస్పాన్సిబలిటీ ఫిక్సప్ చేయమని. ఒకవేళ ఈ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు మూలంగా రైతులు గనుక నష్టపోతే వాళ్లకు నష్టపరిహారం ఇప్పించే పద్ధతిని ఆలోచన చేసి, దానికి బాధ్యులను డిపార్టుమెంటు వాళ్లను చేయమని చెప్పడం జరిగింది. దాని విషయంలో ప్రభుత్వం స్పందించాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఈ ఎలక్ట్రిసిటీ బిల్స్ విషయంలో బలవంతపు వసూళ్లు చేయమని, ఎవ్వరూ కూడా బలవంతం చేయడం లేదని, అదే విధంగా ఎలక్ట్రిసిటీ అవసరం లేని ప్రాంతాలలో, పంటలు వేసుకోని వాళ్లు సర్వీసులను సరెండర్ చేస్తే అసలే బిల్స్ కలెక్ట్ చేయమని అన్నారు. చాలా బాగుంది. కొన్ని ప్రాంతాలలో పంటలు వేసుకోరు కాని ఏ ఐదు, పది నిముషాలో వచ్చే కొద్దిపాటి నీటిని పశువుల త్రాగునీటి కోసం మోటార్లను ఉపయోగించి తోడుతున్నారు. ఉన్నటువంటి మోటార్లను, సర్వీసులను మీకిచ్చేస్తే ఆ పశువులకు నీరు ఎవరు త్రాపుతారు, ఎలా తాపాలి? ఇది ఒక బేసిక్ ఇష్యూ . పశువులను కాపాడాలి కాబట్టి మోటార్లు అక్కడ అవసరం వుంది. నిజానికి ఎవరైతే వ్యవసాయం చేస్తున్నారో వాళ్లను బిల్స్ కట్టమనండి. వ్యవసాయం చేయకుండా కేవలం త్రాగునీరు కోసం ఎక్కడైతే మోటార్ల కోసం కరెంటు వాడుతున్నారో దాన్ని కూడా మొత్తం వ్యవసాయం చేసినట్లుగా భావించి బిల్స్ కట్టమని అడుగుతామనడం సరైనది కాదని మనవి చేస్తున్నాను. బలవంతపు వసూళ్లను నిలుపు జేయడం, కేవలం త్రాగునీటికోసం కరెంటు వాడుకునే వాళ్ల దగ్గర నుంచి బిల్స్ వసూలు చేయకుండా వుండడం వంటి వాటిని స్ట్రిక్ట్‌గా అమలు చేయాలి. అదే విధంగా వ్యవసాయం చేయనటువంటి వాళ్లకు కూడా మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను. ఈరోజు కరెంటు లేదు, లేదని అంటున్నారు. ఇంకొకవైపు ఎన్‌టిపిసి నుంచి – మనకున్నటువంటి తప్పుడు సమాచారం వల్ల, ప్రాపర్‌గా రెప్రజెంట్ చేయనందు వల్ల అక్కడి నుంచి రావలసిన విద్యుత్ సక్రమంగా రావడం లేదని కాంగ్రెస్

వాళ్లు అంటున్నారు, దీని విషయంలో ప్రభుతవం వివరణ ఇవ్వాలి. అక్కడి నుంచి రావలిసినంత విద్యుత్ రాకపోవడానికి, కోత పడడానికి ఎవరు కారణమో చెప్పాలని కోరుతున్నాను.

ఇక సాగునీటి విషయానికి వస్తే, ఇస్తామన్నటువంటి సాగు నీరును ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది కదా! నాగార్జున సాగర్ క్రింద ముందు ఇస్తామని చెప్పి నీటిని వదలిపెట్టారు. అయితే తర్వాత లేదని నిర్ణయం మార్చుకుని ఆపేశారు. గోదావరి జిల్లాలకు నీరు ఇస్తామని చెప్పారు. ఈరోజు అక్కడ రెండున్నర లక్షల ఎకరాలలో పంటలు పొట్టల మీద వున్నాయి. ఈ సమయంలోనే పంటలకు ఎక్కువ నీరు కావాలి. అయితే ఇప్పుడు నీరు లేదని అంటున్నారు. ఆ రైతులు ఏమి కావాలి? ఇంట్లో వున్న విత్తనాలు భూమిలో పోశారు, ఇంట్లో వున్న సొమ్మును తీసుకొచ్చి ఇన్‌పుట్ క్రింద ఖర్చు చేశారు. ఉన్నది పోయింది, రావలసింది రాలేదు. దీనికి బాధ్యులెవరని అడుగుతున్నాను. ఎన్ని ఎకరాలకైతే ఇస్తామని మీరు చెప్పారో అన్ని ఎకరాలకైనా నీరు ఇవ్వకపోతే ఎలా? తోటలు వేసుకుంటే కరెంటు ఇస్తామని చెప్పారు. మీరు చెప్పిన దాన్ని నమ్మి రైతులు తోటలు వేసుకున్నారు. తోటలు వేసుకున్న వాళ్లకు కూడా మీరు కరెంటు ఇవ్వడం లేదు కదా!
ఉ. 11.30

కరెంట్ ఇవ్వకపోతే తోటలు ఎండిపోతాయి, తోట అంటే మామూలు పంటలాగా రెండు, మూడు నెలలో వచ్చేది కాదు. ఒక తోట పెరగాలంటే కనీసం 5, 6 సంవత్సరాలకు కాతకు వస్తుంది. 5, 6 సంవత్సరాల తరువాత కాతకు వచ్చిన తోట నీరు లేక ఎండిపోతే మళ్లీ ఎంత పెట్టుబడి అవుతుంది, ఎన్ని సంవత్సరాలు వృధా అవుతాయో ఆలోచన చేస్తున్నారా అని అడుగుతున్నాను. తోటల్ని వేయండి, కమర్షియల్ క్రాప్స్ వేయండి అని మీరే ఎంకరేజ్ చేసారు, కాని ఈనాడు కరెంటు ఇవ్వకపోతే వారు తోటలను ఎలా వేస్తారని అడుగుతున్నాను. ఈరోజు గోదావరి జిల్లాలలో రెండున్నర లక్షల ఎకరాలకు ఇస్తామన్నారు, దానికి లాజిక్ లేదు. అక్కడ 8, 10 లక్షల ఎకరాలలో పంటలు వేయాలన్నారు, కాని రెండున్నర లక్ష ఎకరాలకే నీరు ఇస్తామంటున్నారు. ఆ రెండున్నర లక్షల ఎకరాలకు కూడా ఎక్కడ ఇవ్వాలనే విషయానికి వస్తే ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు వేస్తున్నారు. కొందరికి అయితే కరవు వస్తే పండగలాగా వుంటోంది, కరవును అడ్డుపెట్టుకొని అక్కడ డబ్బులు కూడా వసూలు చేస్తున్నారనేది మాకు ఉన్న సమాచారం . రైతులను దోచుకొంటున్న ఈ విధానాన్ని ఆపుచేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. రైతులకు నీళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వనటువంటి వారిని ఏం చేయాలి, ఈ ప్రభుత్వం దానికి ఏం సమాధానం చెపుతుందని అడుగుతున్నాను. ఏదైనా మీటింగ్స్ వున్నప్పుడు ముఖ్యమంత్రిగారు పవర్ పాయింట్ ఒకటి చూపిస్తుంటారు, చాలా బాగుంటుంది. వారు చూపెట్టేదానిలో ఒక అంశం చదువుతాను. People centered Governance Guiding Principles లో "People are entitled to apology , explanation and remedial action, if the promised standards of service is not delivered". ఇక్కడ ప్రామిస్ ఏమి చేసారు, రైతులకు నీళ్లు ఇస్తామని ప్రామిస్ చేసారు, అయితే ఇప్పుడు పొట్టల మీదికి వచ్చిన పంటలకు నీళ్లు లేవని అంటున్నారు. దీనికి ఎవరు అపాలజీ చెపుతారు, ఎవరు ఎక్స్‌ప్లనేషన్ ఇస్తారు? మాకు చేతకాదు, మేము ఇవ్వలేకపోతున్నాము అంటే ఎట్లా కుదురుతుంది? You have to take the responsibility.

ఇక రెండవ విషయం మనకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఉంది. పూరర్ సెక్షన్స్ అప్‌లిఫ్ట్‌మెంట్ కొరకు సోషల్ వల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేస్తున్నాం . గత సంవత్సరం మన బడ్జెట్ చూసినట్లయితే 30 కోట్ల రూపాయలు బడ్జెట్ ఎస్టిమేట్ వేసారు, దానిని రివైజ్ చేసి ముసాయిదా బడ్జెట్‌లో 50 కోట్ల రూపాయలు చూపించారు. కాని వాస్తవానికి ఒక్క నయాపైసా కూడా రిలీజ్ చేయలేదు. బడ్జెట్ ఎస్టిమేట్‌లో 30 వేల కోట్ల రూపాయలు చూపించి, దానిని 50 వేల కోట్ల రూపాయలకు పెంచామని చెప్పి ఒక్క పైసా కూడా రిలీజ్ చేయకపోతే ఏరకంగా మీరు సోషల్ వల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పూర్ పీపుల్‌ను అప్‌లిఫ్ట్ చేస్తారని అడుగుతున్నాను. అదేరకంగా ఎస్.సి. ల వెల్ఫేర్ కోసం స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ ఉంది. రాజ్యాంగం ప్రకారం మనం ఖర్చుపెట్టే ప్రతి రూపాయిలో కూడా 15 పర్సెంట్ ఎస్.సి., ఎస్.టి. లకు ఖర్చు పెట్టాలి, ఇది మన బాధ్యత. అయితే సంక్షేమ శాఖ బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని కలిపి

చూపిస్తున్నారు. కేటాయింపులు చూపిస్తున్నారు కాని డబ్బు విడుదల చేయడం లేదు, ఈ స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ ఎంతవరకు అమలుజరుగుతున్నదనేది అనుమానంగానే ఉంది. మీరు సాంఘిక సంక్షేమ శాఖకు ఇచ్చే నిధులేకాకుండా ప్రతి డిపార్ట్మెంట్ కూడా తమ నిధులనుంచి 15 శాతం ఖర్చు పెట్టాలనే నిబంధన ప్రకారం చూసినట్లయితే వారికోసం 800 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలి. 800 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసివుంటే ఏ డిపార్ట్మెంట్‌వారు ఎంత డబ్బును ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ కోసం ఖర్చు పెడుతున్నారో చెప్పవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇదంతా ఒకవైపు ఉండగా మన రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న ముఖ్యమైన సమస్య తీవ్రవాదం . ఈరోజున జమ్మూ-కాశ్మీర్ తరువాత మన దగ్గరే ముఖ్యమైన అడ్డాలు తయారయ్యాయి. ఐ.ఎస్.ఐ. ఫ్రంట్ ఆర్గనైజేషన్స్ ఇక్కడ తయారయ్యాయి. వాటిని అరికట్టవలసిన అవసరం ఉంది . ఈరోజున మహబూబ్‌నగర్ జిల్లాలో బస్సును కాల్చివేస్తే అమాయకులైన ప్యాసెంజర్స్ చనిపోయారు. బెంగుళూరు రూట్‌లో రైలు పట్టాలను కోసివేసారు. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా మందిరం వద్ద బాంబును పేల్చారు, బిర్లా మందిరంపై దాడి చేసారు. అదేవిధంగా ఈ మధ్యన వరుస హత్యలు జరిగాయి. ఇవన్నీ చూసినట్లయితే అసలు మనిషి బయట నడుచుకొంటూ పోదామన్నా ఇబ్బందే. కార్లో ఎక్కించుకొని ఎక్కడ చంపివేస్తారో తెలియదు. బస్సులలో పోదామంటే కాలపెడుతున్నారు, రైళ్లలో పోదామంటే పట్టాలు కోసివేస్తున్నారు.ఈ పరిస్థితులవల్ల ప్రజలలో అభద్రతా భావం ఏర్ప డింది. దీనిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి అసెంబ్లీ సమావేశాలలో కూడా పదే పదే ఈ విషయాన్ని గురించి మాట్లాడుతూ వస్తున్నాం . కౌంటర్ ఇంటలిజెన్స్‌ను పెంచి ఇన్సిడెంట్స్ కాకముందే వీటిని అరికట్టవలసిన అవసరం ఉంది. ఇన్సిడెంట్స్‌కాక ముందు అరికట్టడంలేదు, పైగా ఇన్సిడెంట్స్ జరిగిన తరువాత కూడా వారిమీద చర్య తీసుకోలేదు. బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు కోసింది ఎవరో ఎందుకు చెప్పడం లేదని అడుగుతున్నాను. అదేవిధంగా ఈరోజు వరకు బిర్లా మందిర్‌మీద దాడి చేసింది ఎవరో ఎందుకు చెప్పడం లేదని అడుగుతున్నాను. ప్రభుత్వానికి

తెలియదా, పట్టుకోలేదా, తెలిస్తే ఎందుకు చెప్పడం లేదు? వివరాలను చెప్పి ప్రజలను అప్రమత్తం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున బడ్జెట్ ముసాయిదా పేపర్స్ ఇచ్చారు. అయితే పనితీరు ఆధారంతో తయారుచేసారా లేక ప్రధాన్యతను బట్టా? ఇది ప్రయారిటీ బేస్డ్ బడ్జెటా లేక పర్‌ఫార్మెన్స్ బేస్డ్ బడ్జెటా అనేది మాకు తెలియాలి. మీరు క్లియర్‌గా చెప్పండి. కొన్ని డిపార్ట్మెంట్ల విషయం చూసినట్లయితే, ఉదాహరణకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ విషయం తీసుకొంటే మీరు డబ్బు రిలీజ్ చేయకపోతే వారు ఎట్లా ఖర్చుపెడతారు? వారు డబ్బు ఖర్చుపెట్టలేదు కాబట్టి ఫర్‌దర్‌గా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు డబ్బు ఇవ్వరా? మీరు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు డబ్బు ఇచ్చి దానిని సక్రమమైన పద్ధతిలో నడపడానికి ప్రయత్నం చేయాలి అంతేకాని వారు ఖర్చుపెట్టలేదు కాబట్టి, రిజల్ట్స్ చూపించలేదు కాబట్టి మేము ఇవ్వము అంటే ఎట్లా? మీరు డబ్బు ఇస్తే కదా ఖర్చు పెట్టేది? బండిని గుర్రం లాగాలి కాని ఈ ప్రభుత్వం బండితో గుర్రాన్ని లాగించే ప్రయత్నం చేయడం ఏదైతే ఉందో అది సరైంది కాదని మనవిచేస్తున్నాను. పర్‌ఫార్మెన్స్ బాగుండాలి అంటే మీరు ఆరకంగా తీసుకువెళ్లాలి తప్ప పర్‌ఫార్మెన్స్ సరిగా లేదనే దానిని అడ్డం పెట్టుకొని ఈరకంగా చేయడం సరైంది కాదని మనవిచేస్తున్నాను. ఈవేళ మీరు పని తీరు అని అంటే అసలు దానికి ప్రాతిపదిక ఏమిటని అడుగుతున్నాను. మీరు కొన్ని డిపార్ట్మెంట్స్‌కు బడ్జెట్ ఎలొకేషన్‌ను పెంచారు, కొన్ని డిపార్ట్మెంట్లకు తగ్గించారు. గుడ్డిగా 10, 20 పర్సెంట్ పెంచారో, లేదంటే మంత్రులను బట్టి పెంచారో, నిజంగా అవసర ప్రాతిపదికపై పెంచారో – దేనిని ఆధారం చేసుకొని పెంచారో చెప్పవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మీరు జి.డి.పి. గురించి అంటే స్థూల రాష్ట్ర ఉత్పత్తి గురించి చెప్పారు, దానికి ఆధారం ఏమిటని అడుగుతున్నాను. మీరు 2001–2004 ప్రొజక్షన్స్ ఆధారంగా ఎక్కువ ఉత్పత్తిని చూపించి తక్కువ లోటును చూపించారు.

ఉ.11.40

ఏదైతే 2001 లో పూర్తి అయిందో దాన్ని కూడా 2002 వ సంవత్సరం యొక్క ప్రొజక్షన్స్‌లో చూపించవలసిన అవసరమేమిటి? మీరు ఇచ్చిన 2, 3 టేబుల్లో చూస్తే 2001లో పూర్తి అయిన దాన్ని మళ్లీ దాని తర్వాత సంవత్సరంలో ప్రొజక్షన్స్‌లో చూపించారు. పని తీరునుబట్టి కేటాయింపులుంటాయని మీరు చెబుతున్న దానికి హేతుబద్ధత ఏమైనా వుందా? 2003-2004 కు చెందిన ముసాయిదా బడ్జెటులో వివిధ శాఖలకు చేసిన కేటాయింపులు దేని ఆధారంగా జరిగాయో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. పని సూచికలు అడుగుతున్నాం, దాన్ని బట్టి డిసైడ్ చేస్తున్నామన్నారు. కాని రెండు సంవత్సరాల తర్వాత సూచికలు ఏవిధంగా వుండాలో దాన్ని తయారుచేస్తున్నామని మళ్లీ చెప్పడం సరైనది కాదని మనవి చేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో స్కాలర్‌షిప్స్ ఎమౌంటు దుర్వినియోగం అయింది. రూ. 40కోట్లు దాంట్లో మిస్యూజ్ అయింది. దీనికి మోత్యానాయక్ అనే వ్యక్తి కారణమని చెబుతున్నారు. ఇంకొకవైపు ఆయనకు సంబంధించిన ఫైల్స్ గల్లంతయ్యాయని అంటున్నారు. రూ. 40కోట్లు దుర్వినియోగం అయ్యాయి కాబట్టి ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు కేటాయింపులు తగ్గిస్తారా? అని అడుగుతున్నాను. ఈమధ్యన మేము పేపర్లలో చూశాం . పోలీసు డిపార్టుమెంటులో డిజిపి గా వున్న పేర్వారం రాములు గారి గ్రేడ్ తగ్గిందని పేపర్లో వచ్చింది. దాని మీద ఆయన బాధ పడ్డారనే విషయం కూడా తెలిసింది. గ్రేడ్స్ దేని ఆధారంగా చేస్తున్నారని అడుగుతున్నాను. ఒక్కొక్క శాఖ పనితీరుకు సంబంధించి సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఆ సూచికలు తయారు చేశామంటున్నారే వాటిని దేని ఆధారంగా చేశారో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అన్నింటికంటె ముఖ్యమైనది ఏమంటే, ముసాయిదా బడ్జెటులో ఫస్ట్ పేజీలోనే, ఎత్తుకోవడం ఎత్తుకోవడమే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వస్తున్నాయని వ్రాశారు. అదే ఫస్ట్ పేజీలో చూస్తే declining Central transfers అన్నారు. 36వ పేరాలో చూసే 'The Central Revenue for the year 2001-02 was Rs.7376 crores which recorded a growth of 19.36% over the previous year.' అని వ్రాశారు. అదే దాంట్లో లాస్ట్ సెంటెన్స్‌లో 'The State Government received Rs.343 crores of grant under EFC which also contribues to a steep increase.' అని ఇక్కడ వ్రాశారు. అదే దాంట్లో క్రింద చూస్తే, సెంట్రల్ గ్రాంట్సుకు సంబంధించి 38వ పేరాలో 'The total Central grants for the year 2001 are increased by 51%.' అని ఇక్కడ వ్రాశారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి అత్యధిక నిధులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని కాంగ్రెస్ వాళ్లు కాంప్లెయింట్ చేస్తున్నారు. వీళ్లు సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చే నిధులు తగ్గాయని అంటున్నారు, ఆవిధంగా చెప్పడానికి వీరికి నోరెలా వచ్చింది అధ్యక్షా? ఈ బడ్జెటు ను చూస్తే ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. సొంత ఆదాయం అయిదు సంవత్సరాల క్రితం రూ. 9వేల కోట్లుంటే, ఈరోజు రూ. 21వేల కోట్లకు వచ్చింది. అదే విధంగా కేంద్ర నిధులు కూడా ఏడెనిమిది వేల వరకు పెరిగాయి. చేతిలో డబ్బు వుంది, అయినా లోటు తగ్గడం లేదు, దానికి కారణమేమిటని అడుగుతున్నాను. లోటు ఎలా పెరిగిందో చెప్పండి. ప్రభుత్వ ఆస్తులు పెరిగాయని అంటున్నారు. ఒక కొత్త డ్యాము గాని, కొత్త ఇండస్ట్రీ గాని వచ్చిందా? రిటర్న్స్ లేకుండా ఆదాయం ఎలా పెరుగుతుంది? ఆదాయం పెంచుకోకుంటే రాబోయే రోజుల్లో అప్పు ఎలా కడతారు? ఎన్‌డిఏ ప్రభుత్వ పాలనలో అత్యధిక కేంద్ర నిధులు పొందిన రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా వున్నప్పటికీ లేదని చెప్పడం భావ్యం కాదు. కేంద్రం నుంచి తెచ్చిన నిధులన్నీ ఏమి చేస్తున్నారు? నిధులను రిటర్న్స్ వచ్చే దాంట్లో ఖర్చు చేసి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నదే మా కోరికని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు కూడా మేము చెప్పాం, ఖర్చులు తగ్గించుకోమని చెప్పాం . నిరర్థక ఆస్తులను తగ్గించండి, ఆ రకమైన ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించండని చెబుతూనే వచ్చాం . ఇంకా ప్రభుత్వం దాన్ని 74శాతానికి తగ్గించాలని చెప్పాం . తగ్గించామని చెబుతున్నారు, చాలా బాగుంది, సంతోషం . అయితే ఆ తర్వాత చేసిందేమంటే ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ పేర చాలా ఖర్చు పెరిగింది. కారణమేమంటే, జవాబుదారీ గల ఉద్యోగులను తీసేసి కన్సల్టెన్సీ పేరు మీద వేలకు వేలు, లక్షలకు లక్షలు వాళ్లకు ఇస్తున్నారు. దీనికి సంబంధించి నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను. నా నియోజకవర్గంలో గడ్డి

అన్నారమనే ఒక మున్సిపాలిటీ వుంది. ప్రజలకు ప్రమాదకరంగా వుందని చెప్పి అక్కడ ఒక డ్రెయిన్ కట్టాలని మేము డిపార్టుమెంటుకు చెబితే, ఒక ఎస్.ఇ. వచ్చి దాన్ని ఇన్‌స్పెక్షన్ చేశారు.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. సాలరీ కంపోనెంట్ తగ్గిందని చెప్పారు, మంచిదే. అదే విధంగా నాన్‌ప్లాన్ క్రింద ఒ అండ్ ఎమ్ ఖర్చుపెరిగిందన్నారు. అది పెరగాలి. ఎందుకంటే అసెట్స్‌ను ప్రొటెక్ట్ చేయాలంటే అది పెరగాలి. That is an economic norm. పెరగడం తప్పు కాదు. Just I want to clarify it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఆ ఎస్.ఇ. ఆరు నెలలు తిరిగి గడ్డి అన్నారం మున్సిపాలిటీలో డ్రెయిన్‌కు ఎస్టిమేషన్ వేశారు. టెక్నికల్ శాంక్షన్ కోసం పైకి పంపించారు. అయితే, ఎస్.ఇ. చేసింది బాగాలేదని చెబుతూ మేము కన్సల్టెన్సీకి ఇస్తున్నామని చెప్పారు. గడ్డి అన్నారం మున్సిపాలిటీని రూ. 2.5 లక్షలు చెల్లించమన్నారు. రెండు లక్షలు పే చేసిన తర్వాత ఇవి సరిపోవు, ఇంకా మూడు లక్షల రూపాయలు పే చేయమన్నారు. మొత్తం మున్సిపాలిటీ నుంచి రూ. 5.50లక్షలు కట్టాము. ఎస్.ఇ. చేసింది కాదని కన్సల్టెన్సీకి ఇచ్చారు ఆరోజు. ఎస్.ఇ. చేసింది కరెక్ట్‌గా లేదా? మన ఎస్.ఇ. గారి మీద మనకే నమ్మకం లేదా? ప్రైవేటు కన్సల్టెన్సీకి ఇవ్వడం వల్ల పనులు సత్వరమే అయ్యాయా? కాలేదే. This is a classic case to be studied by the Government as to how the red-tapism is going on and how the delay is occurring. ఎందుకు పనులు కావడం లేదో, ఎందుకు పనులు డిలే అవుతున్నాయో తెలుసుకోవడానికి ఈ కేసును క్లాసిక్ కేసు క్రింద తీసుకుని గవర్నమెంటు స్టడీ చేయవలసిన అవసరం వుంది. మూడు సంవత్సరాలు అయింది, పని కాలేదు. మన దగ్గర పైసలున్నాయి కాని ఖర్చు పెట్టలేదు. ప్రజలకు అవసరమైన ఈ డ్రెయిన్ పనులు సత్వరమే చేయమంటే ఒకసారి డిపార్టుమెంటని, మరొకసారి కన్సల్టెన్సీ అని చెప్పారు. ఈరోజు వరకు కూడా ఆ పనులు మొదలు కాలేదని చెప్పడానికి చింతిస్తున్నాను. ఎప్పుడు మనం పనులను పూర్తి చేస్తాం? బ్యాంకుల్లో డబ్బులు పెట్టడం వల్ల ఎవరికి లాభం? దాని వల్ల ఎవరు నష్టపోతున్నారు? నష్టపోతున్నది ట్యాక్స్ పేయరే కదా! దీనికి బాధ్యులెవరు? మన అధికారుల మీద మనకే విశ్వాసం, నమ్మకం లేకుండా ఈరోజు కన్సల్టెన్సీ పేరు మీద వేలకు వేలు, లక్షలకు లక్షలు ఖర్చు పెట్టడం సరైనది కాదు.

ఉ.11.50

దానికి దీనికి కంపారిజన్ చేయండి. ఒకవేళ కరెక్టు అంటె కేసు స్టడి చేయండి. స్టడి చేసి మీరు చెప్పండి, తప్పు అని కన్విన్సు చేయండి. నేను కన్విన్సు అవుతాను . ప్రజలకు కూడా తెలుస్తుంది . ఎప్పుడు అయినా ఒక విధానంతో పోతున్నాము . మంచిదే. మన ఇంట్లోగాని, బిజినెస్‌లోగాని వుంది . విజన్ 2020 పెట్టుకున్నాము . మీడియం టరమ్ ఫిజికల్ ఫ్రేమ్ పెట్టుకున్నాము . రాష్ట్రంలో వృద్ధిరేటు 85 శాతంపైబడి వుంటుంది అంటున్నారు . మూడు సంవత్సరాలు మీరు నిర్దేశించిన లక్ష్యం కాకుండా తక్కువగా వుంది . ఇప్పుడు 8 పర్సెంటు పెట్టుకున్నాము ఇది తక్కువ . రాబోయే రోజుల్లో ఈ లక్ష్యాన్ని ఇంకా పెంచుకోవలసిన అవసరం వుంది . ఇప్పుడు ఇంత తక్కువ సాధించకపోతే, రాబోయే రోజుల్లో ఎలా సాధిస్తారు? ఈ లక్ష్యం సాధించాలంటె పెట్టుబడి పెట్టాలి . 2010 సంవత్సరంకల్లా సుమారు 4 లక్షల కోట్లు కావాలి ఇప్పుడు వచ్చినవి మాత్రం అంతంత మాత్రమే . ఈ ప్రతిపాదిత పెట్టుబడులు వస్తాయి అని అనుకున్నాము . రావడం లేదు . 2020 సంవత్సరానికి 30 లక్షల కోట్లు కావాలి . ఎట్లా తీసుకువస్తారని అడుగుతున్నాను . ఇంతకు ముందు కూడా సభలో అడిగాము . ఈ విజన్ 2020 వదిలేసినట్లా? మీడియం ఫిస్కల్ పాలసి వదిలేసినట్లా? ఏ రకంగా వుంటుందో చెప్పాలి? ప్రజలకు చెప్పల్సిన అవసరం వుంది . ఆ మేరకు ఎందుకు ఫలితాలు ఇవ్వడం లేదు . వాస్తవంగా వృద్ధి రేటును రీచ్ కావడం లేదు . తక్కువ ఎందుకు వస్తుంది . ఏ రకమైన ఇబ్బంది వచ్చినా, అవాంతరం వచ్చినా చెప్పాలి . అప్పులు చూసినట్లయితే గత సంవత్సరం ఇంత అప్పులో వున్నామని చెప్పారు . కూలంకషంగా వచ్చినప్పటికీ 3-4 వేల కోట్లకు పెంచరు . రూ.50-60 కోట్ల అప్పుల్లో వుంటున్నాము . ఈ సంవత్సరం పూర్తి అయ్యేసరికి 60 వేల కోట్ల రూపాయలు చేరుతుందని భయం వుంది

. కొత్త అప్పులు మనం చేర్చినట్లయితే, పాత అప్పులకు వడ్డీకింద సరిపోతుంది . అప్పు ఎప్పుడు తీర్చేది . అసలు మాత్రం కనిపిస్తుంది తప్ప ఇంకొకటి కాదు . ఇంకొకటి మనం అప్పులు చేస్తున్నాము . ఎక్కువ వడ్డీకి ఇచ్చే వారి నుంచి తేవడం జరుగుతున్నది . ఎవరు అయినా తక్కువ వడ్డీకి ఇస్తే అది తీసుకోవచ్చు . ఎవరు ఇచ్చినా తక్కువ వడ్డీకి తీసుకుని రావాలి . ఎక్కువ వ డ్డీకి తీసుకువచ్చిన అప్పు తీర్చుతున్నారు . ఇది సరైంది కాదు . ఎందుకు ఆ రకంగా చేస్తున్నారు . ఇది ఎంతవరకు వాస్తవం మీరు తెలియచేయాలని మనం ప్రతిసారి సంస్కరణల ప్రక్రియ గుంంచి మాట్లాడుతున్నాము . విద్యుత్ రంగంలో సంస్కరణలు చేయడం వల్ల ఎంత లాభం చేకూరిందో కూడా చెప్పాల్సిన అవసరం వుంది . ఈ కన్సల్టెన్సీ విషయంలో గవర్నమెంటు యొక్క ఇంటర్నల్ రిసోర్సెస్ వున్నాయో, గవర్నమెంటు ఎంప్లాయిస్ వున్నారో వారిని సద్వినియోగం చేసులోవాలి . కన్సల్టెన్సీ ద్వారా అయితే, ఎంతో ఖర్చు అవుతోంది . డిజ్ఇన్వెస్టుమెంటు చేస్తున్నాము . దీనికి వ్యతిరేకం కాదు . డిజ్ఇన్వెస్టుమెంటు చేయాలి . కాని మూసివేయాలనడం కాదు . మూసివేయడానికి ముందు వున్న పరిస్థితి ఏమిటి? మూసివేసిన తరువాత పరిస్థితి ఏమిటి? మూసివేయడానికి ముందు వున్న నష్టం ఎంత? ఆ తరువాత పరిశ్రమను ఏరకంగా వృద్ధిలోకి తెచ్చాము .ప్రభుత్వానికి ఎంత లాభం జరిగింది . సంస్కరణల వల్ల ఒక పథకానికి ఎంత ఖర్చు అయింది . దాని వల్ల ప్రజలకు ఏమి లాభం చేకూరింది అనేది ప్రజలకు లెక్కలు ఇచ్చినట్లయితే బాగుంటుంది . కనీసం హౌసుకు తెలిపితే బాగుంటుంది . దీని వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది . సర్వీసు పెరిగింది, ప్రైసు తగ్గిందని ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం వుంది . మన ం పెట్టిన ఖర్చుకు సక్రమంగా ఫలితం వుంటుందాయని చూడాలి . సిఎజి ఇచ్చిన రిపోర్టును మనం చూస్తున్నాము . మనకు తెలిసిన సమాచారం ప్రకారంగా జన్మభూమి మీద కాగ్తో ఎంక్వయిరి చేయించారు . రిపోర్టు తయారు చేయాలని చెప్పారు . దాని రిపోర్టు సభ ముందు వుంచుతారా? ఆడిట్ చేయకపోతే చేయించాలని రెక్వెస్టు చేస్తున్నాను . ఎఫ్ .టి . ప్రాజెక్ట్సు వున్నాయి . ఇంటర్నేషనల్ ఏర్పోర్టు వుంది . కాగ్ ద్వారా ఆడిట్ చేయించాలి . స్టాట్యుటరి కమిటి పర్వ్యూలోకి తెచ్చినట్లయితే ఇది బాగా వుంటుంది . కొన్ని శాఖలు యొక్క సామర్థ్యం లోపించింది అని కొంతమంది అధికారులు చెప్పుతున్నారు . పనిని మెరుగు పర్చడానికి ప్రణాళికా బద్ధంగా పని చేయాలని చేస్తున్నారు . సోషల్వెల్ఫేర్ డిపార్టుమెంటు కు సంబంధించి మోతియానాయక్ కు సంబంధించిన ఫైలు మిస్ అయిందని పేపర్లో చూశాము . గల్లంతు అయింది . అందుకు ఎవరి మీద ఏక్షన్ తీసుకున్నారు? ఎవరు బాధ్యులు? దీనికి డిపార్టుమెంటు సెక్రటరి బాధ్యులు కారా? కమిషనరు రెస్పాన్సిబుల్ కారా? ఈరకంగా పేపర్లో వచ్చక ఎంక్వయిరి జరుగుతుందని తెలిసింది . ఫైలును కూడా చూడలేని అధికారులు ఎందుకు . ఫైల్సును జాగ్రత్త చేయాలని లేదా. వారి మీద చర్య తీసుకోవాలి . రూ. 40 కోట్లకు సంబంధించిన కుంభకోణం ఇది . వారిని ఎందుకు ఉదారంగా వదలాలి . ప్రజల ముందు బడ్జెట్ పట్టి సలహాలు అడిగారు . నాలెడ్జికొరకు అడిగారు . ప్రొఫెసర్స్, ప్రజల నుంచి సలహాలు వచ్చిన తరువాత ఏమి చేశారు? ఎన్ని వచ్చాయి? ఎన్ని ఇంప్లిమెంటు చేశారు . ఈ సలహాలను ఇంప్లిమెంటు చేయడానికి ఏరకమైన ఇబ్బందాలు వచ్చాయి . ఆర్థికపరమైన ఇబ్బంధులు వున్నాయా? లేక మనం పాలసి మేకింగులో ఇబ్బంధి వచ్చిందా? ఏ రకమైన ఇబ్బంధులు వచ్చాయి చెప్పండి? ఈ సంవత్సరం సలహాలు వచ్చాయి, కొన్ని ఇంప్లిమెంటు చేశాము, కొన్ని చేయలేదు, వచ్చే సంవత్సరం అయినా చేస్తామని చెప్పండి, బాగుంటుంది . సలహాలు ఇంప్లిమెంటు చేయలేకపోతే ఎందుకు తీసుకోవాలి . అది కూడా చెప్పితే బాగుంటుంది.

మ.12.00

అధ్యక్షా, జీరో బేస్డ్ బడ్జెట్ విషయంలో ఇంతకు ముందు మంత్రి గారు చెప్పారు. ప్రాపర్ ఎకౌంట్ లేని డిపార్ట్మెంట్కు డబ్బులు ఇవ్వకూడదని చెప్పారు. డిపార్ట్మెంట్ ప్రాపర్ ఎకౌంట్ చెప్పలేకపోతే వారికి డబ్బు ఎందుకు రిలీజ్ చేయాలి? డబ్బు రిలీజ్ చేయకపోతే వారి మీద ఎందుకు చర్య తీసుకోకూడదు? కార్నర్ చేయవలసిన అవసరం ఉంది. డిపార్టుమెంటును పక్కన పెడితే డబ్బును మనం ముందు కంట్రోలు చేసి ఒక డిపార్టుమెంట్ నుంచి ఇంకో డిపార్టుమెంట్ అంటే ఫైనాన్సే కదా అధ్యక్షా. కాబట్టి దానిని మనం వెంటనే ఆ రకంగా యాక్షన్ తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అనేక

సందర్భాలలో ఒక విషయం చెబుతోంది. ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ ఏవైతే ఉన్నాయో వాటిని పెంచామని, ఎక్స్‌పోర్ట్స్ పెంచామని, ఆ రకంగా వ్యవసాయ విస్తరణ పెంచాలని చెబుతున్నది. వ్యవసాయ విస్తరణ లేనిది మనం ఎగుమతులు ఎట్లా పెంచాలి? ఈ రోజు గ్రామాలలో అగ్రికల్చర్ ఆఫీసర్స్ లేరు. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ లేరు అని అంటే అగ్రికల్చర్ క్లినిక్స్ పెట్టాము అంటున్నారు. అగ్రికల్చర్ క్లినిక్స్ చిన్ని చిన్న పల్లెల్లో ఎక్కడ నడుస్తున్నాయి? అక్కడ ఈ రోజు డాక్టర్లే గ్రామాలలో ఉండడం లేదు. అగ్రికల్చర్ క్లినిక్స్ ఎక్కడ నడుస్తున్నాయి? వ్యవసాయాభివృద్ధి ఎగుమతులకు పెద్ద పీట వేస్తున్నది అని ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఈరోజు రంగారెడ్డి జిల్లాలో చూసినట్లయితే రెండు వేల హెక్టార్లకు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉండాలి. కాని ఈ రోజు దానిలో 20 శాతం కూడా లేరు. కాబట్టి అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను విరివిగా పెట్టి ఈ అగ్రికల్చర్ ఎక్స్‌పాన్షన్ పెంచవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ, ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఒక్కటే మనవి చేస్తున్నాను. కుప్పం పథకం వంటి ఆదర్శవంతమైన పథకాలు చేపట్టాలి. బాగుంది అని అందరూ చూసి వచ్చారు. కుప్పం ప్రయోగం విజయవంతం అయితే రాష్ట్రం అంతటా ఈ రకమైన పథకాలు అమలు చేయవచ్చు కదా? ఎందుకు చేయడం లేదు? ఒకవేళ అక్కడ నష్టం జరిగితే బాగాలేదు అంటే బాగా లేదు అని చెప్పండి. బాగా ఉంది, సక్సెస్‌ఫుల్‌గా ఉంది అని చెప్పినప్పుడు వెంటనే దానిని మిగతా జిల్లాల్లో కూడా వెంటనే ఇంప్లిమెంట్ చేయాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంలో, ఇంతకు ముందు ప్రసంగాలలో అనెంప్లాయ్‌మెంట్ గురించి చెప్పారు. ఈ అనెంప్లాయ్‌మెంట్ సాధించడం కొరకు విజన్ 2020 లో 19 గ్రోత్ సెంటర్స్ పెట్టారు. అనేకమైన గ్రోత్ సెంటర్స్ దానిలో చూపెట్టారు. వాస్తవంగా చూస్తే 48 వేల ఎస్ఎస్ఐ యూనిట్స్ మూత పడ్డాయి. ఎంప్లాయ్‌మెంట్ ఆధారమైనగ్రోత్ ఎక్కడా కూడా కల్పించడం లేదు. ఈ యొక్క ఎస్ఎస్ఐ యూనిట్స్ సిక్ యూనిట్స్ ఎప్పుడు రివైవ్ చేయబోతున్నారు? ఎంప్లాయ్‌మెంట్‌ని తిరిగి పెంచబోతారా ఇది చెప్పవలసిన అవసరం ఉంది. అదే రకంగా గత సంవత్సరరం వచ్చే 5 సంవత్సరాలకు ఆదాయం పెంచుతాము, ఖర్చులు తగ్గిస్తాము అని చెప్పారు. అలా 4, 5 సంవత్సరాలలో దీనిలో రెవిన్యూ లోటు నుంచి పూర్తిగా నివారిస్తాము మిగులు సాధిస్తాము అని చెప్పి చెప్పారు. ఈ లెక్కలు చూసినట్లయితే ఆ దిశలో ఏ మాత్రం కనిపంచడం లేదు. ఆదాయం , వ్యయం సమంగా ఉండాలి. ఆ రకమైన నిర్దుష్టమైన విధానం లేకుండా ఆదాయం ఎలా పెరుగుతుంది? మిగులు ఎలా సాధ్యం అవుతుంది అని చెప్పి అడుగుతున్నాను. ఏదైనా అల్లా ఉద్దీన్ అద్భుత దీపం ఉందా? మనకు ఉన్న సోర్సెస్ ప్రాపర్‌గా తయారు చేసుకోకుండా గాలికి వదిలిపెడితే ఎట్లా వస్తుంది? రాష్ట్ర బడ్జెట్ ఎలా అన్నది ప్రధానం కాదు. ప్రణాళికా వ్యయం ఎంత అన్నది మాత్రం అత్యంత ప్రధానం. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాలి. ఏ రకంగా పరిశీలించినప్పటికీ కనిపించడం లేదు. కేంద్ర ఆర్థిక ప్రణాళికా సంఘం ఆమోదం పొందిన రాష్ట్ర వార్షిక ప్రణాళిక ఏదైతే ఉన్నదో దానిని సమర్థవంతంగా అమలు చేయకపోవడం వల్ల ఈ అభివృద్ధి కుంటు పడడానికి కారణం అని చెప్పి అనిపిస్తున్నది. దానిని సరిచేయవలసిన అవసరం ఉంది. ఆ రకంగా అనుత్పాదక వ్యయాన్ని తగ్గించవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పి ఖర్చు పెట్టే ప్రతి పైసా మనకు రిటర్న్స్ వచ్చే రకంగా ఆ దిశగా ఖర్చు పెట్టాలని మనవి చేస్తున్నాను. అది సాధ్యం కానంత వరకు మన ప్రయత్నాలు వృధా అవుతాయని చెప్పి మనవి చేస్తున్నాను. అదే రకంగా ప్రణాళికేతర వ్యయం పెంచుకుంటూ పోతేచివరకు సిబ్బంది జీతభత్యాలకే పరిమితం కావలసి వస్తుంది. అది ప్లానింగ్ కమిషన్ కూడా అనేకసార్లు చెప్పడం, హెచ్చరించడం జరిగింది. మనం మాత్రం యధాప్రకారం అదుపు పెడతామని చెప్పడమే కాని నమ్మకం కలిగించే చర్యలు మాత్రం ఏమీ లేవు. గొంతు దాకా అప్పులలో మునిగి రుణాలు తేవాలని తహతహలాడడం మంచిది కాదు. మనం 31 శాతం కుదిస్తామని చెప్పాము. నాలుగు సంవత్సరాల తరువాత కుదిస్తామన్నారు. నాలుగు కాదు రెండు సంవత్సరాల లోపలే 31 శాతానికి చేరుకున్నాము. దానిని ఏవిధంగా అధిగమిస్తామో చెప్పవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వాన్ని నేను కొన్ని విషయాలు సూటిగా అడుగుతున్నాను. మొన్న జరిగిన రిపబ్లిక్ డే వుంది. రిపబ్లిక్ డేకి ముఖ్యమంత్రి గారు పని మీద దావోస్ వెళ్లారు. బాగానే వుంది. ఆరోజు ఇక్కడ మొట్టమొదటిసారిగా గవర్నరుగారు వచ్చి ఫ్లాగ్ ఎగురవేసేటప్పుడు మంత్రులకు responsibility లేదా? మంత్రులు రాకూడదా? ఎంతమంది మంత్రులు వచ్చారు? మనమిచ్చే విలువ ఏమిటి? ముఖ్యమంత్రిగారు లేకపోతే మంత్రులు రాకూడదా? మంత్రులే కాదు ఆఫీసర్లు కూడా రాలేదు.

డా. ఎన్.జనార్థన రెడ్డిః మంత్రులు జిల్లాలలో వున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః బాగా గుర్తు చేశారు. అందుకే నేను అడుగుతున్నాను. ఏ మంత్రి ఏ జిల్లాలో వున్నారు? మంత్రులు వారి జిల్లాలను వారి యొక్క బాధ్యతలను వదిలివేసి వేరే జిల్లాలకు వెళ్లిన వారి మీద చర్య తీసుకోవడానికి సిద్ధంగా వున్నారా? Before you speak you must know what is going on. కాబట్టి నేను ఏమంటున్నానంటే జరిగింది గుర్తుకు తెచ్చుకొని ఆ రకంగా తిరిగి జరగకుండా చూడాలని చెబుతున్నాను. ఆఫీసర్సు ఎందుకు రాకూడదు? ఆఫీసర్స్ యొక్క గ్యాలరీసు ఖాళీగా వుంటాయి. వారు చేస్తున్న పని ఏమిటి? అందుకే మనము ఆఫీసర్లకు చెబుతున్నాము. ఉదయం 8.00 గంటలకే వారి వారి డిపార్టుమెంట్లలలో ఫ్లాగ్‌ని ఎగురవేయాలి. అందుకే 9.00 గంటలకు మనం అక్కడ పెట్టాము. ఎంతమంది ఆఫీసర్సు వారి వారి ఆఫీసులలో జెండాలు ఎగురవేశారో చూడండి సెక్రటేరియేట్‌లో each department కి ఒక్కో జెండా ఎగురవేయరు కదా. సెక్రటేరియేట్ అంతా కలిపి ఒకటే జెండా ఎగురవేస్తారు కదా. అప్పుడు సెక్రటేరియేట్‌లో ఎంతమంది I.A.S Officers వున్నారు? వారు ఎందుకు రాలేదు? గవర్నరు గారు At Homeకి పిలిచారు. దానికి ఇద్దరు మంత్రులే వచ్చారు. ప్రొద్దునే జెండాలు ఎగురవేస్తారు. మధ్యాహ్నం ఎక్కడా జెండాలు ఎగురవేయరు కదా. కాబట్టి మనం కొన్ని విషయాలను లైటర్ వేన్‌లో తీసుకుంటున్నాము. అది సరి కాదు. వారు అక్కడ ఆ రకంగా చేస్తున్నారు. ఇటువైపు కాంగ్రెసు వారికి National Flag అంటే ఎలా వుంటుందో తెలియదు. మొదటినుంచి వారికి అలవాటైనది ప్రజలను మభ్య పెడుతూ రావడమే. National Flag కి పార్టీ జెండాకు తేడా తెలియకుండా వచ్చారు. కాంగ్రెసు ఫ్లాగ్ నేషనల్ ఫ్లాగ్ ఒకటే అన్న అభిప్రాయం ప్రజలలో కలిగిస్తూ చివరకు అదే భ్రమలో వారు కూడా పడిపోయారు. ఇంతకంటే షేమ్ ఏమి వుంటుంది? కనీసం దేశానికి అపాలజీ చెప్పారా? ఈ రకంగా తప్పు చేశామని రాష్ట్ర ప్రజలకు అపాలజీ చెప్పారా?
మ.12.10

ఇంతకంటే అవమానం ఏమీ వుండదు. అందుకే గాంధీగారు ఆనాడే చెప్పారు'' ఫ్లాగ్ మార్చండి, పార్టీ మార్చండి ''అని. అధ్యక్షా, నేషనల్ ఫ్లాగ్ అనేది మాదో, మీదో కాదు అందరిదీ. ఆ విషయం గుర్తుంచుకోవాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, చెరుకు రైతుల విషయంలో ఒకటి, రెండు మాటలు చెప్పదలచాను. షుగర్ ఫ్యాక్టరీలను అమ్ముతున్నారు. ఆ ఫ్యాక్టరీలను అమ్మే ముందు ఎవరికి, ఎలా అమ్మాలనేది కన్సల్ట్ చేయవలసి వుంటుంది. కన్సల్టెంట్స్ చెప్పిన రేటుకంటే తక్కువ రేటుకుకు అమ్ముతున్నట్లుగా చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వేల్యూ వున్న బిల్డింగ్స్ విషయంలో కూడా , మనం సీరియస్‌గా కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం లేదు. ఆరకంగా కన్సిడరేషన్‌లోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. స్టాక్‌ను కూడా కన్సిడరేషన్‌లోకి తీసుకోవాలి. షుగర్ ఫ్యాక్టరీస్ అమ్మేవిషయంలో ఇంతకుముందు పెద్దిరెడ్డిగారు మంత్రిగా వుండగా ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలిచారు. మేము కొన్ని సజషన్స్ యిచ్చాము. మరలా ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలిచి ఏ కారణాల వల్ల ఏ రేటుకు అమ్ముతున్నదీ చెబితే బాగుండేది. అంతే కాకుండా రైతులకు బకాయిలు చెల్లించవలసి వున్నది. ఉదాహరణకు హనుమాన్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని రు.11 కోట్లకు అమ్మినట్లుగా చెబుతున్నారు. రైతుల బకాయిలు రు. 5 కోట్ల దాకా వున్నాయి. రు.90 లక్షలు మాత్రమే యిచ్చారు. 1999- 2000 సంవత్సరంలో 2001 సంవత్సరంలో మెట్రిక్ టన్నుకు రు. 75 చొప్పున రైతులకు యివ్వవలసి వుండగా యివ్వలేదు. కోటి రూపాయల దాకా షేర్ క్యాపిటల్ రిటరన్స్ యివ్వవలసి వుండగా యివ్వలేదు. గత 20 సంవత్సరాలుగా క్రష్ చేసిన ప్రతి టన్నుకు రు. 7 కట్ చేశారు. ఆ ఎమౌంట్ కూడా యివ్వవలసిన అవసరం వుంది. లోకల్‌గా రైతులకు రావలసిన స్టాట్యుటరీ కేన్ ప్రైస్ గవర్నమెంట్ యిస్తే ప్రైవేట్ వారు యిస్తారని మనవి చేస్తున్నాను. చెరకు

రైతులకు సంబంధించి వ్యవసాయమంత్రిని కాకుండా ప్రత్యేక మంత్రిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మన దగ్గర రిటైర్డ్ ఎంప్లాయిస్ రోజురోజుకు పెరుగుతున్నారు. సర్వీస్‌లో వున్న ఎంప్లాయిస్‌కు ఏ డిఏ యిస్తున్నామో, అదే విధంగా రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు కూడా డిఏ పెరిగినప్పుడల్లా పెంచాలి. గత ఒకటిన్నర సంవత్సరాలుగా హౌస్‌లో ఈ విషయం చెప్పాము. రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను ఆదుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం పాజిటివ్‌గా ఇప్పటికైనా వారికి డిఏ పెంచాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో కోళ్ల దాణా పరి్ శమ పెద్ద పరిశ్రమ. కోళ్ల దాణా, కోడి పిల్లల మీద విధిస్తున్న పన్నుకు మినహాయింపు యివ్వవలసిన అవసరం వున్నది. అదే రకంగా లోకల్ బాడీస్‌కు నిధులు, విధులు ట్రాన్స్‌ఫర్ చేస్తామని అనేక సందర్భాల్లో చెప్పారు. చేస్తున్నామని కూడా చెప్పారు. ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల లోపల అయినా ఆ రకంగా చేయాలని కోరుతున్నాను. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సజెస్ట్ చేసిన నిధులను కూడా ట్రాన్స్‌ఫర్ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈనాడు గ్రామాలలో ధోబీ ఘాట్స్‌కు ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వున్నది. చేతివృత్తి పనివారు, గొర్రెల కాపరులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మత్స్య కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. వారి సమస్యల పరిష్కారం కో సం వారందరిని ''వెలుగు'' పథకం క్రిందికి తీసుకువస్తామని చెప్పారు. కానీ ఆ పథకం క్రింద అందరు కవర్ కావడం లేదు. వారి గురించి ప్రత్యేక శ్రద్ధతో ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. వారికి మేలు చేకూర్చవలసిన అవసరం వున్నది.

ప్రభుత్వం కొన్ని విషయాలలో వివక్ష చూపుతున్నట్లుగా కనబడుతోంది. ఎవరయినా ప్రొటెస్ట్ చేస్తే అనుసరించవలసిన పద్ధతి ఒకటి వుంటుంది. ముద్రగడ పద్మనాభం గారు తమ గ్రామం దగ్గర రైలు ఆపాలని కోరుతూ ఐదారు గంటలపాటు రైలు పట్టాల మీద కూర్చున్నారు. ఆ విషయం జిల్లా కలెక్టర్ గారికి, పోలీసు యంత్రాంగానికి తెలియదట. రైళ్లను మాత్రం ఆపారు. రోడ్డు మీద మేము ప్రొటెస్ట్ చేస్తూ ఐదు నిముషాలు కూర్చుంటే మమ్ములను అన్ని రకాల కష్టాలు పెట్టి అరెస్ట్ చేస్తారు. వారు ఐదారు గంటలపాటు రైళ్లను ఆపుతే పోలీసులకు తెలియదట. 30, 40 గంటలపాటు లాంగ్ జర్నీ చేసే ప్రయాణీకుల పరిస్థితి ఏమిటి అధ్యక్షా?

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

మీ వారు కాబట్టి అరెస్ట్ చేయలేదు. కేసు పెట్టలేదు. తెలుగుదేశం పార్టీ వారికి ఒక పద్ధతి, యితరులకు మరొక పద్ధతా?

దేవాలయ భూములకు సంబంధించి కబ్జాలు చేస్తున్నారు. వాటిని అరికట్టవలసిన అవసరం వుంది. దేవాలయాలకు సంబంధించిన ఆదాయం మీద కూడా 15 శాతం పన్ను వేస్తున్నారు అధ్యక్షా. భక్తులు హుండీలో వేసే డబ్బు ద్వారా వచ్చే ఆదాయంపై పన్ను వేయడం ఏమిటి? ఆ పన్ను ద్వారా వచ్చిన డబ్బును దేనికోసం ఖర్చు చేస్తున్నారు? మరొకవైపు కామన్ గుడ్ ఫండ్ నుండి ఖర్చు చేస్తున్నారు. తిరుమలేశుని డబ్బును మరొక చోట ఖర్చు చేస్తున్నారు. సియం రిలీఫ్ ఫండ్ నుండి కూడా తీసి ఖర్చు చేస్తున్నారు. దేవుని హుండీలో వేసే డబ్బు ద్వారా వస్తున్న ఆదాయంపై 15 శాతం ట్యాక్స్ వేయడాన్ని మేము అపోజ్ చేస్తున్నాము. దీన్ని వెంటనే రద్దు చేయవలసిన అవసరం వుంది. ఏధర్మంలో లేని విధంగా టెంపుల్స్‌లో వచ్చే ఆదాయంపై ఎందుకు పన్ను వేస్తున్నారు?

శ్రీ కె. విజయరామారావు: ఏ ఆదాయం గురించి అడుగుతున్నారు?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: దేవాలయాలలో హుండీలలో వేసే డబ్బులవల్ల వచ్చే ఆదాయం మీద 15 శాతం ట్యాక్స్ వేస్తున్నారు. ఇది సబబుగా వుందా చెప్పండి? కామన్ గుడ్ ఫండ్ వేరు, ట్యాక్స్ వేరు. ఇంతకుముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ అని వుండేది. దానిలో నుండి ''హిందూ'' అనే పేరు తీసివేసి ధర్మ ప్రచార పరిషత్ అని పెట్టారు. హిందూ అనే దాన్ని ఎందుకు మార్చవలసి వచ్చింది? తీసివేసే అధికారం ఎవరు యిచ్చారు? ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రంలో భూమి లేని పేదప్రజలు ఎంతోమంది వున్నారు. ప్రభుత్వం దగ్గర వున్న భూమిని వారికి పంచవలసిన అవసరం వుంది. ఆల్‌రెడీ కబ్జాలో వున్న వారికి ప్రభుత్వం పట్టాలు యివ్వవలసిన అవసరం వుంది.

(బెల్)

హైదరాబాదుకు మంచినీటి సరఫరా విషయంలో పని ప్రారంభం చేశామని చెప్పారు. దానికొరకు రాబోయే బడ్జెట్‌లోఅదనంగా డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, చివరిగా ఒక మాట చెప్పదలచుకున్నాను. అధ్యక్షా, కొన్ని పార్టీలకు ఒక అలవాటు వుంది. హిందూ మతాన్ని ద్వేషించడమే సెక్యులరిజం అనే ఆలోచన, అభిప్రాయం వారిలో వుంది. ఆ రకంగా ప్రజలలో ప్రచారం చేసి, చేసి ప్రజలను తప్పుడు బాటలో నడుపుతున్నారు. కేవలం ఓట్ల లబ్దికోసం ప్రయత్నం చేస్తూ వచ్చారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌వారు ప్రజల్లో ప్రచారం చేసినా, ప్రజలు దాన్ని తిప్పికొట్టారు. అయినా వారిలో మార్పు రాలేదు. ఇంకా అదేరకంగా ఆలోచన చేయడం సరియగు పద్ధతి కాదు. మత రాజకీయాలు చేసింది ఎవరు?

మ.12.20

సోమనాథ గుడి నుండే ఇప్పుడు సోనియా గాంధీ ఎందుకు ఎలక్షన్ క్యాంపేన్ స్టార్ట్ చేశారండీ? సోమనాథ దేవాలయం నుండే ఎందుకు చేయవలసి వచ్చింది? ఈ రోజున అయోధ్య గురించి కాదు కాదు అంటూనే గత ఎన్నికలప్పుడు అయోధ్య నుండే ఎందుకు ఎలక్షన్ క్యాంపేన్ మొదలుపెట్టారండీ? శిలాన్యాసం చేయించింది ఎవరు? లోపల ఒకటి, బయటకు ఒకటి చెపుతారు. అయోధ్య గుడి తాళాలు తెరిపించింది ఎవరండీ ఆరోజున . మీ రాజీవ్ గాంధీ కాదా? దేని కోసం చేశారు? ఎన్నికల్లో లబ్ది పొందడానికి చేశారా లేదా చెప్పండి . ఇక్కడ దొంగ నాయకులందరూ ఉన్నారు. వారికి ఇది సరికాదని మనవి చేస్తున్నాను. నిన్న మధ్యప్రదేశ్‌లో గోవధ నిషేధం చేయమంటే కొన్ని రాష్ట్రాలు అపోజ్ చేస్తున్నాయి. సెంట్రల్‌లో వాళ్ల పార్టీ ఉన్నప్పుడు సపోర్టు చేశారు. నిన్న కూడ చూడండి ఎంత హీనంగా ప్రచారం చేశారో చూడండి సార్ ''గాయ్ హమారా మాతా హై, వాజ్‌పేయ్ ఖాతా హై '' అని. ఇంత నీచమైన కాంగ్రెస్‌ను ఏమన్నాలో తెలియడం లేదు. బైబిళ్ల మీద విశ్వాసంతో .........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇంద్రసేనారెడ్డిగారూ వినండి, ఇది గవర్నర్ ప్రసంగానికి సంబంధించినది........

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : సార్, నిన్న రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడినపుడు, మీరు కూడ ఇక్కడ ఉన్నారు కదండీ. మేము నోరు మూసుకొని ఉన్నాం కదండీ. .....అధ్యక్షా, పాకిస్థాన్‌కు సంబంధించి వీసా ఎక్స్‌పైర్ అయిన వారి గురించి రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. అంటే పాకిస్థాన్ వాళ్లు ఇక్కడే ఉండాలనా వారి ఉద్దేశ్యం ? చెప్పమనండి. దేశభక్తి ఉన్న ఏ ఒక్కడైనా, మన దేశంలో ఇల్లీగల్‌గా ఉంటున్న వారిని బయటకు పంపించాలనే కోరుకుంటాడు. అదే విధంగా బంగ్లాదేశ్ నుండి ఇల్లీగల్‌గా వచ్చిన వారు కూడ ఇక్కడే ఉండాలని, తద్వారా వారి ఓట్లు కూడ పొందాలని, గెలవాలనే దుర్బుద్ధి, దుష్ట బుద్ధి కలిగి ఎవరైతే ఉన్నారో వారికి ప్రజలు సరైన జవాబు చెప్పారు. ఇక ముందు కూడ చెపుతారు......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ కన్‌క్లూడ్ ...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : విదేశీ నాయకత్వాన్ని స్వీకరించిన రాజశేఖర్‌రెడ్డిగారు విదేశీ ఓటర్లను నమ్ముకొని, వారి ఓట్ల ద్వారా గెలవాలనుకొంటున్నారేమో, నాకు తెలియదు. వారే చెప్పాలి. ఈనాడు ఇక్కడ ఇల్లీగల్‌గా ఉంటూ, తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నది పాకిస్థాన్ వారు కాదా? మీరు చెప్పండి.......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

మీరేమైనా వారి తరఫున వకాల్తా పుచ్చుకున్నారా? ఇంతకు ముందు చర్చిల్లో బాంబులు పెడితే, దానిని ఆర్.ఎస్.ఎస్ వాళ్లు పెట్టారని అన్నారు. కాని ఆ తరువాత ఏమి జరిగిందో అందరికి తెలిసిందే. ఆ రోజున అంజుమన్‌కు పాకిస్థాన్‌తో గల సంబంధాలు బయటపడిన తరువాత కనీసం జరిగిన తప్పు తెలుసుకొని క్షమాపణలు అయినా చెప్పలేదు. ఈ రకంగా వారు రాష్ట్ర ప్రజలను ఎందుకుం తప్పుదోవ పట్టిస్తున్నారు? కమ్యూనల్ టెన్షన్ ఎవరు బిల్డప్ చేస్తున్నారో చెప్పాలి. పార్లమెంట్‌లో అయోధ్య గురించి చర్చ తీసుకోవాలని గత నాలుగు రోజులుగా అంటున్న వారు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నిక□లు జరగబోతున్నాయి కాబట్టి ఎందుకు ఇప్పుడు మందిరం గొడవ, తరువాత చూసుకొందామని చెప్పి పోస్ట్‌పోన్ చేయించారు. కావాలంటే చర్చ పెట్టమని అడగండి. అసలు అయోధ్యలో గుడి కట్టవలసిన అవసరం ఉందా లేదా చెప్పమనండి. వాళ్ల యొక్క ప్రైమ్ మినిస్టర్ పి.వి. నరసింహారావే ఎర్రకోట నుండి చెప్పాడు మజీద్ కట్టిస్తామని. ఈ రోజున వాళ్ల పార్టీ ప్రెసిడెంట్ సోనియా గాంధీని చెప్పమనండి అక్కడ మజీద్‌ను కట్టిస్తామని. ఈ రోజున కాంగ్రెస్ పార్టీ అయోధ్య విషయంపై రెండు రకాలుగా వ్యవహరిస్తున్నది. యిబాబా గుడి దుర్ఘటనకు సంబంధించిన వ్యక్తి ఎన్‌కౌంటర్‌లో చనిపోతే, కాంగ్రెస్ వాళ్లు అతని ఇంటికి పోయి వత్తాసు పలికారు. ఇంతకంటే నీచమైనది ఉంటుందా? రాజశేఖర్‌రెడ్డిగారు 1920 సంవత్సరం సంఘటన గురించి చెప్పారు. కాని ఆనాటి కాంగ్రెస్ వేరు, ఈనాటి కాంగ్రెస్ వేరు. ఆ రోజున తాను హిందు అని చెప్పుకోవడానికి ప్రౌడ్‌గా ఫీల్ అయ్యే వారు..........

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

ఈ రోజున వాళ్లల్లో వాళ్లకే కాంట్రడిక్షన్ ఉంది. రేపు రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే ప్రకంపనాలు రావడంతో ఎవరికి ఏమి చేయాలో తెలియడం లేదు. అందుకే మధ్యప్రదేశ్‌లో దిగ్విజయ్‌సింగ్ హిందువు అంటున్నాడు, రాజస్థాన్‌లో వాళ్ల ముఖ్యమంత్రి రాను కథలు చెప్పిస్తున్నారు. ఈ విధంగా వాళ్ల పార్టీలోనే కన్‌ఫ్యూజన్ ఉంది. గుజరాత్ రాష్ట్ర ఎన్నికల్లో వచ్చిన రిజల్ట్సును చూసి అయినా వారికి జ్ఞానం కలగాలని కోరుకుంటున్నాను. నిన్న అక్కడ జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్స్‌ల్లో కూడ కావలసిన మెజార్టీ వచ్చింది. ఇప్పటికైనా వారికి కనువిప్పు కలగాలని చెప్పి భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.........

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

భింద్రన్ వాలాను తయారుచేసింది ఎవరు? సిక్కుల్ని ఊచకోత కోసింది ఎవరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కూర్చోండి ఇంద్రసేనారెడ్డిగారు. let us take up Private Members' business.

## అనధికార తీర్మానము

## నెల్లూరు జిల్లా పేరును '' పొట్టి శ్రీరాములు జిల్లా'' గా మార్చుటకు పరిపాలనా పరమైన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ

DR.Y.S.RAJASEKHARA REDDY: With your permission, I beg to move:

"That this House resolves to recommend to the Government to take immediate administrative steps for changing the name of Nellore District as 'Potti Sreeramulu District.'

MR.DEPUTY SPEAKER: Motion moved. Discussion on this subject will be taken up on the next Friday.

## ప్రకటన

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that working lunch has been arranged in the Inner Lobby of the Assembly Hall at 1.00 p.m. today the 21st February, 2003 for the Members. Press is also invited for lunch.

Now let us continue discussion on Motion of thanks on Governor's address.

## గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన పై చర్చ

(కొనసాగింపు)

SRI ASADUDDIN OWAISI: The Address, which has been given by the new Governor, had nothing substantive in it. It was basically a rehearse of what the Hon'ble Chief Minister has been talking about all these years. It read like a official pamphlet of Telugu Desam Party. The Governor's address was neither short nor sweet and also does not seem to be a meaningful one. Usually the Governor's Address gives us a perspective as to how the Government is functioning, about its performance and what it intends to do in future. Unfortunately, it did not contain any of these things. As has been pointed out by the Leader of the Opposition and also by the leader of BJP, Andhra Pradesh is facing severe drought which has not been witnessed for the last 30 years, the worst affected areas being all the three regions of A.P. But it is surprising to find in second paragraph of the very first page the following lines "Water could not be supplied for a large ayacut under Kharif under Nagarjuna Sagar Irrigation System." My question here is, why is the Government harping only on Nagarjuna Sagar, whereas this Government has allowed the farmers of Krishna delta to use and impound water. It is a known fact that under no circumstances, we are under 510 feet. Here, the impounded water is being used in the name of producing electricity.

మ.12.30

This has really helped in stabilizing the delta region. What has happened to Tripartite agreement? If this impounded water was not given in the name of producing electricity, according to some experts more than Rs. 200 crores benefit would have been accrued to Nalgonda district. Regarding SRSP Stage I the work is not completed and still it is going on. Money is not a problem. It is coming from the World Bank and A.P. Irrigation III. In SRSP even after the season was over by the end of November and December there was 30 TMC of water and it was not released to irrigated dry crops. Because of non-release of water there is no sowing and there is no cultivation.

In his Address in Page 2 the Governor says that an amount of Rs. 342 crores is released for relief work, input subsidy and water supply in rural and urban areas. If you divide this Rs. 342 crores it comes to Rs. 30 lakhs for each mandal and for each village less than one lakh rupees only. It is

pittance in terms of relief when there is a catastrophe of such high magnitude. Input subsidy is totally inadequate. The agricultural experts are saying that due to various reasons the cost of production of all the crops is the highest and the productivity is the lowest. The farmers are investing a lot of money. If the conventional crops fail then they go in for alternate crops and therefore, the input subsidy should be increased substantially and it is our opinion.

There is a talk of fodder development. I would like the Hon'ble Chief Minister to say about the three places in Telangana at the time of his reply. It is mentioned as Mahabubnagar, Ranga Reddy and Nalgonda. Where are the places of fodder development? Where is fodder being developed by the Government? How many such places are there? You also claimed that fodder development in 6.5 lakh acres is being taken up. You please show this land. Where are water and land in Telangana?

The Government claims that pensions to four lakh people are given. But, why has the Government not given D.A to all the Pensioners from July, 2001? It has been causing a great financial hardship to the poor Pensioners. Their children cannot study and they cannot meet the expenditure under major medical bills. Why is the Government not coming forward to help these Pensioners? When you are willing to give pensions to four lakh and odd persons what about the retired employees? All the States are giving D.A to the retired employees. But, it is only the State of Andhra Pradesh, which is not giving D.A to the retired employees from July, 2001. Through you, I would like to request the Hon'ble Finance Minister and the Hon'ble Chief Minister that they must go to the rescue of the poor Pensioners who have worked for more than 30 to 35 years of their lives in serving the Government and in ensuring the administration went in a smooth way. Now, at the time of their old age when they are facing so many financial crises in their lives it is the responsibility of the Government to go to their rescue.

In the Governor's Address it is mentioned about the contingent plan of Rs. 300 crores for transportation of water and digging of bore-wells. If this money were really spent the people would not have been in a bad situation today. The people are migrating in hundreds to different areas and to different States for their livelihood. I am giving a specific example. The Minister from Mahabubnagar is there. There is one Appapuram Chenchu hamlet in Mahaboobnagar. This has appeared in 'Vaartha' on 17th February. The Hon'ble Chief Minister will not like referring to the name of 'Vaartha' here. Anyway, from Appapuram Chenchu hamlet more than 50 families have migrated. That hamlet is only 150 KM from here. As it has been rightly pointed out by the Leader of the Opposition during the course of his speech this is the state of affairs in adopting these places. But, what about other places? Why the Hon'ble Chief Minister has not adopted them? In the same Newspaper in one more hamlet viz., Vylani more than 70 families have left to other places. It is mentioned that in the last five years an amount of Rs. 200 crores has been spent under ITDA in this particular hamlet. Despite this, more than 300 people do not have drinking water. They are living in unhygienic conditions. They are suffering from Malaria and various other diseases. Day in and day out the Hon'ble Chief Minister is talking about accountability, transparency and performance. Where is the accountability for this amount of Rs. 200 crores which has been spent under ITDA? Who is going to be held responsible for this? Despite spending such a huge amount people do not have drinking water there.

The Government says that a quantity of 31.50 lakh M.T of Rice is distributed under Food For Work programme. If this Rice is distributed really then, why people are still migrating? I can tell this august House with full responsibility that in Telangana you will not find even 5% of youth. Because of drought they have migrated. They have gone to different States to escape from this drought and to escape from this non-performing Government which has failed to provide relief. Moreover, there has been no mention about it. When you are accepting that there is unprecedented drought in Andhra Pradesh you have not spelled out your plan. In coming weeks and in coming months there is going to be an out-break of various diseases, whether it is Malaria or Gastroenteritis. What do you plan to tackle these things? Not even a single word has been spoken about this. On the other hand, you very grandiosely talk about Vision 2020. You talk about tunnel, vision and foresight. But, the same thing is not reflected in the Governor's Speech. For this year the Central Government has given only three lakh M.T of Rice at a time when the drought is very severe this year. It has given a paltry sum of Rs. 175 crores. What was asked by the Hon'ble Chief Minister, the person on whose strong and high shoulders

the NDA Government at the Centre is surviving? The Hon'ble Chief Minister has asked for Rs. 1286 crores and 25 lakh M.T of Rice. The same Government which the Hon'ble Chief Minister is responsible for putting it in power at New Delhi has given that to the State of Andhra Pradesh. It has not come to the rescue of the State at the time of the hour. If at the Centre there is a Government headed by the Congress - I am saying with all the responsibility - then all their Members of Parliament would have staged a dharna at the Parliament House. They would have been creating a ruckus in Lok Sabha and Rajya Sabha. Why are you quiet now? What is your support? You talk about issue-based support. What is the issue? You talk about condition-based support. What is the condition? When the people in Andhra Pradesh are suffering is it not an issue? What else condition do you want? When will you open your mouth? When will you show your real strength of 28 M.Ps? The Central Government has completely failed to come to the rescue of the State. At last, last before year we got 25 lakh M.T of Rice.

(Interruptions)

Okay. 40% I am accepting. There was fraud in it. At least, 60% people are benefited. Those 60% people belong to TDP. But, still people have something out of it. Nothing has come out of it. The Central Government says that only 50% of the below poverty line families can be covered for employment under Food For Work scheme. Only one person from each family can be provided work for a maximum of 12 days in a month and will be given 5 Kgs of Rice a day. This restricts the entitlement of the State for a maximum quantum of 8 lakh M.T of Rice under Food For Work till June. This shows that the Hon'ble Chief Minister has completely lost his grip over the NDA Government at the Centre. Why? Because the BJP has got a very shrewd policy. Mayawati has come nearer to it. The BJP has a clever policy. Of late, Jayalalithaa is very close to it. Now the BJP does not require TDP support. What is happening is that now, the BJP is pursuing the same policy as that of Sri N. Chandra Babu Naidu. Sri N. Chandra Babu Naidu's policy is use and throw and the BJP understood it. They are adopting his own tricks of the trade. They are copying him. Moreover, BJP is very clever. For the last 45 to 50 years these BJP people are committed people. Some people even did not enter into marital life. They are so committed. If you want to take on them then, be careful. Another important point is ..

(Interruption by Smt. K.Pushpaleela)

మ.12.40

Madam, I will recommend you for Minister-ship. I will tell the Leader of the Opposition to please sign a memorandum, all of us will sign unanimously and we will give the memorandum to the Hon'ble Chief Minister. We are gentlemen and we will help you.

Mr. Ajit Singh, Union Minister for Agriculture has said. He has gone on record and said: "How can we accept the demand of Andhra Pradesh for Central assistance of Rs. 2387 crores when all the drought affected States, put together, are demanding Rs. 37000 crores under National Calamity Contingency Fund." What our Chief Minister says reminds me of Nero. When the whole Rome was burning Nero was playing violin. The Chief Minister says that drought is prevailing throughout the country. What steps you are taking to tackle it? What political steps you are taking to ensure that we get highest quantum of Rice and higher allocation of monetary assistance? The State requires now. There is drought throughout the country. We can sit back and relax, which is an old English saying - enjoy.

There has been mention in Page 3 of the Governor's Address that 5,000 minor irrigation tanks are being rehabilitated at a cost of Rs. 226 crores. Though I do not come from a rural background I know. How can you rehabilitate tanks? There are so many things. What is meant by rehabilitation of tanks, which have become dry belts? In the last ten years minor irrigation has not been given funds. Now, you say that Rs. 226 crores will be given.

Neeru-Meeru. I accept that this is the only indigenous idea of the Hon'ble Chief Minister. This Neeru-Meeru is the brainchild of the Hon'ble Chief Minister. I totally give credit to the Hon'ble Chief

Minister. Rs. 1650 crores have been spent on Neeru-Meeru. What has happened to the water table? It has gone down. The water table has gone down and your credibility has gone down. Where has the water table gone up? In Sri Chandrababu Naidu's laptop. Not in villages, not in Hyderabad and not in any district. I can give example. Four days ago a news item has appeared in Vaartha Daily The Velama Hostel is beneath Tank Bund. They have dug thousand feet but they did not get water. What do you call Vision 2020? They could not get water at a place below Tank Bund. You have spent Rs. 1650 crores on Neeru-Meeru. Where is the water table? We do not find water table. All water tables are going down. Moreover, during the month of April or May we, the residents of Hyderabad used to listen to the very good sound of digging bore-wells previously. But, this year from February onwards we are seeing from 6 o Clock drilling is started. What is happening to bore-wells? People do not have water. We cannot argue now. We cannot go and stop them. About your Land, Water and Trees Act the people are not bothered. Now, we are listening to these sounds of drilling. About this whole watershed development under Neeru-Meeru in our Party opinion it is the greatest farce on earth. Moreover, the Hon'ble Chief Minister has got a secret survey done. In the secret survey it is stated that Neeru-Meeru programme is not upto the mark. It is not doing well. Hyderabad is also facing one of its worst water crises. The scarcity of drinking water in Hyderabad is man made. This Party has been in Power for the last seven and a half years. Nobody can stop you. Either Dr. Y.S. Rajasekhar Reddy or Mr. Raghavulu or my good friend, Mr. K. Chandrasekhar Rao did not go to your house and stage a dharna asking you not to bring Krishna Waters. During the last seven and a half years who stopped you? You should have taken it up. No. You did not do it. You have spent crores of rupees on National Games. This Government has spent Rs. 160 crores on National Games. You have spent crores of rupees on building High-Tec City at Madhapur. You wanted Apparel Park and you got Apparel Park. The Chief Minister wanted a Necklace Road and he got Necklace Road. But, for the people of Hyderabad the scarcity of water has become a big pain in the neck. Whatever you willed you have done. But, your priorities are wrong. Yesterday, in the Newspapers Rs. 25 to 30 lakh worth advertisements are given by the Water Works Department that Krishna Waters line work is started. Hyderabad and Hyderabad. You want people to come to Hyderabad. Water is the life and soul of Hyderabad. Who will come to Hyderabad and invest here? What is Hyderabad? I will tell you what is Hyderabad. There is a famous saying of Hyderabad. I am sure you also know about it.

అధ్యక్షా, ఇక ప్రత్యేకించి ఈ డ్వాక్రా సమభావన సంఘాల పరిస్థితి చూస్తే చాలా దారుణంగా వుంది. ఎక్కడా లేని విధంగా మహిళలు రూ. 1400 కోట్లు పొదుపు చేశారన్నారు. బయట ప్రజలు చూస్తున్నారని ప్రతిసారీ వాళ్లు అంటుంటారు, అవును నిజమే ప్రజలు చూస్తున్నారు. నేను నకిరేకల్, కేతపల్లి, కట్టంగుడి, శాలిగౌరారం అనే నాలుగు మండలాలకు సంబంధించిన డేటాను మీద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను. అక్కడ మొత్తం 1219 డ్వాక్రా గ్రూపులున్నాయి. వీటిలో ఆరువందల గ్రూపులకు ఆ పది వేల ముష్టి డబ్బులు ఇచ్చారు. ఈరోజు తీరా చూస్తే పని చేస్తున్నవి 30 శాతం కూడా లేవు. అందరూ బ్రతకడానికి బయటకి వలస వెళ్లారు. ఇంతకుముందు చెప్పినట్లు తొమ్మిది శాతం పైన నిత్యావసర వస్తువుల ధరలు , అదే విధంగా విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. అనేక రకాలుగా బస్ ఛార్జీలు పెరిగాయి. ఎక్కడికి పోయినా సామాన్యుని మీద భారం వేస్తున్నారు. నెలకు ముప్పై రూపాయలు పొదుపు చేసుకుంటూ మహిళలు వెనకేసుకుంటున్నారని అంటున్నారు కదా, ఏ బ్యాంకులో నిల్వ వున్నాయో పోదాం రండి. ముప్పై రూపాయలు కాదు కదా మూడు రూపాయలు కూడా పొదుపు చేసుకోలేని పరిస్థితులున్నాయి. మీరు చెప్పిన కాన్సెప్ట్ వల్ల వాళ్ల బ్రతుకులు మెరగయ్యాయని మీరు నిరూపిస్తే ఇక మీరు ఏది చెబితే అది వింటాను. కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడానికి ఇది సరైన పరిష్కార మార్గం కాదు. ఇంకా చేయవలసింది చాలా వుంది. మీరు పై పై పూతలకు మాత్రమే చేస్తున్నారు, అది సరైనది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, డ్వాక్రా గ్రూపులు మన రాష్ట్రంలో చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. దీన్ని ఎవ్వరూ కూడా కాదనడానికి వీలులేదు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోకంటె మన రాష్ట్రంలోనే దీనికి ఎక్కువ ప్రాముఖ్యత వుంది. ఇక్కడ వున్న మహిళలు చాలా ఐకమత్యంతో, చాలా బాగా చేసుకుంటున్నారు. ఎక్కడైతే ప్రజాప్రతినిధులు సరిగా లేక, నాయకత్వ లోపం వుందో అక్కడ సక్రమంగా చేయడం లేదు. నాయకత్వం సరిగా వున్న చోట్ల మాత్రం బాగా పని చేస్తున్నాయి డ్వాక్రా గ్రూపులు . నేషనల్ హై వే మీద వున్న మామండలంలో రూ. 3.5కోట్లు పొదుపు చేశారు, మాతో రండి చూపిస్తాం . క్రింది స్థాయిలో అవేర్‌నెస్‌ను క్రియేట్ చేయడం జరిగింది. ఇంతకాలం అందరు రాజకీయ నాయకులు మహిళలను దూరంగా పెట్టారు. చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మహిళలకు సాధికారత కల్పించడానికి చేసిన ప్రోగ్రామును హేళన చేసే విధంగా మాట్లాడకుండా మంచి సూచనలు ఇవ్వండి. అసలు మీరు ఏమి చేశారు? మహిళలతో మీటింగులు పెట్టారా? బ్యాంకర్స్‌తో మాట్లాడారా? ఏమి చేశారో చెప్పండి. ఇది చాలా మంచి ప్రోగ్రాం . మిగతా విషయాలలో మాట్లాడినట్లుగా మాట్లాడడం మంచిది కాదు. అధ్యక్షా, He is a learned man, he is an advocate. సక్రమంగా మాట్లాడి, ఏవైనా మీనింగ్‌ఫుల్ ఆర్గ్యుమెంట్స్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

మ. 2.00

శ్రీ నోముల నర్సింహయ్య : ధన్యవాదాలు, లా మంత్రిగారినవి నేను ఒకటి అడగదలచుకొన్నాను. మంత్రిగారు పెద్ద బాధ్యతలో ఉన్నారు. నేను సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఐ యామ్ స్టాండింగ్ బై ఇట్. మనం నక్రెకల్ నియోజకవర్గానికి, మీ నియోజకవర్గానికి పోదాం, మహిళలను మీరు ఎడ్యుకేట్ చేస్తున్నారో, నేను ఎడ్యుకేట్ చేస్తున్నానో, మహిళలకు మీరు ఎక్కువ ఇచ్చారో, నేను ఎక్కువ ఇచ్చానో మీ మహబూబ్‌నగర్ పరిస్థితిని, మా నక్రెకల్ పరిస్థితిని చూద్దామంటే నేను సిద్ధమే. ....

శ్రీ పి. చంద్రశేఖర్ : మా దగ్గరకు రమ్మని చెప్పండి, మీ పార్టీవారు మా జిల్లాలో తక్కువ....

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరు అనుమతిస్తే, మంత్రిగారు టైం పెడితే పార్టీకిఒకరి చొప్పున తీసుకొని పోదాము.... ఇక మా దగ్గర ఒక కథ ఉంది, ఒక క్షౌరం చేసే పెద్ద మనిషి రాజుగారి దగ్గర ఉంటే కొంత బంగారం కూడిందట, పెట్టెలో పెట్టాడు. పరిస్థితి ఎలా వుందని రాజుగారు అడిగితే అతని దగ్గర బంగారం వుంది కాబట్టి దేశమంతా మంచిగా వుంది, సస్యశ్యామలంగా ఉందని చెప్పాడట. అయితే ఆయన అటు పోయాక రాజుగారు తెలివిగా బంగారాన్ని పక్కకు పెట్టాడు,

అతను తిరిగి వచ్చి చూసేసరికి బంగార ముద్ద లేదు, రాజుగారు మళ్లీ పరిస్థితి  ఎలా వుందని అడిగితే అయ్యా, ఎక్క.డ చూసినా కరవే, మహా ఇబ్బందులు ఉన్నాయని చెప్పాడట.  బంగారు ముద్ద వున్న పెద్దవాళ్లకు అట్లాగే ఉంటుంది.   మహిళలకు వీరే కార్యక్రమాన్ని చేసారనుకొంటే భ్రమ ఇది.  ఇది పి.వి. నరసింహారావుగారి కాలంలోనే ఉంది. 1995 లో నేను ఎం .పి.పి. గా వున్నప్పుడు డ్వాక్రా గ్రూపులకు హయ్యస్ట్ డబ్బులు ఇచ్చిన చరిత్ర మాకు వుంది, మీకు తెలియకుంటే తెలుసుకోండి. డ్వాక్రా గ్రూపులకు సంబంధించి చేసింది మేము.. చేసింది మేము....

(అంతరాయం)

ఇది మర్చిపోయారు....ఐ యామ్ నాట్ ఈల్డింగ్... మంత్రిగారు మాటిమాటికీ  లేస్తే ప్రజలు అసహ్యించుకొంటారు.  ఇది బాగుండదు.   కరవు పెన్షన్ల విషయానికి వస్తే చాలా  మందికి ఇవ్వలేదు. మాది బాధ్యతారాహిత్యం అంటున్నారు.  నాలుగు వేల మంది బలిదానమైపోతే, లక్షలాది ఎకరాలలో పంటపోతే , 20 వేల మంది గవర్నరుగారి  దగ్గరకు పోతే  కనీసం నోరు విప్పలేని దౌర్భాగ్య పరిస్థితి వుంది.  మా జిల్లా దౌర్భాగ్యం ఇది.....

(అంతరాయం)

జన్మభూమి పెట్టి  8 మాసాలకు కరవు పెన్షన్లు ఇస్తామన్నారు, కేతెపల్లి మండలంలో  100 మంది కరవు పెన్షన్ హోల్డర్స్ ఉన్నారు.  8 మాసాల పెన్షన్ ఇస్తారనుకొంటే  2 మాసాలది మాత్రం ఇచ్చి 6 మాసాలది ఇవ్వలేదు.  ఇదేమిటని అడిగితే డబ్బు లేదని ఎం ఒ.ఆర్.ఓ. గారు అన్నారు. మూడు మాసాలకు ఒకసారి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వలేదు.  కావాలంటే పోదాం .  ప్రజలకు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వలేని నిస్సహాయ పరిస్థితి ఉంది. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని పరిస్థితిని గురించి కూడా విశ్లేషించి ప్రతి జనరల్ బాడీ మీటింగ్‌లో చెపుతున్నాను.  నేను వాస్తవాలకు  విరుద్ధంగా మాట్లాడడం లేదు.   వాస్తవ పరిస్థితులను గురించి చెపుతున్నాను.   ఉన్నది ఉన్నట్టు చెపితే  ఊరు అచ్చిరాలేదని కొంతమంది పెద్దలు పారిపోయారట.   ఆ పరిస్థితి ఉంది. మీరు ఉలికిపడవలసిన అవసరం లేదు.  వాస్తవాలను పరిశీలిద్దాం.  జన్మభూమిలో కరవు పెన్షన్లను ఎంత మందికి ఇచ్చారు? అలాగే రేషన్ కార్డ్స్ ఇస్తామన్నారు కదా?  ఎంత మందికి ఇచ్చారు? మా దగ్గర ఎన్ని దరఖాస్తులు వచ్చాయో  ఒకసారి సెలవు ఇవ్వండి, చాలా మంది డోర్‌లాక్ చేసుకొని వలసలు పోయారు.  అనేక మందికి కూపన్స్ ఇవ్వలేదు.  అనేకసార్లు జిల్లా కలక్టరుకు చెప్పాం, ఇక్కడ నాన్‌అఫిషియల్ రెజల్యూషన్‌ను మువ్ చేసాము.  ఈరోజుదాకా దిక్కులేని పరిస్థితి ఉంది.   అక్కడ రికార్డ్స్ ఉన్నాయి.  ఈ పరిస్థితిలో కొత్త రేషన్ కార్డ్స్ ఇస్తామంటే ఎవరికి ఇచ్చారో  చెప్పమనండి.     బలహీన వర్గాల జన్మభూమి అని చెప్పారు. బలహీనవర్గాల జన్మభూమి ఎక్కడ వుందో  చెప్పండి.  ఈనాడు చేతి వృత్తుల పనివారి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.  మా జిల్లాలో నేత కార్మికుల పరిస్థితి  ఎలా వుందో మా జిల్లా మంత్రిగారు ఇక్కడ వున్నారు.  ఆప్కోవారు   13 1/2 కోట్ల రూపాయల విలువైన బట్ట కొన్నారు,  ఇప్పటికి ఆరు మాసాలైంది, అయితే  4 1/2,  5 కోట్ల రూపాయలు కూడా  ఇవ్వలేదు.  మన ప్రభుత్వ గొప్పతనమేమో  తెలియదు కాని గవర్నరుగారి ప్రసంగంలో   నేత కార్మికుల గురించి  ఎంత చక్కగా చెప్పారంటే  నునుపైన పదాలను పొందిక చేసి చెప్పారు.  ఒక్క  జిల్లాలోనే  నాలుగున్నర కోట్ల రూపాయలు ఇవ్వలేదు.  ఇంకో విచిత్రం ఏమిటంటే సుమారు రెండు  కోట్ల రూపాయల విలువైన బట్లను ఆప్కోవారు ఖరీదుచేసి, ఆ బట్టను తీసుకొనిపోయి ఎక్కడికక్కడ కత్తిరించి మాకు పనికిరాదని పంపించారు. ఆ బట్ట ట్రాన్స్‌పోర్ట్‌లో మూలుగుతోంది, అదీ మన నిర్వాకం .  మీ చైతన్యం అంత గొప్పగా ఉంది ఆ బట్ట నాసిరకంగా ఉందని మా వాళ్లు చెప్పారు అంటారు. అసలు సెలక్ట్ చేసింది ఎవరు? మీరే కదా? అలాంటప్పుడు  రెండు కోట్ల రూపాయల విలువైన బట్టను ముక్కలు ముక్కలు చేసిన తరువాత  బాగా లేదంటే ఈనాడు 20 కుటుంబాలవారు ఆత్మహత్యలు చేసుకొంటామంటున్నారు.   ఈ పరిస్థితులలో  మేము స్వర్ణాంధ్రను చేస్తామంటే ఏరకంగా చేస్తారని అడుగుతున్నాను.

ఇకపోతే గీత కార్మికులది అరణ్య రోదనగా ఉంది. చెట్టు మీంచి పడి చనిపోయిన వారు ఉన్నారు. మంత్రిగారు ఈమధ్యనే కాస్త యాక్టివ్‌గా వెంట పడుతున్నారు. కమిషనర్‌గారు కూడా అంతో ఇంతో చేస్తున్నారు. కాని క్రింది వాడు మాత్రం కదిలే ముచ్చటే లేదు. ఇదిగో చేస్తున్నాము సర్ అంటారు తప్ప కదిలేది లేదు. ఎక్స్‌గ్రేషియా ఎట్లా ఇస్తారు, దాని కోసం ఏం చేస్తున్నారో చెప్పాలి కదా?

ఇక గొర్రెలను కాచుకొనే వారి విషయానికి వస్తే విజయభాస్కర్‌రెడ్డిగారి పీరియడ్‌లో అంతో ఇంతో చేసారు, తుమ్మలను గొర్రెల పెంపకందార్లకు ఇవ్వమన్నారు, మేతకు కొన్ని భూములను ఇవ్వమన్నారు. వీరు వచ్చిన తరువాత ఇంత దోపిడీకి గురి అవుతున్న వర్గాల విషయంలో కనీసం ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయడానికైనా ఇప్పటిదాకా మీకు చేతులు రాలేదు. ఈ వర్గంనుంచి వచ్చిన అధికార పక్షానికి చెందిన మిత్రులు అడుగుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు చేస్తారు. మీరు ఫెడరేషన్‌ను ఏర్పాటుచేయలేకపోయారు, కనీసం చెరువులలో ఉన్న తమ్మలను కూడా వాళ్లకు ఇప్పించడానికి లేదు. నేను నల్లగొండ జిల్లా కలక్టరుగారితో ఈ జి.ఓ. లు ఉన్నాయి, కనీసం మీరైనా మా రెస్క్యూకు రండి అని రిక్వెస్ట్ చేస్తే ఒక ఆర్డరు వేసారు. మీరు వున్న ఆధారాలను కూడా తీసివేయడం వల్ల కుల వృత్తులు, చేతి వృత్తులు నాశనం అయిపోతున్నాయి. ఒకవైపు రజకులు బట్టలు పిండాలంటే చెరువులు ఎండిపోతున్నాయి, వారిని బావుల దగ్గరకు రానివ్వడంలేదు. వాళ్లను ఆదుకొనేది ఎట్లా? స్వర్ణాంధ్రలో తెల్ల బట్టలు అవసరం లేదా? ఈ పరిస్థితి ఉంటే మాకంటే గొప్పవాడు ఎవరూ లేడని తిరుగుతున్నారు. మీ బట్టలు సక్రమంగా లేనట్టు వున్నాయని ఒకాయనను అంటే నేను దేవతా వస్త్రాలు కట్టుకొని తిరుగుతున్నాను, ఈ బట్టలు మీకు ఎట్లా అగుపడతాయి అన్నాడట. అట్లా ఉంది మీ పరిస్థితి. మీ ఆలోచనలతో ప్రజలు నాశనం అయిపోతున్నారు, ఇబ్బందులకు గురి అవుతున్నారు, కాస్త చూడమని చెపుతున్నాను. ఇప్పుడు వున్న పరిస్థితులలో ఎక్కడ చూసినా చేతి వృత్తులు హరించుకపోయి చేతి వృత్తుల వారు కూలీలుగా మారారు. కూలీలు భిక్షగాళ్లుగా మారారు. ఆదరణ కార్యక్రమం పెట్టారు. మొన్న మా మంత్రిగారు వచ్చి ఎగ్జిబిషన్ పెట్టారు. ఆదరణ కావాలని అడుగుతున్నాడా వాడు? వారు ఆర్థిక సహాయం కావాలంటున్నారు. వృత్తిని నిలబెట్టాలంటే శాస్త్రీయంగా ఆలోచించి వృత్తిని నిలబట్టేందుకు అన్ని వర్గాల సహాయం తీసుకొమ్మంటున్నారు. ఇంతకుముందు ఆదరణ కార్యక్రమం పెడితే ఎవరు మేసేకాడికి వాళ్లు మేసారు. ఆఖరికి కేబినెట్ కూడా తప్పు జరిగిందని ఒప్పుకొంది. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి, మళ్లీ ఆదరణ అంటున్నారు. గతంలో ఆదరణ వచ్చింది, అటకెక్కింది, గ్యాస్ పథకం వచ్చింది, అటకెక్కింది. అలాకాకుండా వాస్తవమైన పరిస్థితులను గమనించి పని చేయాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

మ.2.10

ఎస్‌సి ల పరిస్థితి చాలా దయనీయంగా వుంది . ఒక వైపు నుంచి ఈనాడు సభలో తిమ్మయపల్లికి సంబంధించి చర్చ జరిగింది . అక్కడికి నేను కూడా వెళ్లాను . 180 ఎకరాలు ఇస్తామని మంత్రిగారు ఒప్పుకున్నారు . ఎన్‌ఒసి రాలేదని అంటున్నారు . అంటె, అమెరికా నుంచి వస్తుందా? ప్రభుత్వం వుంది – గ్బి జ్బిత్బ్ళ్గా ఫ్గౌ జ్ట్ర్. ఇంతకంటె లజ్జాకరమైన విషయం మరొకటి వుండదు . దళితులపై సానుభూతి లే ని పరిస్థితి వుంది . ఆ రోజు చూస్తే అక్కడ రాజకీయ బేధాలు ఏమీ లేవు . వారికి వ్యతిరేకంగా వున్నందుకు వారిని పనికి కూడా పిలువడం లేదు పక్కకు పెట్టారు . వారి కోసం జస్టిస్ పున్నయ్యగారు ఎంతో శ్రమపడి రిపోర్టు ఇచ్చారు . అందులో ఎన్ని విషయాలు అమలు చేశారు? జన్మభూమిలో మొత్తం జనము అంటరాని తనాన్ని వదిలిపెట్టారా? జన్మభూమి ఎక్కడైనా కొనసాగుతుందా? మీ రెవిన్యూ అధికారులు ఎక్కడ పనిచేశారో చెప్పమనండి? వారు నిర్లక్ష్యంగా వున్నారు . మలుపు, ముందడుగు ఏమి అయింది? మీ మలుపుతో, ముందడుగుతో దళితుల బ్రతుకు నాశనం చేస్తున్నారు . కాగితాలమేదనే జరిగింది . చైతన్యం లేదు . పాశ్చాత్య నాగరికతతో, ఆఖరుకు మన నాగరికతను నాశనం చేసే పరిస్థితి వుంది . గిరిజనుల సంస్కృతి నాశనం అయింది . ఈ

ప్రభుత్వానికి అవసరం లేదు . ఇప్పుడు వున్న పరిస్థితిలో రోశ్నీ లాంటి పథకాలు ఎక్కడ వున్నాయో నాకు తెలియదు . నల్లగొండ జిల్లాలో ఎక్కడా కనిపించడం లేదు . దాని గురించి ముఖ్యమంత్రిగారు తరువాత చెప్పుతారు . కాని, ఒక విషయం గమనించాలి . పాడిపరిశ్రమను అభివృద్ధి చేస్తామంటున్నారు . నిజమే అనుకున్నాను, .... లీటరుకు రెండు రూపాయలు తగ్గించారు . లీటరుకు రు . 8 అయింది . నీరుకు 12 రూపాయలు వుంది. పాలు మాత్రం 8 రూపాయలు వుంది . ఇంత దయనీయపరిస్థితి వుంటె, రైతును బ్రతుకనిస్తారా? పేదవారిని బ్రతుకనిస్తారా? ఒకసారి ఆలోచించాలి . ఇక మత్స్యకారుల పరిస్థితి అరణ్య రోదనే. ఎప్పుడు చూసినా, వారు అభద్రతా భావంతో వుంటున్నారు . రొయ్యల పెంపకం దారులు చాలా దయనీయ స్థితిలో వున్నారు .

శ్రీ ఎన్ . నర్సింహారావు :- మత్స్యకారుల పరిస్థితి చాలా దుర్భంగా వుందని గౌరవసభ్యులు శ్రీ నర్సింహయ్యగారు చెప్పుతున్నారు . కాని నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇస్తున్న రాయితీలుకాని, వారియొక్క ఎక్టివిటీస్‌గాని చర్చకు పెడితే సిద్ధంగా వుంది . గతంలో ఎప్పుడు కూడా అంటె 50 సంవత్సరాలలో ఇవ్వనటువంటి అవకాశాలు-ఈరోజు ఇచ్చాము . ఇన్స్యూరెన్సు ఇచ్చాము . సొసైటీలకు లీజు 3 సంవత్సరాలు చేయడం జరిగింది . ఇంకా, 10 కోట్లతో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతున్నది . ఇంకా ఎడ్యుకేషన్‌కు సంబంధించి 3 రెసిడెన్షియల్ స్కూల్సు రెండు సంవత్సరాలలో కట్టడం జరిగింది . ఎప్పుడూ లేనివిధంగా రాబోయే రోజుల్లో కూడా ఇవ్వడానికి అవకాశాం వుంది . నర్సింహయ్యగారు చెప్పింది మాత్రం ఒప్పుకునేది లేదు అధ్యక్షా ...

శ్రీ నోముల నర్సింహయ్య :- వెనుకబడిన వారికి వెల్ఫేర్ కార్యక్రమాలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను . మీ డిమాండు వుంది . అన్ని వున్నది వున్నట్లుగా ఎండకట్టినట్లు చెప్పుతాను . మన అభివృద్ధి, మన గ్రోత్ రేటు, మనం ఎంత ముందుకు పోయింది ఇక్కడ వాగ్వివాదం అవసరం లేదు కాని, జయప్రకాష్‌నారాయణ్‌గారితో చర్చకు పెట్టి జడ్జి చేయాలని చెప్పుతాము . తొందరపడకండి? అడ్డంపడకండి? వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఎలా వున్నాయి? నల్లగొండ జిల్లాలో ఒక కోటి 14 లక్షలు రెండు నెలలకు సంబంధించి బి.సి . విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వాలి . అది ఇవ్వలేన టువంటి పరిస్థితి వుంది .

శ్రీ ఎన్ . నర్సింహారావు :- గతంలో వున్న వాటికి రెన్యుయల్ చేసి ఇవ్వడం జరిగింది . ప్రతి స్కాలర్‌షిప్పులు బ్యాంకులో ఎకౌంటు ఒపెన్ చేయడం వల్ల , లేటు కావడం వల్ల రిలీజ్ చేయడం జరగలేదు . మొత్తం ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము . ఇప్పుడు బ్యాంకు ఎకౌంటు ఒపెన్ చేశారు – డిస్ట్రిబ్యూషన్ కూడా అయిపోయింది అధ్యక్షా .

శ్రీ నోముల నర్సింహయ్య :- బిసి.లను ఉద్ధరిస్తున్నామని అంటున్నారు . స్ట్రయిక్ చేస్తే కొడుతున్నారు – లాఠిఛార్జి చేస్తున్నారు. అది గమనించాలి . వలసలు పోతున్నారు ప్రజలు – ఎన్ని కుటుంబాలు వలస పోయారో లెక్కలేదు . నేను చెప్పుతాను – మీ దగ్గర లెక్కలు లేవు . సుమారు 40 లక్షల మంది కార్మికులు వలసి పోయారు . మీరు ఆలోచించలేని పరిస్థితి వుంది . వ్యవసాయ ఉత్పత్తుల ధరలను గురించి ఆలోచించాలి . మార్కెట్‌లో బొప్పాయి గతసంవత్సరంలో 3 వేలు, 4 వేలు వుంది . అనంతపూర్‌లో మూడు వేల కన్నా ఎక్కువ లేదు పారబోస్తున్నారు . గిట్టుబా ధర లేక దింపడానవికి కూడా రైతు ఇష్టపడడం లేదు . ఇది చూడడం లేదు . కరువు వల్ల అధ్వాన్నమైన పరిస్థితి వుంటె, రైతులు ఇబ్బంధులకు గురి అవుతుంటె, ఏమీ చేయడం లేదు . చదువులకు సంబంధించి చూస్తే ఎంతో బాధాకరమైన విషయం . ఎక్కడ చూసినాసరె సూపర్‌వైజర్లకు జీతాలు వుండవు . తగిన వేతనాలు ఇవ్వలేని పరిస్థితి వుంది . మేము చేస్తామంటె ఏమి చేస్తారు అధ్యక్షా మీరు?

(అంతరాయం )

ఈరోజు సుఖీభవ చూస్తే అర్థం అవుతుంది . ఎంత వెంపర్లాడుతున్నారో- వైద్యానికి సంబంధించి ఒక సారి మంత్రిగారు సెలవిస్తే బాగుంటుంది . ఉస్మానియా హాస్పిటల్‌లో కార్డియాలజికి సంబంధించి ఇద్దరు డాక్టర్లు వున్నారు . వారిలో ఒకాయన కృష్ణారెడ్డి అనే ఆయన పోయిండు . సంపత్‌కుమార్ అక్కడ వైద్యం చేసే ఉద్యోగులలో కార్డియాలజిస్టు వున్నారు . ఆసుపత్రి మాత్రం భద్రంగా వుంది . ఎందుకు? ఇప్పుడు వున్న పరిస్థితుల్లో పిహెచ్‌సిలు వున్నాయి . అరణ్యారోదనంగా వుంది . కట్టి పెట్టారు – తప్పులేదు . మూడు నెలలకు 12 వేలు ఇస్తారు .

మ. 2.20

వందల మంది పేషెంట్స్‌ని చూడడానికి ఉంది. ఇంత ఘనమైన, డబ్బు లేని, మందులు లేని వైద్యం. వైద్య సౌకర్యానికి కొదవ లేదని అంటారు. ఆయుర్వేదం, హోమియోల గురించి చెప్పక్కర లేదు.

భూసంస్కరణలకు సంబంధించి మొత్తం మరచిపోతున్నారు. దాంతో ఏం వచ్చిందిలే అని ఆ కేసుల గురించి పోయే పనే లేదు. మంత్రిగారు కార్పొరేట్ వ్యవసాయమని, ఉన్న చిన్న చిన్న కమతాలను ఒకటి చేసి, పెద్ద భూస్వాములను తయారు చేశారు. నయా భూస్వాములను తయారు చేసే పరిస్థితి వచ్చింది. ప్రతి దానికీ యూజర్ ఛార్జీలను వసూలు చేస్తున్నారు. బోరింగ్ కొడితే కూడా రేపటి నుంచీ వసూలు చేస్తారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎవరికో ఊడిగం చెయ్యడానికి కాదా? ప్రపంచ బ్యాంకుకు ఊడిగం చెయ్యడానికి కాదా?

ఇప్పటి పరిస్థితులలో నిరుద్యోగం దారుణమైన పరిస్థితి. దయనీయమైన పరిస్థితి. పరిశ్రమల విషయం చూస్తే అసలు లేనే లేవు. నా మిత్రుడు చెప్పారు. బిజెపితో లంకె వేసుకుని, ఏదో పద్ధతులలో చేస్తున్నామని అనుకుంటే, బిజెపి ఇప్పుడు అప్పర్ హ్యాండ్ అయింది. ఈయన చెబితే వినడానికి లేదు. యునైటెడ్ ఫ్రంట్ సర్కారులో కన్వీనర్‌గా చంద్రబాబు నాయుడు గారు ఉండగా కొంత ఏదో సాధించారు. ఇప్పుడు పోయేది తప్ప వచ్చేది లేదు. నేను అడుగుతున్నాను. ఏదయినా ఒక పెద్ద పరిశ్రమ వచ్చిందా? ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. ఎం.వో.యు లు తెస్తున్నారు. దాని ప్రకారం ఎన్ని వచ్చాయనవి లెక్క చెప్పండి.పరిశ్రమలు పెట్టడానికి అనేక బిల్లులు ఇక్కడ తెచ్చాము. ఎంత ముస్తాబయినా అక్కడ మాత్రం స్వయంవరంలో నెగ్గలేకపోతున్నాము. ఎందుకు ఫెయిల్ అవుతున్నామనేది ఆలోచించాలి. పరిశ్రమల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడింది. నీరు లేకుండా పరిశ్రమలు ఉంటాయా? కనీస సౌకర్యాలు లేకుండా ఉంటాయా? ఏదో కొంత తయారు చేసుకుని, నాకంతా మంచిగా ఉంది, అందరూ అంతే అనుకుంటే ఎట్లా?ఆఖరికి క్లింటన్ వచ్చినప్పుడు చెప్పారు. అంతా సుందరంగా ఉంది బయట, లోపల చాలా మురికి ఉంది అన్నారు. ఎంత ప్రచారం చేసిన పారిశ్రామిక వేత్తలు రారు. అన్నీ ఆలోచిస్తారు. వారికి లాభం ఉంటే తప్ప రారు. వారికుండే ఆలోచన వారికుంటుంది. ఏం చెప్పినా దానిని రాబట్టుకోడానికి సిద్ధంగా ఉంటారు. ఉదయం లేస్తూనే, అన్ని మతాల వారూ సహజీవనం చెయ్యాలి భారత దేశంలో. ఇక్కడ ఏ ఒక్క మతం కూడా మరొక మతాన్ని ద్వేషించే పని లేదు. మత మార్పిడి చేస్తే పెనాల్టీట. ఒక మతాన్ని, మరొక మతం రెచ్చగొట్టే విధానాన్ని ట్యాక్టిక్‌గా పెట్టుకున్నారు. మతం ఎన్నికల వరకూ వాడుకునే ఔషధంగా తయారయింది. తరువాత ఆ నాయకులు ప్రక్కకు పడేస్తారు. ఇప్పుడు గల పరిస్థితులలో సెక్యులర్ వాదులం,

సెక్యులర్ వాదులం  అనుకుంటారు. గుజరాత్‌లో మళ్లీ వచ్చారంటే ఎట్లా వచ్చారు? ఎవరి వెస్టెడ్ ఇంట్రెస్ట్ వల్ల జరిగింది? పారిశ్రామిక వేత్తలను సప్రెస్ చెయ్యడానికి అక్కడ గల మత శక్తులు పని చేస్తున్నాయనేది ఆలోచిస్తే తెలుస్తుంది. తప్పకుండా ఆలోచించాలి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, ఆయన ఎట్లా మాట్లాడుతున్నారండీ? ఏం మాట్లాడుతున్నారు? బెంగాల్ దేశం నుంచి అరువు తెచ్చుకుంటున్నారు. వారి ఎం.పినే చెప్పారు. దోపిడీదారులు, దొంగలు ఉన్నారని.

శ్రీ నోముల నర్సింహయ్య: అందుకే. దోపిడీదారులు, దొంగల వల్లే అంత దాకా పోయింది. నేను అడుగుతున్నాను. బాల కార్మికులు ఎట్లా వచ్చారు? దానికి కారణం ఏమిటి? వారికి సంబంధించినవ కుటుంబాలు నాశనం అవుతున్నాయి. వలసలు పోతున్నారు. దానిని ఆపవలసిన అవసరం ఉంది. వారిని ఆదుకోవాలి. అప్పుడు మాత్రమే అమలు అవుతుంది తప్ప మరొక రకంగా కాదు. ప్రభుత్వ విధానాలకు గవర్నరు గారి ప్రసంగం దర్పణం పట్టాలి. అట్లా లేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. నోడల్ వ్యవస్థ పెట్టి, అంతా మేము చేశామంటున్నారు. నోడల్ ఆఫీసర్లు ఏం చెబితే అదే వేదం.  అదే వినాలి. ప్రజా ప్రతినిధులు ఏం చెప్పినా కాదు. జడ్.పి ఛైర్మన్ నుంచీ మండల ప్రెసిడెంట్ వరకూ ఏం చెయ్యడానికీ వీలు లేదు. కనీసం డిసిప్లినరీ యాక్షన్ తీసుకోడానికి వీలు లేదు. మొత్తమంతా కూడా సెక్రెటేరియెట్‌లో ఏకీకృతమయింది. అక్కడ ఏదో కొంత ఉపశమనం అయితే తప్ప బయటకు పోయే పరిస్థితి లేదు. ఎన్ని చెప్పినా, ఎన్ని చేసినా సరే? ఇది స్థానిక సంస్థలను స్ట్రెంగ్తెన్ చేసినట్లు అవుతుందా? స్వర్ణాంధ్ర ప్రదేశ్ గురించి చెబుతూ ఉంటారు. రాష్ట్ర సమస్యల విషయంలో మా పార్టీ స్పష్టంగా చెప్పింది. ఆ రోజున కేంద్రంలో బిజెపి మా వాదన ఒప్పుకుంది. కానీ కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఎక్కడికి పోయాయో కానీ ఎక్కడ చూసినా రాష్ట్ర అవసరాలకు తగిన విధంగా వచ్చే పరిస్థితి లేదు. రాష్ట్ర సూచనవలు పరిగణనలోకి తీసుకునే పరిస్థితి లేదు. ఈ విషయం గమనించాలి. తెలుగు దేశం ఈ విషయంలో పూర్తిగా విఫలం అయింది.

అవినీతి, శాంతిభద్రతల విషయం తీసుకుంటే, శాంతిభద్రతల పరిస్థితి ఆరు పువ్వులు, మూడు కాయలుగా ఉంది. మైత్రీ సంఘాలు పెట్టారు. దరఖాస్తు ఇవ్వాలనంటే ఇవ్వలేని పరిస్థితి ఉంది. చుట్టూ వైర్లు పెట్టుకుని పద్మవ్యూహంలాగా కూర్చుంటారు. బాగా పని చేసే అధికారులను ఉంచుతున్నారా? ఏదో ఒక పద్ధతిలో పంపుతున్నారు. ఈ విషయాలు ప్రక్షాళన కావాలి. నిజాయితీగా పని చేసే వారికి మద్దతునివ్వాలి. 610 జి.వొ ప్రకారం పోలీసు విభాగానికి సంబంధించి 410 మంది 6వ జోన్ కాని వారు ఇక్కడ ఉన్నారు. వారిని పంపించండి. దాని వల్ల స్థానికులకు తగిన ప్రమోషన్స్ వస్తాయి. అది పట్టదు డిపార్ట్‌మెంట్‌కు.  పోలీస్ కానిస్టేబుల్స్‌కు ఇచ్చే రాయితీల విషయానికి వస్తే, మా వద్ద డ్యూటీ చేసే హరికి టి.ఎ. డి.ఎలు సరిగ్గా ఇవ్వరు. ఎందుకు, ఎం.ఎల్.ఎల చుట్టూ తిరుగుతున్నారు, మీకెందుకు పో అనీ తగ్గిస్తామని అంటారు. అంటే తినమనా అర్థం? ఇది కరెక్టా? సైకిల్ ఎలవెన్స్ లేకుండా లా అండ్ ఆర్డర్ చేస్తామంటే అన్యాయం. అవినీతికి సంబంధించి, ఎక్కడ చూసినా అవినీతే ఉంది. ఎవరూ కాదనలేరు. మొదటి నుంచీ ఉంది. కానీ మీరు వచ్చిన 7 సంవత్సరాలలో అది ఇంతింతయి, వటుడింతయి, మహావృక్షమయినట్లు ఉంది. ఒక సారి ఆలోచించాలి. అవునా, కాదా? క్రింద గల ఎం.ఆర్.వొ నుంచీ మన సెక్రెటేరియెట్ వరకూ అంతా అవినీతిమయమే. ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌లో రోగులకు ఇచ్చే డబ్బులో అవినీతే. ఇంతకంటే అవినీతి ఎక్కడ కావాలి? 18 గంటలు ల్యాప్‌టాప్‌లో వత్తి చూస్తున్నారు. ఎక్కడకు పోతంది అదంతా? మంత్రులంతా బాధ పడుతున్నారు. అంతా ఒక్కరే. ఒక్కరికి కూడా ఇండిపెండెంట్ నిర్ణయం తీసుకునేదానికి సిద్ధంగా లేరు. అన్నీ ముఖ్యమంత్రిగారే చేస్తున్న పద్ధతిలో ఉండి, అవినీతిని అరికట్టడానికి ఇబ్బంది పడుతున్నారు. తను కూడు, మెతుకు ముట్టడు అనే సామెత ఉండేది.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

తినాలి, తాగాలి కానీ పత్రికలకు లాగవద్దు. బయట పడవద్దు అనే విధంగా అవినీతి వేళ్లూను కుని ఉంది. ఈ విషయం గమనించాలి. గవర్నరు గారి ప్రసంగం ప్రజలకు మేలు చేసేది కాక, ఉన్న అంశాలను ట్విస్ట్ చేసి, మాకంటే గొప్ప వారు లేరనే రకంగా ఉంది. ఆర్థిక లోటు ఉంది. ఈ విషయాలు గమనించాలి. ఇప్పుడయినా ఆదుకోవాలంటే కరవు పరిస్థితిలో గల రైతులకు కరెంటు సరఫరా ఒకే స్పెల్‌లో ఇవ్వండి. 25 కిలోల బియ్యం ఇవ్వండి. వడ్డీ మాఫీ చెయ్యండి. చిన్న రైతులకు పుర్తిగా రుణాలు లేకుండా చెయ్యండి. ఇప్పుడు గల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని , వారిని ఆదుకోడానికి ముందుకు రండి. శాశ్వత చర్యలు తీసుకోండి. '' ఉన్న అంగీ,లాగు ఊడిపోయి, ధోవతితో తిరుగుతున్నారు'' అనేదిగా ఉంది. ఈ విషయం గమనించివలసిన అవసరం ఉంది. గమనించి తగిన విధంగా పరిశీలించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మ.2.30

శ్రీ కె. చంద్రశేఖర రావు(సిద్ధిపేట) :- అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం రాష్ట్రప్రభుత్వం ఈ ప్రాస్పెక్టివ్ ఫైనాన్షియల్ ఇయర్‌లో అవలంభించబోయే వ్యూహాల గురించి అనుసరించబోయే విధానాల గురించి బ్రాడ్ పర్‌స్పెక్టివ్ సాధారణంగా చెబుతారు. కాని గవర్నరు గారి ప్రసంగంలో మచుకు అటువంటి ప్రయత్నం జరగకపోగా సత్యదూరం అయినటువంటి అవాస్తవమైన అనేక విషయాలను గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడానికి ప్రభుత్వం ప్రయత్నం చేశారు. మొత్తం చూస్తే సమస్య ఉన్నట్లు గానే చెబుతున్నారు గాని సమస్యను పరిష్కరించడానికి అవలంభించే వ్యూహాన్ని ప్రస్ఫుటంగా ఎక్కడా చెప్పిన దాఖలాలు లేవు మొత్తము కూడా శుష్కప్రియాలు, శూన్యహస్తాలుగా మిగిలిపోతుంది. ఫస్ట్ పేజీలో గవర్నరుగారి ప్రసంగంలో ప్రభుత్వమే చెప్పారు. ''ఉత్పత్తి విపరీతంగా దెబ్బతిన్నది వాస్తవంగా పరిస్థితి విషమంగా ఉంది''. ఇదే గవర్నరుగారి స్పీచ్‌లో ఉంది. చాలామంది పెద్దలు నిన్నటినుంచి చెబుతున్నారు. నేను చర్విత చరణం చేయదలచుకోలేదు. ఎక్కువ టైం తీసుకోను. పరిస్థితి విషమంగా వుంది. కరవు తీవ్రంగా ఉంది అని ఒప్పుకుంటూనే ఆ స్థాయికి తగిన కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయా? Let us be honest. ఇక్కడ చర్చల కోసమో రాజకీయాల కోసమో mud slinging కోసమో కాకుండా కొన్ని సంధర్భాలు వస్తాంయి. కొన్ని సందర్భాలు వచ్చినప్పుడు క్రాసింగ్ all barriers entire House mood reflect కావలసిన సంధర్భాలు ఉంటాయి. కాబట్టి ఆ విధంగా ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకొని ఈ విపత్కర పరిస్థితుల నించి ప్రజలను ఎట్లా బయటపడేయాలో అన్న మూడ్ క్రియేట్ చేసే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి కాని ప్రతిపక్ష నాయకుడు ఎకనామిక్స్ చదువుకోలేదు, ఫలానా ఆయనకు రాదు అనడం, ప్రతిపక్షం వారు మాట్లాడితే అరుపులు, పెడబొబ్బలు అని –this is not the situation. Today's situation is very grave. చాలా దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు మినహాయిస్తే అన్ని జిల్లాల్లో వలసలు ఉన్నాయి. తెలంగాణా ప్రాంతం అయితే వలసలు లేని జిల్లా లేదు. ఏ జిల్లా కూడా దానికి అతీతం కాదు. This is a fact. ఇది అందరికీ తెలుసు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా పనులు బాగా జరుగుతుంటే వలసలు ఎందుకు జరుగుతాయి? ఈ విషయాన్ని విశ్లేషించవలసిన అవసరం ఉంది. గవర్నమెంట్ బాధ్యాతాయుతంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. దీని తీవ్రత వివరాలు ఇంతకు ముందు మిత్రులు ఒవైసీ గారు చెప్పారు. దీని సీరియస్‌నెస్ ఎక్కడకు పోతున్నదంటే బ్రహ్మాండమైన పశువులను 7 వేలు, 8 వేలు ఖరీదు చేసే వాటిని రు.500, 1000 లకు కబేళాలకు అమ్ముకుని వెళుతున్నారు. వలసల తీవ్రత ఎలా ఉందంటే గతంలో వ్యవసాయ కూలీలు మాత్రమే వలస పోవడం చూశాము. ఈ సారి ఈ భయంకరమైన సిట్యుయేషన్‌లో రైతులు కూడా వలసలు పోయే

పరిస్థితి చూస్తున్నాము. జిల్లాల నుంచి హైదరాబాదు వచ్చిన వారు నాకు కలిశారు. రెండు అరకలు కట్టుకునే వాళ్లం. పాలేర్లు, మేము అందరమూ కలసి వచ్చాము. ఫలానా దగ్గర ఉన్నాము అని చెబుతున్నారు. సెమీ అర్బన్ సెంటర్స్, అర్బన్ సెంటర్స్, తాలూకా సెంటర్స్ నుంచి పల్లెల నుంచి వందలాది మంది జనం వచ్చి బిల్డింగ్ యాక్టివిటీ, కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ లో కూలీ పని దొరుకుతుందా అని అడిగి తిరిగి వెళుతున్నారు. ఇది నిత్యకృత్యం జరుగుతోంది. This is what exactly is the situation on the ground. ఎక్కడైనా కొద్దిపాటి పని ఉంటే 50, 60 రూపాయలకు ఒక కూలీ వచ్చేవాడు. ఇప్పుడు రు.60 లు ఇస్తే నలుగురం చేస్తాము ఇవ్వండి, తలా రు.15 లు తీసుకుంటాము కలో గంజో తాగుతాము అన్న దుర్భర పరిస్థితిని ప్రజలు ఎదుర్కుంటున్నారు. దానికి మ్యాచింగ్ పెర్ఫార్మెన్స్ ఈ రాష్ట్రంలో ఈ రోజు లేదు. This is a fact. This is definitely a national calamity. ముఖ్యమంత్రి నుంచి, ప్రభుత్వం నుంచి ప్రజలు ఆశించేది శాసన సభలో వాగ్బాణాలు కాదు. పరస్పర నిందారోపణలు కాదు. ఎమ్.ఎల్.ఏ లను, సింగపూర్, చైనా పంపించారు. Come on let us pass a unanimous Resolution here. అవసరం అయితే అందరమూ ఢిల్లీకి పోదాము. అక్కడ ధర్నా చేద్దామా, ఎట్లా చేద్దామా అని ఆలోచించి కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకు వద్దాము. మీరు అడిగిన డబ్బు ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా లేరు. పరిశీలించి పోయిన కేంద్ర ప్రభుత్వాలు అనుకూలంగా లేరని పత్రికలలో వార్తలు పుంఖాను పుంఖాలుగా వస్తున్నాయి. మీరు just like that అని రొటీన్‌లో తీసుకోబోతాము అంటే చాలా భయంకరమైన హిస్టారికల్ మిస్టేక్ కమిట్ చేసిన వారు ఔతారు. నెక్ట్స్ సీజన్‌లో వ్యవసాయం చేసుకుందాము అంటే పెట్టుబడులు లేవు. పశువులు లేవు. దారుణమైన పరిస్థితి రాబోతున్నది. దీనికి ఎమర్జన్సీ లాటి సిట్యుయేషన్ ఎంతో సీరియస్‌గా తీసుకుని ముఖ్యమంత్రి గారు పని చేయాలి. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే ఆయనకు ఎకనామిక్స్ రావు అని జోక్స్ కట్ చేస్తే పేపర్లలో చదివి నిజంగా నేను బాధ పడ్డాను. What is the situation he was discussing and how they are reacting and how the responsible Chief Minister can pass lighter comments like that. ఇది ఏ విధంగా మాట్లాడతారు? ఈ రకమైన సిట్యుయేషన్ మంచిది కాదు. పొలిటికల్ కాదు. కరవు విపరీతంగా ఉన్న మాట వాస్తవం. విషమంగా ఉందని మీరే చెప్పారు. ఈ విపత్కర స్థితికి, విషమ స్థితికి మ్యాచింగ్ పెర్ఫార్మెన్స్ ఉన్నదా, లేదా? మ్యాచింగ్ ఫండ్ ఉన్నదా, లేదా? ఇవ్వాళ ఆర్థిక పరిస్థితి బాగాలేక కేంద్రం మీద వత్తిడి ఏ విధంగా తేవాలో, జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద గట్టిగా నొక్కి చెప్పి ఫండ్స్ సమీకరించి రకరకాల ప్రయత్నాలు, అనేక విధాల ప్రయత్నాలు చేసి ప్రజలను ఆదుకునే పరిస్థితి తెచ్చుకోవాలి కాని, చిన్న చిన్న వాదోపవాదాలతో ముగించి రొటీన్‌గా క్యారీయన్ అయితే జరగబోయే పరిస్థితులు మీరు భవిష్యత్తులో టేస్ట్ చేయవలసి ఉంటుంది. అదే విధంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం ఎంటైర్ శాసన సభ ను కాన్ఫిడెన్సులోకి తీసుకుని వెళ్లాలి. బిఏసిలో చర్చించాము. కరవు మీద చర్చ జరగబోతున్నది. ఆ లోపల ప్రభుత్వం స్పెషల్ స్ట్రాటజీ తయారు చేసి మొత్తం రాష్ట్ర ప్రజలను, రాష్ట్రంలోని అన్ని పార్టీలను విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయండి. భయంకరమైన కరవు నుంచి రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడుకునే ప్రయత్నం చేయాలి. అయితే ఇక్కడ రెండు, మూడు బాధాకరమైన విషయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు స్వయంగా శాసన సభలో చెప్పారు. బయట అనేక పర్యాయాలు చెప్పారు. కాబినెట్ సమావేశంలో వారు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నేను పత్రికలలో చూసాను. వసూలు ఆపుతామని కరవు వున్న ప్రాంతాలలో ఇచ్చిన వారి దగ్గర తీసుకుంటామని బలవంతపు వసూళ్లు ఆపుతామని చెప్పారు. సిన్సియారిటీ వుంటే గవర్నమెంటు ensure చేయవలసిన అవసరం వుంది. కాని ప్రభుతవం definiteగా insincereగా వ్యవహరిస్తుంది. చెప్పేది ఒకటి చేసేది ఒకటి. మహబూబ్ నగర్ జిల్లాలో ఎలక్ట్రిసిటీ అధికారులు దిగువ స్థాయి సిబ్బందితో ఏమి చెబుతున్నారంటే మీరు బకాయలు వసూలు చేస్తేనే జీతాలు లేకపోతే లేదు అని ప్రతిరోజూ ఉన్నత స్థాయిలో అధికారులు రెవ్యూ చేస్తూ దిగువ సిబ్బంది పై ఆంక్షలు విధిస్తున్నారు. ఇది ఒక మహబూబ్‌నగర్ జిల్లానోనే అని కాదు యావత్ రాష్ట్రంలో జరుగుతున్నది. ఇటువంటి పరిస్థితులలో మహబూబ్‌నగర్ జిల్లాలో లైన్‌మన్ పోయి రైతుల యొక్క మీటర్లు స్టార్టర్లు తీసుకొని బావులలో పడేస్తున్నారు. ఇది ఏ విధంగా చేస్తారు? ఇంత దారుణం ఎలా చేయిస్తున్నారు? ఇది ఏమిటి అని అడుగుతున్న శాసన సభ్యులను జైలులో పెడుతున్నారు. మీ విజ్ఞతకే వదిలి వేస్తున్నాను. మొత్తం ప్రతిపక్షం అంతా demand చేసినా కూడా మీరు భేషజానికి పోయి శాసనసభ్యుడిని విడుదల చేయకుండా కూర్చున్నారు. మొండికేస్తున్నారు. చాలా నియంతృత్వ ధోరణితో వ్య వహారం చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ సిబ్బందికి ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చి న తరువాత శాసనసభలో హామీలు ఇచ్చిన తరువాత ఇంత

భయంకరమైన కరవు పరిస్థితులు నెలకొనిఉన్న తరుణంలో విద్యుత్ బకాయిలు నిర్బంధపు వసూళ్లు చేయడం, రైతుల స్టార్టర్సు మీటర్సు సిబ్బంది తీసుకుపోయి బావులలో వేయడం ముఖ్యమంత్రి గారు, ఈ ప్రభుత్వం సమర్థిస్తున్నారు. ఇదేనా మీరు అవలంభించే విధానం? దీనిని అడిగిన ప్రజాప్రతినిధులను జైలులో పెడతారా? ఇదేనా అవిలంభించే వ్యూహం ? ఎవరు మాట్లాడతారు? ఎం .ఎల్.ఎలు, ఎం .పిలు, మంత్రులు ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు కలుగజేసుకోరా? వీరు మట్లాడక పోతే ఎవరు మాట్లాడతారు?

(అంతరాయం )

డా. ఎన్.జనార్ధన రెడ్డి : నేను గౌరవ చంద్రశేఖర రావు గారికి ఒక విషయం తెలియజేస్తున్నాను. స్టార్టర్సు ఎక్కడా కూడా బావులలో వేయలేదు. తరువాత అక్కడ ఎ.ఇ మీద ఏదైతే దౌర్జన్యం జరిగిందో స్టార్టర్సు మోయడం ప్రజల ముందు పెరేడ్ చేయించడం దానికి ఆయన వ్యక్తిగతంగా ఇచ్చిన కంప్లెయింట్ మీదే కాని, ప్రభుత్వం ఎటువంటి కేసు రిజిస్టర్ చేయలేదు. శాసన సభ్యులను జైలుకు పంపాలనే ఉద్దేం ప్రభుత్వానికి ఎన్నడూ లేదు. ఎక్కడా కూడా మేము బలవంతంగా వసూలు చేయడం లేదు. అది closeగా మేము monitor చేస్తున్నాము.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా point ఒక్కటే . కరెంటు వసూళ్ల సంగతి మంత్రిగారు చెప్పారు. మాకు ఎటువంటి ఉద్దేశం లేదు. My humble submission to the Government is ఇప్పటికైనా రైట్ స్పిరిట్‌లో ఆదేశాలు క్లియర్‌గా ఇచ్చి ఏ మాటలు అయితే అసెంబ్లీలో చెబుతున్నారో అక్కడ ground అయ్యేలాగ చూడండి.

మ. 2.40

You prove your sincerity. Otherwise, you will be taken to task by the people. Ultimately, people's court will give the verdict. అంధ్యక్షా, మరొక విషయం . సహకార రుణాలను రిషెడ్యూల్ చేస్తామని, బ్యాంక్ రుణాలను రిషెడ్యూల్ చేస్తామని అన్నారు. అవసరమైతే నాబార్డ్‌తో కూడా మాట్లాడతామని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా పేపర్స్‌లో వచ్చింది. ప్రభుత్వ పాలసీని కూడా ముఖ్యమంత్రిగారు శాసనసభలో చెప్పారు. ఈనాడు గ్రౌండ్ మీద అమలుజరుగుతున్నది ఏమంటే , కోఆపరేటివ్ బ్రాంచెస్‌లో క్రింది స్థాయిలో సిబ్బందికి జీతాలు యివ్వడంలేదు. '' మీరు బాకీలు వసూలు చేస్తేనే మీకు జీతాలు'' అని చెప్పడం జరిగింది. క్లాజ్ 116(సి) ఆఫ్ యాక్ట్ 64, దీన్ని యిప్పుడు చాలా స్ట్రిక్ట్‌గా ఎన్‌ఫోర్స్ చేస్తూ , డిసిసిబిలు ఆప్‌కాబ్‌కు చెల్లించవలసిన మొత్తం చెల్లించిన తదుపరి మాత్రమే , 30 శాతం మార్జిన్ వసూళ్లు వుంటేనే జీతాలు యిస్తామని చెప్పినట్లుగా విన్నాము. విజయనగరం, మెదక్, అనంతపురం, కరీంనగర్, నెల్లూరు, శ్రీకాకుళం, ఈ ఆరు జిల్లాలలో ఈరోజు బ్యాంక్ సిబ్బందికి, డిసిసిబి సిబ్బందికి '' వసూళ్లు సరిగా లేకపోవడం వల్ల మీకు జీతాలు యివ్వడం లేదు'' అని చెబుతున్నారు. అనంతపురం, మెదక్, విజయనగరం మొదలైన జిల్లాలలో భయంకరమైన కరువు పరిస్థితులు వున్నాయి. గ్రౌండ్ మీద ఈవిధంగా జరుగుతోంది. వానికి జీతం లేకుండరా ఈవిధంగా ఎండబెడుతున్నారు. గవర్నమెంట్ పాలసీలో క్లారిటీలేదు. ప్రభుత్వ ఆదేశాల్లో స్పష్టత లేదు. గ్రౌండ్ భయానకంగా తయారవుతున్న మాట వాస్తవం . మీదంతా ఆన్‌లైన్ వ్యవహారం కదా, ఎంక్వయిరీ చేయండి. ఆ ఆరు జిల్లాల జిల్లా కలెక్టర్లకు ఫోన్ చేసి జీతాల విషయం అడగండి. ఆ బ్యాంకుల సిబ్బంది మెమోరాండం పట్టుకొని లాబీస్‌లో నన్ను కలిశారు. వాస్తవాలు యిలా వుంటే బుకాయించడం ఎందుకు? ఈస్ట్‌మన్ కలర్‌లో చేస్తున్నామని గవర్నర్ గారి ప్రసంగం ద్వారా చెప్పించడాన్ని ఎలా సమర్థించగలం? ఇక్కడ ఏమి మాట్లాడుతున్నామనే దానికి ప్రాధాన్యత లేదు. ఎవరి వాదన వారు చేయవచ్చు. గ్రౌండ్ రియాలిటీస్ విషయంలో ప్రభుత్వం స్పందించాలి. లేనట్లయితే ప్రజలు తగువిధంగా శిక్ష విధిస్తారు. రుణాల వసూళ్లకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు యివ్వవలసిన అవసరం వుంది. ఆ రకంగా స్పష్టమైన ఆదేశాలు యిచ్చి, రుణాలను రిషెడ్యూల్

చేయించి, శాసనసభకు యిచ్చిన మాట నిలబెట్టుకోవలసిన బాధ్యత మీపై వున్నది. నిర్బంధ రుణ వసూళ్లను వెంటనే నిలిపివేయాలి.

మేమేదైనా అంటే విమర్శ అంటారు. గవర్నర్ గారి స్పీచ్‌లో ఒక విషయం చెప్పారు. ఎలక్ట్రిసిటీ విషయంలో బ్రహ్మాండంగా వుందని, దేశంలోనే నంబర్ వన్ అని చెప్పారు. చాలా అద్భుతంగా తయారు చేశామని చెప్పారు. ఆగస్ట్ 15వ తేదీ నాడు ముఖ్యమంత్రిగారు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఒక మాట చెప్పారు. The State of Andhra Pradesh feels proud to announce that we are surplus in power. This is a fact on record. సర్‌ప్లస్ అనే భ్రమలో కర్నాటకకు, తమిళనాడుకు కొంత పవర్‌నుట ఎపి ట్రాన్స్‌కో అమ్మింది. ఇది రికార్డ్‌లో వుంది.

ఒక అధికారపక్ష సభ్యుడుః- '' వర్షాలు లేకపోతే ఏమి చేస్తాము''

శ్రీ కె. చంద్రశేఖరరావు: త్వరపడకండి సర్. చెప్పేది వినండి. ఈరోజు ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు నాలుగు గంటలు కూడా కరెంట్ యివ్వము అని. ఆగస్ట్ 15వ తేదీనాడు కరెంట్ విషయంలో సర్‌ప్లస్ వుందని కర్నాటకకు, తమిళనాడుకు పవర్ అమ్మారు. విద్యుదుత్పత్తికి వర్షాలు ఒక్కటే కారణమా అధ్యక్షా. ఈమధ్య యాడ్ చేయబడిన ఘనమైన పవర్ ఏదీ హైడల్ పవర్ కాదు. థర్మల్ పవర్ , గ్యాస్ ఆధారిత పవర్ యాడ్ అయింది. నిన్న అపోజిషన్ లీడర్ రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ చాలా స్పష్టంగా చెప్పారు. మీకు రైతాంగం మీద వ్యవసాయం మీద అభిమానం వుంటే, నిజంగా ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలనే అభిమతం వుంటే మీ వ్యూహం వేరేగా వుండేది. గవర్నర్ ప్రసంగంలోని పేజ్ నంబర్ ఒకటిలో '' కరువువల్ల , వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయరంగం చాలా దెబ్బతిన్నది. ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యత వున్నది. రాష్ట్ర ఆదాయంలో 70 శాతాన్ని ఈ రంగం సమాకూరుస్తున్నది'' అని గవర్నర్ గారితో చెప్పించారు అధ్యక్షా.

పారిశ్రామిక రంగం విషయంలో మీరు చెప్పిందే చెబుతున్నారు తప్ప పెట్టుబడులు వచ్చిందీ లేదు, చచ్చిందీ లేదు. ఎవరికీ ఉద్యోగం దొరికింది లేదు. గత సమావేశాల్లో నేను ముఖ్యమంత్రిగారిని స్ట్రెయిట్‌గా అడిగాను. '' కనీసం వంద మందికి కూడా కొత్తగా ఉద్యోగాలు యిచ్చిందా మీ ప్రభుత్వం? ఈ రాష్ట్రంలోని ఏ జిల్లాలో యిచ్చిందో పేరు చెప్పండి. అజ్ఞానంలో వున్నాము, తెలుసుకుంటాము'' అని అడిగితే జవాబు రాలేదు. పెట్టుబడులు వచ్చాయనే భ్రమతో , హైప్‌తో కంటిన్యూ అవుతున్నారు తప్ప రియాలిటీ వైపు మీరు రావడంలేదు. You yourself say that the economy of the State is dependable by 70% on our agricultural sector and you are neglecting the agricultural sector. మీరు చెప్పించిన గవర్నర్ గారి ప్రసంగంలోనే వుంది. చాలా క్లియర్‌గా చెప్పారు. పరిశ్రమలను ప్రోత్సహించడానికి గాను పారిశ్రామికవేత్తలకు నాణ్యమైన విద్యుత్‌సరఫరా అందేవిధంగా చూడడం కోసం ప్రత్యేకించి ఇండస్ట్రియల్ ఎక్స్‌ప్రెస్ ఫీడర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వ్యవసాయరంగానికి సంబంధించి ఎగ్రికల్చరల్ ఎక్స్‌ప్రెస్ ఫీడర్స్ ఎందుకు పెట్టరు? మన రాష్ట్రంలో 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. రైతాంగం పట్ల, వ్యవసాయం పట్ల ఎందుకు ఈ నిర్లక్ష్యం? ఇదంతా నిర్లక్ష్యానికి నిదర్శనం కాకపోతే మరేమిటి? పోయిన సంవత్సరం కరువు, ఈ సంవత్సరం కరువు. అయినా నిర్బంధ వసూళ్లు ఆగవు. వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ, ప్రత్యేక వ్యూహాలు వుండవు. రొటీన్‌గా క్యారీ అవుతున్నారు తప్ప మ్యాచింగ్ పెర్‌ఫార్మెన్స్ లేదు. My humble suggestion to the Government is to try to improve the performance matching with the situation. Otherwise, you will be doing a historical mistake. చరిత్రలో వుండిపోతుంది. అధ్యక్షా, నేను మాట్లాడితే ప్రాంతీయ తత్వంగా అనిపించవచ్చు. కరువువల్ల కూడా దారుణంగా యింపాక్ట్ ఫీల్ అవుతున్నది తెలంగాణా ప్రాంతం . ఇతర ప్రాంతాల్లో ఎక్కువగా కరువు లేదని నేను చెప్పడం లేదు. ఇంపాక్ట్ ఆఫ్ ది డ్రౌట్ ఎక్కువగా ఫీల్ అవుతున్నది తెలంగాణా ప్రాంతంలోనే అధ్యక్షా. 62 లక్షల విస్తీర్ణంలో ఖరీఫ్‌లో పంటలు వేసినట్లు గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. ఎక్కడ ఎంత పంట

చేశారో ప్రభుత్వానికి తెలియదా? ఆ వివరాలు మీ దగ్గర లేవా? తెలంగాణాలో ఎక్కువ యింపాక్ట్ వుందని చెప్పడానికి ప్రయత్నిస్తున్నాను. వేరే వుద్దేశం కాదు. ఈ ప్రాంతంలో వలసలు, ఆకలి చావులు, ఆత్మహత్యలు ఎక్కువే. నేను చెప్పడం కాదు. పత్రికల్లో ఫోటోలతో సహా వస్తున్నాయి. అవి మేము వ్రాయిస్తున్నవి కాదు. చనిపోయిన మనుషుల వివరాలు వస్తున్నాయి. ఏ గ్రామంలో ఎన్ని ఇళ్లకు తాళాలు పడ్డాయో, ఎందరు వలసలు పోయారో ఫోటో ఐటమ్స్ వస్తున్నాయి. ఇవి అబద్ధాలా? కరువు యొక్క తీవ్రత ఈ ప్రాంతం ఎక్కువగా ఎదుర్కొంటూ వుంది. మీరు రేషనలైజేషన్ అని అంటున్నారు. నిధుల కేటాయింపు విషయంలో వివక్ష చూపించకండి. తెలంగాణాలో కరువు తీవ్రత ఎక్కువగా వున్నందున అక్కడ ఎక్కువ నిధులను కేటాయించండి. మహబూబ్‌నగర్ జిల్లా నుండి వలసలు ఎక్కువగా వున్నాయి. శాసనసభా సభ్యునిగా నేను వున్న కాలంలో, నాకు తెలిసి మెదక్ జిల్లాలోని రేగోడు, నారాయణఖేడ్ మండలాల నుండి ప్రజలు వలసలు పోయేవారు. మిగతా ప్రాంతాలనుండి వలసలు వుండేవి కాదు. నేను నా నియోజకవర్గానికి పోతే, 10 గ్రామాల ప్రజలు వివిధ ప్రాంతాలకు వలసలు పోయినట్లుగా చెబుతున్నారు. ఇంపాక్ట్ ఆఫ్ డ్రౌట్ సివియర్‌గా వుంది. గతంలో వలస అనుభవాలు లేని ప్రాంతాల నుండి కూడా వలసలు పోతున్నారు. మీరు ఈ పరిస్థితులన్నింటిని సమీక్ష చేయండి. కరువు సమస్య ఏ ప్రాంతంలో ఎక్కువగా వుంటే ఆ ప్రాంతానికి అత్యధిక మొత్తంలో నిధులు యిచ్చి ఆదుకోవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం కరువు ఇంత తీవ్రంగా వుంటే, గవర్నర్ గారి ప్రసంగంలో గత సంవత్సరం కరువు గురించి పేర్కొన్నారు. అరిగిపోయిన రికార్డులాగా, చర్వితచర్వణంగా ఎన్నిసార్లు చెబుతారు? '' మేము 31 లక్షల టన్నుల బియ్యం తెచ్చాము. మా అంత గొప్ప వారు లేరు'' అంటున్నారు. ఇవన్నీ హౌస్‌లో విన్నాము. చర్విత చర్వణంగా మళ్లీ గవర్నర్ గారితో చెప్పించారు. నేను వివరాల్లోకి పోదలచుకోలేదు. అందులో ఎవరెంత బొక్కారో, ఎవరి భాగోతాలు ఏమిటో, ఎవరు నిధులు సంపాదించారో యావదాంధ్ర దేశానికి తెలుసు. అందువల్ల ఆ వివరాల్లోకి పోను. గతంలో గ్రామాల పేర్లతో సహా పూర్తి వివరాలను రాజశేఖరరెడ్డిగారు ఈ హౌస్‌లోనే చదివి వినిపించారు. కానీ తీసుకున్న చర్యలు మాత్రం పూజ్యం . పైగా సమర్థించుకునే ప్రయత్నం చేశారు.

మ. 2.50

ఆ బియ్యం లేనే లేవు ఈ రోజు . ఈ మధ్యన మీరు అడిగితే, కేంద్ర ప్రభుత్వం నుండి రెండున్నర, మూడు మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మహా కష్టం మీద తేగలిగారు. అందులో కూడ అవి ఏవో పంజాబ్ బియ్యం అని, చైనా బియ్యం అని ఉన్నాయంట. వాటిని తిన్న వారి ఆరోగ్యం చెడిపోతున్నదని అనేక వార్తలు పేపర్లో వ్రాయబడ్డాయి. కాబట్టి వాటిని కూడ తినే పరిస్థితి లేదు అధ్యక్షా , చిన్నారెడ్డిగారు చెపుతున్నారు ఆ బియ్యం కూడ వేరే పథకం క్రింద వచ్చాయంటా , మీరు అడిగిన పథకం కింద రాలేదని. నాకైతే తెలియదు. I stand for correction. ఈ రకంగా వాస్తవ పరిస్థితులుంటే మీరు నేల విడిచి సాము చేసినట్లుగా మేమేదో కొత్త కొత్త ప్లాన్లు తెస్తాం, అది చేస్తాం ఇది చేస్తామని అంటున్నారు. మొట్టమొదట మనుష్యులను కాపాడండి. పశువులు కబేళాలకు పోకుండా కాపాడ ండి.

వలసలు అంటే ఎట్లా ఉన్నాయంటే అధ్యక్షా, చాల విచిత్రంగా ఉన్నాయి. నిన్న సాయంత్రం నాకొక ఫ్రెండ్ విద్యానగర్‌లోని నల్లకుంట వద్ద కనిపిస్తే, ఏంటీ ఎక్కడకు వెళ్లుతున్నావని అంటే, అతను చెప్పాడు ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోతున్నాం, ఇక్కడ నీళ్లు దొరకడం లేదు, దిల్‌సుక్‌నగర్, వనస్థలిపురాల్లో బోర్లు వేస్తే నీళ్లు పడుతున్నాయంటే, అందరం కలిసి అక్కడకు పోతున్నామని. అంటే హైదరాబాద్‌లోనే వితిన్ ది సిటీలోనే వలసలు ప్రారంభమయ్యాయి. నావి రెండే రెండు డిమాండ్లు-- ఒకటి, వసూళ్లను ఆపివేయాలి, రెండవది, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్లో స్పష్టత ఉండాలి. లేకపోతే మనం దెబ్బ తింటాం. దయచేసి మీరు భేషజాలకు పోకండి. అది మీకే మంచిది కాదు. అందువల్ల మీరు ఇస్తున్న ఆదేశాలు కాని , ఈ శాసనసభలో మీరు ఇస్తున్న హామీలు కాని కనీసం ఈ శాసనసభ మీద గౌరవంతో అయినా గ్రౌండ్‌లో అమలు అయ్యేటట్లు చూడండి. బ్యాంకు రుణాలు కాని, నిర్బంధపు వసూళ్లు కాని ఇంకొకటి కాని మేము సీరియస్‌గా డిమాండ్ చేస్తున్నాను, ఇప్పుడు అసలు పంటలు వేసుకొనే పరిస్థితి లేదు. త్రాగునీరు లేక, సాగు నీరు లేక చాల భయంకరమైన పరిస్థితి ఉంది. మీరు కూడ ఇప్పటికే డిక్లేర్ చేశారు, నాలుగు గంటల

కంటే ఎక్కువ కరెంట్ ఇవ్వలేమని, ఆ నాలుగు గంటలు కూడ ఒకే స్పెల్‌లో ఇచ్చే పరిస్థితి లేదు, రాబోయే రోజుల్లో సమస్య యొక్క తీవ్రత ఇంకా పెరుగుతుంది, దానికి ముసుగులో గుద్దులాట అవసరం లేదు, అందుకోసం దయచేసి ఈ సీజన్‌లో అయినా సరే విద్యుత్ ఛార్జీలను కాని, విద్యుత్ బకాయిలను కాని మాఫీ చేయండి. ఆ రైతుల్ని ఆదుకోండని మేము సీరియస్‌గా డిమాండ్ చేస్తున్నాం .

అదే విధంగా ప్రభుత్వం భేషజాలకు, వాదోపవాదాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ఎందుకంటే యాజమాన్య పదవిలో ఉన్నారు కాబట్టి, శాసనసభ్యులను కాని, ప్రతిపక్ష నాయకులను అవసరమైతే మొత్తం 294 శాసనసభ్యులను ఢిల్లీకి తీసుకొని వెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి మన సమస్యల్ని అవసరమైతే ఆకాశం వరకు ఎలుగెత్తి సమస్య తీవ్రతను చాటి చెప్పి కేంద్రం నుండి నిధుల్ని రాబట్టుకోవడానికి గవర్నమెంట్ ముమ్మర ప్రయత్నం చేయాలి. తప్పకుండా ఆ విధంగా చేస్తారని నమ్ముతున్నాను.

అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంలో వెనుకబడిన తరగుతుల గురించి చెప్పారు. అది ఒక నినాదంగానే మిగిలిపోయింది తప్ప వాస్తవానికి వారికి జరిగింది ఏమీ లేదు. ఇంతకు ముందే మిత్రులు చాల మంది చెప్పారు. అనేక స్కీమ్స్ తీసుకొని వచ్చారు అవన్నీ ఎటో పోయాయని. వాళ్ల పనిని వాళ్లను చేసుకోనీయకుండా, వారి బ్రతుకును వారు బ్రతకనీయని పరిస్థితులను మనం చూస్తున్నాం . ఈవేళ చేనేత కార్మికుల గురించి చెప్పారు. ఇందాకే నరసింహయ్యగారు ఆ లెక్కలన్నీ చెప్పారు మళ్లీ నేను వాటిని స్పృశించను. పోచంపల్లిలో ఆత్మహత్యలు చేసుకోవడంతో ఏ విధంగా ప్రభుత్వం స్పందించిందో చూశాం . కొనుగోలు కేంద్రాలన్నీ మూతపడ్డాయి. ఈ రోజుకి కూడ పరిస్థితి అట్లాగే ఉంది. సిరిసిల్లలో కూడ కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు బ్రహ్మాండంగా నానా యాగీ చేశారు కాని ఆ పవర్‌లూమ్ కార్మికుల ఆత్మహత్యలను ఆపలేకపోయారు. అక్కడి నుండి ఇప్పటికీ రోజూ ఫోన్లు వస్తున్నాయి, ప్రతి నెల ముగ్గురు, నల్గురు శవాలైపోతున్నారని. ఇది వాస్తవం . పేర్లు, వివరాలతో సహా పత్రికలన్నీ వ్రాస్తున్నాయి. నా ప్రార్థన ఒకటే--వారు ఏమీ కోట్ల జనాభా లేరు, సిన్సియర్‌గా వారిని ఆదుకోవడానికి ఏదైన ఒక ఫండో, ఒక విధానమో పెట్టి, వారు చావకుండా కాపాడండి. ఒకవేళ ఆ ఉపాధి వారికి ఫెచ్‌గా లేదనుకొంటే, ఆ ఉపాధి నుండి బయటకు డైవర్‌సిఫై చేసైనా సరే వారిని బ్రతికించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు వెదకండి. కొంత మంది చేస్తున్న వాదననే మనం క్యారీ చేయవలసిన అవసరం లేదు. ఈనాడు భారతదేశంలోని 100 కోట్ల మంది జనాభా యొక్క వస్త్ర అవసరాలు తీరాలి. మరి దానిని కేవలం చేనేత కార్మికులే తీర్చగల్గుతారా అంటే తీర్చగలిగే పరిస్థితి లేదు. We need to have Mills. మిల్స్‌ను కంపీట్ చేసే పరిస్థితి చేనేత పరిశ్రమకు ఉంటుందా? ఉండదు. ఉండదు కాబట్టే కాంపీట్ చేయలేకపోతున్నది. అటువంటి పరిస్థితిలో కాలక్రమ పరిణామ క్రమంలో సామాజిక పరివర్తనలో అనేక పాత వృత్తులు పోతూ ఉంటాయి. అనేక కొత్త వృత్తులు వస్తూ ఉంటాయి. అటువంటి కాలనీ ఏదైన ఎఫెక్ట్ అయితే గవర్నమెంట్ కొంచెం డైనమిక్‌గా ఆలోచించి ఉన్న వాస్తవాల్ని గమనించి, అవసరమయితే వారిని వేరే వృత్తిలోకి డైవర్‌సిఫై చేసి అయినా సరే వాళ్లకు అవసరమైన సదుపాయాలు కల్పించి, ఆర్థిక సహాయం చేసి వారిని కాపాడాలే కాని, అదే వృత్తిలో ఉంచుకుంటూ బాగు చేస్తామని చెప్పడం కరెక్టు కాదు. అందువల్ల దీని మీద స్పందించి వారి ఆత్మహత్యలను నిలువరించవలసిన అవసరం ప్రభుత్వం మీద పూర్తిగా ఉంది.

అధ్యక్షా, గీత కార్మికుల గురించి కూడ వారు ప్రస్తావించారు. గీత కార్మికుల్లో 85 శాతం మంది తెలంగాణా ప్రాంతంలోనే ఉన్నారు. కొన్ని లక్షల మంది దీని మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గవర్నమెంట్ వాళ్ల బ్రతుకును వారిని బ్రతకనీయకుండా, భేషజానికి పోయి, ప్రెస్టేజ్‌కు పోయి, ఐఎంఎఫ్ఎల్ ప్రోత్సహించాలనే దురుద్దేశ్యంతో ధనా ధనా అటాక్ చేసి 450 పై చిలుకు షాపులను మూసివేయించారు ఈ ప్రాంతంలో. దాంతో ఆ గీత కార్మికులు పెద్ద ఎత్తున లేవదీసిన ఉద్యమానికి గవర్నమెంట్ దిగివచ్చి దాదాపు 400 షాపులను తెరిచింది. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్‌లోనూ ఇంకా 53 షాపులను తెరవవలసిన అవసరం ఉంది. హైదరాబాద్ ట్యాడీ బిజినెస్ అంటే అది ఒక్క హైదరాబాద్‌కు సంబంధించిన బిజినెసే కాదు, చుట్టు ప్రక్కల ఆరు జిల్లాల్లోని చెట్లను హైదరాబాద్ ట్యాడీ షాపుల కొరకు అలాట్ చేస్తారు. కాబట్టి ఆ జిల్లాల్లో చెట్లు గీసి పొట్ట పోసుకొనే గీత

కార్మికులందరికీ ఈ షాపులను మూసివేయడం వల్ల వాళ్ల లైఫ్ మీద కూడ ఎఫెక్టు చూపిస్తుంది. దానితో ఈ 53 షాపుల వాళ్లు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు డివిజన్ బెంచ్ గవర్నమెంట్ అనుసరించిన విధానం తప్పు, ఈ షాపుల్ని వెంటనే తెరవాలి అని తీర్పు ఒకటి ఇచ్చింది. దాని మీద గవర్నమెంట్ ప్రెస్టేజ్‌కు పోయి హైకోర్టులో మళ్లీ రివ్యూ పిటీషన్ వేసింది. దానిని కూడ హైకోర్టు మూడు రోజుల క్రిందటే కొట్టివేయడం జరిగిందని తెలిసింది. కాబట్టి వెంటనే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని గవర్నర్ ప్రసంగంలో చెప్పినట్లుగా మీకు నిజంగా గీత కార్మికుల మీద ప్రేమ ఉంటే, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఆ మిగిలిన షాపుల్ని కూడ వెంటనే తెరిపించి, గీత కార్మికులకు మేలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం .

అధ్యక్షా, గొర్రెల పెంపకం, గొర్రెల కాపలాదార్లు గురించి చాల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నామని చెప్పడం జరిగింది. గొర్రె కాపలాదార్ల యొక్క సొసైటీలు ఈ రాష్ట్రంలో ఆరు వేలు ఉంటే, అందులో అయిదు వేలు తెలంగాణా ప్రాంతంలోనే ఉన్నాయి. ఈ అయిదు వేల సొసైటీలు జమ చేసి ఇచ్చిన డబ్బు దాదాపు 8 కోట్ల రూ.ల వరకు గవర్నమెంట్ దగ్గర ఉన్నాయి....... నరసింహయ్యగారు 11 కోట్లు అంటున్నారు, నా దగ్గర ఉన్న సమాచారం మేరకు 8 కోట్ల రూపాయాలున్నట్లుగా తెలుస్తున్నది.......మాకు ఫెడరేషన్ పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే, కేంద్ర ప్రభుత్వం మాకు అప్పులు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది, దాని వల్ల మేము పైకి వస్తాం, మా బ్రతుకు మేము బ్రతుకుతాం అంటున్నారు. సమాజానికి కూడ మాంసం అవసరాలున్నాయి. వారు షీప్ బ్రీడింగ్ చేస్తున్నారు. It is a silent and successive community. సామాజిక అవసరాలను తీరుస్తూ, వాళ్ల బ్రతుకు వాళ్లు బ్రతుకుతున్నారు. చాల మందితోబాటు, మన ముఖ్యమంత్రిగారు కూడ చెపుతూ ఉంటారు అక్కడ కూడ క్వాలిటీ ఉండవలసిన అవసరం ఉంది. ఎంతసేపూ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, బయో టెక్నాలజీయేనా? షీప్ బ్రీడింగ్స్‌ను అనేక దేశాల్లో చాల సైంటిఫిక్‌గా చేస్తున్నారు. వాళ్లకు వేల ఎకరాల భూమిని అలాట్ చేసి బ్రహ్మాండమైన పద్ధతుల్లో ప్రొడక్టివిటీ పెంచుతున్నారు. ఇక్కడ ఆ ప్రయత్నం లేదు. ఈ 5 వేల గొర్రె కాపలదార్ల సొసైటీల వారు గ్రేజింగ్ ల్యాండ్స్ కావాలన్నారు. వ్యవసాయ విస్తీర్ణం జరిగి, హార్టికల్చర్ వచ్చి, గొర్రెలను మేపుకోవడానికి మునుపటిలాగా గవర్నమెంట్ భూములు లేవు, భూమి పట్టాదార్లు మమ్మల్ని రానీవడం లేదు, కాబట్టి మాకు గ్రేజింగ్ ల్యాండ్స్ ఇచ్చినట్లయితే, అందులో తుమ్మ చెట్లను వేసుకొని, గొర్రెలను మేపుకొంటామని అనేక మంది యాదవులు ఇచ్చిన దరఖాస్తులు గవర్నమెంట్ దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. కాని గవర్నమెంట్ మాత్రం ఒక జి.ఓ. ఇచ్చేసి, చేతులు దులుపుకొంది తప్ప ఏమి చేయలేదు. ఎక్కడా కూడ భూమిని అలాట్ చేసిన పరిస్థితి లేదు. కాని మొన్నటికి మొన్న మన ముఖ్యమంత్రిగారు దావోస్ నుండి వచ్చిన తరువాత కార్ల రేసింగ్ కొరకు 1300 ఎకరాలను అలాట్ చేస్తామని చెప్పి ఆఘమేఘాల మీద చర్యలు తీసుకొంటున్నారు. అంటే, it indicates the direction of the Government, the priority of the Government. అనవసరమైన వాటికి ప్రాధాన్యత ఇచ్చి, మీరు నేల విడిచి సాము చేస్తున్నారు. నిజంగా ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద దృష్టి సారించకుండా, మీరు అనవసరంగా హైప్‌లోకి పోయి, మీరు భ్రమలోకి పోయి, ప్రజల్ని కూడ భ్రమలోకి పొమ్మని అంటున్నారు. కాని వాస్తవానికి వచ్చేసరికి ఆకలి చావులకు, ఆత్మహత్యలకు దారితీసే పరిస్థితుల్లోకి మీరు పోతున్నారు. అది ప్రూవ్ అవుతున్నది. నేను వట్టి విమర్శల కోసం చెప్పడం లేదు. It is a reality. ఈ రియాల్టీ త్వరలోనే చాల మ్యాగ్నిఫైడ్‌గా మీ యొక్క అసమర్థత విధానాల్ని బట్టబయలు చేయబోతున్నది. ఇప్పటికే ప్రజలు చవిచూస్తున్నారు. నేనేమి అబద్దాలు చెప్పడం లే దు. తప్పులు చెప్పడం లేదు. విమర్శల కోసం చెప్పడం లేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, గవర్నర్ ప్రసంగంలో కూడ చెప్పారు. ''ఎంచుకోబడే రాష్ట్రంగా ......అంటే అట్రాక్టివ్ డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్ తయారవుతున్నది, ప్రపంచం అంతా మూటలు కట్టుకొని పెట్టుబడులు అన్నీ ఇక్కడకే వస్తున్నాయని '' చెప్పుకున్నారు.

మ.3.00

నేను సిన్సియర్‌గా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. గత సంవత్సరం హైదరాబాదులో పార్టిసిపేటరీ సమిట్ పెట్టినపుడు రూ.32 వేల కోట్లకు ఎంఓయులు అయ్యాయని ప్రకటన చేశారు. సంతోషం. నిన్న దావోస్ నుంచి వచ్చి రూ.17 వేల కోట్ల

ఎంఓయులు అన్నారు. మీ వద్ద రెడీగా సమాచారం ఉంటుందని అనుకుంటున్నాను. లేకపోతే తెప్పించుకునే సామర్థ్యం ఉంటుంది, ఎందుకంటే మీకు ఆన్‌లైన్ ట్రాకింగ్ ఉంది. ఇబ్బంది లేదు. ముఖ్యమంత్రి గారు తమ రిప్లయిలో దయచేసి ఎన్ని వేల కోట్ల రూపాయల ఎంఓయులు పెట్టుబడి వచ్చింది, అది ఏఏ రూపంలో వచ్చిందీ, ఎక్కడ ఏ ఎస్టాబ్లిష్‌మెంటు వచ్చిందీ, తద్వారా ఎంత మేరకు ఉపాధి వచ్చింది దయచేసి లెక్కలు చెబితే సంతోషిస్తాము. లేకపోతే మీ సేఫ్ డెస్టినేషన్ ప్రచారం అంతా పిట్టల దొర వ్యవహారమే అనుకోవలసి వస్తుంది. వాటి వివరాలు స్ట్రెయిట్‌గా చెప్పాలి. అలా చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉంది.

( శ్రీ ఎం .నరసింహులు నుంచి అంతరాయం)

మమ్మల్ని వెలమదొరలని పిలుస్తారు. మాకు భేషజం లేదు. What is wrong with this? I am born in it and I feel proud of it. I am not a shamed of it. మేమనేది క్లైట్ సింపుల్. గవర్నమెంటు చెప్పారు. గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. ఎంచుకోబడిన రాష్ట్రంగా ఎ.పి. పరిణితి చెందింది, రాబోయే రోజులలో 25 శాతం తీసుకువెడతాం, బ్రహ్మాండంగా అవుతుంది అంటున్నారు. ఎన్ని ఎంఓయులు వచ్చాయి? ఎంతవరకూ సఫలీకృతం అయ్యాయి? ఆ ప్రయత్నాలు ఏమిటని అడుగుతున్నాం. అది తప్పా? ఒకవేళ మీరు చెప్పింది కరెక్టు కాకపోతే పిట్టలదొర వ్యవహారమని అనుకోవలసివస్తుందని అన్నాను. అది అన్‌పార్లమెంటరీయా? Is anything wrong with this? Nothing wrong.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేర్):- అధ్యక్షా.

శ్రీ కె. చంద్రశేఖరరావు :- నేను ఈల్డ్ కావడం లేదు అధ్యక్షా.

ఛైర్మన్ :- మీరొక్క నిముషం కూర్చోండి. రెండు నిమిషాలు.

( సభ్యులు డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ ఎం. నరసింహులు :- నా టెర్మ్ అయిపోలేదు. నేను బ్రతికున్నంత కాలం శాసనసభ్యుడిగానే ఉంటాను. 5 సార్లు గెలిచి వచ్చాను. ఇంకా గెలుస్తాను. ఏ సింబల్ మీద గెలిచినా ప్రజలు గెలిపిస్తేనే వచ్చాను. నీవు తర్వాత గెలవలేవు. ఇలా చెప్పిన వాళ్లు మళ్లీ కనబడలేదు. ప్రజలిచ్చిన తీర్పును బట్టి, వారి చేత గెలిపించబడిన వ్యక్తిని. వారి ప్రేమను పొందిన వ్యక్తిని. మీలాగా రోజుకొకటి మాట్లాడితే ప్రజలీపాటికే తరిమేసి ఉండేవారు. ఒక ఎస్‌సిని అయివుండి 5 సార్లు గెలిచాను. అన్నీ చూసి మాట్లాడాలి.

అధ్యక్షా, ఏది ఏమయినా, చంద్రశేఖరరావు గారు పిట్టల దొర అనే మాట వాడేరు. ఆయన ఏ రకంగా చెబుతున్నాడో గాని, పిట్టల దొర అంటే అన్నీ అబద్ధాలు చెప్పేవాడని అర్థం. తుంగరివాసాలు, వరిగడ్డి దూలాలు వంటివి మాట్లాడే వాళ్లు. మా తెలంగాణాలో ఒక మాట మీకు మనవి చేస్తాను.

చంద్రశేఖరరావు గారు ఒక పార్టీ పెట్టాడు. పార్టీపెట్టాక ఆయనగారు ..

(సభ్యులు శ్రీ ఆర్. పాపారావు నుంచి అంతరాయం)

నేనేం అనడం లేదు. నా దమ్ము చూపిస్తాను. నువ్వెందుకయ్యా? నీ వంటి భూస్వాములను తెలంగాణా ప్రాంతంలో నమ్మడానికి సిద్ధంగా లేరు. ధైర్యంగా చెబుతున్నాను. చెప్పుకో ఎవరికి చెప్పుకుంటావో.

చంద్రశేఖరరావు గారు తెలంగాణా పార్టీ అని ఒక పార్టీ పెట్టాడు. పదవులు పోయినవాళ్లంతా పార్టీలు పెట్టి, తెలంగాణా ప్రజలను మోసం చేశారు. ఒక్క మాట చెబుతాను. మాయలఫకీరు లాగా ప్రజల వద్దకు వెళ్లి నేనేదో చేస్తానని చెప్పాడు. వచ్చిన డబ్బుతో పేపరు పెడతానని చెప్పి డబ్బంతా కొల్లగొట్టి తిన్నాడని పార్టీ పునాదుల నుంచి ఉన్న ఇన్నయ్య గారు పక్కకు వచ్చి చెప్పాడు. ప్రజలను మోసం చేస్తున్నాడని, చంద్రశేఖరరావుని నమ్మకండని కొన్ని కోట్లు తిన్నాడని చెబుతున్నారు. మాయల ఫకీరుగా ప్రజలు అనుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నీళ్లిస్తామంటున్నాడు. తెలంగాణా ప్రజలందరికీ ఆ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం అవుతాయని చెబుతున్నాడు చంద్రశేఖర్ గారు. ఎక్కడ నుంచి వస్తాయి నీళ్లు? ఉప్పెన లాగా పుట్టిస్తాడా? లేక ఈయన ఇంట్లోనించి ఉరికి వస్తాయా? ఈయనగారు సమాధానం చెప్పలేని పరిస్థితి. కేవలం ప్రజలను మోసం చేసే, తెలంగాణా ప్రజలను మోసం చేసి మాట్లాడే మాట తప్ప ఇంకొకటి కాదు . ఎంపిటిసి, సర్పంచ్‌లు గెలవగానే ఏదో తాను ముఖ్య మంత్రిగా ఫీల్ అయిపోతున్నాడు. హరిజనులను, గిరిజనులను, పెత్తందారులకు అమ్మివేసే ఇటువంటి వ్యక్తులు అధికారంలోకి రారు.

( శ్రీ ఎన్. దివాకర రావు నుంచి అంతరాయం )

ఛైర్మన్ ః– దివాకర రావు గారూ మీకెందుకండీ మధ్యలో.

శ్రీ కె.చంద్ర శేఖర రావు ః– అధ్యక్షా, సోదరులు నరసింహులు గారు మా పార్టీ గురించి మాట్లాడారు. ఇక్కడి ఇష్యూ ఏమిటంటే,నరసింహులు గారు పోయిన ఎలక్షన్స్‌లో కాంగ్రేస్ పార్టీ మీద గెలిచారు. ఆ నాడు ఆయన మాట్లాడిన ఉపన్యాసాలు, టేప్ రికార్డరులో ఉన్నాయి. ప్రజలు కూడా విన్నారు.

( శ్రీ ఎం . నరసింహులు నుంచి అంతరాయం )

అధ్యక్షా, మీరు వారిని ఎలవ్ చేశారా. ఆ రోజు నరసింహులు గారు కాంగ్రెస్ టికెట్ మీద పోటీ చేసినపుడు ఉచిత విద్యుత్ ఎజెండా అని పోటీ చేశారు. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఉంది. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పి అటు ఫిరాయించారు. ఎలక్షన్ కాగానే కాంగ్రెస్ ఆయన ఆశించిన పద్ధతిలో అధికారం రాలేదు. కాబట్టి టక్‌మని తెలుగుదేశంలో ఫిరాయించారు.

(అంతరాయం )

ఛైర్మన్ః– నరసింహులు గారూ కూర్చోండి. ఆయనను మాట్లాడనివ్వండి. మీకు ఛాన్స్ ఇచ్చాను. మీరు మాట్లాడారు.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు ః– అధ్యక్షా, నేను తెలుగు దేశం సిద్ధాంతాలతో విభేదించిన నాడు ఆ పార్టీలో నాకు సంక్రమించిన పదవులను గడ్డిపోచలాగా వదలి, రాజీనామా చేసి, బయటకు పోయి, నా స్వశక్తి మీద , నమ్మిన సిద్ధాంతం మీద మూడు కోట్ల ప్రజలను ...

( అంతరాయం )

మ 3 . 10

చెబుతాను చెబుతాను, అది కూడా చెబుతాను . తొందరెందుకు జనార్ధన రెడ్డిగారూ, అది కూడా చెబుతాను .

( ఇంటరప్షన్స్ )

వారికి మైక్ ఇస్తే ఇవ్వండి సార్ .

ఛైర్మన్ ః నర్సింహులు గారూ, కూర్చోండి .

శ్రీ కె చంద్రశేఖర రావు ః అధ్యక్షా, నేను నమ్మిన సిద్ధాంతం ప్రకారంగా...

శ్రీ ఎం నర్సింహులు ః ఏమి సిద్ధాంతం నీది ?

ఛైర్మన్ ః ప్లీజ్ కూర్చోండి నర్సింహులు గారూ .

( ఇంటరప్షన్స్ )

శ్రీ కె చంద్రశేఖర రావు ః మీరు వాళ్లను ఎలౌ చేస్తున్నారా అధ్యక్షా ...

ఛైర్మన్ ః నర్సింహులుగారూ, కూర్చోండి, ప్లీజ్, చెప్పనివ్వండి ఆయనను .

శ్రీ కె చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ఏమి జరుగుతుందంటే, ఆయనకు పాపం అధికారం రాలేదని చెప్పి ఆయన బాధపడుతున్నారు .

( శ్రీ ఎం .నర్సింహులు నుండి అంతరాయం )

శ్రీ ఎం నర్సింహులు ః నువ్వు నోరుమూసుకో ...

ఛైర్మన్ ःనర్సింహులు గారూ, కూర్చోండి, పొరబాటు, అలా అనకూడదు .

శ్రీ కె చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ఆయన ఎంత గౌరవంగా, ఎంత పార్లమెంటరీగా మాట్లాడుతున్నారు అనేది బయటకూడా చూస్తున్నారు . ఆయనను ముఖ్యమంత్రిగారు ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారో చూస్తున్నాము . ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతుంటే, ఒక అధికార పార్టీ శాసనసభ్యుడు నోరు మూసుకుని కూర్చో మంటారా ? ఇది శాసనసభ గౌరవమాండీ ? He should apologize. He should say in the open House.

CHAIRMAN: He is not given mike. It is not on record.

శ్రీ ఎన్ దివాకర రెడ్డి ః నోరుమూసుకో మంటారండీ, ఆయన ఎట్లా అన్నారు ?

( ఇంటరప్షన్స్ )

ఛైర్మన్ ః అది రికార్డులోకి పోదు . It is not on record.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, నిన్నటినుండి మనం చర్చ చేస్తున్నాము . చాలా చక్కగా నడుస్తున్నది . ఒకవేళ క్రిటిసైజ్ చేయదలచుకున్నప్పుడు వారు చేస్తారు ఇవతలి వారి టర్న్ వచ్చినప్పుడు చెబుతాము అనే పద్ధతిలో మిగతావాళ్లు కూర్చున్నారు . నిన్న మేము మాట్లాడినప్పుడు వారు విన్నారు . ఈ రోజు వాళ్లు మాట్లాడుతుంటే మేము వింటున్నాము . నర్సింహు లు గారికి ఇచ్చారు . వారు మాట్లాడారు . వీరు నిశ్శబ్దంగా కూర్చున్నారు . వారు చెప్పిన తరువాత డౌట్ ఉంటే ఇంకా చెప్పదలచుకుంటే వాళ్లకు టైం ఇవ్వండి . వాళ్లు కూడా మాట్లాడుతారు . మీ పర్మిషన్ తీసుకుని మైక్ వారికి ఇస్తే వారి అభిప్రాయం చెబుతారు . అందులో డిఫరెన్స్ ఉంటే ఉండవచ్చు . కనీసం వినేవాళ్లు వింటారు రికార్డులోకి పోతుంది . స్పష్టత ఉంటుంది . ఒకరిది ముందువిని, తరువాత ఇంకొకరిది వింటే సమస్య లేదు . సభ్యులు ఆ రకంగా పాటిస్తే బాగుంటుందని నా అభిప్రాయం .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసం పైన ధన్యవాదాలు తెలియజేసే తీర్మానం ప్రవేశపెట్టి అందరం డిస్కస్ చేస్తున్నాము . అపోజిషన్ వారు మా పాలసీల మీద, కార్యక్రమాల మీద డిబేట్ చేయాలి . విమర్శలు చేయదలచుకుంటే చేయవచ్చు . అభ్యంతరం లేదు . కాకపోతే చంద్రశేఖర రావుగారు మాట్లాడేప్పుడు తాను చెప్పదలచుకున్న విషయం చాలా స్పష్టంగా చెప్పగలిగే భాష, స్థోమత అతనికి ఉంది . కాని స్వయాన ముఖ్యమంత్రిగారిని పిట్టలదొర అనేవిధంగా అనడం either deliberately or otherwise... ఆయన తనకు కావలసిన విషయం ఏదయినా ఉంటే చెప్పవచ్చు గానీ పిట్టలదొర అంటే తెలంగాణాలో తెలియనివారు లేరు . ఆ విధంగా చూస్తే పిట్టకథలు చెబితే వినేది ఎవరు ? మిమ్ములను అనదలచుకుంటే మేము ఎన్నో అనవచ్చు . మీ చరిత్ర చెప్పదలచుకుంటే ఎన్నో చెప్పవచ్చు . Is it the way of talking? ఏమయినా పబ్లిక్ మీటింగ్‌లో ఇష్టం వచ్చినట్లు వ్యక్తిగత దూషణలు చేసుకుంటే ఇమేజ్ పెరుగుతుంది అనుకోవచ్చు కానీ శాసనసభలో కూడా అదే పద్ధతిలో అదేవిధంగా మాట్లాడడం పద్ధతి కాదు . తనకు భాషా ప్రావీణ్యం ఉంటే ప్రదర్శించమనండి, చెప్పమనండి , తెలంగాణా గురించి ఆయన ఒక్కడే ఉన్నట్లు మాట్లాడుతున్నారు . తెలంగాణాలో జరుగుతున్న పరిస్థితులను వాటిని ఏ విధంగా అధిగమించడానికి కావలసిన చర్యలపై వాస్తవాలు మాట్లాడితే దానికి కావలసిన మార్గాలు చేద్దాము తప్ప వ్యక్తిగతంగా కక్ష పెట్టుకున్నట్లు పిట్టలదొర అనే మాట ఎంతో చెడ్డవిషయంగా మాట్లాడుతారు . అది ఆలోచన చేసుకుని గౌరవంగా ఉంటే ఎవరైనా గౌరవంగా ఉంటారు . మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రతిఒక్కరూ నర్సింహులు గారు మాట్లాడుతారు, ఇంకొకరు మాట్లాడుతారు రేపు మరొకరు మాట్లాడుతారు ? తరువాత మేము కూడా మాట్లాడుతాము ఏమిటి నీ దొరతనం అనే విషయం మాట్లాడితే అన్ని విషయాలు బయటకు వస్తాయి . డిగ్నిఫైడ్‌గా ఉండాలి . దీనికి సంబంధించిన విషయాలు చాలా వున్నాయి . అంతకుముందు రెండున్నర గంటలు రాజశేఖర రెడ్డిగారు మాట్లాడారు . వ్యక్తగతంగా మాట్లాడలేదు . ఏదన్నా విషయాలు వస్తే ఇంటరప్ట్ చేశాము , ఏదో ఒక విధంగా మాట్లాడుకున్నాము కానీ వ్యక్తగతంగా కించపరిచేవిధంగా దూషించేవిధంగా ఈ విధంగా మాట్లాడడం పద్ధతి కాదు, భావ్యం కాదు .

శ్రీ కె చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ఇస్యూలు రెండు ఉన్నాయి . దేవేందర్ గౌడ్‌గారు ముఖ్యమంత్రిగారిని దూషించే ప్రయత్నం చేశామని చాలా తెలివిగా చెప్పడానికి ప్రయత్నం చేశారు . మళ్లీ చెబుతాను . కావాలంటే రికార్డు తీసి చూడండి . పెట్టుబడులు ఎన్నివచ్చాయి ? అనేదానికి సమాధానం చెప్పాలి . చెప్పకపోతే మీది పిట్టలదొర వ్యవహారం అనుకోవలసి వస్తుంది అని అన్నాను . I stand by it. ఇంతకంటే మించి ముఖ్యమంత్రిగారిని డైరెక్టుగా నేను అనలేదు . అనవలసిన అవసరం నాకు లేదు . ఆయన వ్యవహార సరళి... I am right in my spirit. అపోజిషన్ బెంచెస్‌గా తప్పకుండా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు

మాకు ఉంటుంది . అది మీరు పరిహరించలేరు . రెండవ విషయం నర్సింహులు గారు మాట్లాడుతూ వారి ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు నా పై చేశారు . ఇవన్నీ రేపు ప్రజా క్షేత్రంలో తేలుతాయి . ఎవరి విలువ ఏమిటి ? ఎవరి క్రెడిబిలిటీ ఏమిటి అనేది తేలుతుంది ? అన్ని వాస్తవాలు వారు చెబుతారు . మనం చెప్పాము అనుకున్నంతమాత్రాన కాదు . ఆలేరు నియోజకవర్గంలో నెత్తి, నోరు కొట్టు కున్నా ఒక్క జడ్ పి టి సి గెలవలేదు, ఒక్క ఎంపిటిసి గెలవలేదు . మొత్తం మాపార్టీ గెలుచుకుంది . వాస్తవాలు ఈ విధంగా ఉంటే పునాదులు కదిలిపోతున్నాయని, తెలంగాణా ప్రజలు తమ న్యాయమైన హక్కులకు పోరాటం చేస్తుంటే, దానిని మసిపూసి, మారేడుగాయ చేసే ప్రయత్నం చేస్తే రేపు తెలంగాణా ప్రజలు వారికి ఏ శిక్ష విధించాలో అది విధిస్తారు . వెనుకబడిన ప్రాంతాలను రేషనలైజ్ చేసి ప్రోత్సహించుతామని తెలంగాణా పేరు తీసుకుని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు . తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాలను బాగుచేస్తామని చెప్పారు . నేను సింపుల్‌గా ఒకటి మాట్లాడుతున్నాను . రాష్ట్రంలో రెండు జీవ నదులు కృష్ణా, గోదావరి ఉన్నాయి . అక్కడ ఒక్క ప్రాజెక్టు రాలేదు . తీవ్రమైన కరువు ఉందని లక్షలాది మంది ప్రజలు వలసపోయే పరిస్థితి ఉంది . ఆకలిచావులు జరుగుతున్నాయి, రైతుల ఆత్మహత్యలు సంభవిస్తున్నాయని ప్రపంచం కోడై కూస్తున్నది . ఇది ఫ్యాక్ట్ కాదా అధ్యక్షా .

మ.3.20

ఇది పత్రికలలో వస్తున్నది, మేధావులు చెబుతున్నారు, ఎకనామిక్ ఫోరమ్స్ చెబుతున్నాయి, శాసన సభలో డిబేట్స్ జరుగుతున్నాయి. లక్షలాదిమంది ప్రజలు బయట చెబుతున్నారు. గవర్నమెంట్‌ను మేము ఒకటే అడుగుతున్నాము. హౌజ్‌లోనూ అడిగాము, బయట కూడా అడిగాము. తెలంగాణా ప్రాంతానికి రెండు నదులలో నికర జలాలలో ఎంత వాటా ఇస్తారు? ఏం, ఎందుకు చెప్పరు ? దీంట్లో ఆంతర్యం ఏమిటి ? దీంట్లో వున్న మాయ ఏమిటి ? చెప్పడంలో వున్న ఇబ్బందులు ఏమిటి ? మీరు ఇచ్చేది నిజాయితీగా అయితే, నిజంగా వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి పరచే పద్ధతులు ఇవేనా ? ఈ విధానాలను మీరు సమర్థిస్తారా నరసింహులు గారూ, గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి. దశాబ్దాలు గడచిపోతున్నాయి. ఊరికే అసమానతలను తొలగిస్తామంటే మీ మాయ మాటలు నమ్మడానికి ఈ ప్రాంత ప్రజలు వెర్రి వెంగళప్పలు కాదు. రాబోయే రోజులలో మీకు ప్రజలు బ్రహ్మాండమైన పద్ధతిలో జవాబు చెబుతారు, మీ రోజులు తీరిపోయాయి.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

నేనేమంటున్నానంటే బ్రదర్, నాకు జ్ఞానోదయమై బయటకు వచ్చాను. మీకు కూడా జ్ఞానోదయం కావాలి. మీకు కాకపోయినా, ప్రజలే చెబుతారు, వారి హక్కులను వారు కాపాడుకుంటారు. టైమ్ దగ్గరకు వచ్చింది, ఎంతో దూరం లేదు. ఎందుకు తొందరపడతావు, మీ పునాదులు కూడా కదులుతాయి.

అధ్యక్షా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ విషయంలో ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తోందని చెప్పారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ అంటే ప్రభుత్వం ఇచ్చే డబ్బు తీసుకుని గవర్నమెంట్ ప్రమోట్ చేసే గ్రూప్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కాదు. బయట, తమంతట తాము స్వార్జితంగా కష్టపడి పనిచేసుకుని బ్రతికే వారున్నారు. అటువంటి వారు కూడా ప్రభుత్వం యొక్క అసమర్ధ విధానాల వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ఈవాళ ఈ ప్రభుత్వం వున్నపుడే కాదు, 100 సంవత్సరాల నుంచి, తెలంగాణాలోని అనేక ప్రాంతాలలో – నిజామాబాదు జిల్లాలో కామారెడ్డి ప్రాంతంలో కాని, మెదక్ జిల్లాలోని రామాయంపేట పరిసర ప్రాంత గ్రామాలలో కాని, వందల సంవత్సరాల నుంచి బెల్లం ఉత్పత్తి చేసి అమ్ముకునే పరిస్థితి వుంది. అనవసరంగా ఈ ప్రభుత్వం బెల్లం అమ్మకాల విషయంలో కలుగజేసుకుని, అతిగా ప్రవర్తించి, మొత్తం మార్కెట్‌ని దెబ్బ తీస్తే, ఈ రోజు రైతులందరూ కళ్లనీళ్ల పర్యంతం అవుతున్నారు.

అనేక సందర్భాలలో రైతులు రోడ్లెక్కి, ధర్నాలు చేసి, జైళ్ల పాలై, ప్రభుత్వానికి చెబితే, అప్పుడు కొనుగోలు కేంద్రాలు పెడతామని చెప్పింది ప్రభుత్వం. ఈ రోజు పెట్టడం, మళ్లీ మూసివేయడం, మళ్లీ రైతులు ఆందోళన చేయడం, మళ్లీ కేంద్రాలను పెడతామని చెప్పడం, ఈ విధంగా జరుగుతోంది. వారంతట వారు పంటలను పండించి, మీరు డబ్బులు ఇవ్వకపోయినా, వారు పెట్టుబడులు పెట్టి వారంతట వారు బ్రతుకుతున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వారు ఈ బెల్లం రైతులు. మీ అసమర్థ విధానాల వల్ల ఆ సిస్టమ్‌ను మీరు ఎందుకు డిస్టర్బ్ చేస్తున్నారు. బెల్లం అమ్మకాల విషయంలో, కొనుగోలును నిరంతరంగా చేస్తుందా ప్రభుత్వం ? లేకపోతే అందులోని ఆంక్షలను ఎత్తివేసి, ప్రయివేటు మార్కెట్‌ను మళ్లీ ఎంకరేజ్ చేస్తారా? ఎందుకు వారి పట్ల ఇంత విపరీతంగా ప్రవర్తిస్తున్నారు ? ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను వారంతట వారు ఏర్పాటు చేసుకుని బ్రతుకుతున్నవి. మీరు వాటిని డిస్టర్బ్ చేస్తున్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను ప్రమోట్ చేసే విధానం ఇదేనా అని అడుగుతున్నాను. ఈ విషయాలను ప్రభుత్వం వెంటనే తేల్చాలి. మీ దగ్గర డబ్బులు వుంటే, మీకు పాలసీ వుంటే, నిరంతర అమ్మక కేంద్రాలను పెట్టి, వచ్చిన బెల్లాన్ని వచ్చినట్లుగా కొనుగోలు చేయండి. లేకపోతే ప్రైవేటు అమ్మకాలకైనా ప్రోత్సాహం వచ్చే విధంగా చేయండి. మీ యొక్క తప్పుడు విధానాల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఎటూ దొరకవు కాబట్టి, అనేకమంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, చాలా కష్టపడి, బ్యాంక్ లోన్ తీసుకుని, అప్పులు చేసుకుని, లేకపోతే కిరాయికి తీసుకుని ఆటోలను నడుపుకుని బ్రతుకుతున్నారు. వారి మీద కూడా విపరీతమైన వేధింపులు జరుగుతున్నాయి. నేషనల్ హైవేస్ మీద తిరగనివ్వరు, హైదరాబాదు సిటీలో అయితే పార్కింగ్ ఫీజులని, పోలీసులకు విపరీతమైన అధికారాలను ఇచ్చి వేధిస్తున్నారు. వాహనాలను తనిఖీ చేసే అధికారం ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు వుంది. కాని ఇక్కడ ట్రాఫిక్ పోలీసులు విపరీతమైన జులుం చేసి, రు.1300.00 రు.1500.00 వసూలు చేసే పరిస్థితి వుంది.

ప్రభుత్వం నుంచి ఏ రకమైన సహాయం రాకపోయినా, రోజూ ఎంతో కష్టపడి పనిచేసుకుని, భార్యా పిల్లలను పోషించుకుంటూ, వారి బ్రతుకులు వారు బ్రతుకుతున్నారు. వారు అసలైన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్. అటువంటి వారిని మీరు డిస్టర్బ్ చేస్తున్నారు. ఒక్కొక్కసారి ఒక ఆటోను సీజ్ చేస్తే, 5 రోజులు, 8 రోజులు పోలీసు స్టేషన్లలో పెడుతున్నారు. దీని గురించి వెంటనే ఆలోచించమని కోరుతున్నాను. వారు గత 3 రోజుల నుంచీ సమ్మె చేస్తున్నారు. వారిని వెంటనే పిలిపించి వారి సమస్యలను పరిష్కరించే దిశలో హోమ్ మినిస్టర్ గారు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా పత్రికలలో చదివాను.

వీలైనంత త్వరలో వారి షరతులను ఒప్పుకుని, వారి సమ్మెను విరమింపజేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అది చేయకపోతే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ప్రమోషన్ విషయంలో మీ పార్టీకి సంబంధించిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను ప్రమోట్ చేస్తారు కాని, స్వయం పోషకంగా బ్రతుకుతున్న వారిని కాపాడే ఉద్దేశ్యం మీకు లేదని అనుకోవలసి వస్తుంది.

అదే విధంగా వెనుకబడిన ప్రాంతాలలో సమతుల్యత గురించి చెప్పారు, బాగా చేస్తామని చెప్పారు. సాగునీటి రంగంలో బాగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. నేను ఒకటే మాట అడుగుతున్నాను గవర్నమెంట్‌ని. ఒకటే కాల్వ మీద మీరు రెండు సార్లు నీళ్లు ఒదిలారు. పోయినసారి కాకతీయ కాల్వ మీద నీరు ఒదిలారు. అదేమీ కొత్త ప్రాజక్ట్ కాదు, కొత్త వ్యవహారం కూడా కాదు. 40 ఏళ్ల నుంచీ నలుగుతున్న సమస్య. ఒకటే కాల్వ మీద రెండు రెండు సార్లు నీరు ఒదిలారు. 2 సంవత్సరాల క్రితం నీరు ఒదిలి, మళ్లీ మొన్న ఒకసారి నీళ్లు అదే కాల్వనుంచి ఒదిలి, మేము ఏదో బ్రహ్మాండం బద్దలు చేసామని అంటే, వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేసే పద్ధతి ఇదేనా అని అడుగుతున్నాను. నీరు ఇచ్చే విధానం ఇదేనా ? ఇక్కడ మా వాటా ఎంతో చెప్పరు, నిధులు ఎంత ఇస్తారో చెప్పరు, బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తారు కాని, విడుదల చెయ్యరు. గత 6 సంవత్సరాల నుంచీ ఏ ఏ ప్రాజక్ట్‌కు ఎన్నెన్ని నిధులను కేటాయించిందీ, ఖర్చు చేసిందీ, టేబుల్స్‌తో సహా నా దగ్గర వున్నాయి, హౌజ్‌లో పెడతాను. ఈ రకంగా చేసి వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని అంటే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు.

అదే రకంగా క్రీడలను మేము బ్రహ్మాండంగా అభివృద్ధి చేసామని అంటున్నారు. నిజమే. స్టేడియంలు కట్టిన మాట వాస్తవమే. పోటీలను కూడా నిర్వహించారు, అదీ కూడా వాస్తవమే. ఇంతకు ముందు నేను పిట్టల దొర అంటే కోప పడ్డారు. కాని, అరువు ఆటగాళ్లను తీసుకొచ్చి పరువు కాపాడుకున్న పద్ధతిని ఏమంటారు అధ్యక్షా ? దానిని రాష్ట్ర ప్రభుత్వం ఘనతగా ప్రకటించుకుంటే ఏమంటారు ? దానిని చూసి నవ్వుకుంటారా, ఏడ్చుకుంటారా, ఏమనుకుంటారు ? అరువు ఆటగాళ్లను తీసుకొచ్చి మన రాష్ట్రానికి ఇన్ని పథకాలు వచ్చాయని ప్రచారం చేస్తే, అది మన రాష్ట్రం యొక్క క్రీడా ప్రతిభా, లేక మనం అప్పు తెచ్చుకున్న క్రీడా ప్రతిభా ? దీనిని ఏ రకమైన వ్యవహార శైలి అనుకోవాలో తేల్చుకోవాలి. దీనిని సమాజం గమనిస్తోంది.

ఇటువంటి పద్ధతులలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పడం ఏ రకంగానూ సమంజసంగానూ లేదు. ముసాయిదా బడ్జెట్ కేటాయింపులను కూడా చూసాను. గవర్నర్ స్పీచ్‌లో కూడా ఒక మాట, పాసింగ్ రిమార్క్‌గా చెప్పారు కాని, నిర్దిష్టమైన చర్యలు ఏమిటి, వెనుకబడిన ప్రాంతాలలో వున్న అసమానతలు ఏమిటి, వాటిని తొలగించడానికి చేపట్టిన నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఏమిటి అనేది చెప్పండి. ఆయా ప్రాంతాల వారు వారికి దశాబ్దాల తరబడి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తే, దానిని మసి పూసి మారేడు కాయ చేసి, వ్యక్తిగతమైన ఆరోపణలు చేసి, దానికి నీచాతినీచమైన ఆపాదనలు చేసి గట్టెక్కుతామంటే ఆ ప్రజలు మిమ్మల్ని క్షమించరు. తప్పకుండా మిమ్మల్ని శిక్షించి తీరుతారు. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

One submission, Sir. The entire House was watching what the respected colleague Sri Narsimhulu has uttered. 'నువ్వు నోరు మూసుకో' అని వారు అన్న మాట రికార్డ్‌లలో వుంది, దాని మీద మీరు రూలింగ్ ఇవ్వాలని నేను కోరుతున్నాను.

CHAIRMAN: It is not on record. He was not given mike.

శ్రీ ఎం.నర్సింహులు : అధ్యక్షా, ఏ విషయంలో అయినా, ఎవరి ప్రాబ్లమ్స్ వారికి వుండవచ్చు. ఆయనకు వుండే ఆలోచన ఆయనకు వుండవచ్చు. దేశాన్ని ఆయన తప్ప ఇంకెవరూ ఉద్ధరించలేరనే ఆలోచనతో ఆయన ప్రయాణం చేస్తూ వుండవచ్చు, దానిని ప్రజలు గమనిస్తున్నారు. నియోజక వర్గంలోకి పోయి, నేను ఏమీ పనిచేయనట్లు, ఈయనగారు వచ్చి నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసినట్లు, పేర్లు పెట్టి చెప్పే పద్ధతి ఏ రకంగా న్యాయమని అడుగుతున్నాను.

నీ మూవ్‌మెంట్ గురించి నువ్వు చెప్పుకో, కాదని అనడం లేదు. ఆ నియోజక వర్గంలోని ప్రజల కోసం 1983లో నా కాలేజ్‌ను వదిలిపెట్టి అడుగు అడుగునా నా జీవితమంతా ధార పోసి, మనిషి మనిషికీ సహాయం చేసి అన్ని వర్గాల ప్రజల చేత 20 ఏళ్లుగా శ్లాఘించబడుతున్న నన్ను పట్టుకుని తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు, ఆ రకంగా మాట్లాడి, ఏమి సాధిస్తారని అడుగుతున్నాను.

మ.3.30

ఇక్కడ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో నియోజకవర్గంకి కావాల్సిన డిమాండ్స్‌ని సాధించుకోడానికి, సమస్యలపై చర్చించడం జరుగుతోంది. ఈ రోజు నా ఆలేరు నియోజకవర్గం కోసం దేవాదుల ప్రాజక్టు నిమిత్తం.....

(అంతరాయం)

శ్రీ ఎన్.దివాకరరావు :– ఇది శాసనసభ. ఆలేరులో, ఆలేరు విషయాల గురించి చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు :–అధ్యక్షా, నేను సీనియర్ శాసనసభ్యుణ్ణి. నేను ఎవర్నీ నిందించడం లేదు. వారి హృదయంలో ఏదో పాపం ఉంది. కాబట్టే ఆ విధంగా బాధ పడుతున్నారు. నాకు ఉన్నది ఉన్నట్లు గా మాట్లాడటం అలవాటు. తెలంగాణా ప్రజల కోసం, తెలంగాణాలో పుట్టిన ఏ వ్యక్తులైనా, ఏ శాసన సభ్యులైనా ఈ ప్రాంత సమస్యలను తీర్చడానికి 24 గంటలు కష్టపడుతున్నారు. నా నియోజకవర్గ ప్రజల కోసం ముఖ్యమంత్రి గారితో మాట్లాడాను. కనుకనే దేవాదుల ప్రాజక్టు సమస్యను పట్టంచుకొని, భవిష్యత్తులో నీరు రప్పించడానికి 24 గంటలూ నా నియోజకవర్గం ప్రజల తరఫున మాట్లాడుతున్నాను. ఇక్కడున్న ప్రతి తెలంగాణా ఎమ్.ఎల్.ఏ. మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రి గారి సహకారంతో తెలంగాణా ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాము. ఈ రోజు నువ్వు వచ్చి ఇంత మందిని నిందించకు. నీ అభిప్రాయం నువ్వు చెప్పు. మొన్న నువ్వు చెప్పిన మాటలతో.....

(అంతరాయం)

శ్రీ ఎన్.దివాకరరావు :– ఆయన 'నువ్వు ' అని మాట్లాడుతున్నాడు. ' మీరు ' అని సంభోదించకపోతే ఎట్లా. ఆయన దగ్గర భాష లేదు.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు :– అధ్యక్షా, నాపై ఆరోపణలు చేశారు. నేను పదవి కోసం బ్రతకడం లేదు. సామాజికసేవ కోసం బ్రతుకుతున్నాను. ఒక విషయం సోదరుడు చంద్రశేఖరరావు అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారి సహకారంతో ఎస్.ఎల్.బి.సి. నిమిత్తం రూ.600 కోట్లు నల్గొండ జిల్లా ప్రజలు సాధించుకొన్నారు. ముఖ్యమంత్రి గారి దయవల్ల మూడు లక్షల ఎకరాలకు నీరు అందుతోంది. ఆలేరు నియోజకవర్గంకి, వరంగల్ , కరీంనగర్ జిల్లాలకి దేవాదుల ప్రాజక్టు సాధించుకొంటాము. ముఖ్యమంత్రి గారు చేస్తారనే నమ్మకం మాకు, ప్రజలకు ఉంది. నిన్న మీరు చెప్పిన తప్పుడు మాటలతో, గారడీతో కొంతమంది ప్రజలు మోసపోతే పోతుండవచ్చు. నిన్న 50 మంది సర్పంచులు నా దగ్గర కు వచ్చి, 'ఎప్పుడు చంద్ర శేఖరరావు గారి దగ్గరకు వెళ్లినా తాగి పడుకుంటాడు, ఈయన ఏమి లీడర్ అని, ఆయనతో మాట్లాడే అవకాశమే లేదని అన్నారు. నర్సింహులు గారి దగ్గరకు వెళితే పనులు జరుగుతాయని అన్నారు. ఈ రోజు ఆయన నాపై నెపం మోపి రాజకీయంగా 20 సంవత్సరాల చరిత్ర ఉన్న నన్ను నా నియోజకవర్గానికి వచ్చి, నా ప్రజల ముందు ఆ విధంగా మాట్లాడే హక్కు ఈయనకు ఎవరిచ్చారని అడుగుతున్నాను. అధ్యక్షా . అధ్యక్షా ......

శ్రీ కె.చంద్రశేఖరరావు :– అధ్యక్షా, ఎవరి విజ్ఞత వారికే ఉంటుంది. ప్రజలు బయట గమనిస్తున్నారు. ఎవరు అవకాశవాద రాజకీయవేత్తలో, ఎవరు ప్రజల కోసం త్యాగాలు చేస్తున్నారో ప్రజలకు తెలుసు. ఎప్పుడు ఇటువంటి ప్రేలాపనలు, పనికి మాలిన కబుర్లు వస్తాయంటే, పీఠాల పునాదులు కదులుతున్నప్పుడు, భయం పుట్టినప్పుడు వస్తాయి. ఇంత అసభ్యంగా, ఇంత దిగజారిపోయి మాట్లాడం సబబు అని భావిస్తే..... మీకు విజ్ఞప్తి చేసేదేమంటే ఇంత ఉన్నతమైన శాసనసభలో ఇటువంటి పనికిమాలిన మాటలు, కబుర్లు రికార్డుల్లో ఉంచాలా, లేక తీసివేయాలా వద్దా అన్న విషయాన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. కానీ, ఈ విధమైన మెంబర్ని ప్రోత్సహిస్తున్న ముఖ్య మంత్రిగార్ని కూడా ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకొంటారో ఆలోచించుకోండి. ప్రజలే మీకు శిక్ష విధిస్తారని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఎవరెవరు ఎంత హుందాగా మాట్లాడుతున్నారో చంద్రశేఖరరావు గార్కి తెలుసు. మీరు ఆ రోజు ఈ పార్టీలో ఉన్నప్పుడు నేను ఏ విధంగా ఉన్నానో నేడూ అలాగే ఉన్నాను. మీరు మారితే మారవచ్చు కానీ, నేను ఎప్పుడూ మారలేదు. ఎప్పుడూ మారే పరిస్థితి ఉండదు. మీరు నన్ను రెచ్చగొడితే ఇదౌతుందని అనుకోవడం కరక్టు కాదు. మాట్లాడుతూ, మాట్లాడుతూ నన్ను మధ్యలోకి లాగడం కరక్టు కాదు. మీరూ అదే విధంగా మాట్లాడుతున్నారు. ఆయనా మాట్లాడుతున్నారు. కొంత మంది రెచ్చగొట్టినా, మనం హుందాగా ఉండాల్సిన అవసరం ఉంది. దయచేసి తెలుగుదేశం పార్టిలో ఉన్న మీ అందరిని హుందాగా ఉండాలిని కోరుతున్నాను. కొంతమంది ఇటువంటివన్నీ చేస్తారు. మీరు హుందాగా ఉండాలి. అలా ఉండాల్సిన అవసరం ఉంది.

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- ఇంతకీ నర్శింహులు గారు ఏ పార్టీలో ఉన్నట్లు ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- పాపారావు గారిది ఏ పార్టీ. కాబట్టి మీరు అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

శ్రీ జె. రత్నాకరరావు :- అధ్యక్షా, నర్శింహులు గారు మాట్లాడుతూ, కులం పేరు తీసుకొని మాట్లాడారు. మాకేమి సంబంధం. నర్శింహులు, చంద్రశేఖరరావు గార్ని మాట్లాడుకోమనండి. మాకభ్యంతరం లేదు. మీరంతా వెలమ దొరలు, పెత్తందార్లు అని అన్నారు. నేను పెత్తందార్ని కాదు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. నాకు ఉన్న జాగాని వారికి ఇస్తాను. ఆయనకున్న జాగాలు నాకు ఇస్తారా? ఇదేనా మాట్లాడే పద్ధతని అడుగుతున్నాను. ఇది ఏమి న్యాయం.

మ. 3.40

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః- దివాకర్ రావు గారూ మీరు కూర్చోండి. నర్సింహులు గారూ మీరు అన్నారా లేదా? అన్నారో లేదో చెప్పండి చాలు .

శ్రీ ఎమ్.నర్సింహులు ః- అధ్యక్షా, ఈ సభలో నేను కులం పేరు మీద మాట్లాడలేదు. ఐ యామ్ సారీ . ఎవరో అన్న దానిని నా మీదకు నెడుతున్నారు. నేను అన్నది, నేను వాడినది హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాల వారంతా పెత్తందారీల గుప్పిట్లో వుండటానికి వీలు లేదని చెప్పాను. ఫలానా కులం అని అనలేదు. ఈ సభలో నేను కులం పేరు వాడలేదు. వాడను కూడా, దయచేసి అర్థం చేసుకోండని చెబుతున్నాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, వెంకట రెడ్డికి మాత్రం డ్రౌట్ లేదు. నేను నల్గొండకు డ్రౌట్ లేదని అనలేదు. మీకు డ్రౌట్ లేదన్నాను.

ఈ రోజు చాలా మంది గవర్నర్స్ అడ్రెస్ మీద మాట్లాడారు. అయితే ఈ సారి మనం గవర్నర్స్ ఎడ్రస్ పైన రిప్లై ఇచ్చేపుడు మామూలుగా మనం పాలసీ మీద మాట్లాడతాము. ఏమేమి చేయాలో చెప్పేముందు , ఈ సంవత్సరం మనకు ఒక ప్రత్యేకమైన పరిస్థితి వుంది. ఆ విధంగా , రాష్ట్రంగానీ, దేశం గానీ మొత్తం భయంకరమైన కరువులో మనం ఉన్నాము. ఆ విధంగా మనం గత 30 సంతవ్సరాలుగా ఎన్నడూ చూడని కరువు పరిస్థితులు ఇప్పుడు మనకు వచ్చాయి. వాస్తవంగా 30 , 40 సంవత్సరాలను మనం తీసుకుని చూసినట్లైతే ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాలకూ కరువు వస్తున్నది. ఐతే ఇన్ని సంవత్సరాలకంటే ఈ సారి ఒక భయంకరమైన కరువు రావడం జరిగింది. ఆ విధంగా ప్రకృతి మన పట్ల చిన్న చూపు చూసింది. అంతేగాకుండా ప్రజలు కూడా, ముఖ్యంగా రైతులుగానీ,బలహీన వర్గాలు, పేద వారు , బడుగు వర్గాలు గానీ ఈ డ్రౌట్ వల్ల చాలా దెబ్బతిన్నాయి. దానిని మనం ఆలోచించుకుని ప్రజలు అవస్థలలో ఉన్నపుడు దానికి అనుకూలంగా మనం స్పందించాలి. మనం వేరియస్ పార్టీల వారం వున్నాము. మనం ఈ అవస్థలకు వేరే ఏమీ జోడించకుండా కరువు నివారణకు సహాయపడే చర్యలు చేపట్టాల్సి వుంది. అందుకు మనమంతా సహకరించాలి. ఇప్పటికే ప్రకృతి మనపై చిన్న చూపు చూసింది.. అలాంటపుడు అయినా మనందరం సమైక్యంగా ఆలోచించి ఈ కరువు నుంచి ఏ విధంగా బైటపడాలో , ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచించాలి. కాబట్టి మనమంతా రాజకీయాలకు అతీతంగా స్పందించాలి. జాతి మొత్తం విపత్తులో ఉన్నపుడు రాజకీయం చేసి లబ్ధి పొందాలన్న ఆలోచన చేయకుండా, అందరం సమిష్టిగా ఉండి డ్రౌట్‌ను ఎదుర్కొనే ప్రయత్నాలు చేయాల్సి ఉందని తెలియజేస్తున్నాను. డ్రౌట్ వల్ల పేద ప్రజలు, ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో గమనించి వారందరినీ ఆదుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే కొంత వరకు అయినా ప్రయోజనం కలుగుతుంది. మనం ఇప్పుడు ఫిబ్రవరి మాసంలో ఉన్నాము. రానురాను ఇంకా భయంకరమైన పరిస్థితులలో మనం పడతాము. రాబోయే నాలుగు నెలలు అంటే మార్చి, ఏప్రెల్, మే, జూన్ మాసాలలో మంచి నీటి సమస్య, పనులు లేకపోవడం, అలాగే పశువులకు గడ్డి లేకపోవడం , నిత్యావసరాలకు ఇబ్బంది పడవలసి రావడం వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ విధమైన సమస్యలన్నింటినీ సమిష్టిగా ఎదుర్కోక తప్పదు. కరువు సమయంలో వనరులు చాలా లిమిటెడ్‌గా వుంటాయి. ఉన్న తక్కువ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకుని కరువు పరిస్థితులను ఎదుర్కోవలసివుంది. కాబట్టి ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాయత్తం కావలసి వుంది. సమస్యలను పూర్తిగా తొలగించలేము. కాకపోతే మన మంతా సమిష్టిగా వుంటే కొంతవరకైనా పరిస్థితులను ఎదుర్కోగలుగుతామని, ఈ హౌస్ ద్వారా మిమ్ములను, రాష్ట్ర ప్రజానీకాన్ని కోరుతున్నాను. అందుకు మీ అందరూ సహకరించాలని, ముందుకు రావాలని కోరుతున్నాను. అందుకోసం ఒక పద్ధతి ప్రకారం కొన్ని ప్రియారిటీస్‌ను పెట్టుకుని , దాని ప్రకారం కరువు పరిస్థితులను ఎదుర్కోవలసిందిగా మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ ప్రియారిటీస్‌ని బట్టి మనం శాశ్వతంగా డ్రౌట్ నుంచి బయటపడే విధంగా ఆలోచించవలసి వుందని తెలియజేస్తున్నాను. కరువుకు రాజకీయ పార్టీ, వ్యక్తి , నాయకులు అన్న భేదం లేదు. రిలీఫ్‌కు కూడా రాజకీయ పార్టీ, వ్యక్తులు, నాయకులు అన్న తేడా లేకుండా బాధితులందరినీ ఆదుకోవాలని తెలియజేస్తున్నాను. అలాగే ఉన్న లిమిటెడ్ వనరులను ఉపయోగించి అందరం కరువును ఎదుర్కొనే విధంగా ఎఫెక్టివ్‌గా ప్రయత్నం చేయాలి. ప్రజల అభీష్టాన్ని , బాగోగులను దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవలసి వుంది. ఒక్కసారిగా సమస్యను ఎనలైజ్ చేసినట్లైతే ఈ రోజు మనకు మళ్లీ మరో 5 లేక 6 మండలాలు ఇందులోకి చేరాయని తెలుస్తుంది. మొత్తం 1,041 మండలాలలో , 22 జిల్లాలలో అన్ని ప్రాంతాలలో కరువు ఏర్పడింది. హైదరాబాద్‌లో త్రాగు నీటి సమస్య భయంకరంగా ఉందని తెలియజేస్తున్నాను .

ఒకసారి ఫిగర్స్ చూసినట్లైతే , పది సంవత్సరాలలో ఎప్పుడూ ఇంత తక్కువ వర్షపాతం రాలేదు. సౌత్ వెస్టరన్, నార్త్ ఈస్టరన్ గానీ రెండూ పూర్తిగా ఫెయిల్ అయ్యాయి. అలాగే మేజర్ రివర్స్ అయిన కృష్ణా, గోదావరి,

శ్రీరాంసాగర్‌లలో నీరు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందుల పాలయ్యారు. నదులు పూర్తిగా ఎండి పోయాయి. అదే విధంగా ఈ రోజు ట్రెడిషినల్‌గా శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ వచ్చిన తర్వాత , కృష్ణానది ఉన్నప్పటికీ మనం రబీ పంట పెట్టుకోలేదు. ఖరీఫ్ పంట పెట్టుకునే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. మామూలుగా ఫిబ్రవరి మాసంలోనే 8,291 బోర్స్ ఎండిపోయాయి. అలాగే చాలా గ్రామాలలో ఒక కోటి 18 లక్షల మంది వ్యవసాయ కార్మికులు పని లేకుండా బాధపడుతున్నారని తెలియజేస్తున్నాను. అంతేగాకుండా మొత్తం ఈ ఫిగర్స్‌ను చూసి ప్రతి పక్షనాయకులు ఎప్పటికప్పుడు ఎస్టిమేట్స్ పెరిగాయన్నారు. ఎస్టిమేట్స్ పెరగడం కాదు. రబీ సీజన్ ఫెయిల్ కావడం జరిగింది. అందువల్ల భారత ప్రభుత్వాన్ని మనం రిలీఫ్ అడగడం జరిగింది , అది వచ్చిన తర్వాత ఎస్టిమేట్స్ మారాయి. కాబట్టి మరల ఎడిషనల్ రిలీఫ్ అడిగాము. ఆ విధంగా మనం ఈ రోజు రూ. 2,373 కోట్లు అడిగాము. 25 లక్షల టన్నుల బియ్యాన్ని మనకు సహాయం అడిగాము. వారు 5 లక్షల టన్నులు ఇచ్చారు. ఇంకా 20 లక్షల టన్నులు ఇవ్వాల్సి వుంది. దానిని అడుగు తున్నామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా 1980 సంవత్సరం నుంచి ఫిగర్స్ ఉన్నాయి. ఆ విధంగా 1980 నుంచి ఎక్కడెక్కడ కరువు వచ్చిందో చూస్తే సుమారు 12 సంవత్సరాలుగా కరువు వచ్చింది. అదే విధంగా 1960 -61 సంవత్సరం నుంచి 2002-03 వరకు చూసినట్లైతే 20 సంవత్సరాలు కరువు వచ్చిందని తెలియజేస్తున్నాను. అంటే 40 సంవత్సరాల కాలంలో 20 సంవత్సరాలు కరువు వచ్చింది. 1980 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఈ 20 సంవత్సరాల కాలంలో 12 సంవత్సరాలు కరువు ఏర్పడింది. ఐతే వాస్తవాలు ఈ విధంగా వున్నాయి. ఇక రెయిన్ ఫాల్ డెఫిసిట్ ఇంతవరకూ ఎన్నడూ రానంతగా 32 శాతం తక్కువగా వర్షపాతం వచ్చింది. పోయిన సంవత్సరం, 6 శాతం, అంతకు మునుపు 20 శాతం, అంతకు ముందు 10 శాతం చొప్పున డెఫిసిట్ వచ్చింది. ఆ విధంగా చూస్తే 1998-99 సంవత్సరం తప్ప 1997-98, 1999-2000, 2000-01, 2001-02,2002-03 మొత్తం 5 సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు కరువు వచ్చింది. అంతే కాకుండా ఈ సంవత్సరం ఐతే 32 శాతం రెయిన్ ఫాల్ వచ్చింది. దీని వల్ల మనం పెట్టే పంట 11.7 శాతం తక్కువ పెట్టాము. వేసిన పంటలు కూడా పూర్తిగా ఎండిపోయాయి. మెట్ట పైర్లు పెట్టాము. ఆ పంటలు రాలేదు. వేరుశనగ పోయింది.. మెట్టపైరు కొన్ని చోట్ల వేసినా అవి రాలేదు. ఆ విధంగా అనేక విధాలుగా మనం దెబ్బ తిన్నాము.
మ.3.50

మనకు ఆహారధాన్యాలు 21 శాతం తక్కువ వచ్చింది. 1960-61 నుంచి 2002-2003 వరకు ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడు కరువు రాలేదు. ఈ కరువు మొదటిసారి వచ్చిందని చాలా బాధాకరం అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. మిమ్ములను కోరుతున్నాను, మనం సమిష్టిగా దీనిని ఎదుర్కోవాలని మీకు తెలియచేసుకుంటున్నాను. తాత్కాలికంగా ప్రభుత్వం ఇప్పటికే 341.55 కోట్ల రూపాయలు శాంక్షన్ చేశాము. ఇన్‌పుట్సు సబ్సిడీ కోసం 113 కోట్ల రూపాయలు, యానిమల్ హజ్‌బెండరీ కోసం 20 కోట్ల రూపాయలు, రూరల్ వాటర్ సప్లయి కోసం 12 కోట్ల రూపాయలు, అర్బన్ వాటర్ సప్లయి కోసం 40 కోట్ల రూపాయలు, కరువు పెన్షన్సు కోసం 21 కోట్ల రూపాయలు, మెటరీయల్ కాంపొనెంట్ ఫుడ్ ఫర్ వర్కు కోసం 25 కోట్ల రూపాయలు, దగ్గర , దగ్గర 342 కోట్ల రూపాయలు మనం శాంక్షన్ చేశాము. పోయిన సంవత్సరం ఇబ్బంది పడ్డాము, ఖరీఫ్‌లోవర్షం పడలేదు కాని ఒవర్‌ఆల్ చూస్తే 6 శాతం వర్షపాతం తక్కువ పడింది. ఖరీఫ్‌లో పూర్తిగా వర్షం పడకుండా రబీలో కొంత వర్షం పడి రబీ క్రాప్ వచ్చింది. ఈ సంవత్సరం అది కూడా రాకుండా పోయింది. ఖరీఫ్, రబీ పూర్తిగా దెబ్బతిన్నాయి. పోయిన సంవత్సరం 31 లక్షల 82వేల మెట్రిక్ టన్నులు బియ్యం తీసుకొనివచ్చాము. 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం తీసుకొనివచ్చి 5 లక్షల 85 వేల పనులు గ్రౌండ్ చేశాము. 5 లక్షల 22 వేల పనులు పూర్తి చేసుకొని 36.89కోట్ల పని దినాలు మనం కల్పించుకున్నాము. ఈ సమాచారం అంతా ఆన్‌లైన్‌లో పెట్టాము. వీలైనంతవరకు ఈ సమాచారం ప్రజలకు కూడా అందుబాటులో ఉండాలని ఏ విధంగా యాక్షన్ తీసుకున్నాము, ఎక్కడెక్కడ పనులు చేశారో అవి అన్నీ కూడా ఆన్‌లైన్‌లోపెట్టాము. ఈ రోజు ప్రధానంగా రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది. ఇంకొక ప్రక్కన చూస్తే త్రాగునీటి సమస్య

పెద్ద సమస్యగా వుంది. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవలసిన అవసరం వుంది. గ్రామీణ ప్రాంతాలలో పేదవాళ్లు పనిలేకుండా అవస్తపడుతున్నారో వాళ్లకు పని కల్పించవలసిన అవసరం వుంది. పశువులకు నీరు లేకుండా అవస్తపడే పరిస్థితి వున్నది. ఇంతకుమునుపు అయితే చెరువులు ఉన్నాయి ఈ రోజు చెరువులు అన్నీ ఎండిపోయాయి. ఎక్కడ కూడా చెరువుల్లో నీరు లేని పరిస్థితి వుంది. ఇంతకు మునుపు అయితే వరి వేస్తే ఖరీఫ్‌లో ఏదైనా పంట వస్తే కొంతవరకు వచ్చేది. అది కూడా పూర్తిగా పోయింది. ఎక్కడెక్కడ గడ్డి తేగల్గుతాము ఏ విధంగా పశువులను ఆదుకుంటాము, ఆ పశువులను ఈ 5,6 నెలలు ఏ విధంగా కాపాడుకుంటామో మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఇప్పుడు ఎక్కడెక్కడైతే గడ్డి వుందో అవిఅన్నీ ప్రొక్యూర్ చేసుకోమని చాలా స్పష్టంగా చెప్పాము. అటవి ప్రాంతంలోగడ్డి వుంటే దానిని కొంత కలెక్టు చేయమని , అంతేకాకుండా డబ్బులు ఇస్తామని విత్తనాలు ఇవ్వమన్నాము. మనకు మొత్తం కలసి ఒక 35 లక్షల మెట్రిక్ టన్నుల గడ్డి కావాలసిన అవసరం వుంది. వాళ్లను ఆదుకోవాలని గడ్డి విత్తనాలు ఉచితంగా ఇవ్వడం గడ్డి ఇవ్వగల్గిన వారి దగ్గర వారికి ఆర్థిక సహాయం చేసి, వారి దగ్గర మనమే కొనుక్కొని గడ్డి పేద వాళ్లకు ఇవ్వడానికి ఈ కార్యక్రమం చేస్తున్నాము. ఆ విధంగా వాళ్లను ఆదుకొంటాము. జిల్లాలో గడ్డి లేకపోతే అక్కడకి ట్రాన్సుపోర్టేషన్ చేయమన్నాము. క్యాటిల్ క్యాంప్సు కూడా పెట్టామన్నాము. ఆవిధంగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఆదుకుంటామని మీకు తెలియచేసుకుంటున్నాను. ప్రతి పంచాయితీలో వాటర్ స్కీమ్ క్రింద బోరు వుందో అక్కడ ఒక చిన్న తొట్టికట్టి నీళ్లు ప్రొవైడ్ చేయమన్నాము. లేకపోతే చాలా ఇబ్బంది వస్తుంది చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఈరోజు రాష్ట్రంలో 2,67,998 బోర్లు ఉన్నాయి. అందులో 30869 పి.డబ్ల్యు.జి. స్కీమ్సు ఉన్నాయి 3075 కాంప్రహెన్సివ్ ప్రొటక్టివ్ స్కీమ్సు ఉన్నాయి. అంతేకాకుండా 8455 గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడింది. 8,291 బోర్లు ఎండిపోయాయి 304 గ్రామాల్లో ఇప్పటికే డ్రికింగ్ వాటర్ ట్రాన్సుపోర్టేషన్ చేస్తున్నాము. 349 ట్యాంకర్సు ఇచ్చాము, 414 బోర్లు కొత్తగా వేశాము. ఇంకా ఏ విధంగా సహాయం చేయాలో అన్నీ విధాల చేయడం కోసం చాలా స్ప ష్టమైన ఆదేశాలు ఇచ్చాము. వాటర్ ఎవైలబుల్టీ లేకపోతే అడిషనల్‌గా బోర్లు లేదా మళ్లీ కావాలంటే లోతు త్రవ్వితే త్రవ్వమని చెప్పాము. కొంత దగ్గర హైడ్రో ఫ్యాక్చరింగ్ బోర్‌వెల్సు వేసి ఎంతవరకు చేయగల్గుతామో అది కూడా చేయమన్నాము. ఇది కాని వీలు కాకపోతే ప్రక్కన ఎక్కడైనా అగ్రికల్చర్ బోరువుంటే ఆ బోరు రిక్విజిషన్ క్రింద తీసుకొని వారికి కాంపెన్‌జేషన్ పే చేసి త్రాగు నీటిని ఇవ్వమని చాలా స్పష్టమైన ఆదాశాలు ఇచ్చాము. అప్పటికి నీరు దొరకపోతే ఎంత దూరమైన సరే అక్కడ వారికి డబ్బులు ఇప్పించి ట్రాన్సుపోర్టు చేసి నీళ్లు తెమ్మన్నాము. ఆ విధంగా కార్యక్రమాన్ని వీలైనంతవరకు ఒక పద్దతి ప్రకారం చేయడం కోసం మనం ముందుకు పోతున్నాము. త్రాగు నీటి విషయంలో డబ్బులు విషయం కాదు, హోం మంత్రిగారు ఒక మాట చెప్పారు, మనందరం ఆలోచించవలసిన అవసరం వుంది. రాబోయే భావితరాల వారు అప్రిషియేట్ చేయాలంటే, మన మీద అభిమానం ఉండాలంటే వనరులు ఉన్నాయి. ఈ వనరులు ఎప్పటికప్పుడు డిప్లీట్ చేసుకుంటూ పోతే ముఖ్యంగా మనందరం ఆలోచిస్తున్నాము. 200,500,600 అడుగులకు పోయి అక్కడ ఉన్న నీరు అంతా తోడివేస్తున్నాము. రేపు త్రాగే దానికి కూడా నీరు దొరకదు. ఆ నీరు త్రాగడానికి లేదు ఫ్లోరైడ్ కంటెంట్సు ఇవి అన్నీ వచ్చి చాలా అవస్తపడుతున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా చాలా గ్రామాల్లో ఫ్లోరైడ్ కంటెంట్సు వచ్చి మనుష్యులను చూస్తే భయంకర పరిస్థితులు, వికలాంగులగా తయారు అయి నానా అవస్తలుపడి ఎంతో బాధపడుతున్నారు. ఇలాంటి కరువు వచ్చినప్పుడు దీనిని ఏ విధంగా ఎదుర్కోవాలో సమిష్టిగా పోవాలి. 500 అడుగుల క్రిందకు పోతే మాత్రం చాలా అవస్తలపాలు అవుతామని మీకు తెలియచేసుకుంటున్నాను. పట్టణ పరిస్థితి కూడా దీనికి భిన్నంగా లేదు. 117 పట్టణాలలో సమస్య పెద్దగా లేదు. 31 పట్టణాలలో 25 శాతం డిఫిషియన్సీ వుంది. 16 పట్టణాలలో 25 నుంచి 50 శాతం వరకు డిఫిషియన్సీ వుంది. 14 పట్టణాలలో 50 నుంచి 75 శాతం వరకు డిఫిషియన్సీ వుంది. రెండు మున్సిపాలిటీస్‌లో అయితే 75 శాతం నుంచి నూరు శాతం డిఫిషియన్సీ వుంది. వేరే దగర ట్యాంకర్సు తప్ప వేరే మార్గం లేదని మీకు తెలియచేసుకుంటున్నాను. పట్టణ ప్రాంతాలలో580 పనులు ఇప్పుడే తీసుకున్నాము, 429 పనులు పూర్తి చేశాము. రిలీఫ్ క్రింద 35 కోట్ల రూపాయలు ఇచ్చాము. 354 ట్యాంకర్సు ఎంకరేజ్ చేసి తీసుకుపోతున్నాము. నిన్న పేపర్ చూశాము మొత్తం గండిపేట, హిమాయత్‌సాగర్‌లలో ఒక్క చుక్క నీరు లేకుండా పోయింది. సింగూరు నుంచి నీరు తెచ్చుకొనే పరిస్థితికి వచ్చాము. అక్కడ కూడా నీళ్లు తిక్కువ ఉన్నాయి. ఆ విధంగా ఆలోచిస్తే 238 ఎంజిడికి 162 ఎంజిడి మాత్రమే ఇవ్వగల్గుతున్నాము.

ఏవిధంగా అయినా ఆదుకోవాలని కృష్ణ నీటిని మూడు ఫేజ్‌లో తేవాల్సిన అవసరం వుంది. మొదటి ఫేజ్ క్రింద 875 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించాము. మార్చి 2004 లోపల ఎట్టి పరిస్థితిలోను నీరు తేవాలని చెప్పి దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నాము, తెచ్చి తీరుతామని మీకు తెలియచేసుకుంటున్నాను. కొంతవరకు మన సమస్య పరిష్కారం అవుతుంది. అక్కడ పని చేస్తా వుంటే ఫౌండేషన్ వేశారు అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకున్నారని ప్రతిపక్షనాయకులు చెప్పారు. మేము మళ్లీ ఫౌండేషన్ వేయకుండా సిటీ ఎం.ఎల్.ఏలు అందరూ వచ్చారు, పది మందికి తెలియచేయడం కోసం ఒక అడ్వర్‌టైజ్‌మెంటు ఇస్తే పైపులకు కూడా ఒక అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకున్నారు, గాళ్లు త్రవ్వడానికి అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకున్నారు మాట్లాడే పరిస్థితి వస్తే ఏ విధంగా వుందో వారి విజ్ఞతికే విడిచిపెడుతున్నాను.

సా.4.00

వాస్తవాలు సభదృష్టికి, ప్రజల దృష్టికి తెస్తాను. ఈనాడు విశాఖపట్టణంలో చాలా బాధాకరమైన పరిస్థితి నెలకొని ఉన్నది. విశాఖపట్టణానికి మూడు రోజులకు ఒకసారి నీరిచ్చే పరిస్థితికి వచ్చాము. ఎట్టి పరిస్థితుల్లో విశాఖపట్టణానికి నీరివ్వాలనే ఉద్దేశ్యంతో రూ.534 కోట్లతో ఒక ప్రాజెక్ట్ శాంక్షన్ చేశాము. నవంబర్ 30వ తేదీ లోపు ఎట్టి పరిస్థితుల్లో విశాఖపట్టణానికి నీరు ఇవ్వాలని ఒక టార్గెట్ పెట్టుకుని ప్రభుత్వం ముందుకుపోతున్నది. కొంతమంది ఈ సందర్భంగా ఆందోళన చేస్తూ వారే నీరు తెచ్చామని చెప్పుకుంటున్నారు. ఇది వాస్తవం కాదు. జనవరి, 1998లో ఈ ప్రాజెక్ట్ ఇన్‌వెస్టిగేషన్‌కు ఇచ్చాము. మార్చ్, 2001లో డీటెయిల్డ్ ఇంజనీరింగ్ సర్వే చేయించాము. ప్రిపరేషన్ ఆఫ్ కన్‌సెషనల్ అగ్రిమెంట్ ఇప్పించాము. 6-11-02, 17-12-02, 18-01-03, 17-2-03, ఈవిధంగా అనేకసార్లు మీటింగ్స్ పెట్టాము. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తికావాలి. విశాఖపట్టణానికి నీటిఎద్దడి వస్తే , స్టీల్‌ప్లాంట్‌కు నీరు రాకపోతే, ఒక్కసారి స్టీల్ ప్లాంట్ ఆపితే మరలా ప్రారంభించటానికి ఒక సంవత్సర కాలం పడుతుంది. తత్ఫలితంగా విపరీతమైన నష్టం వస్తుంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించటానికి అన్ని చర్యలూ తీసుకున్నాము. దీనిద్వారా విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్‌కు 13 ఎమ్.ఎల్.డి., ఎన్.టి.పి.సి.కి 16 ఎమ్.ఎల్.డి., విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్‌కు 77 ఎమ్.ఎల్.డి. ఇవ్వాలి. ఫేజ్ -1 మరియు ఫేజ్-2లను కలిపి చేద్దాం అనుకున్నాము. ఇందుకొరకు రూ.350 కోట్లు అదనంగా ఇవ్వవలసి వస్తే అందులో వి.ఎస్.పి.తో రూ.240 కోట్లు, ఎన్.టి.పి.సి.తో రూ.50 కోట్లు, వి.ఎమ్.సి.తో రూ.60 కోట్లు ఇప్పించి ఈ ప్రాజెక్ట్‌ను ఇమ్మీడియెట్‌గా ప్రారంభిస్తున్నాము.

కరువు విపరీతంగా ఉంది కాబట్టి నిన్న, మొన్న రెవ్యూ మీటింగ్స్‌లో చాలా స్పష్టంగా చెప్పాను. రాబోయే రోజుల్లో కరువు పనులు చేసే బాధ్యత ప్రతి ఒక్క ఊరిలో ఎలక్టెడ్ పంచాయితీలకే ఇవ్వాలని, పంచాయితీబోర్డ్ అధ్యక్షుని ఆధ్వర్యంలోనే అన్ని పనులు చేయాలని, నామినేషన్ మీద పనులు చేయాల్సి వస్తే లేబర్‌ను పెట్టుకుని, మనుషులను పెట్టుకుని సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చేయమని, వారికి పనులు కల్పించమని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. పంచాయితీ సెక్రటరి ఎప్పటికప్పుడు మస్టర్ రోల్ మెయింటైన్ చేయాలి, ఎప్పటికప్పుడు పంపించాలని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. ఏ గ్రామంలోనైనా పనులు లేకుండా ఉంటే దానికి పూర్తి బాధ్యత పంచాయితీ సర్పంచ్ వహించాలి, అక్కడ ఉండే పెయిడ్ సెక్రటరి వహించాలి. వారికి ఎట్టి నిధులు, బియ్యం కావాలన్నా ఇవ్వటానికి మరియు ఎన్ని పనిదినాలు కావాలంటే అన్ని పనిదినాలు కల్పించటం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. పంచాయితీలకు రూ.10 లక్షలనుండి రూ.20 లక్షలవరకు, మండలానికి రూ.5 కోట్లవరకు ఇవ్వండని అంటున్నాము. ఎవరైతే పని లేకుండా ఉన్నారో వారికి పని కల్పించటానికి టాప్ ప్రయారిటి ఇచ్చి, అవసరమైతే బడ్జెట్‌నైనా డైవర్ట్ చేసి ఈ కార్యక్రమం చేపడతాము. చాలా స్పష్టంగా ఆదేశాలు కూడా తయారుచేశాము. ఎమ్.ఎల్.ఎ.లకు కూడా సర్క్యులేట్ చేయమని చెబుతున్నాము. సీనియర్ ఆఫీసర్స్, మంత్రులను ఎప్పటికప్పుడు రెవ్యూ చేయమని చెప్పాము. గౌరవ శాసనసభ్యులు కూడా రెవ్యూ చేయాలి. మంత్రులు కూడా పర్యవేక్షిస్తుంటారు. Joint Collector is the Drought Commissioner in the district. ఆయనకు కూడా అధికారాలు ఇచ్చి ఈ పనిలో నియోగిస్తున్నాము.

ఈనాడు 5 ముఖ్యమైన సమస్యలు ఉన్నాయి. అందులో త్రాగునీటి సమస్య ముఖ్యమైనది. ఎంత దూరంలో ఉన్నప్పటికీ నీరు ప్రొవైడ్ చేయాలి. జిల్లాలో కంట్రోల్ రూమ్ పెట్టుకుని ఎక్కడికక్కడ నీరు ఇవ్వమని చెప్పాము. రెండవ విషయం పని కల్పించటం. పని లేనివారికి పనులు కల్పించే దాంట్లో భాగంగా వాటర్ కన్జర్వేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చేయమంటున్నాము. ఎక్కడా, ఏమాత్రం అవినీతికి తావులేకుండా చేస్తున్నాము. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓ.ను ఇన్‌ఛార్జ్‌గా పెట్టాము. గ్రామాల్లో పంచాయితీ అధ్యక్షులు, మండలస్థాయిలో మండలాధికారి రెగ్యులర్‌గా అక్కడ తిరుగుతూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించమని చెప్పాము. జాయింట్ కలెక్టర్‌ను ఫుల్ టైమ్ దీనిపైనే కాన్సన్‌ట్రేట్ చేయమని చెప్పాము. బియ్యం, డబ్బులు ఏవిధంగా ప్రొవైడ్‌చేయాలో ఆవిధంగా ప్రొవైడ్ చేస్తున్నాము. అవసరమైతే అన్ని డిపార్ట్‌మెంట్స్ ప్రయారిటీక్రింద మిషన్స్ పెట్టుకుని పని కల్పించేవిధంగా ముందుకుపోవాలని చెప్పాము. ఈ కార్యక్రమాలను చూస్తూనే గడచిన 7, 8 సంవత్సరాలుగా ఏమి చేశామో ఒకసారి ఆలోచించుకోవాలి.

ఇరిగేషన్‌ను ఒకసారి గమనించాలి. తాత్కాలికంగా 5, 6 కార్యక్రమాలు చేస్తాము. ఇటువంటి కరువు సమయంలో ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. మన వద్ద బియ్యం స్టాక్ ఉన్నాయి. బియ్యం ధర ఎక్కువ పెరగదు. ఒకవేళ బియ్యం ధర పెరిగినట్లయితే ఎంత బియ్యం కావాలంటే అంత బియ్యం ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా అందచేయటానికి సిద్ధంగా ఉన్నాము. పప్పులు, చింతపండువంటి నిత్యావసర వస్తువుల ధరలు మానిటర్ చేస్తున్నాము, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాము. రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ ధరలు పెరిగే అవకాశం ఉందో గమనిస్తూ వాటని ఏవిధంగా కంట్రోల్ చేయాలో ఆవిధంగా కంట్రోల్ చేసుకుంటూ ముందుకుపోతున్నాము. కూరగాయల ధరలు వేసవి కాలంలో పెరిగే అవకాశం ఉన్నది. దానిని కూడా దృష్టిలో పెట్టుకుని ఇంకా ఎక్కువ కూరగాయలు తెప్పించగలమో ఆలోచిస్తున్నాము. నిత్యావసర వస్తువులు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉంచేందుకై ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తున్నాము. ఇక్కడ అసెంబ్లీ జరుగుతున్నప్పటికీ ఒకటి ఆలోచించాను. అవసరమైతే ప్రతిరోజు గంట లేక అరగంట రెవ్యూ చేయాలనుకుంటున్నాను. మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎమ్.ఎల్.ఎ.లు కూడా నియోజకవర్గాలలో, జిల్లాల్లో రెవ్యూలు నిర్వహించాలి. 30 సంవత్సరాలుగా ఎప్పుడూ రాని కరువు ఇప్పుడు వచ్చింది. మనందరం ఇప్పుడు బాధ్యత తీసుకుని ఈ ఈతిబాధలనుండి సామాన్య ప్రజానీకాన్ని ఏవిధంగా రక్షించుకోవాలో ఆలోచించుకుని రక్షించుకోవాలి. ఈ కార్యక్రమాలు ఒక ప్రక్క చేస్తున్నప్పటికీ ఇరిగేషన్ విషయాలపై మనందరం దృష్టిపెట్టాలి. 2001-02 ప్లాన్డ్ బడ్జెట్‌లో 16.7% పెట్టాము. చాలామంది గౌరవసభ్యులు చూస్తున్నారు. గ్రామాల్లో ఏదైనా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు జరిగాయంటే గత 7 సంవత్సరాల్లో జరిగాయి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని నేను చెప్పవలసిన అవసరంలేదు. మీరు మీమీ గ్రామాలకు వెళ్లి చూస్తే అక్కడ జరిగిన పనులు తెలుస్తాయి. స్కూల్ బిల్డింగ్స్ , కాలేజెస్, సిమెంట్ రోడ్స్ , మురికి కాలువల నిర్మాణం, వాటర్ స్కీమ్స్ , హాస్పిటల్ బిల్డింగ్స్ మొదలైనవన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలో వచ్చాయి తప్ప కాంగ్రెస్‌పార్టీ హయాంలో కాదు. కాంగ్రెస్‌పార్టీవారు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు, ఎప్పుడూ పట్టించుకోలేదు. అందుకనే ప్రజలు ఆలోచిస్తున్నారు. 1982లో తెలుగుదేశంపార్టీ పుట్టినప్పటినుండి ఇప్పటివరకు ఒక్క 5 సంవత్సరాలు తప్పించి మిగిలిన సమయమంతా తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉన్నదంటే కాంగ్రెస్‌పార్టీని ప్రజలు మరచిపోయారు. మీరు ప్రజల్ని మర్చిపోయారు, మిమ్మల్ని ప్రజలు మరచిపోయారు. ఇది వాస్తవం. అందుకనే మా బాధ్యతను మేము ఎప్పటికప్పుడు గుర్తుచేసుకుంటున్నాము. మేము మా బాధ్యతలు ఎప్పుడూ విస్మరించము. నేను, మా కేబినెట్, మా ఎమ్.ఎల్.ఎ.లు ఏవిధంగా కష్టపడాలో, ఏవిధంగా ప్రజలను ఆదుకోవాలో ఆలోచిస్తూ ముందుకుపోతున్నాము.

ఇరిగేషన్ బడ్జెట్‌ను ఒకసారి పరిశీలిస్తే 2001-02లో 16.7%, 2002-03లో 18.5%, 2003-04లో 20.5% పెట్టటం జరిగింది. అదేమాదిరిగా 1994నుండి ఇప్పటివరకు రూ.8,899 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఖర్చుపెట్టాము. కాంగ్రెస్ హయాంలో 1989 నుండి 1994 వరకు కేవలం రూ.2,400 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు.

సా.4.10

ఇరిగేషన్ రంగానికి మీ కంటే మేము ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము. కాబట్టి తెలుగుదేశం పార్టీ మీకంటే మెరుగైనదన్న విషయాన్ని ప్రజలు గమనించి మాకు అధికారమిచ్చారు. మాలో ఏవైనా లోపాలుంటే వాటిని సరిదిద్దుకొని మేము ముందుకుపోతున్నాము. 1995- 2003 మధ్య కాలంలో మేము పది లక్షల ఎకరాలు అదనంగా సాగలోకి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా 18 లక్షల గ్యాప్ ఆయకట్టును కూడాస్టెబిలైజ్ చేయడం జరిగింది. ఈ విధంగా డైరెక్ట్‌గా కాని ఇన్‌డైరెక్ట్‌గా కాని మొత్తం 28 లక్షల ఎకరాల ఆయకట్టు తీసుకురావడం జరిగింది. ఆ ఘనత తెలుగుదేశానికే దక్కింది. అదే 1989-94 వరకు మీ ప్రభుత్వహయాంలో చూస్తే ఒక లక్షా 60 వేల ఎకరాలు మాత్రమే ఇచ్చారు. అంటే ఐదు సంవత్సరాల కాలంలో కేవలం లక్షా అరవై వేలు మాత్రమే ఇచ్చారంటే మీరు ఎప్పుడూ ప్రజల సమస్యలను పట్టించుకోలేదని అర్థమౌతుంది. మేము ఈ 2003 – 04 ఒక్క సంవత్సరంలోనే ఐదు లక్షల ఎకరాలు అదనంగా ఆయకట్టులోకి తేవాలని, అందుకుగాను 2,177కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించాము. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నాము. అందుకోసం దేవాదుల, ఎల్లంపల్లి , జూరాల ప్రాజెక్టులను కంప్లీట్ చేయడానికి చర్యలు తీసుకుంటన్నాము. అదే విధంగా RDS లింక్ కెనాల్ , సంగంబండ, కల్వకుర్తి AMRP, SRSP Stage II ఫ్లడ్ ఫ్లో కెనాల్ వీటన్నిటికి కూడా డబ్బులు పెట్టుకున్నాం. కడప, నెల్లూరు జిల్లాలలో తెలుగు గంగ ద్వారా ఎక్కువ ఆయకట్టు ఇవ్వడానికి కృషి చేస్తున్నాము. గురు రాఘవేంద్ర lift irrigation చేపట్టాలని, చిత్రావతి, గుండ్లకమ్మ, రామతీర్థం ఇవన్నీ కూడా చేపట్టడానికి ఆలోచిస్తున్నాము. ఇంకా cosatal areaలో జంజావతి, వంశధార, తోటపల్లి, తారకరామ lift irrigation, తాటిపూడి lift irrigation, భూపతిపాలెం lift irrigation ఇవన్నీ చేపట్టాలని అనుకుంటున్నాము. వాటికి ఎంతవరకూ వీలైతే అంతవరకూ వనరులను కేటాయించుకుంటూ పోతున్నాము. అదే విధంగా మనరాష్ట్రంలోని ఆరు జిల్లాలలో మేజర్ irrigation కాని medium irrigation కాని లేదు. అలాంటి జిల్లాలు మనకు మెదక్, రంగారెడ్డి, విజయనగరం, అనంతపూర్, చిత్తూర్, ప్రకాశం జిల్లాలు కనిపిస్తాయి. అలాంటి జిల్లాలలో మైనర్ ఇరిగేషన్ చేపట్టవలసిన అవసరం ఎంతయినా వుంది . అందుకే ఆ జిల్లాలలో మైనర్ ఇరిగేషన్ పై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. ఇక వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నాము. వ్యవసాయం కోసం మన రాష్ట్రంలో 22,12,275 పవర్ కనెక్షన్సు వున్నాయి. పంపు సెట్సు వున్నాయి. ఈరోజున భారతదేశంలో ఏ రాష్ట్రప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున ఇవ్వలేదు. ఆ విధంగా మనం ఇచ్చాము. అయితే ప్రస్తుత పరిస్థితులలో ఇంకా ఎక్కు.వగా మనం waterను conservation చేసుకోకపోతే ఇబ్బందులు వచ్చి రేపు నీరు వచ్చే పరిస్థితి లేదు. త్రాగునీటికి, సాగునీటికి సమస్యలు వచ్చే ప్రమాదం వుంది. అందుచేత ఒకవైపు భూగర్బ జలాల గురించి ఆలోచించాలి. మరోవైపు వున్న నీటిని సమర్థవంతంగా వుపయోగించుకొని రైతులను ఆదకోవలసిన అవసరం వుంది. అందుకే ఇటువంటి కార్యక్రమంలోభాగంగా ఒకవైపు నీరు – మీరు కార్యక్రమాన్ని చేపడుతూనే మరోవైపు ఎక్కడెక్కడ ఇరిగేషన్ తీసుకురావాలో ఆలోచించాలి. నదుల అనుసంధానం ఇందులో ఒక భాగం గోదావరిలో నీరు చాలా వుంది. అది సముద్రంలో వృధాగా కలిసిపోతుంది దానిని పైకి తీసుకురావడానికి ఎక్కువ డబ్బు అవసరం అవుతుంది. కొంతమంది కృష్ణా నదిలో assured water ఇవ్వమని అడిగారు. ఆరోజు NTR గారు మీకు water is assured అని చెప్పారు. ఈరోజున రాజకీయ ప్రయోజనం కోసం మాట్లాతున్నారు తప్ప మరొకటి కాదు. మెట్ట ప్రాంతాలలో నీరు తీసుకురావడానికి తెలుగుదేశం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. అందుకు గాను కల్వకుర్తి, AMR ప్రాజెక్టును తీసుకురావడానికి ధృఢ సంకల్పంతో కృషి చేసి నీరు ఇవ్వాలని ముందుకు పోతున్నాం .

**(అంతరాయం )**

అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఎంతవరకూ వీలైతే అంతవరకూ నీరు తీసుకుంటూ అందులో వచ్చే వాటర్ ఎంత సమర్థవంతంగా వుపయోగించుకోవాలనే విషయాలను ఆలోచిస్తూ ముందుకు పోతున్నాము. వీటికోసం నీరు–మీరు కార్యక్రమాన్ని చేపట్టి

భూగర్భజలాల ద్వారా నీటిని తీసుకురాకపోతేరేపు చాలా సమస్యలు వస్తాయి. అందుకుగాను, చెరువులను, పెర్కోలేషన్ టాంక్స్, కాంటూరు కెంచిలు చెక్ డామ్స్ ఇవన్నీ చేపట్టి భూగర్భజలాలను పెంచుకొని ఇరిగేషన్ తీసుకువస్తాము. దీనికిగాను ఒక స్ట్రాటజీ ఆలోచించుకోవాలి. రాష్ట్రంలో మనం నీరు-మీరు మొదటి దశను 1.5.2000లో స్టార్ట్ చేశాము. ఆరోజు దూరదృష్టితో ఆలోచించాము కాబట్టేఈనాడు కొన్ని సమస్యలను అధిగమించగలిగాము. ఈ రెండు సంవత్సరాల కాలంలో soilలో moisture తగ్గిపోయి 20,30 రోజులకే డ్రై స్పెల్ వస్తున్నది. అందుకే నీరు-మీరు వాటర్ షెడ్ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కొంతవరకు అధిగమించడం జరిగింది. ఇప్పటివరకూ సుమారు 950 కోట్లు ఖర్చు పెట్టి 7500 వాటర్ షెడ్స్ డెవలప్ చేసుకొని 36, 50,000 హెక్టార్లలో వాటర్ షెడ్స్‌ను ప్రారంభించాము. అదే విధంగా నీరు-మీరులో రు.1,626 కోట్లు ఖర్చుపెట్టి మొత్తం 11 వేల, 114 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు చేయడం జరిగింది. కాని, దురదృష్టవశాత్తు వర్షాలు పడనందున ఆ ఫలితాలు మనకు కనబడలేదు. వర్షాలు వచ్చివుంటే నీరు బాగా వచ్చేది. ఆ విధంగా భూగర్భ జలాలు పెరిగేవి. అయినప్ప టికీ కష్టాలలో వున్నప్పుడే స్పష్టత వుండవలసిన అవసరం వుంది. 2581 లక్షల క్యూబిక్ మీటర్ల పనులను రూపాయలు 398 కోట్లతో చేపట్టాలనుకుంటున్నాను. ఇప్పటికే ఫేజ్ 6 లో 206 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు రూపాయలు 257 కోట్ల ఖర్చుతో చేపట్టాము. మనము నీటి విలువ, ప్రాధాన్యత గురించి ఆలోచించాలి . లేకపోతే చాలా సమస్యలు వస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు కూడా తెలియజేయవలసిన అవసరం వుంది. అలాంటి సందర్భాలలో నీరు-మీరు కార్యక్రమంతో ఏ విధంగా ముందుకు పోవాలో చెప్పాలి. దీని కోసం ఇదే శాసనసభలో మనం లాండ్ వాటర్ ట్రీ యాక్ట్ తెచ్చాము. అంటే భూమిని నీటిని మనం సంరక్షించుకోవాలి. ఈ చట్టంలో చాలా క్లియర్‌గా వుంది. ఈ చట్టంలో గ్రౌండ్ వాటర్‌ను exploitation చేయకుండా ఏ రకమైన చర్యలు చేపట్టాలో స్పష్టంగా వుంది. ఇంకొక వైపు నీరు-మీరు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని ఆ విధంగా అందరూ సహకరించి వాటర్ టేబుల్ లెవల్ పెంచడానికి చర్యలు తీసుకోవాలని, దీనిలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ఆ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

సా.4.20

ఈ చట్టాన్ని కూడా మనం అమలుచేసుకోవలసిన అవసరం వుంది. ఈవిషయంలో మీరందరూ కూడా ముందుకు రావలసిన అవసరం వుంది. ఈరోజు చాలా మండలాలలో ఒకవైపు మేజర్ ఇరిగేషన్ కాకుండా మరొక వైపు నీరు-మీరు కాకుండా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ కూడా ప్రోత్సహించవలసిన అవసరం వుంది. నేను మొన్న మెదక్‌కు వెళ్లాను. రైతులు అక్కడ వినూత్నమైన రీతిలో ముందుకు వెళ్లారు. వాళ్లు స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు కేవలం ఆరు వేల రూపాయలు ఖర్చు చేసి ఒక ఎకరానికి వచ్చే నీటితో మూడు ఎకరాలలో పంటలు పండిస్తున్నారు. . ఒకే ఎక్విప్‌మెంట్‌ను మొబైల్ పెట్టి మూడు ఎకరాలలో పంటలు పండిస్తున్నారు. ఈవిధంగా రాష్ట్రంలో కొన్ని అనుభవాలున్నాయి. ఈరోజు కుప్పంలో డ్రిప్ ఇరిగేషన్ పెట్టాం . మన భారతదేశం మొత్తంలో పది లక్షల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ వుంది. ఇందులో ఐదు లక్షల ఎకరాలు మహారాష్ట్రలో, అదే విధంగా మన దగ్గర ఒకటిన్నర లక్షల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ వుంది. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కరువు నుంచి ఆదుకోవాలంటే డ్రిప్ ఇరిగేషన్ చాలా ముఖ్యమనే విషయాన్ని మనం ఆలోచించాలి. ఫేజ్-1 క్రింద సుమారు ఆరు లక్షల ఎకరాల కోసం రూ. 1200కోట్లతో ఒక ప్రాజెక్టు తయారుచేశాం . డబ్బులు శాంక్షన్ అయ్యాయి. నాబార్డు కూడా ఒప్పుకుంది. అయితే మాన్యుఫ్యాక్చరర్స్ విషయానికి సంబంధించి ఇండియాలో వుండే అందరినీ పిలిపించాను. అందరినీ పిలిపించి మాట్లాడితే నాలుగు వందల కోట్ల కంటె ఎక్కువ తయారుచేసే పరిస్థితిలో పెద్దపెద్ద వాళ్లు కూడా లేరు. బై బ్యాక్ చేసే పెద్ద పెద్ద వాళ్లను కూడా రమ్మంటున్నాం, వాళ్లు వస్తే దాన్ని పెట్టాలనుకుంటున్నాం . ఈరోజు డబ్బులున్నాయి . ఆరువందల స్ట్రెస్ మండలాలున్నాయి. భూగర్భ జలాలు చాలా లోతుకు పోతున్నాయి. పదిహేను, ఇరభై, ఇరభై అయిదు మీటర్ల వరకు లోపలికి వెళ్లాయి. అలాంటి మండలాలను ఐడెంటిఫై చేసి కనీసం ఒక్కొక్క మండలంలో వెయ్యి ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ పెడితే అది ఒక అలవాటుగా మారుతుందనే ఆలోచన చేశాం . డ్రిప్ ఇరిగేషన్ పెట్టిన తర్వాత మళ్లీ ఇబ్బందులు లేకుండా మెయినటెనెన్స్ కూడా వాళ్లకే ఐదు సంవత్సరాలు ఇవ్వాలని అనుకుంటున్నాం . డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించి యాభై శాతం సబ్సిడీ ఇస్తున్నాం, మరో యాభై శాతం మొత్తాన్ని లోను క్రింద

ఇప్పిస్తున్నాం . ఆ లోనుకు గ్యారంటీ పెట్టుకుని, ఎక్కడెన్నా ఫెయిల్ అయితే మనం వాళ్లకు ఇచ్చే డబ్బులో దానికి తగ్గ మొత్తాన్ని కట్ చేసి ఇవ్వడం కోసం ఒక ట్రయాంగిల్ అగ్రిమెంటును చేసుకుని, ఇందులో గవర్నమెంటు, రైతు, డ్రిప్ ఇరిగేషన్ మేనేజ్‌మెంటును పెట్టి ముందుకెళుతూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేసుకుంటున్నాను. ఈనాడు డ్రిప్ ఇరిగేషనే కాకుండా రైతులకు సంబంధించిన లోన్లు కూడా తగ్గవలసిన అవసరం వుంది. రైతులు తీసుకున్న కోఆపరేటివ్ రుణాలకు సంబంధించి ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఐదు శాతం వడ్డీ మాఫీ ఇచ్చాం. రూ. 4043 కోట్ల కోఆపరేటివ్ రుణాలుంటే దానికి రూ. 485కోట్లు వడ్డీ అవుతుంది. అందులో ఐదు శాతం క్రింద రూ. 80కోట్లు మాఫీ ఇచ్చాం . ఆవిధంగా రైతాంగాన్ని ఆదుకుంటున్నామని తెలియజేసుకుంటున్నాను. అంతేగాకుండా బ్యాంకు లోన్ల గురించి మొన్న ప్రధానమంత్రిగారితో కూడా మాట్లాడాను. ఈరోజు అగ్రికల్చర్ కోసం సుమారు 18శాతం ప్రయారిటీ సెక్టారు క్రింద లెండింగ్ టార్గెట్ పెట్టారు. కాని అది రావడం లేదు. బ్యాంకులు తగ్గిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం మానీటర్ చేస్తే తప్ప మనకు వచ్చే అవకాశం లేదు. ఆవిధంగా ఒక మెకానిజాన్ని ఎస్టాబ్లిష్ చేయాలి. రైతులకు రుణాలు ఇవ్వాలంటే బ్యాంకులు వెనక్కి పోతున్నాయి. ఈరోజు కరువు వచ్చింది, రైతులు తీసుకున్న రుణాలను తిరిగి కట్టలేరు, నష్టం వస్తుందనే ఉద్దేశ్యంతో బ్యాంకర్స్ వెనక్కి పోతున్నారు. దీన్ని కేంద్ర ప్రభుత్వం మానీటర్ చేయవలసిన అవసరం వుంది. ఈ విషయాన్ని ప్రధానమంత్రిగారికి కూడా చెప్పాను. 2000-2001 లో వర్షాలు బాగా పడడం వల్ల వ్యవసాయం బాగా జరిగింది. వ్యవసాయానికి కావలసింది నీరు, నీళ్లున్నాయి కాబట్టి రైతులు పంటలు బాగా పండించారు. ప్రొడక్షన్‌లో గాని ప్రొడక్టివిటీలోగాని మనం ఏమాత్రం తక్కువ లేము . రైస్‌కు సంబంధించి ప్రొడక్షన్‌లో మూడవ స్థానం, ప్రొడక్టివిటీలో మూడవ స్థానానికి వచ్చాం . టోటల్ ఫుడ్‌గ్రెయిన్స్ కు సంబంధించి మూడవ స్థానంలో వున్నాం . ఆయిల్ సీడ్స్-2, గ్రౌండ్‌నట్-1, కాటన్-2, సన్‌ఫ్లవర్, ఆనియన్ - 3 వ స్థానాలలో వున్నాం . ప్రొడక్టివిటీ లో గ్రౌండ్‌నట్ -2, సన్‌ఫ్లవర్-4 వ స్థానాలలో వున్నాం . ఒకవైపు వ్యవసాయాన్ని చూసుకుంటూనే, మరొక వైపు వ్యవసాయ అనుబంధంగా వుండే వాటి గురించి కూడా ఆలోచించాలి. పౌల్ట్రీ-2, మీట్-2, ఫిష్ ప్రొడక్షన్-4, మిల్క్ ప్రొడక్షన్-5, సిల్క్- 2 వ స్థానాలలో వున్నాం . అదే విధంగా అక్వాకల్చర్ లో ఒకటవ స్థానం, మెరైన్ ఫిష్ ప్రొడక్షన్-5 వస్థానంలో వున్నాం . దీన్ని బట్టి అర్థం చేసుకుంటే, మన రైతాంగానికి వనరులు సరిగా ఇవ్వగలిగితే, వర్షం పడితే రైతాంగం బాగా చేయగలుగుతుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. ఈరోజు కేంద్ర ప్రభుత్వం నాలుగు అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్స్ జోన్స్(ఎఇజడ్) ఇస్తే శాంక్షన్ చేయించుకున్నాం. కృష్ణా జిల్లాలో -1, చిత్తూరు -1, హైదరాబాదు-1, మహబూబ్‌నగర్, మెదక్-1, అదే విధంగా ఇంకొక ప్రాజెక్టులో కాకినాడలో రూ. 125 కోట్లతో అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్స్ జోన్‌ను శాంక్షన్ చేయించుకున్నాం . నేను మొన్న ప్రధాన మంత్రిని కలిసినపుడు ఒక రిక్వెస్ట్ చేశాను. డబ్ల్యుటిఓ వల్ల చాలా ఇబ్బందులున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను ఎప్పుడు ఎక్స్‌పోర్ట్ చేయాలి, ఎప్పుడు ఇంపోర్ట్ చేయాలి, ఏవిధంగా రెగ్యులేట్ చేయాలనే విషయాన్ని ఎప్పటికపుడు రెగ్యులర్‌గా మానీటర్ చేసేలా చూడాలని కోరాం . ఈరోజు మనం ఇంపోర్ట్ డ్యూటీ వేసుకునే అవసరం వుంది. ఒక్కొక్కసారి ఇంపోర్టు డ్యూటీ సరిగా వేయకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయి. ఒకవైపు డబ్ల్యుటిఓ ఇబ్బందులున్నాయి, మరొకవైపు దీంతో ఇబ్బందలున్నాయి. వ్యవసాయ ఆధారంగా వుండే ఉత్పత్తులు వ్యాల్యూ యాడెడ్ క్రింద పోవాలంటే కొన్ని ఇబ్బందులున్నాయి. దేశం అంతా కూడా నాలుగైదు శాతం చేయడం లేదు. ఇందులో ముందుకు పోవలసిన అవసరం వుంది. ఆవిధంగా ముందుకు పోవాలంటే 9 డిపార్టుమెంట్లు పర్మిషన్లు ఇవ్వవలసిన అవసరం వుంది. సింపుల్‌ఫై చేస్తూ ఒకటి, రెండు డిపార్టుమెంట్లను పెట్టమని నేను ప్రధాన మంత్రిని కోరాను. డ్రిప్ ఇరిగేషన్ పెద్ద ఎత్తున చేయాలంటే కేంద్ర సహకారం కావాలని కోరాం . ఈరోజు నేచురల్ కెలామిటీస్ వస్తున్నాయి. కరువు వచ్చినపుడు కేంద్రం నుంచి వచ్చే నిధులను పెంచమని, ఆ మేరకు బడ్జెటులో పెట్టమని కోరాము. కేంద్రం తీసుకున్నటువంటి రుణాలను ఈ సంవత్సరం రీషెడ్యుల్ చేస్తున్నట్టు ఎనౌన్స్ చేశారు. వడ్డీ మాఫీ చేస్తామని ప్రధానమంత్రి చెప్పారు. చెప్పిన తర్వాత 20శాతం అంటే వడ్డీని కూడా రీషెడ్యూల్ చేసి మొదటి సంవత్సరం మాత్రమే మాఫీ చేస్తున్నట్లు ఆర్డర్స్ వచ్చాయి. దీని విషయంపై ప్రధానమంత్రిని కలిసి చూడమని చెప్పాం . వ్యవసాయానికి సంబంధించి ఒకసారి ఆలోచిస్తే, ఒకవైపు కరువు నుంచి ఆదుకుంటూనే, మరొక వైపు దూరదృష్టితో వ్యవసాయ రంగాన్ని ఏవిధంగా ఆదుకోవాలో అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. సకాలంలో వర్షాలు పడితే రాబోయే సంవత్సరంలో మళ్లీ రైతులు ముందుకు పోయే అవకాశం వుంటుంది. ఆవిధంగా

ముందుకు పోవడానికి ఏవిధంగా సహాయం చేయాలో  అన్ని రకాలుగా చేయవలసిన అవసరం వుంది.   వ్యవసాయానికి సంబంధించిన నీటి విషయంలో జాగ్రత్తగా వుండవలసిన అవసరం వుంది.  మిగిలిన వనరులను సమకూర్చుకోగలం గాని  కరువు వచ్చినపుడు నీటిని పొదుపు చేయడం, సాగునీటి సంఘాలను బలోపేతం చేయడం, సమర్థవంతంగా నీటిని వినియోగించుకుని, డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవడం వంటి విషయాలలో ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన అవసరం వుంది.   ఆవిధంగా చైతన్యవంతులను చేసి ముందుకు పోవడానికి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలి.  వాటర్ విషయంలో రాబోయే రోజుల్లో చాలా సమస్యలు వచ్చే ప్రమాదం వుంది.  ఈరోజు మన రాష్ట్రంలో వుండే వనరులన్నింటినీ ఉపయోగించుకుంటూ, రేపు రాబోయే గంగా–కావేరీ వాటర్‌ను రిలీజ చేస్తే దాని వల్ల ఎటువంటి లాభాలు వస్తాయో కూడా చర్చించుకుని వాటిని పూర్తిగా వినియోగించుకోవడానికి ఆలోచించవలసిన అవసరం వుంది.  అదేదో వస్తుందని వెయిట్ చేస్తూ మన నీటిని ఉపయోగించుకోకుండా వుంటే  సమస్యలు ఎక్కువ వస్తాయి.  అవసరమైన మేరకు వనరులను సమీకరించుకుని , వాటిని సక్రమంగా వాడుకుంటూ రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలియజేసుకుంటున్నాను. ఇటీవల నల్గొండలో అన్ని రాజకీయ పార్టీలు కూర్చుని చాలా చక్కగా చర్చించుకున్నారు. పండ్లతోటలను పెట్టి, మాధవరెడ్డి కెనాలు ద్వారా వచ్చే నీటితో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పెట్టి  ముందుకు పోతే చాలా ఆదాయం వస్తుందనుకుంటూ ముందుకెళ్లారు. వారిని నేను అభినందిస్తున్నాను.   ఈ స్ఫూర్తి అంతటా రావాలి.  ఈరోజు డ్రిప్ ఇరిగేషన్‌కు నీరు ఇస్తున్నాం, అయితే వరి పంట పెట్టుకుంటే అది ఎట్టి పరిస్థితుల్లో సాధ్యం కాదని, లాభసాటి కాదని తెలియజేసుకుంటున్నాను.

సా. 4.30

అవి దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఏవిధంగా మనం మెట్ట పైర్లకు పోవాలి, పండ్ల తోటలకు పోవాలి, సమర్థవంతంగా నీటిని ఉపయోగించుకోవాలి అనేది ఆలోచించగలిగితే కొంతవరకు సమస్యలు పరిష్కారమౌతాయని కూడా మీకు తెలియజేస్తున్నాను. అయితే ఒక ప్రక్క తాత్కాలిక చర్యలు తీసుకొని మరొక ప్రక్క  దీర్ఘకాలికంగా కూడా ఆలోచించవలసిన అవసరం వుంది.  ఈ హౌజ్‌లో మనందరం వున్నాం, మనం ప్రపంచం మెత్తంలోని పరిస్థితులను గురించి ఆలోచిస్తే  రకరకాల ప్రభుత్వాలు ఉన్నాయి, కొన్ని చోట్ల కమ్యూనిజం అనీ,  కొన్ని చోట్ల లిమిటెడ్ డెమొక్రసీ అనీ, కొన్ని చోట్ల ప్రజాస్వామ్యం అనీ ఉన్నాయి, అదేమాదిరి రూలర్స్ క్రింద ప్రపంచంలో చాలా దేశాలు ఉన్నాయి.  ఈరోజున చైనాలో కమ్యూనిజం ఉంది, దుబాయికి పోతే రూలర్స్ ఉన్నారు. అదేవిధంగా సింగపూర్‌కు పోతే లిమిటెడ్ డెమొక్రసీ అనుకొంటున్నాం.  ఇండియాలోగాని, అమెరికాలో గాని  పర్‌ఫెక్ట్ డెమొక్రసీస్ ఉన్నాయి.  అయితే ఈనాడు ప్రపంచం మొత్తంలో ఎకనమిక్‌గా విబేధాలు లేవు, ప్రతి ఒక్కరూ ఆలోచిస్తున్నారు, రిఫామ్స్ పెడితే తప్ప మనం ముందుకుపోలేమని, పేదరికాన్ని నిర్మూలించలేమని  ప్రపంచంలోని దేశాలన్నీ ఒక డైరెక్షన్‌లో పోతున్నాయి. మొన్నటివరకూ మనం సోషలిజం అనీ, కమ్యూనిజం అనీ మాట్లాడే పరిస్థితినుంచి ఈ రోజు మనందరం ఎకనమిక్ రిఫామ్స్ విత్ హ్యూమన్ ఫేస్ అని మాట్లాడే పరిస్థితికి మనందరం వచ్చాం .  ఈరోజు కాంగ్రెస్ పార్టీగానీ, బి.జె.పి.గాని  అందరు కూడా వారు అధికారంలో వున్న రాష్ట్రాలలో ఇదే పని చేస్తున్నారు, అయితే ఎక్కడైతే  అపొజిషన్‌లో ఉన్నారో అక్కడ మాత్రం విభిన్నంగా ప్రవర్తిస్తున్నారని మనవిచేస్తున్నాను.    ఎం ఎల్ ఏ లను  విదేశాలకు పంపితే  వారు అక్కడి వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొంటారనే ఉద్దేశంతో మీ పర్మిషన్‌తో వారిని 5, 6 దేశాలలో స్టడీ టూర్‌కు పంపించాము.  వారు సింగపూర్, మలేషియా, చైనా, సౌత్ కొరియా, అదేవిధంగా థాయిలాండ్ దేశాలలో చూసారు.   అక్కడికి వెళ్లి వచ్చిన తరువాత నా దగ్గరకు వచ్చి  మాట్లాడిన ఎం ఎల్ ఏ లు అందరూ మీరు చేసింది కరెక్ట్‌గా వుంది, దీనిలో ఏమీ సందేహం లేదని చెప్పారు.  మేము కూడా కుచ్చికుచ్చి అడిగాం, ఎక్కడైనా  కరెంట్ ఉచితంగా ఇస్తున్నారా అని అడిగితే  ఎక్కడా ఇవ్వడం లేదని ఇక్కడ వున్న ఎం ఎల్ ఏ లు అంతా చెప్పారు.  మీరు గుండె మీద చేయి వేసుకొని చెప్పారు, అంతరాత్మ సాక్షిగా  మాట్లాడారు. రాజకీయాల కోసం కాక నిజంగా మీ అంతరాత్మ సాక్షిగా మాట్లాడమంటే మీరు ఆ విషయమే చెపుతారని తెలియజేస్తున్నాను....

శ్రీ డి.  నాగేందర్  :  మీరు ఇట్లా అంటారనే  మేము పోనేలేదు....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : పోని వాళ్ల గురించి కాదు, పోయినవాళ్ల కథే నేను మాట్లాడుతున్నాను. మీరు స్టడీ టూర్ వద్దనుకొంటే నేను ఏమీ చేయలేను. కమ్యూనిస్ట్ మిత్రులు పోవడంలేదు. అసలు కమ్యూనిజం పుట్టింది చైనాలో, ఈనాడు కమ్యూనిస్ట్ చైనాలోని మిత్రులు ఏమంటున్నారంటే మీరు మానుంచి కమ్యూనిజాన్ని నేర్చుకొని ఈరోజు మాకే నేర్పిస్తున్నారని అంటున్నారు. చైనా మిత్రులు ఈరకంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఇది వాస్తవం కూడా. దీనిని కూడా మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు ప్రపంచంలో చాలా పెద్దఎత్తున మార్పులు వస్తున్నాయి. అందువల్ల ఈ సభ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికీ నేను కొన్ని విషయాలను తీసుకురాదలచుకొన్నాను.

అధ్యక్షా, 1990లో చైనా దేశం, మనం ఇద్దరం ఎకానమీలో ఒకే స్థాయిలో ఉన్నాం . వాళ్లకు మన వెనకాలే ఇండిపెండెన్స్ వచ్చింది. అదేవిధంగా వారు 1978 లో రిఫామ్స్ స్టార్ట్ చేసారు. మనం రిఫామ్స్ ప్రారంభించింది 1991 లో. అయితే 1990 లో చైనా , మనం ఒక్కటిగానే వున్నాం, అంటే అప్పటికి ఎకానమీలో మనం వారి కంటే ముందు ఉన్నాం . వారు ఎన్నో ఎక్స్‌పర్మెంట్స్ చేసారు, కల్చరల్ రెవల్యూషన్ తెచ్చారు, యూనివర్సిటీలను క్లోజ్ చేసారు, స్టూడెంట్స్‌ను గ్రామాలకు పంపించారు. అయితే ఇవి పని చేయలేదు. తరువాత ఎకనమిక్ రిఫామ్స్ తెచ్చారు, ఎకనమిక్ రిఫామ్స్ ఫలితంగా 1990 నుంచి 2000 వరకు చైనాలో సి.ఎ.జి.ఎఫ్. 9 పర్సెంట్ పెరిగింది, ఇండియాలో మాత్రం 3.6 పర్సెంట్ పెరిగింది. ప్రపంచంలోని పెద్ద దేశాలలో చైనా ఒకటి, ఇండియా ఒకటి. ఈరోజున మన దేశ జనాభా 100 కోట్లకు పైగా ఉంది, చైనాలో 120 కోట్లకు పైగా ఉంది. ఈరోజున చైనాలో పేదరికాన్ని నిర్మూలించారు, ఇండియాలో పేదవాళ్లు ఎక్కువ ఉన్నారు ఇది మనందరికీ శ్రేయస్కరం కాదని తెలియజేస్తున్నాను. ఇక ఎకానమీని చూస్తే ప్రజలు ఒక రంగంనుంచి ఇంకొక రంగానికి షిఫ్ట్ అవుతుంటారు. మనలో నూటికి 90 మందిమి వ్యవసాయం కుటుంబాలనుంచే వచ్చిన వాళ్లం . వ్యవసాయ కుటుంబాలలో పుట్టి తరువాత వివిధ ఆక్యుపేషన్స్‌లో – సర్వీస్‌లోగాని, ఇండస్ట్రీలోగాని, ఉద్యోగాలలోగాని, రాజకీయాలలోగాని సెటిల్ అవుతున్నాం . అయితే చైనాలో 1981 లో 68 పర్సెంట్ వ్యవసాయం పైన ఆధారపడి వుంటే 1991 నాటికి ఇది 54 శాతానికి తగ్గింది. అయితే ఇండియాలో 1981 లో 69 పర్సెంట్ ఉంటే 1999 నాటికి 62 శాతానికి తగ్గింది. అంటే ఇక్కడ 7 శాతం తగ్గితే అక్కడ 14 శాతం తగ్గిందని తెలియజేస్తున్నాను.

ఇక మానుఫాక్చరింగ్ సెక్టార్ చూసినట్లయితే చైనాలో 35 పర్సెంట్ జి.డి.పి. కాంట్రిబ్యూషన్ ఉంది, ఇండియాలో 2000 వ సంవత్సరంలో 16 శాతం ఉంది, అంటే అక్కడ మనకంటే రెండున్నర రెట్లు – మోర్‌దెన్ డబుల్ వుండింది. అదేవిధంగా హయ్యర్ గ్రోత్ ఇన్ చైనా -- ఏవిధంగా పెరిగిందో చూస్తే లేబర్ ప్రొడక్టివిటీ ఎక్కువగా పెరిగింది. పని చేయమంటే నర్సింహయ్యకు కోపం, ఎవరో పని చేసి తమకు డబ్బు లిస్తారని అనుకొంటున్నారు కాని ఎవరో పని చేయరు, మనమే పని చేయాలి, మనమే సంపదను క్రియేట్ చేసుకోవాలి, మనమే అనుభవించాలి. అంతేకాని ఎవరో మనకు ఇవ్వరు అని తెలియజేస్తున్నాను. ఈనాడు చైనాలో పర్‌కేపిటా గ్రోత్ రేట్ చూసినట్లయితే 9 పర్సెంట్ ఉంటే మనది 3.6 పర్సెంట్ ఉంది. అదేమాదిరిగా ప్రొడక్టివిటీ గ్రోత్ చైనాలో 8.9 పర్సెంట్ ఉంటే మనది 3.2 పర్సెంట్ ఉంది. ఇండస్ట్రియల్ మానుఫాక్చరింగ్‌లో చైనాలో 12 వుంటే ఇక్కడ 2.2 ఉంది. అంటే చైనాలో మనకంటే ఐదు రెట్లు ఉంది. వేరే యాక్టివిటీస్‌లో వారిది ఒప 7.4 వుంటే మనది 3.6 పర్సెంట్ ఉంది. దీనిని మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇక్కడ లేబర్ ఏవిధంగా పని చేస్తున్నారో, మన దగ్గర ఏవిధంగా ఉన్నామో మీరు గుర్తుపెట్టుకోండి. అక్కడ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఎందుకు ఎక్కువగా వస్తోందంటే ఇవన్నీ కారణాలు. ఇంకో ప్రక్క చూస్తే లేబర్ ప్రొడక్టివిటీ – టి.వి. అసెంబ్లింగ్‌లో ఎఫిషియన్సీ 8.4 పర్సెంట్ వుంటే చైనాలో 9.31, 10 పర్సెంట్‌వరకు ఎఫిషియన్సీ ఉంది. ఇక అపెరల్ – గార్మెంట్స్ చైనాకు పోతున్నాయి. దానికి కారణం చూస్తే ఇండియాలో 20 పర్సెంట్, చైనాలో 35 పర్సెంట్ – అంటే చైనాలో లేబర్ ప్రొడక్టివిటీ 75 పర్సెంట్ ఉంది. అదేమాదిరిగా ఫ్యాన్స్ అసెంబ్లింగ్‌లో చైనాలో 53 పర్సెంట్, ఇండియాలో 35 పర్సెంట్ వుంది. ఫుట్‌వేర్ విషయం తీసుకొంటే మన దగ్గర 3.6 పర్సెంట్ ఉంటే చైనాలో 11 పర్సెంట్ – అంటే మూడున్నర రెట్లు ఎక్కువగా ప్రొడక్టివిటీ ఉంది. ఈరకంగా ఒక పద్ధతి ప్రకారం వారు అభివృద్ధి

చేసుకొంటున్నారు. వారు 1978 లో ఎకనమిక్ రిఫామ్స్‌ను ప్రారంభించారు, 1979 లో స్పెషల్ ఎకనమిక్ జోన్స్‌ను క్రియేట్ చేసి ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ఎట్రాక్ట్ చేసారు. 1980 లో లేబర్ రిఫామ్స్‌ను తీసుకువచ్చారు. లేబర్ రిఫామ్స్ అంటే ఇక్కడి మిత్రులు ఏ విధంగా మాట్లాడుతున్నారో, రాజకీయాలు చేస్తున్నారో మనం చూస్తున్నాం . ఆవిధంగా కూడా ఇబ్బందులపాలు అవుతున్నాం . అదేమాదిరిగా 1992 నుంచి ఇండష్ట్రియల్ ప్రాడక్ట్స్ రేటును బాగా తగ్గించారు. మన దగ్గర ఇప్పుడిప్పుడే తగ్గుతున్నాయి. అదే మాదిరిగా ఇంపోర్ట్ డ్యూటీస్‌ను బాగా తగ్గించారు. దానివల్ల ఎక్కువ మంది ఇండష్ట్రియలిస్ట్స్ వచ్చి ఇండష్ట్రీస్ పెట్టే అవకాశం ఏర్పడింది. అదేమాదిరిగా ఇన్‌డైరెక్ట్ టాక్సేషన్ కూడా తగ్గించారు.....

డా. ఎం .వి. మైసూరారెడ్డి : మీరు టాక్సెస్ బాగా పెంచుతున్నారు, వారు తగ్గిస్తున్నారు....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అంతా మన చలవే కదా? లేబర్ రిఫామ్స్ అంటే కర్నాటకలో రావాలి అంటారు, ఆంధ్రలో వద్దు అంటారు. పవర్ సెక్టార్ రిఫామ్స్ అంటే కర్నాటకలో కావాలంటారు, ఆంధ్రలో వద్దంటారు. ఇవన్నీ మన చలవే కదా...

డా. ఎం .వి. మైసూరారెడ్డి : మేమూ అదే చెపుతున్నాం, మీరు తగ్గించండి అని...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మేము ఒప్పుకొంటున్నాం, మీరు చెప్పింది కరెక్టే, అందులో తప్పేమీ లేదు. టాక్సులు తగ్గించాలి, తగ్గిస్తే తప్ప ఇది సాధ్యం కాదు. టాక్సేషన్‌లో ట్రాన్స్‌పరెన్సీ వుండాలి. ఇవన్నీ జరిగితే చాలా సంతోషం ....

డా. ఎం .వి. మైసూరారెడ్డి : టాక్సులు తగ్గించమని మేము చెపుతున్నాం ....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మీరు చెపుతున్నారు, మేము ఆక్ట్ చేస్తున్నాం, అదే వచ్చింది ఇక్కడ. రిఫామ్స్ గురించి 7 సంవత్సరాలనుంచి చెపుతున్నాం . టెలికమ్యునికేషన్ వ్యవస్థలో ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ రానివ్వండి అని చెపుతున్నాం. ఒకసారి కనక్షన్ ఇస్తే రాబోయే రోజులలో ఎక్కువ ఖర్చు వుండదు కేవలం మెయింటెనెన్స్ తప్ప. ఆవిధంగా ఈరోజున ప్రైవేటు వారు వస్తే ఎస్‌టిడి రేట్లు తగ్గాయి, కేవలం 40 పైసలకే నిమిషం పాటు మాట్లాడే పరిస్థితి వచ్చింది. రూ.600 కడితే టెలీఫోన్‌లో ఎంతసేపైనా మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఈరోజు సెల్‌ఫోన్ల విషయానికి వస్తే కంపెనీలవారు ఎంతగా పోటీ పడుతున్నారో చూస్తున్నాం, బి.ఎస్.ఎన్. ఎల్. కూడా 50 పర్సెంట్ తగ్గించే పరిస్థితి వచ్చింది...
సా.4.40

ఎప్పుడు కూడా చైనాలో ఎఫిసియెన్సి పెరగలేదు . ప్రపంచం మొత్తం కావాలి . సమర్థవంతంగా ప్రొడక్షన్ కావాలి . రిఫామ్స్‌కు పెద్ద ఎత్తున పోయారు – సక్సీడ్ అయ్యారు . ఆ స్పిరిట్‌తో గడచిన 7 సంవత్సరాలుగా పని చేస్తున్నాను . కొన్ని కొన్ని విషయాలలో కొంత ఆలస్యం కావచ్చు . కాని ఒక నిర్దుష్టమైన విధానవంతో ఈరోజు రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతున్నది . అందువల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి . చైనాలో మొదటి 10 సంవత్సరాలలో రిజల్టు రాలేదు . ఒక ఇంజనీరింగు కాలేజీ నుంచి విద్యార్థి రావాలంటె 5-6 సంవత్సరాలు పడుతుంది . ఒక హౌసు సర్జన్ కు 6 – 7 సంవత్సరాలు పడుతుంది . ఇవన్ని ఆలోచించాలి . ఆ ఉద్దేశ్యంతో ముందుకు పోయాము . ప్లా ను ఎక్కుపెండిచరు – 1994-95లో 2,453 కోట్లు వుంటె, 10,100 కోట్లకు పెంచుకున్నాము . ఫోకస్ ఏరియా – ఇరిగేషన్‌కు 1466 నుంచి 3000 వేల కోట్లకు పెంచాము . అలాగే ట్రన్సుపోర్టుకు పెంచాము . ఇండష్ట్రీకి 370 కోట్లు పెట్టాము . హుమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంటు కోసం, ఎడ్యుకేషన్‌కు 1699 నుంచి 5206 కోట్లు, హెల్తుకు 562 నుంచి 1509 కోట్లు పెట్టాము . వెల్‌ఫేర్‌కు 536 నుంచి 1931 కోట్లు పెట్టాము .

ఎకనమిక్ రిసోర్సెస్‌కు, ఎవరు అయితే వల్నరెబుల్ సెక్షన్స్ వారు ఉన్నారో వారిని ఆదుకోవాలని హౌసింగు, శానిటేషన్ కోసం 392 నమంచి 1150 కోట్లుకు పెంచామని తెలియచేసుకుంటున్నా . ఆవిధంగా 5 సంవత్సరాలలో, బడ్జెట్‌లో కూడా వీలైనంతవరకు ఏ విధంగా పెడితే పెరుగుతుంది అని ఆలోచించడం జరిగిందా . నా దగ్గరికి ఎంఎల్ఏలు వస్తే ఇరిగేషన్ ప్రాజెక్ట్సు గురించి, ఎక్కువగా అడుగుతున్నారు . చాలా మంది స్కూలు బిల్డింగ్సు అడగడం లేదు . టీచర్లను అడగడం లేదు . వాటర్ స్కీమ్సు గురించి అడుగుతున్నారు . అనేక కార్యక్రమాలు మానవ వనరుల అభివృద్ధికోసం ముందుకు పోయాము . స్లోగా మన ఎకనమిక్ సర్వీసెస్ కోసం పెరిగే పరిస్థితి వుంది . 1994 – 95 నుంచి 2001 వరకు సర్వీసెస్ సెక్టారు చాలావరకు అంటె, 42.35 నుండి 45 .25 కోట్లకు పెరిగింది . చైనాలో ఇవన్ని పెరగాలంటె కొంత టైము పట్టింది . కాని, మనం 1990–91 నుంచి 1995 వరకు 5.03 పర్సెంటు గ్రోత్ వుంటె, 1996 – 2001–2002 వరకు 5.54 గ్రోత్ పెంచాము . 1993–94లో ఆంధ్రప్రదేశ్ ఆల్ ఇండియా లెవెల్‌లో 10వ ర్యాంకు వుంటె, 1997కు 4వ ర్యాంకు వచ్చింది . అంటె ఈ నాలుగు సంవత్సరాలలో 4వ ర్యాంకుకు వచ్చాము . 1994–97 లో 10వ ర్యాంకులో వున్నాము . జిఎస్‌డిపి వుంటె, ఆల్‌ఇండియా లెవెల్‌లీ 5 33 పెరిగితే, ఆంధ్రప్రదేశ్‌లో 5.7 పర్సెంటు పెరిగింది . ఈరోజు ఇది నేను చెప్పడం కాదు – రిసోర్సెస్ ఇండికేటర్సు, ఫిగర్సు ప్రకాంరం 1990లో ఏ విధంగా గ్రోత్ పెరిగింది అని ఎనాలిసిస్ చేశారు . 1981–82 నుంచి 1994 – 99 – 2000 వరకు చేశారు . తమిళనాడులో ఇప్పుడు 4.5 వుంది . కర్నాటకలో 1990లో పెరిగింది . తరువాత అట్లాగే వుంది . తమిళనాడులో 4.2 నుంచి 5 1 అయింది . మహరాష్ట్రలో 3.1 నుంచి 5.1కి వచ్చింది . ఆంధ్రప్రదేశ్ చూస్తే 2.7 నుంచి 5.7 కు పెరిగింది . ఆల్‌ఇండియా లెవెల్ చూస్తే, 3.2 నుంచి 4 .0 పెరిగింది . 12 సంవత్సరాలకు సంబంధించి చెప్పాను . 5 సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు కరువు వున్నా ఈమాత్రం గ్రోత్ వచ్చింది అ్నంటె, ఈ గ్రోత్ 6.50 నుంచి 7 పర్సెంటు వరకు పెరిగే వారము . భారతదేశంలో నే అనుకోని విధంగా గ్రోత్ వచ్చింది . ఆర్థిక వనరుల్లో ముందుకు పోయేవారము . 1994 లో అధికారంలో వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఎక్కడ వుంంటె, ... మధ్యప్రదేశ్, రాజస్తాన్, బీహార్ రాష్ట్రాలలో బగా వెనుకబడిన రాష్ట్రాలలో కంటె, 3 శాతం ఎక్కువగా వుంది . బాగా డివలప్‌మెంటు అయిన రాష్ట్రాలలో కంటె గ్యాప్ బాగా తగ్గించుకున్నాము . మహరాష్ట్ర కంటె కూడా 40 పాయింట్లు తక్కువ – 37 పాయింటు పికప్ చేశాము . మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాము . చాలామంది మాట్లాడారు . చాలా ప్రాంతాలలో నఅభివృద్ధి జరగలేదని అన్నారు – రురోజు నేను చెప్పక్కరలేదు . మేము చేసిన అభివృద్ధి కార్యక్రూలు , జిల్లాలలో అభివృద్ధి దానికి సాక్ష్యం అక్కడ జరిగిన గ్రోత్ రేటు అని తెలియచేసుకుంటున్నాను . ఈ ఫిగర్సు నేను తయారు చేసినవి కావు . ఎప్పుడు కూడా, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేరాలని, బాగా వెనుకబడిన ప్రాంతాలలో ఏమేమి వనరులు వున్నాయో ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచిస్తున్నాము . అవసరం అయితే జిల్లా యూనిట్ కాకుండా, మండలాన్ని యూనిట్‌గా తీసకుని అభివృద్ధి చేయాలంటున్నాం . ఒకసారిచూడండి? .....

(అంతరాయం )

1996 నుంచి 5 సంవత్సరాలలో జరిగిన గ్రోత్ ంటసును చెప్పుతున్నాను . అందరు కూడా వినాలి . ఎవరికి తోచిన విధంగా వారు చెప్పుతున్నారు . అది వాస్తవం కాదు . ఇవన్ని కూడా ఆల్ ఇండియా లెవెల్‌లో ఎవాల్యు చేసిన ఫిగర్సు . దీంట్లో బయాస్‌గా లేదు . ఎకానమిస్ట్సు కామన్ ఫార్ములాతో ప్లానింగు కమిషన్ చేసింది . జిల్లాల గురించి చెప్పుతున్నాను . మెదక్‌లో 9.91 పర్సెంటు 5 సంవత్సరాలలో పెరిగింది . వరంగల్లులో 9.63, రెండవ ప్లేసులో వుంది . హైదరాబదులో 8.60 మూడవ ప్లెసులో వుంది . ప్రకాశం జిల్లాలో 9.7 , 4వ ప్లేసులో వుంది . వెస్టుగోదావరిలో 7.32,5వ ప్లేసు, నల్లగొండలో 6.96, 6వ ప్లేసులో వుంది . మహబూబ్‌నగర్‌లో 6.86, 7వ ప్లేసులో వుంది . రంగారెడ్డి జిల్లాలో 6.7, 8వ ప్లేసులో వుంది . కడపలో 6.66, 9 ప్లేసులో వుంది, కరింనగర్‌లో 10.32,10వ పేసు, నెల్లూరులో 6.01 , 11వ ప్లేసులో వుంది . ఖమ్మంలో 5.9, 12వ ప్లేసులో వుంది . ఈస్టుగోదావరి 5.60, 13వ ప్లేసులో వుంది . కృషా 5.6, 14వ ప్లేసులో వుంది . చిత్తూరు 5.5, 15వ ప్లేసులో వుంది . శ్రీకాకుళం 5.31, 16వప్లేసులో వుంది . అదిలాబాదు 5.22, 17వ ప్లేసులో వుంది. నిజామాబాదు 4.7, 18వ ప్లేసు వుంది . అనంతపూర్‌లో 4.72, 19 వ ప్లేసు వుంది . కర్నూలులో 4.8,20 ప్లేసు వుంది . విశాఖపట్నంలో 4.25, 21 ప్లేసు,

గుంటూరులో 4.06, 22 ప్లేసు, విజయనగరంలో 1.90, 23 వ ప్లేసులో వుంది . ఇవన్ని వాస్తవాలు . ఈ విధంగా రాష్ట్రంలో గ్రోతేరేటు వుంది . దీనిని ఆధారంగా చేసుకుని, పర్‌క్యాపిటా ఇన్‌కమ్ కూడా కలిపి చేయడం జరిగింది . టోటల్‌గా ట్రాన్స్‌పరెంటుగా ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది . ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు చెప్పడానికి వీలు లేదు . ఆల్ ఇండియా లెవెల్‌లో చేయడం జరిగింది . ఎకనమిక్ సర్వే చేపడతారు – ఆ డీటేల్సు అందులో వుంటాయి . రాబోయే రోజుల్లో మండలాల్ని యూనిట్‌గా తీసుకుని, ఆ విధంగా అభివృద్ధి చేయలని ముందుకు పోతున్నాము . వెనుకబడిన ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ది చేయాలో అనేదానికి సూచికగా పనికి వస్తుంది .

సా. 4.50

అదే విధంగా అపోజిషన్ లీడర్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్ క్రింద 1999–2000లో 20.98 శాతం ఉంటే ఆల్ ఇండియాలో 19.55 ఉంది. 2000–01లో 20.61 శాతం ఉంటే ఆల్ ఇండియాలో 19.13 శాతం ఉంది. ఈ ఫిగర్స్ అన్నీ కూడా ఆల్ ఇండియా లెవెల్‌లో చూస్తే బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ కానీ నేషనల్ ఎకౌంట్స్ స్టాటిస్టిక్స్ కానీ 2002వి ఆ ఫిగర్స్ అన్నీ గౌరవ సభ్యులకు ఇచ్చాము. ఈ విధంంగా ఎకానమీలో చూస్తే కరవు పరిస్థితి లేకపోతే అనుకున్న విధంగా ముందుకు పోతే ఇంకా చాలా ప్రగతి సాధించుకునే వారము. ఒక వైపున వ్యవసాయం చూస్తూనే, మానవ వనరుల అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. దానిలో చూస్తే, 1990–91లో 2001లో ఆల్ ఇండియా లెవెల్‌లో 12.99 శాతం లిటరసీ రేటు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు వస్తే 17.02 శాతం పెరిగింది. నైబరింగ్ స్టేట్స్ – కర్నాటకలో 11 శాతం, తమిళనాడులో 10. 5 శాతం, కేరళలో 1.11 శాతం పెరిగింది. అందరికీ తెలుసు. అయిదారు సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతాలలో బ్రహ్మాండంగా చేసుకోగలిగాము. ఈ రోజు చూస్తే ఒక కిలోమీటరుకు ఎలిమెంటరీ స్కూలు, మూడు కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూలు, అయిదు కిలో మీటర్లకు ఒక హైస్కూలును ఇచ్చాము. అయిదారు మండలాలలో తప్ప, అన్ని మండలాలలో జూనియర్ కాలేజీలు ఇచ్చాము. ఇంజనీరింగ్ కాలేజీలు రెవెన్యూ డివిజన్‌కు ఒకటి ఇచ్చాము. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మెడికల్, డెంటల్ కాలేజీలను పెడుతున్నాము. ఎప్పుడూ ఊహించని విధంగా పెడుతున్నాము. ఎస్.ఎస్.సి పరీక్షలలో క్వాలిటీ పెంచాము. లిటరసీ రేటు2000వ సంవత్సరంలో 54.45 శాతం ఉంటే 2002లో 67.89 శాతానికి వెళ్లాము. 2005కు వంద శాతం లిటరసీ రేటు సాధించాలని చదువుల పండుగ పెట్టుకున్నాము. అన్ని మండలాలను ఒక మూవ్‌మెంట్‌గా తీసుకుని, ఆ విధంగా ముందుకు పోయే పరిస్థితులలో ఉన్నాము. మొత్తం టీచర్స్ గురించి ఆలోచిస్తే, 1,86,874 మంది టీచర్స్‌ను అయిదారు సంవత్సరాలలో తీసుకున్నాము. అందులో 62,554 మందిని ఆంధ్రలో పెడితే, 38,982 మందిని రాయలసీమలోను, 85,337 మందిని తెలంగాణాలోను తీసుకున్నాము. ఎక్కడా టీచర్ లేరు అనుకోకుండా 40 మందికి ఒక టీచర్ చొప్పున పెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. కాంగ్రెస్ హయాంలో టీచర్లు, స్కూల్స్, విద్య మీద నిర్లక్ష్యం చేశారు. వారు చేసిన పనికి ఇంత వెనక్కి పోయాము. ఆ రోజునే సక్రమంగా చేస్తే ఆల్ ఇండియా లెవెల్‌లో ఇంత బిలోగా ఉండేవారం కాదు. 2005 నాటికి 100 శాతం లిటరసీ సాధించాలని ఉంది. 45 వేల స్కూల్ బిల్డింగ్స్ కట్టాము. అదే విధంగా ఇటీవల కాలంలోచదువుల పండుగను పెట్టాము. పిల్లలకు చదువు మీద శ్రద్ధ తెచ్చి వారిలోమార్పులు తెచ్చాము. ఆ విధంగా చైల్డ్ లేబర్ కేసులు 4,706 పెట్టించాము. రు. 50 లక్షల పెనాల్టీ కలెక్ట్ చేశాము. విద్యానిధి క్రింద రు. 2 కోట్ల 15 లక్షలు వసూలు చేశాము. రాష్ట్రంలో ఎక్కడ కావాలన్నా స్కూల్ పెట్టి, ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకున్నాము. ఎక్కయినా టీచర్ లేరంటే హైదరాబాదుకు రావలసిన పని లేదు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ వారు నిర్ణయం తీసుకుంటే సరిపోతుంది. వారే చేసుకోవచ్చు. 40 మందికి ఒక టీచర్ ప్రకారం లేకపోతే వెంటనే విద్యా వాలంటీర్లను పెట్టుకుని ముందుకు పోవాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము. అనుమానం అవసరం లేదు. ఈ రోజున కరవులో ఉన్నాము. ఎవరయితే పేద ప్రజలు వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నారో, వారికి ఒక పూటయినా తిండి పెట్టాలని, చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆర్థిక ఇబ్బందులున్నా, రు. 250 కోట్లు ఖర్చు చేశాము. బియ్యం ఇచ్చాము. అంతే కాకుండా మరొక రు. 250 కోట్లు ఖర్చు చేసి, 75 లక్షల మందికి ఒకేసారి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాము. ఆ రకంగా ముందుకు పోతున్నాము. చిన్న చిన్న ఇబ్బందులు వస్తే, వాటి గురించి ప్రతిపక్షాల వారు ఏ విధంగా మాట్లాడారో చూస్తుంటే, పిల్లల మీద వారికి అభిమానం

లేకపోవచ్చు లేదా ఈ స్కీము బాగా అమలు జరిగితే మంచి పేరు ప్రభుత్వానికి వస్తుందని కావచ్చు, గుడ్డు పెడితే సరిపోతుంది, భోజనం ఎందుకు పెడుతున్నారు అనే రకంగా మాట్లాడిన వ్యక్తులు కూడా ఉన్నారు. ఆలోచించాలి. సమస్యలు వస్తాయి. మంచి కార్యక్రమాలలో సమస్యలు వస్తే, ప్రజాప్రతినిధులు ఏ విధంగా పరిష్కారం చేసుకోవాలో ఆలోచించాలి. సమస్యలను దూరం చేసుకునే ప్రయత్నం చెయ్యడం మంచిది. మధ్యాహ్న భోజన పథకం తరువాత రిటెన్షన్ పెరిగే అవకాశం ఉంది. అనుకున్న లక్ష్యం చాలా సులువుగా సాధిస్తాము.

ఇంజనీరింగ్ కాలేజీలు చూస్తే 32 కాలేజీల నుంచీ 217 కాలేజీలు పెట్టాము. ప్రభుత్వం నిర్దిష్ట విధానాన్ని పెట్టుకుంది. చిన్న పిల్లలు చదువుకోవాలి. వారికి పూర్తిగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వాలని, మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, అందరినీ విద్యావంతులను చెయ్యాలని, ఎక్కడా ఎవరూ కూడా చదువుకోకుండా ఉండడానికి వీలు లేదని కార్యక్రమాలు పెట్టాము. ఎవరయినా పై చదువులు చదువుకోవాలంటే వారి ప్రాంతంలోనే చదువుకునేట్లుగా ఇంజనీరింగ్ కాలేజీలు 32,217కు పెంచాము. 8 వేల సీట్లను , 62,715 సీట్లకు పెంచాము. తమిళనాడుతో సమానంగా భారత దేశంలో ఎక్కువ ఇంజనీరింగ్ సీట్లను ప్రొడ్యూస్ చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెబుతున్నాను. ఒక్క ఇంజనీరింగ్‌లోనే కాదు, 10 మెడికల్ కాలేజీలను 21కి పెంచాము. డెంటల్ కాలేజీలు రెండు ఉంటే 12 చేశాము. పిల్లలు కూడా బాగా ఉత్సాహంగా ఉండి బిట్స్ పిలానీకి పోయే వారిలో 50 శాతం మంది తెలుగువారికే సీట్లు వస్తున్నాయి. గర్వ కారణం. ఐఐటిలో బ్రహ్మాండంగా ఉన్నారు. మేము ప్రొడ్యూస్ చేశామని కాదు. వారిలో కాన్ఫిడెన్స్ పెంచాము. ధైర్యం ఇచ్చాము. ఆ ప్రకారం వారు బ్రహ్మాండంగా ముందుకు పోతున్నారు. ఇది తెలుగు దేశం పార్టీ, ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన గుర్తింపు, ఎంకరేజ్‌మెంట్ అని తెలియచేస్తున్నాను. బి.ఇడి కాలేజీలు ఎన్ని కావాలంటే అన్ని ఇస్తున్నాము. ఎం.బి.ఎ, ఎం.సి.ఎ లు పెట్టాము. ఎవరు చదువుకోవాలన్నా అవకాశం ఉంది. ఎస్.సి, ఎస్.టి, బి.సి వర్గాల వారు, ఆడపిల్లలు చదువుకునే అవకాశం ఎక్కువగా ఇచ్చాము. ఎస్.సి, ఎస్.టిలు బాగా చదువుకునే వారికి ప్రొఫెషనల్ కోర్సులలో పూర్తిగా స్కాలర్‌షిప్స్ ప్రభుత్వం ఇస్తోంది. ఆ విధంగా ఎక్కువగా సీట్లు వచ్చే అవకాశం వస్తోంది. మానవ వనరుల అభివృద్ధికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ రోజున ఇండియన్ బిజినెస్ స్కూల్ తెస్తే ఎన్నో మాట్లాడారు. ఈ రోజున బయట ఉండే వారు ఇక్కడకు రాకపోతే, ఇక్కడ ఎకానమీ పెరగదు. హైదరాబాదులోను, రంగారెడ్డి జిల్లాలోను ఎకానమీ పెరిగింది. ప్రజలలోనమ్మకం పెరిగింది. ఎన్నో ఇన్‌స్టిట్యూషన్స్ వచ్చాయి. ఐ.ఎస్.బి వచ్చింది. మనం ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. బయట నుంచి 500 కంపెనీల వారంతా కలసి పెట్టారు. బయట నుంచి కూడా చదువుకోడానికి వస్తున్నారు. బిజినెస్ స్కూల్ ప్రక్కనే డల్లాస్, వటికన్ యూనివర్సిటీల కొలాబరేషన్‌తో పెట్టారు. ఆంధ్రప్రదేలో చదువుకోడానికి సీట్లు లేకపోతే కర్నాటక, మహారాష్ట్రలలో డబ్బు ఖర్చు చేసి చదువుకున్న పరిస్థితి గతంలో వచ్చింది. నాకెంతో గర్వకారణంగా ఉంది. రాబోయే రోజులలో మెడిసిన్ కానీ ఇంజనీరింగ్ కానీ పై చదువులు చదువుకోవాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఇది గర్వకారణం. ఆ విధంగా తయారు చేశాము. హైదరాబాదు చుట్టుప్రక్కల చూస్తే, ట్రిబుల్ ఐటి వచ్చింది. ఒక వైపున ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్ట్ వస్తోంది. బయోటెక్నాలజీ పార్క్ వచ్చింది. ఇప్పుడు బ్రహ్మాండమైన ఊపు వచ్చింది. హైదరాబాద్ బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతోంది. రోడ్లు పెరుగుతున్నాయి. చాలా మంది వస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగింది. రై తాంగం ఆస్థి విలువ పెరిగింది. ఇందుకు ఎకానమీ యాక్టివిటీనే కారణం. ఫార్ములా-1 వస్తే మాకు ఆనందం అంటున్నారు. నాకు కాదు. హైదరాబాదులో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఫార్ములా-1 వస్తే బయట నుంచి వచ్చి, రెండు, మూడు నెలలు హైదరాబాదులో ఉండే అవకాశం ఉంది. ఆల్ ఇండియా లెవెల్‌లో వేరే దేశాల నుంచి రేసెస్ చూడడానికి కొన్ని వేల మంది ఇక్కడకు వచ్చే అవకాశం ఉంటుంది. కొన్ని లక్షల మంది రావచ్చు. వారంతా వస్తే, హైదరాబాదులో వ్యాపారం చేస్తారు. షాపింగ్ చేస్తారు. హోటల్స్‌లో ఉంటారు. టూరిజం పెరుగుంతుంది. సంపద పెరుగుతుంది. అది మరచిపోరాదు. దీనికి కూడా క్రిటిసైజ్ చేసే పరిస్థితి వస్తే, బాధ కలుగుతోంది. ఆ రోజున ఐ.ఎస్.బి , ట్రిపుల్ ఐ.టి వస్తే అడ్డం పెట్టారు.

సా.5.00

ఈ రోజు మీరు ఒక ఆలోచన చేస్తున్నారు. అవన్నీ వచ్చిన దాని వల్ల ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రానికి ఒక రికగ్నిషన్ వచ్చింది. ఆ విధంగా ముందుకు పోతున్నామని మీకు తెలియజేస్తున్నాను. ఇది నా కోసం కాదు. రాష్ట్రం కోసం. నిన్నా, మొన్నా చూశారు. ఓక్స్ వాగన్ వస్తాను అంటే ఆంధ్ర రాష్ట్రం వారిని రమ్మని చెప్పి దావోస్ మీటింగ్‌లో పిలిచి రిక్వెస్ట్ చేశాము. మాకు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లేదు మీరు కూడా రండి మీకు అన్ని విధాల సౌకర్యాలు ఇస్తాము అని అంటే వారి టీమ్ ఇక్కడకు వచ్చారు. ఈ టీమ్ ఇక్కడకు వస్తే రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి గారు సపరేట్‌గా ఫ్లైట్‌ను ఇక్కడకు పంపి వారిని తీసుకు రమ్మని ఒక సెక్రటరీని పంపించారు. ఆ విధంగా రాష్ట్రాలు పోటీ పడే పరిస్థితి వస్తే ఇది ఏదో నా స్వార్థం కోసం, నా స్వంత పని కోసం చేస్తున్న విధంగా రాజకీయ నాయకులు మాట్లాడడం కరక్టు కాదు. ప్రజల కోసం పని చేస్తున్నాము. ప్రజలను ఆర్థికంగా పైకి తీసుకు రావడం కోసం ప్రయత్నం చేస్తున్నాము.

కొన్ని దేశాలలో మునిసిపాలిటీలు కూడా ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోట్ చేసి పరిస్థితికి వచ్చాయి. దాని వల్ల వారి ఆదాయం పెరిగింది. ఇవన్నీ మనం అర్థం చేసుకోవలసిందిగా మరొకసారి మిమ్ములను కోరుతున్నాను. ఈరోజు కొన్ని కొన్ని విషయాలలో పాపులేషన్ కంట్రోలు గురించి మాట్లాడుకుందాము.

శ్రీ డి. నాగేందర్:- ఒక చిన్న క్లారిఫికేషన్. మీరు చెప్పిన మాటనే మీకు చెబుదామని. నేను కన్‌స్ట్రక్టివ్ సజెషన్ ఇస్తాను. నేను ఇచ్చినవ సజెషన్ వాల్యుబుల్‌గా లేకపోతే చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను చెప్పడం అయిపోయిన తరువాత అడగండి. ఎన్ని క్లారిఫికేషన్స్ కావాలన్నా చెబుతాను.

శ్రీ డి. నాగేందర్:- మీరు వెళ్లిపోతారు కదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నాగేందర్ గారూ నేను ఎక్కడికీ వెళ్లను. మీరు ఇవ్వవలసిన సజెషన్స్ ఇవ్వవచ్చు. తొందర లేదు. లాస్ట్‌లో ఇవ్వండి. నేను ఎంతసేపైనా ఉంటాను.

మేడమ్ స్పీకర్:- నేను తప్పక అవకాశం మీకు ఇస్తాను. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఈ రోజు మీరు ఆలోచించాలి. మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా పాపులేషన్ కంటే హెల్త్ కూడా ముఖ్యం. ఈ రోజు ఆలోచన చేస్తే భారత దేశంలోనే మనం పాపులేషన్ కంట్రోలు చేయాలని ముందుకు పోతున్నాము. మొదటి స్థానంలో కేరళ ఉంది. రెండవ స్థానంలో ఎప్పటి నుంచో తమిళనాడు ఉంది. ఈ రోజు వీరితో సమానంగా మనం ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా మీరు ఒకసారి చూస్తే 1961-71 లో ఆల్ ఇండియా, ఏ. పి గురించి చెబుతున్నాను. ఆ విధంగా 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సెస్ చూస్తే 24.25 శాతం ఆల్ ఇండియా ఉంది. 20.8 శాతం ఏ.పి ఉంది. 1971-81 లో ఆల్ ఇండియా 24.6 శాతం, ఏ. పి 23 శాతం. 1981-91 లో 23. 9 శాతం ఆల్ ఇండియా, 24.3 శాతం ఏ.పి . అదే 1991-2001 లో 5 సంవత్సరాలు కాంగ్రెస్ ఉన్నారు. వారు ఏమీ చేయలేదు. నేను వచ్చిన తరువాత, స్టార్ట్ చేసిన తరువాత మీరు ఒకసారి ఆలోచన చేస్తే 21.4 శాతం ఆల్ ఇండియా, ఏ.పి 19.9 శాతం. అంటే ఆల్ ఇండియా లెవల్లో డికేడల్ పాపులేషన్ గ్రోత్ తగ్గింది. 2.5 శాతం అయితే దాదాపు ఏ.పి 10.6 శాతం తగ్గించిన ఘనత తెలుగు దేశానికే దక్కింది. ఈ రోజు పాపులేషన్ తగ్గిస్తే దాని వల్ల అనేక లాభాలు వస్తాయి. ఆ విధంగా ముందుకు పోయాము. ఈ రోజు దేశంలో కెల్లా

1.35 శాతం ఉన్నదానిని 0.7 శాతానికి 2020 లో తేవాలనుకుంటున్నాము. ఆ విధంగా తప్పకుండా ఏ మాత్రం అనుమానం లేకుండా 0.7 శాతానికి వస్తుంది అన్న నమ్మకం ఉంది. దీనిలో అనేక విధాలుగా సుఖీభవ, జనని, ఆరోగ్య లక్ష్మి, స్మాల్ ఫ్యామిలీ నారమ్‌ని ప్రజలలో తీసుకుపోయాము. ప్రజలు కూడా యాక్సెప్ట్ చేశారు. ఇన్సెంటివ్స్, డిజ్ఇన్సెంటివ్స్ పెట్టాము. దీని వల్ల ప్రజలు అర్థం చేసుకుని ప్రతి ఒక్కరు కూడా పరిమితమైన కుటుంబంతో ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ఇది ప్రజలలో తీసుకువచ్చిన మార్పు.

రెండవ పక్క చూస్తే హెల్త్. ఈ రోజు ఎయిడ్స్ గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అనేకసార్లు చెప్పాను. ఎయిడ్స్ మీద ఏమాత్రం అజాగ్రత్తగా ఉండకూడదు. ఏమాత్రం మర్చిపోవడం మంచిది కాదు. ఎప్పటికప్పుడు గుర్తు చేసుకోవాలి. ఎయిడ్స్‌ని పూర్తిగా కంట్రోలు చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రజలలో చైతన్యం తీసుకు రావలసిన అవసరం ఉంది. మొట్టమొదటి సారిగా ఈ నాడు దీని పైన అవగాహన గురించి హైస్కూల్స్‌లో పెట్టాము. 11,340 హైస్కూల్స్ అంటే 7 లక్షల 14 వేల మంది పిల్లలకు 10 వ తరగతిలో దీనిని చెప్పిస్తున్నాము. 1000 కాలేజెస్‌లో పెట్టాము. 5 లక్షల మంది స్టూడెంట్స్‌ను కవర్ చేస్తున్నాము. 85 వాలంటరీ కౌన్సిలింగ్ సెంటర్స్ పెట్టుకున్నాము. Mother to child transmission కాకుండా ఆ విధంగా ప్రివెంట్ చేయాలని దీని కోసం 39 హాస్పిటల్స్‌లో పెట్టుకుని ఆ విధంగా ముందుకు వెళుతున్నాము. ఒక పక్క ఫ్యామిలీ ప్లానింగ్ పెట్టి ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్స్ పెద్ద ఎత్తున తీసుకువెళుతున్నాము. 1998 లో 54 శాతం ఉంటే ఈ రోజు 85 శాతం 2003-2004 లో తేవాలనుకుంటున్నాము. ఈ రోజు 72 శాతానికి తీసుకు వచ్చాము. పల్స్ పోలియో కార్యక్రమం సక్రమంగా చేశాము. దీని వల్ల డిసెంబరు 1999 నుంచి ఏ. పి లో ఒక్క కేసు కూడా లేకుండా పూర్తిగా పోలియో వ్యాధిని నివారించగలిగాము. దేశం మొత్తం 6 వ్యాక్సిన్స్ ఇస్తుంటే ఈ రోజు ఏ.పి లో హెపటైటిస్-బి ఇచ్చే పరిస్థితి పెట్టాము. మొత్తం డిస్పోజబుల్ సిరెంజెస్ మనం ఉపయోగిస్తున్నాము. జి.ఇ, మలేరియా, జె.ఇ., ఇవన్నీ పూర్తిగా కంట్రోలు చేయడానికి ముందుకు పోయి చాలా వరకు నివారించాము. బడ్జెటు రు.560 నుంచి రు.1550 కోట్లకు పెంచాము. రు.608 కోట్లు ఖర్చు పెట్టి ఆంధ్రప్రదేశ్ హెల్త్ రిఫరల్ ప్రాజెక్ట్ అనేక హాస్పిటల్స్‌లో పెట్టాము. ఈ రోజు 192 ఇ.ఎస్.ఐ హాస్పిటల్స్ ఏపిఆర్‌పి లో కన్‌స్ట్రక్ట్ చేసుకున్నాము. 627 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ బిల్డింగ్స్ ఈ రోజు ఏపిఆర్‌పి లో చేశాము. 712 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎ.పి హెల్త్ రిఫరల్ ప్రాజెక్టులో చేశాము. ఈ రోజు అందరికీ తెలుసు. ఏ ఊరిలో హెల్త్ బిల్డింగ్ కట్టినా ఈ 7 సంవత్సరాలలో కట్టాము తప్ప అంతకు ముందు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియని పరిస్థితి.

*(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

అదే విధంగా వెనుకబడిన ప్రాంతమైన అనంతపురంలో రు.30 కోట్లు ఇచ్చి మెడికల్ కాలేజీ పెట్టాము. గాంధీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ కోసం రు.85 కోట్లు ఖర్చు పెట్టాము. ఈ రోజు భారత దేశంలోనే ఒక ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌గా గాంధీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ 32 ఎకరాలలో ఇది ఒక మంచి ప్రాజెక్టుగా తయారయింది. ఎమ్.జి. ఎమ్ , వరంగల్ లో రు.12 కోట్లు ఖర్చు పెట్టి చక్కగా తయారు చేశాము. ఒకప్పుడు ఎంత అవస్థలు పడ్డారో కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏలు చెప్పాలి. ఈ రోజున ప్రజలు ఆ హాస్పిటల్‌కు వెళ్లేట్లు తయారు చేశాము. రు.40 కోట్లు ఖర్చు పెట్టి మిగిలిన అన్ని మెడికల్ కాలేజీ హాస్పిటల్స్‌ని రిపేర్ చేయించాము. అదే విధంగా 1268 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌ను 2600 మంది పారా మెడికల్ స్టాఫ్‌ను నియమించాము. ఒకప్పుడు రు.31 కోట్లు మందులకు ఉంటే, రు.81 కోట్లకు బడ్జెటు పెంచాము. యూజర్ ఛార్జెస్ పెట్టి అడ్వయిజరీ కమిటీలు వేశాము. కొంత మంది ఎమ్.ఎల్.ఏలు బ్రహ్మాండంగా చేస్తున్నారు. ఆ హాస్పిటల్‌లో రిజర్వ్ కూడా ఉంది. బాగా క్లీన్‌గా పెట్టి కొంతవరకు మెరుగైన సేవలు ఇవ్వగలుగుతున్నారు. ఇంకా డాక్టర్లలో మార్పు రావాలి. డాక్టర్లలో మార్పు వస్తే ఇక్కడ ఉండే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని మెరుగైన సేవలను పేద వారికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.

ఇది కాకుండా పేదరికం ఈ రోజు రాష్ట్రంలో మీరు చూస్తే కంబైన్డ్ పావర్టీ రేషియో – ఇది ప్లానింగ్ కమిషన్ ఎస్టిమేషన్ చేసినవి. 1999–2000 లో ఏ.పి 15.77 శాతం. ఆల్ ఇండియా లెవల్లో 26.01 శాతం. 1993–94 లో 22.19 శాతం నుంచి 15.77 శాతానికి తగ్గింది. ఆ విధంగా పావర్టీ తగ్గింది. రూరల్ పావర్టీ చూస్తే ఆల్ ఇండియా లెవల్లో 27.09. గుజరాత్ 19.17. కర్నాటక 17.38. మహారాష్ట్ర 23.78, తమిళనాడు 20.55, ఏ.పి 11.05 శాతం. ఆ విధంగా గ్రామీణ ప్రాంతాలలో పావర్టీని తగ్గించుకోవడం జరిగింది.

సా.5.10

అయినా యింకా పర్ఛేజింగ్ కెపాసిటీ పెంచవలసిన అవసరం వుంది. పెర్ క్యాపిటా యిన్‌కం పెంచి, లివింగ్ స్టాండర్డ్స్ పెంచవలసిన అవసరం వుంది. అందుకే ఈనాడు డ్వాక్రా పథకం పెట్టాము. డ్వాక్రా ద్వారా 4 లక్షల 36 వేల 579 సంఘాలను పెట్టాము. ఈరోజు నాకెంతో ఆనందంగా వుంది. భారతదేశంలో రికార్డ్ స్థాయిలో ఈ సంఘాలు పనిచేస్తూ ముందుకు పోతున్నాయి. సుమారు 56 లక్షలమంది వీటిలో పనిచేస్తున్నారు. ఈ సంఘాలలో రు. 1400 కోట్లు రివాల్వింగ్ ఫండ్ వుంది. 450 రకాల వస్తువులను వారు తయారు చేస్తున్నారు. వారు ఎంతో నీతినిజాయితీతో పనిచేస్తూ ముందుకుపోతున్నారు. ఇటీవలి కాలంలో వారు తీసుకున్న డబ్బులో 98 శాతం వరకు బ్యాంకులకు పే చేస్తున్నారు. స్టేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్ వారికి నేను గట్టిగా చెప్పిన తరువాత 9.5 శాతం వడ్డీకి, అంటే యితరులకు యిచ్చే వడ్డీరేటు కంటే తక్కువ వడ్డీ రేటుకు డ్వాక్రాసంఘాలకు డబ్బు యివ్వడం జరుగుతోంది.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఈ సంవత్సరం వారికి రు. 500 కోట్లు యిప్పిస్తున్నాము. రాబోయే సంవత్సరంలో రు. 1000 కోట్లు రుణం యిప్పించాలనుకుంటున్నాము. అందుకు ఏమి చేయాలనేది యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నాము. ఈరోజు "వెలుగు" ప్రాజెక్టు తెచ్చాము. వెలుగు ప్రాజెక్ట్ కంటే ముందు స్వయం సహాయక సంఘాల విషయంలో ఆంధ్ర రాష్ట్రం ముందంజలో వుంది. వన సంరక్షణ సమితులు 6726 వున్నాయి. డ్వాక్రా సంఘాలు 8992 వున్నాయి. థిఫ్ట్ క్రెడిట్ సొసైటీలు అర్బన్ ఏరియాస్‌లో 54 వేలు వున్నాయి. తల్లుల కమిటీలు చూస్తే ఐసిడియస్‌లు 53 వేలు వున్నాయి. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీస్ 7500 వున్నాయి. ఈవిధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం యిచ్చాము. ఆవిధంగా ముందుకు పోతున్నాము. ఈవిధంగా పేదరిక నిర్మూలనవిషయంలో ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట వైఖరి వుంది. ఈవిధంగా పేదరిక నిర్మూలన కోసం " వెలుగు " పథకం తెచ్చాము. ఈరోజు ఫేజ్ వన్‌లో 272 బ్యాక్‌వార్డ్ మండలాలలో రు. 594 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఫేజ్ రెండు లో 548 బ్యాక్‌వార్డ్ మండలాలలోరు. 1486 కోట్లు ఖర్చు చేస్తున్నాము. మొత్తం 880 రూరల్ మండలాలను, రాబోయే ఐదు సంవత్సరాల్లో సుమారు 30 లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకురావడం కోసం ఒక కార్యక్రమాన్ని ఆలోచించి ముందుకుపోతున్నాము. ఈ కార్యక్రమం అన్ని కార్యక్రమాలకంటే మంచి కార్యక్రమం . దీన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోవలసిన అవసరం వుంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను బలోపేతం చేయడంలో, పేదవారిని ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలియజేసుకుంటున్నాను. ఇందులో హ్యూమన్ కెపాసిటీ బిల్డింగ్, కమ్యూనిటీ యిన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా డిజబిలిటీస్ వున్న వారిని ఆదుకోవడం జరుగుతుంది. స్పెషల్ యింటర్‌వెన్షన్స్ క్రింద త్రిఫ్ట్ ఫండ్ ద్వారా సోషల్ ప్రొటెక్షన్, రైస్ స్కీమ్ ఈ రకంగా అనేకమైన వినూత్న కార్యక్రమాల ద్వారా ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున మోటివేషన్ చేసి , ముందుకు పోతున్నాము. ఇందువల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా రాబోయే రోజుల్లో 30 లక్షల నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తేవడం జరుగుతుంది. నాకు ఇందులో అనుమానం లేదు. ఇది జయప్రదం అవుతుందని తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో రైస్ క్రెడిట్ స్కీమ్ పెడితే ఆ పథకం ద్వారా 24 వేల మెట్రిక్ టన్స్ బియ్యాన్ని 7 లక్షల 75 వేల 340 కుటుంబాల వారు లబ్ది పొందుతున్నారు. అప్పుగా రైస్ తీసుకొని తిరిగి పే చేస్తున్నారని తెలియజేసుకుంటున్నాను.

మనం 24 ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాము. 36 వేలమంది ఆడపిల్లలను బ్రిడ్జ్ స్కూల్స్‌లో పెట్టి , వారిని పైకి తీసుకువస్తూ ముందుకుపోతున్నాము. మరొక వైపు గ్రామీణ ప్రాంతాలలో ''వెలుగు'' పెడుతున్నాము. ఈనాడు అర్బన్ పావర్టీ ఎరాడికేషన్ క్రింద రు. 745 కోట్లతో ప్రాజెక్టును తెచ్చాము. 32 క్లాస్ వన్ టౌన్స్‌లో యిది పెడుతున్నాము. ఆవిధంగా 32 క్లాస్ వన్ టౌన్స్‌లో రు. 745 కోట్లతో మునిసిపల్ రోడ్స్ కానివ్వండి, ఎన్విరాన్‌మెంట్ కానివ్వండి , సర్ఫేస్ కానివ్వండి, సివిల్ సొసైటీని స్ట్రెంగ్తెన్ చేయడం కోసం అనేక కార్యక్రమాలను పెట్టి ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను. ఒక పక్క వెలుగు ప్రాజెక్ట్ మరొక పక్క వెల్ఫేర్, వీటిని సమీక్షించుకుంటూ ఎక్కువ డబ్బు పెడుతున్నాము.

శ్రీ డి. నాగేందర్: ద్రౌపదికి కృష్ణుడు వస్త్రాలు యిచ్చినట్లుగా సియం గారికి పేపర్స్ వస్తూనే వున్నాయి.

(సభలో నవ్వులు )

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ క్రింద యస్‌సి వెల్ఫేర్‌లో పెద్ద రాష్ట్రమైన యుపిలో 2001-02 సంవత్సరంలో రు. 732 కోట్లు ఖర్చు చేస్తే మన రాష్ట్రంలో రు. 644 కోట్లు ఖర్చు చేశాము. కర్నాటకలో రు. 324 కోట్లు, మహరాష్ట్రలో రు. 284 కోట్లు, తమిళనాడులో రు. 182 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఆ రకంగా ఆంధ్ర రాష్ట్రంలోనే వెల్ఫేర్ కొరకు ఎక్కువ ఖర్చు చేసిన విషయం తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

బడుగు, బలహీన వర్గాల పిల్లల కోసం ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నాము. యస్‌సి హాస్టల్స్ ఆంధ్ర రాష్ట్రంలో 2210 వుండగా 2 లక్షల 46 వేలమందికి సీట్స్ యిస్తున్నాము. మహరాష్ట్రలో 2230 హాస్టల్స్ వున్నప్పటికీ 1 లక్షా 12 వేల 76 మందికి మాత్రమే సీట్స్ యిస్తున్నారు. తమిళనాడులో 1076 హాస్టల్స్‌లో 77,509 మందికి, కర్నాటకలో 1089 హాస్టల్స్‌లో 64,720 మందికి, రాజస్థాన్‌లో 276 హాస్టల్స్‌లో 9096 మందికి మాత్రమే సీట్స్ యివ్వడం జరిగింది. అదే విధంగా డబ్బు ఖర్చు విషయంలో ఆంధ్ర రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థుల కోసం రు.136 కోట్లు ఖర్చు చేస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో రు. 56 కోట్లు, మహరాష్ట్రలో రు. 50 కోట్లు, కర్నాటకలో రు.30 కోట్లు, తమిళనాడులో రు. 36 కోట్లు, కేరళలో రు. 32 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదేమాదిరిగా యస్‌సి కార్పొరేషన్ ద్వారా 2001-02 సంవత్సరంలో రు. 164 కోట్లు మనం ఖర్చు చేస్తే , కర్నాటకలో రు. 22 కోట్లు, మహరాష్ట్రలో రు. 9 కోట్లు ఖర్చు చేస్తున్నారు అధ్యక్షా. ఈవిధంగా వెల్ఫేర్ కోసం మన రాష్ట్రంలో 2001-02 సంవత్సరంలో రు. 947 కోట్లు ఖర్చు చేస్తే 2003కు రు. 1222 కోట్లకు పెంచాము.2001-02 లో 2.28 శాతం వుంటే 02-03 సంవత్సరంలో 2.73 శాతానికి మనం పెంచాము. 2003-04 సంవత్సరంలో 3 శాతానికి పెంచిన విషయం తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, నేను చాలా సందర్భాల్లో చెప్పాను. తెలుగుదేశం ప్రభుత్వం ఎకానమీ రిఫార్మ్స్ యిన్ హ్యూమన్ ఫేస్ తీసుకువస్తున్నది. హ్యూమన్ ఫేస్ అంటే, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిని నిర్లక్ష్యం చేయకుండా సమర్థత పెంచుకుంటూ పోవడం విషయంలో ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నాము.

ఎపి సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రిజల్ట్స్ విషయం చూస్తే 1997-98లో 59 శాతం వుంటే 90 శాతానికి రిజల్ట్స్ పెంచగలిగాము. ఇంటర్‌మీడియేట్‌లో 51 శాతం వున్న రిజల్ట్స్‌ను బాగా పెంచుకొని ఈరోజు ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. వెనుకబడిన వర్గాల కోసం రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపడుతున్నాము. 1422 హాస్టల్స్ పెట్టాము. రు. 100 కోట్లు వాటి కోసం ఖర్చు చేస్తున్నాము. 10వ తరగతి రిజల్ట్స్ చూస్తే మార్చ్ 2002లో 75 శాతం రిజల్ట్స్ వచ్చాయి. అదే మాదిరిగా పోస్ట్

మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం రు. 67 కోట్లు యిస్తున్నాము. ''మెరుగు'' కార్యక్రమం క్రింద 1000 మంది బిసిల కోసం రు. 1.5 కోట్లు ఖర్చు చేసి, వారికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేస్తున్నాము. ''ఆదరణ'' క్రింద 55 వేలమంది బెనిఫిషరీస్ కోసం రు. 43 కోట్లు ఖర్చుచేసి రు. 10 కోట్లు బ్యాంక్ రుణం అందజేశాము. వెనుకబడిన వర్గాలవారికి ఎవరైనా ప్రాధాన్యత యిచ్చారా అంటే తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఇంకా ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వుంది. వారిని మర్చిపోయే సమస్యే లేదు. వెనుకబడిన వర్గాల కోసం మన బడ్జెట్‌లో రు. 256 కోట్లు ఖర్చు పెట్టాము. కర్నాటక వారు రు. 123 కోట్లు, తమిళనాడులో రు.65 కోట్లు, మహారాష్ట్రలో రు. 28 కోట్లు, మధ్యప్రదేశ్‌లో రు. 41 కోట్లు, ఉత్తరప్రదేశ్‌లో రు. 53 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఆవిధంగా చూసినా భారతదేశం మొత్తంలో వెనుకబడిన వర్గాల కోసం ఎక్కువ డబ్బు పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలియజేసుకుంటున్నాను. అంతే కాకుండా ''వెలుగు'' ప్రాజెక్టుకు ప్రాధాన్యత యిస్తున్నాము. వెలుగు ప్రాజెక్టు ద్వారా పేదవారికి ఎక్కువగా ఇళ్లకోసం డబ్బు యిచ్చి ఆదుకోవాలని అనుకుంటున్నాము.

గీత కార్మికులను ఆదుకోవడం కోసం , వారికున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నాము. వారు నా దగ్గరకు వస్తే యిమీడియేట్‌గా వారి సమస్యను పరిష్కారం చేశాను. ఎక్కడా కల్తీ సారా, కల్తీ కల్లు లేకుండా చూసుకోవలసిందిగా వారికి చెప్పాను. వారికి మళ్లీ పర్మిషన్స్ యిప్పించాము. ఈ రోజు వీవర్స్ కోసం పవర్ లూమ్స్ విషయంలో 50 శాతం పవర్ కన్సెషన్ యిచ్చాము. నేత బజార్లను అన్ని జిల్లాలలో పెట్టి, లేటెస్ట్ డిజైన్స్‌ను నిఫ్ట్ ద్వారా యిప్పించి , నేత పనివారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాకుండా ఆల్టర్‌నేట్ జాబ్స్ ప్రొవైడ్ చేయాలని అనుకుంటున్నాము. టెక్స్‌టైల్ పార్క్స్, అపరెల్ పార్క్స్ పెద్ద ఎత్తున పెడుతున్నామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా మత్స్య కార్మికుల యిన్సూరెన్స్ విషయంలో యిన్సూరెన్స్ మొత్తాన్ని రు. 35 వేల నుండి రు. 50 వేలకు పెంచాము. ఇళ్లకోసం యిచ్చే డబ్బును రు. 20 వేల నుండి రు. 40 వేలకు పెంచాము. మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ యిచ్చాము. అదే మాదిరిగా చెరువుల లీజ్ ఒక సంవత్సరం నుండి 3 సంవత్సరాలు చేశాము. టాడీ ట్యాపర్స్ ప్రతి సంవత్సరం రెన్యూ చేయించుకోవలసి వుండగా ఆ టైమ్ లిమిట్‌ను5 5 సంవత్సరాలకు పెంచామని తెలియజేసుకుంటున్నాను.

సా.5.20

అదే మాదిరిగా అధ్యక్షా, ఈ రోజు ఇన్‌పుట్స్ క్రింద ఫిషర్‌మెన్‌కు 10 కోట్ల రూ.లు ఇచ్చాం . షోర్ కమ్యూనికేషన్ సిస్టమ్ క్రింద సబ్సిడీ క్రింద వైర్‌లెస్ సెట్లను వారికి ఇప్పించాం అని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. అట్లాగే 10 లక్షల రూ.ల చొప్పున ఖర్చు పెట్టి కమ్యూనిటీ హాల్స్ కట్టించడమే కాకుండా, బోట్లు ఇచ్చి వారిని ముందుకు తీసుకొని వెళ్లడం జరుగుతున్నదని కూడ అని మీకు తెలియచేసుకొంటున్నాను. మైక్రో ఫైనాన్స్ కింద 5 వేల నుండి 45 వేల మందికి 5 వేల రూపాయాల చొప్పున ఇచ్చాం . ఎడ్యుకేషన్ లోన్స్ కింద 1600 మంది స్టూడెంట్స్‌కు 4 కోట్ల 50 లక్షల రూ.లు ఇచ్చాం . ఈ విధంగా వారి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టాం .

అదే మాదిరిగా గొర్రెల కాపలాదార్ల గురించి కూడ మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈ రోజు జన్మభూమి కార్యక్రమం కింద డీ వార్మింగ్ అనే కార్యక్రమం పెట్టాం . దాని వల్ల ఎక్కువ మీట్ వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా కొంతవరకు ఉపయోగపడుతుంది. వారిని ఇంకా ఆదుకోవలసిన అవసరం ఉంది. వారి సొసైటీలను స్ట్రెంథన్

చేసి, వారికి ఆర్థిక సహాయం చేసి, వారి వృత్తిని ప్రోత్సహిస్తామని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే ఆలోచిస్తున్నది, ఎవరయితే వెనుకబడిన వర్గాల వారు ఉన్నారో, ఎవరైతే చేతి వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారో వారిని అన్ని విధాల ప్రోత్సహించాలని , వారిని అన్ని విధాల ముందుకు తీసుకొని వెళ్లాలని , వారికి ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, శిక్షణా కార్యక్రమాలు ఇచ్చి , వారిని ముందుకు తీసుకొని వెళ్లాలనుకొంటున్నాం .

రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కొరకు ఐఫాడ్ ప్రాజెక్టు కింద అనేక డబ్బులు పెట్టాం . ఎక్కడయితే గిరిజన ప్రాంతంలో కాఫీ ఏరియా ఉందో అక్కడ దానిని స్ట్రీమ్‌లైన్ చేసి, 40 కోట్ల రూ.ల తో ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు పెట్టాం . అన్ని ప్రాజెక్టులను స్ట్రీమ్ లైన్ చేసి, అన్ని వనరులను పెంచి, వారిని ఏ విధంగా ఆదుకోవాలో ఆదుకొంటామని , వారిని ఆర్థికంగా ముందుగా తీసుకొనివెళ్లతామని మీకు తెలియచేసుకొంటున్నాను. వారికి ఇళ్లు కట్టించి ఇవ్వడం మీద కాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయం మీద కాని పెద్ద ఎత్తున కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నాం .

రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాం . ఈ రోజు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నాం . ఈ రోజున 5 వేల "డ్వామో " గ్రూపులను ప్రమోట్ చేశాం . అంతేకాకుండా, మహిళా క్రెడిట్ కార్డుల కోసం 10 వేల రూ.ల చొప్పున వారికి ఆర్థిక సహాయం చేశాం . తత్కాల్ స్కీమ్ కింద మైనార్టీలో ఏవరయితే విడోస్ ఉన్నారో, అటువంటి వారికి 19,199 మందికి ఆర్థిక సహాయం చేశాం . 12 కోట్ల 19 లక్షల రూ.లు. ఇచ్చాం . అంతేకాకుండా, 13 జిల్లాల్లో ఉర్దూను రెండవ భాషగా ప్రమోట్ చేశాం . కేంద్రప్రభుత్వం కూడ కట్టని విధంగా హైదరాబాద్‌లో 10 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి, హజ్ హౌజ్‌ను నిర్మించిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా 381 షాదీ ఖానాలను నిర్మించాం . దానికి గాను 36 కోట్ల రూ.లు ఖర్చు పెట్టాం . వక్ఫ్ బోర్డుకు చెందిన 6550 వక్ఫ్ ఇనిస్టిట్యూషన్స్‌కు రిపేర్లు చేయించడం కాని , కొత్తవి నిర్మించడం కాని చేయడం జరిగింది. దీనికి గాను 19 కోట్ల రూ.లు ఖర్చు పెట్టాం . 22 షాపింగ్ సెంటర్స్ ఓపెన్ చేయించాం అని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

అదే విధంగా ఎవరైతే ట్యాడీ టాపర్స్ చెట్టు మీద నుండి పడిపోతారో వారికి 50 వేల రూ.ల ఇన్‌స్యూరెన్సే కాకుండా ఆపద్బంధు పథకం కింద 50 వేల రూ.లు, ట్యాడీ ట్యాపర్స్ సొసైటీ నుండి లక్ష రూ.లు ఇప్పిస్తున్నామని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

అదే మాదిరిగా అధ్యక్షా, రాష్ట్రంలో వుమన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ మీద కూడ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నది. మొత్తం బడ్జెట్‌లో 527 కోట్ల రూ.లు పెట్టుకున్నాం . ఆ విధంగా 251 ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టులను 351 కు పెంచడం జరిగింది. అన్ని బ్లాకుల్లో ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఇచ్చాం . ఆ ప్రాజెక్టులన్నింటికి ఫుడ్ సప్లయ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం . 52,947 మదర్స్ కమిటీలు, 10,803 అంగన్‌వాడీ వర్కర్స్, 16 వేల మంది హెల్పర్స్‌ను ఏర్పాటు చేసుకున్నాం . ఆ విధంగా అధ్యక్షా, వుమన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెడుతున్నదని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

ఇక పింఛన్ల విషయానికి వస్తే అధ్యక్షా, ఈ రోజున కొద్ది మంది మాట్లాడుతూ, తక్కువ ఇస్తున్నారనే విధంగా మాట్లాడారు. అది వాస్తవం కాదు. భారతదేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 21 లక్షల 50 వేల మందికి పింఛన్లు ఇవ్వడం జరిగింది. ఇంత పెద్దఎత్తున పింఛన్లు చెల్లించిన ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా ఉందంటే, అది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని మీకు తెలియచేసుకొంటున్నాను. ఇటీవల కాలంలో డ్రాట్ కింద మరో 4 లక్షల పెన్షన్స్‌ను ఇస్తున్నాం . అంతకు మునుపు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిందే కాకుండా, ఇది మనం సెపరేట్‌గా రూ.75 లు చొప్పున పెన్షన్స్ ఇస్తున్నాం . పెన్షన్ విధానాన్ని రెగ్యులేట్

చేసి, ప్రతి నెల లబ్దిదారులకు అందే విధంగా ఎం.ఆర్.ఓ.లు ప్రతి నెల విధిగా గ్రామాలను సందర్శించి, లబ్దిదారులకు అందచేయవలసిందిగా స్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగిందని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

అదే మాదిరిగా అధ్యక్షా, హౌజింగ్ విషయానికి వస్తే, 1995కు మునుపు రూరల్ అండ్ అర్బన్ రెండూ కలిపి మొత్తం 19,84,600 ఇళ్లు కడితే, 1995 నుండి 31-1-2003 వరకు 23,04,589 ఇళ్లు అదనంగా కట్టాం . ఇది క చరిత్ర . ఈ రోజు మీరు మాట్లాడవచ్చు . కాని భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడ ఇంత పెద్ద ఎత్తున ఇళ్లను కట్టడం లేదు. ఆ విధంగా రాష్ట్రంలో మనం పెద్ద ఎత్తున ఇళ్లు కడుతున్నాం . నేషనల్ లెవల్‌లో ఏదైనా హౌజింగ్ కార్యక్రమం కింద అవార్డులు వస్తున్నాయంటే అవి మన ఒక్క రాష్ట్ర హౌజింగ్ కార్పోరేషన్‌కే వస్తున్నాయి. రాబోయే రోజుల్లో 10 లక్షల మందికి ఇంటి జాగాలు ఇవ్వాలనుకొంటున్నాం . ఎవరికైతే ఇంటి జాగాలు లేవో, ఎవరికైతే ఇళ్లు లేవో అటువంటి వారికి ఇంటి జాగాలు ఇవ్వాలనుకొంటున్నాం అని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. ఇప్పటికే 2 లక్షల 50 వేల మందికి ఇచ్చాం . మిగిలిన 7 లక్షల 50 వేల మందికి ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని వీలైనంత తొందరలో కంప్లీట్ చేస్తామని కూడ తెలియచేసుకొంటున్నాను.

ఇక టూరిజం విషయానికి వస్తే, ఇటీవల కాలంలో టూరిజం ప్రాముఖ్యత బాగా పెరిగింది. ఉపాధి రావాలన్నా, సంపద రావాలన్నా ప్రజల్లో మార్పు తీసుకొని రావాలన్నా, మీలో కూడ కొంత మార్పు రావాలన్నా టూరిజం చాల అవసరం అని చెప్పి తెలియచేసుకొంటున్నాను. ఒకసారి మీరు టూరిజం సైడ్ వెళ్లినట్లయితే మీలో పాజిటివ్ థింకింగ్ వచ్చి, మీలో ఉన్న ఎనర్జీస్ అన్నీ రీ-ఛార్జ్ అవుతాయని చెప్పి కూడ మీకు తెలియచేసుకొంటున్నాను......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఈ రోజున టూరిజం కింద కేంద్ర ప్రభుత్వం 14అవార్డులు ప్రకటిస్తే, అందులో 6 మన రాష్ట్రానికే దక్కాయని కూడ తెలియచేసుకొంటున్నాను. ఆ విధంగా భారతదేశంలో ఒక రికార్డును సృష్టించుకోగలిగాం . బెస్ట్ టూరిజం పర్‌ఫార్మెన్స్ అవార్డు, బెస్ట్ సిటీ, బెస్ట్ ఎఫెక్టివ్ యూజ్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ, బెస్ట్ టూరిజం మాన్యుమెంట్స్ వంటి అనేక అవార్డులు వచ్చాయి. ఆ విధంగా రాష్ట్రంలో టూరిజాన్ని పెద్ద ఎత్తున ప్రమోట్ చేయబోతున్నాం . హైదరాబాద్‌లో కూడ మంచి హిస్టారికల్ మాన్యుమెంట్స్ ఉన్నాయి. టూరిజం ప్రాజెక్ట్సు ఉన్నాయి. విశాఖపట్టణంలో కూడ మంచి బీచెస్, సమ్మర్ రిసార్ట్సు ఉన్నాయి. బెస్ట్ సిటీగా ఉంది. అదే విధంగా Warangal is also one of the best historical cities. కాబట్టి వరంగల్‌ను కూడ డెవలప్ చేస్తే, టూరిజం బాగా డెవలప్ చేస్తే, ఎవరయితే తీవ్రవాదులు ఉన్నారు వారు తగ్గే అవకాశం ఉంటుంది. అదే విధంగా తిరుపతి, విశాఖపట్టణాలను కలుపుతూ, సర్క్యూట్ పెట్టుకొని టూరిజాన్ని పెద్ద ఎత్తున ప్రమోట్ చేయాలనుకొంటున్నాం . దాని వల్ల ఉపాధి కూడ వస్తుంది.

అదే మాదిరిగా అధ్యక్షా, యూత్‌ను మనం ఆదుకోవలసిన అవసరం ఉంది. వారి యొక్క ఇమాజినేషన్ ప్రకారం పోతూ వారిని ఎప్పటికప్పుడు ముందుకు తీసుకొని పోయి, ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో 33,603 గ్రూపులకు 380 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి, సి.ఎం .ఇ.వై. ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేశాము. చాల గ్రూపులు బాగా పనిచేస్తున్నాయి. 2002-03 సంవత్సరంలో 8 వేల గ్రూపులు కోసం 160 కోట్ల రూ.లు ఖర్చు పెడుతున్నాం . ఇంకా అవసరమైతే, వెలుగు కార్యక్రమం ద్వారా గాని, ఇతర కార్యక్రమాల ద్వారా కాని ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనుకొంటున్నామని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, నాకెంతోబాధ కల్గుతున్నది. నేషనల్ గేమ్స్. అధ్యక్షా, చైనాను ఒకసారి చూస్తే, వాళ్ల దేశంలో ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహించుకోవడానికి గాను పది సంవత్సరాల నుండి ప్రయత్నం చేస్తూ వచ్చింది. దానికోసం ఆఖరుకు పిల్లల్ని కూడ రోడ్డు

మీదకు తీసుకొని వచ్చి, మా దేశంలో ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహించాలంటూ ప్రచారం చేయించింది. కడకు వారు ఆ గేమ్స్‌ను తెచ్చుకొనే పరిస్థితి వచ్చింది.

అదే మాదిరిగా, ఇక్కడ కూడ మీరు చూస్తే
సా. 5.30

నేను ఈ పాలసీ మొన్న అనౌన్స్ చేయలేదు. నేను ఈ రాష్ట్రంలో యువకులను, స్టూడెంట్స్‌ను ప్రోత్సహించడానికి, వాళ్లు పెడదారిలో పడకూడదని వారికి పూర్తిగా , స్పోర్ట్స్, గేమ్స్ పెట్టి పాజిటివ్‌గా వారిని తీసుకురావాలని ఆలోచించి ఇక్కడ నేషనల్ గేమ్స్ అడిగాము. ఇవి మొన్న అడిగింది కాదు. పోయిన సారి అంతకు ముందు చంద్రశేఖర రావుగారు మాతో ఉన్నపుడు నేషనల్ గేమ్స్ కావాలని అడిగారు. కాంగ్రెస్ ఎంపి సురేష్ కల్మాడీ గారు నేషనల్ గేమ్స్ రావడానికి దోహదపడ్డారు. గేమ్స్‌లో రాజకీయాలు వద్దు. ప్రతిరోజూ మనం రాజకీయాలు చేసుకుంటున్నాం గానీ గేమ్స్‌లో రాజకీయాలు వస్తే లేని పోని సమస్యలు వస్తాయి. గేమ్స్ గానీ, స్పోర్ట్స్ గానీ రాజకీయాలకు అతీతంగా పోవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ఒలింపిక్స్‌లో గోల్డ్ వస్తే రూ. 25 లక్షలు ఇస్తామని అన్నాము. సిల్వర్ వస్తే రూ. 15 లక్షలు, బ్రాంజ్ వస్తే రూ. 10 లక్షలు ఇస్తామని అన్నాము. ఛాంపియన్‌షిప్ గోల్డ్‌కి రూ. 16 లక్షలు, సిల్వర్‌కి రూ. 7.5 లక్షలు, బ్రాంజ్‌కి రూ. 5 లక్షలు. ఏషియాడ్‌లో గోల్డ్‌కి రూ. 10 లక్షలు, సిల్వర్‌కి రూ. 7.5 లక్షలు, ఏషియాడ్‌లో పార్టిసిపేషన్ చేస్తే రూ. 5 లక్షలు ఇస్తామన్నాము. నేషనల్ గేమ్స్‌లో గోల్డ్‌కి రూ. 3 లక్షలు, సిల్వర్‌కి రూ. 2 లక్షలు, బ్రాంజ్‌కి రూ. 1 లక్ష ఇస్తామని ఎనౌన్స్ చేస్తే చాలా మంది ఆంధ్ర ప్రదేశ్ తరఫున ఆడుతున్నారని క్రిటిసైజ్ చేశారు. వాళ్లు ఎవరో కాదు వేరే దేశం వాళ్లు కాదు. భారత దేశంలో ఒక భాగం . రూల్స్ పర్మిట్ చేస్తాయి . కల్మాడీ గారే చెప్పారు. కేంద్ర మంత్రి గారు చెప్పారు ఆ విధంగా ఆడటంలో తప్పు లేదని. మన వాళ్లు వేరే రాష్ట్రాలలో ఆడుతున్నారు. మన రాష్ట్రంలో మొత్తం 241 మెడల్స్ వస్తే అరువు తెచ్చుకున్నారని విపరీతంగా మాట్లాడుతున్నారు. నాకు అర్థం కాదు.

మేము గేమ్స్ కోసమే చేశాము. కానీ ఇందిరా గాంధీ గారు కర్ణాటకలోని చిక్‌మగళూరు నుంచి, మన వద్ద మెదక్ నుంచి కంటెస్ట్ చేశారు. సోనియా గాంధీ గారు బళ్లారికి వచ్చి కంటెస్ట్ చేశారు. పి.వి. నరసింహారావు గారు మహారాష్ట్రలోని రాంటెక్ నుంచి కంటెస్ట్ చేశారు. శివశంకర్ గారు గుజరాత్ నుంచి కంటెస్ట్ చేశారు. ధావన్ గారు అయితే అడ్రెస్ లేరు గాని ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఎంపి అయ్యారు. మన్మోహన్ సింగ్ గారు అస్సాంలో ఎంపీ అయ్యారు. నేను ఆంధ్రప్రదేశ్ ప్రైడ్ పెంచడం కోసం ఆలోచిస్తున్నాను. భారతదేశం యొక్క ప్రైడ్ రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతున్నారు. నన్ను క్రికెట్ టీంకి కెప్టెన్ చేస్తే అంటున్నారు.

(అంతరాయం)

నేను భారతదేశం ప్రైడ్ పెంచడానికి ప్రయత్నం చేస్తాను. మరి వాళ్ల కెప్టెన్ ఎక్కడ నుంచి వచ్చారో అర్థం కావడం లేదు నాకు. వాళ్ల ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఆత్మాభిమానం ఎవరికి ఉందో చూడాలి. నేనైతే ఈ భారతదేశం ప్రతిష్ట, ఆంధ్రదేశం ప్రతిష్ట ప్రైడ్‌ను ప్రమోట్ చేయడానికి చూస్తున్నాను. మీకు ఆత్మాభిమానం లేదు. మీరు ఎలాంటి క్యాప్టెన్ కింద ఉన్నారో అర్థం చేసుకుంటే అప్పుడు మాట్లాడరు. అది ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ఇంత పెద్ద ఎత్తున నేషనల్ గేమ్సు జరిపి, రాష్ట్రం మొత్తంలో ప్రజలకు గాని,

క్రీడాకారులకు గానీ స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ డెవలప్ చేయాలనే ప్రయత్నం చేసిన ముఖ్యమంత్రి గారు ఇటువంటి, I can definitely say, it is hitting below the belt. ఒకటి దయచేసి గమనించండి ముఖ్యమంత్రీ!

ఒక అధికారపక్ష సభ్యుడుః- ముఖ్యమంత్రి గారూ అని సంబోధించాలి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :-దయచేసి గమనించండి ముఖ్యమంత్రి గారూ. ఒక మహిళ దాదాపు 30 -35 సంవత్సరాల క్రితం ...

(డా. ఎన్. జనార్ధనరెడ్డి నుంచి అంతరాయం)

అరవబోకు జనార్ధన్. నీకు కావాలంటే పర్మిషన్ తీసుకో. కూర్చో.

(శ్రీ ఇ. దయాకరరావు నుంచి అంతరాయం)

దయాకర్, ఛైర్ పర్మిషన్ తీసుకుని మాట్లాడితే బాగుంటుంది. దాదాపు 35 సంవత్సరాల క్రితం ఒక మహిళ ఒక భారతీయుణ్ణి పెళ్లి చేసుకుంది. ముఖ్యమంత్రి గారూ, మీ వెనక కూర్చున్న విప్‌లైనా మర్యాద గా బిహేవ్ చేసేలా చూడండి. మరీ మీ వెనక కూర్చోబెట్టుకుని అమర్యాదకరంగా బిహేవ్ చేస్తే బాగులేదు.

35 సంవత్సరాల క్రితం ఒక మహిళ ఇక్కడకు వచ్చి ఒక భారతీయుణ్ణి పెళ్లి చేసుకుంది. ఇద్దరూ అంతకు ముందు విదేశాలలో చదువుకున్నారు. చదువుకుని ప్రేమించి, పెళ్లి చేసుకుని ఇక్కడకు వచ్చి, అన్నింటికీ నూటికి 200 పాళ్లూ ఒక భారతీయురాలిగా, ఒక మంచి భారతీయ కోడలిగా, ఒక మంచి భారతీయ తల్లిగా, ఈ దేశంలో ప్రతి భారత మహిళ గర్వించే విధంగా వ్యవహరించి, తన కళ్లముందే తన అత్త, భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అతి దారుణంగా కిరాతకంగా కాల్చి చంపివేయబడితే, దాదాపు 40-50 తుపాకి గుళ్లు దిగబడితే ...

( అంతరాయం)

కొంచెమైనా మర్యాద ఉండాలి. సభ్య సమాజం ఛీత్కరించే విధంగా బిహేవ్ చేయవద్దు.

ఎన్నో త్యాగాలు చేసిన ఇందిరాగాంధీ గారు, తన స్వంత అత్త అతి దారుణంగా తన ఎదుటే మరణించడం చూశారు. ఆమె చేసిన ఒకే ఒక్క తప్పు ఈ భారతదేశాన్ని ఒకటిగా ఉంచే ప్రయత్నం చేయడం. అటువంటి ఇందిరాగాంధీ గారి మరణం తర్వాత ...

( ' ఆమె పౌరసత్వం తీసుకోలేదు' అని ట్రెజరీ బెంచీల నుంచి నినాదం)

జనార్ధన్, You don't know the facts. పదిహేను సంవత్సరాల క్రితమే వారు పౌరసత్వం తీసుకున్నారు. భారతదేశానికి వచ్చిన 3-4 ఏళ్ల లోపునే ఆమె పౌరసత్వం తీసుకుంది. తన స్వంత అత్త గారు ఆత్మబలిదానం చేశాక, తన భర్త భారత ప్రధాని

అయితే ఇష్టం లేకపోయినా, ఆ రోజు గట్టిగా వాదించింది, మళ్లీ మీకు ఏమైనా అవుతుందని. అయితే తన భర్త ఒక నిర్ణయం తీసుకున్నాక దానికి ఒక భారత స్త్రీగా కట్టుబడి వుంది.

సా . 5 . 40

అటువంటి మహిళ . తన విధి నిర్వహణలో కనీసం తన అత్త శవాన్నయినా చూచింది . 30, 40 తుపాకి గుళ్లు తన వంట్లో దిగబడినా అత్తగారి శవాన్నయినా చూడగలిగింది . ఒక మానవబాంబు రూపంలో భర్త బలయితే, కనీసం రాజీవ్‌గాంధీగారి శవం కూడా కనపడలేదు . కాలిబూటు కనపడితే అది చూచి రాజీవ్ శవంగా అంత్యక్రియలు జరిపించిన సంఘటన మన అందరి కండ్లకు కట్టినట్లుగా ఉంది . మీకు ఉందో లేదో గాని మాకు కళ్లకు కట్టినట్లు ఉంది . దేశం కోసం ఒకే కుటుంబంలో కేవలం 7 సంవత్సరాల తేడాలో ఇద్దరు ప్రధానమంత్రులు, మాజీ ప్రధానమంత్రులు బలయితే, ఒకరు అత్తయితే, ఒకరు స్వంత భర్త అప్పటికీ కూడా ఎన్నోరకాల త్యాగాలు చేసింది . అప్పటికీ ఎన్నిరకాల ఇబ్బందులు వచ్చినా దేశ పౌరసత్వం తీసుకుని నేను భారత మహిళగానే వ్యవహరిస్తాను అని చెప్పిన మహామనిషి . తన భర్త బ్రతికి ఉండగానే ప్రధానమంత్రి అయిన కొత్తలో అత్త అప్పుడప్పుడే చనిపోయిన కొత్తలో తన భర్త, తాను ఇద్దరూ కలిసి ఒక డెత్ డిక్లరేషన్ రాసుకున్నారు . ఆస్థుల కోసం కాదు . 19 .11 . 84 లో రాసుకున్న వీలూనామా ...... "On 19th November, my mother-in-law's birth anniversary, Rajiv and I drafted together identical and separately signed instructions for our children. Rajiv said 'in the event of my death as well as that of my wife, Sonia at or about the same time, at the same place or at different places, within or outside India, our bodies should be brought to Delhi and cremated together in accordance with Hindu rites in an open ground. In no circumstances should our bodies be burnt in a crematorium. According to our custom, our eldest son Rahul should light the pyre. It is my wish that our ashes should be immersed into the Ganga at Triveni, Allahabad, where my ancestors' ashes have been immersed.'

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, అటువంటి సోనియా గాంధీగారు

( ఇంటరప్షన్స్ )

ప్లీజ్ లెట్ మి కంప్లీట్ ....

CHAIRMAN: Please wait. I am going to make a ruling. I have a right to interfere. What do you mean? That Sonia Gandhi is the leader of Indian National Congress is not in dispute. Why are you going into it? My humble request to you is let us not unnecessarily get angry with each and everything. My humble request is that it is all unnecessary. She is accepted as the leader by your party and everybody knows it. Where is the dispute on that?

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అటువంటి సోనియాగాంధీగారు, రాజీవ్‌గాంధీగారు చనిపోయిన వెంటనే దహనసంస్కారాల తరువాత కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులం మొత్తం వెళ్లి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించమని చెబితే ఆమె ఏమి అన్నది ఆ రోజు దేశం అంతా కూడా తెలుసు . రాజీవ్‌గాంధీ చంపబడిన తరువాత ఆయనపట్ల భారతదేశంలో సానుభూతి వెల్లువై ప్రవహిస్తున్న ఆ సానుభూతి పవనాలతో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎవరయినా నూటికి నూరుపాళ్లు భావి ప్రధానమంత్రి అవుతారని రాజకీయాలలో ఏ మాత్రం ప్రవేశం ఉన్న వాడు కూడా చెబుతాడు . ప్రధానమంత్రి కావడానికి పూర్తిగా అవకాశం ఉన్నా ప్రధానమంత్రిని కాదు, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలిని కాదు నా పిల్లలయొక్క బాధ్యత, రక్షణ చూసుకుంటాను, గృహిణిగా మిగిలిపోతానని అన త్యాగధని ఆమె . పార్టీ అధ్యక్షురాలిగా ఆమె రాకపోయినా, ఆమె చెప్పిన వారిని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా చేసుకుంటామని చెబితే పి . వి నరసింహా రావుగారిని సజెస్ట్ చేశారు . తరువాత 8 సంవత్సరాలలో ఆనాడు కాంగ్రెస్‌పార్టీలో వున్న పరిస్థితులలో పార్టీలో రకరకాల ఇబ్బందులు వస్తుంటే, కాంగ్రెస్‌పార్టీని ఏకతాటిపై నిలబెట్టగలిగిన సత్తా, శక్తి భారతదేశంలో నెహ్రూ కుటుంబానికి ఉన్నదని సామాన్య మానవుడికి కూడా తెలుసు . కనుక ఆ కుటుంబం సేవలు దేశానికి

అవసరం అనే విషయం తెలిసి కాంగ్రెస్‌పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు, వర్కింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు కలిసి సోనియాగాంధీ గారిని పార్టీ అధ్యక్షురాలిగా చేసిన తరువాత 14 రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వున్న విషయం అందరికీ తెలుసు . భారతదేశంలో ఏ ఒక్కరు ఆమెను వ్యతిరేకించింది లేదు ., మహిళ, గృహిణిగా ఒక్కమాట పొల్లు పోకుండా, ఒక మాట అనలేని పరిస్థితిగా ఆమె ఉంటే, ఈ ముఖ్యమంత్రిగారు ఆమెను పట్టుకుని ఇంత అన్యాయంగా, అనైతికంగా కామెంట్ చేయడం దురదృష్టకరం . ఆయన అంటారు అధ్యక్షా, మా క్యాప్టెన్ ఇతరదేశాల నుండి వచ్చింది అంటారు .

( ఇంటరప్షన్స్ )

మా క్యాప్టెన్ ఇతరదేశాల నుండి వచ్చినా గడచిన నాలుగు దశాబ్దాల నుండి భారతీయ సభ్యసమాజం గర్వించదగిన విధంగా మా క్యాప్టెన్ ఉంది . మీకున్న క్యాప్టెన్ కేవలం వెన్నుపోటు క్యాప్టెన్ . మీకున్న క్యాప్టెన్ నూటికి నూరుపాళ్లు, నమ్ముకున్న ప్రతి ఒక్కరినీ ముంచివేశారు . మీ క్యాప్టెన్ రాజకీయాలలోకి తెచ్చిన రాజగోపాల నాయుడు దగ్గరనుండి, తనుకు పూర్తిగా రాజకీయాలు నేర్పిన కాంగ్రెస్‌పార్టీ నుండి, తన స్వంత మామను కూడా వెన్నుపోటు పొడిచిన ఘనకీర్తి మీ క్యాప్టెన్‌ది . ఇంతకంటే పనికిమాలిన క్యాప్టెన్ లేడు .

( ఇంటరప్షన్స్ )

CHAIRMAN: I am not allowing Sri Rajasekhara Reddy to speak.

( కాంగ్రెస్‌పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు )

సా. 5.50

( పోడియం వద్ద కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

చైర్మన్ : నాగేందర్, ఆల్‌రెడీ 10 నిమిషాలు టైమ్ ఇచ్చాను. ఇంకా ఎంతసేపు ? ముఖ్యమంత్రిగారు ఆయనను ఏమీ అనలేదు. ఆమె లీడర్‌షిప్‌ను ఎవరూ కాదని అనడం లేదు. మీరు అనవసరంగా కంగారు పడుతున్నారు. ఇంత ఇరిటేట్ అవవలసిన అవసరం లేదు. ఆవిడ పేరు తీసి ఏమీ అనలేదు.

( కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు )

శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డి : అధ్యక్షా, వారే చెప్పారు ముఖ్యమంత్రి గారు క్యాప్టెన్‌గా వుంటే గెలిచే వారని. కావాలంటే మీరు రికార్డ్స్ వెరిఫై చేయండి. దానిని పురస్కరించుకుని ఆయన క్యాప్టెన్ అని అన్నారు కాని, వారి పేరు ఎత్తలేదు. ఒకవేళ బయట దేశస్తురాలని అని వుంటే, అది వాస్తవమే, ఆమె ఇటలీ దేశస్తురాలు, ఇక్కడకు వచ్చారు. వారి నాయకత్వం కావాలంటే వారు పెట్టుకోవచ్చు. దానికి గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఏమో మాట్లాడుతున్నారు. నీచ పదజాలంతో మాట్లాడుతున్నారు.

వారి నాయకత్వం ఏ పాటిదో, వారి నాయకులు ఏ పాటి వారో, వారి చరిత్ర మనకందరికీ తెలుసు. ఏ విధంగా హైదరాబాదులో ఊచ కోత కోసింది, ఏ విధంగా రౌడీ రాజకీయాలను ప్రోత్సహించింది అందరికీ తెలుసు. ఏ విధంగా వారు వారి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల్ని దుయ్యబట్టింది, వారి సంస్కారం ఏమిటీ అనేది అందరికీ తెలుసు. వారి క్యాప్టెన్ గురించి వేరేగా

మాట్లాడలేదు, ముఖ్యమంత్రి గారు సోనియా గాంధీ గారి పేరు ఎక్కడా ఎత్తలేదు. ఒకటేసారి గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా వుంది. ఒకేసారి ఉవ్వెత్తున లేచారు. మీరే అన్నీ ఊహించుకుని మాట్లాడడం కరెక్ట్ కాదు.

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న విషయాన్ని మొత్తం ప్రపంచమంతా చూస్తూనే వుంది.

CHAIRMAN : There is no reason to be emotional.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : మా లీడర్‌ని మాట్లాడనివ్వకపోతే ముఖ్యమంత్రి గారిని కూడా మాట్లాడనివ్వం. ఆ విద్య మాకూ తెలుసు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మామూలు పరిస్థితులలో అయితే ఎమోషనల్ కావలసిన అవసరం మాకు ఎంతమాత్రమూ లేదు. కాని దయచేసి ఒకటే గమనించమని కోరుతున్నాను. అధికారంలో వుండడం కాదు ముఖ్యం. ఎవరు చేసిన త్యాగాలు వారితోపాటు, వారు అధికారంలో వున్నా లేకపోయినా వుంటాయి. ఈవాళ అడుగుతున్నాను. మొత్తం భారతదేశంలో రాజకీయాలకు సంబంధించిన కుటుంబాలలో ఇందిరాగాంధీ గారి కుటుంబం కంటే త్యాగాలు చేసిన ఘనకీర్తి ఎవరికి వుందని అడుగుతున్నాను.

చైర్మన్ : కాదని ఎవరూ అనడం లేదు. But there is no point in becoming emotional. He can say whatever he wants by not getting himself emotional. Rajasekhar Reddy garu, kindly speak on.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఈవాళ వారు చేసిన త్యాగాల పట్ల పెద్దఎత్తున అభిమానం వుంది. అటువంటి వారిని మా క్యాప్టెన్‌గా పెట్టుకోవడం, అటువంటి వారిని మా లీడర్‌గా పెట్టుకోవడం, ఆమెను సి.డబ్ల్యు.సి. అధ్యక్షురాలిగా పెట్టుకోవడం, లోక్‌సభలో మా నాయకురాలిగా పెట్టుకోవడం మాకు నిజంగా చాలా గర్వ కారణం. అటువంటి నాయకురాలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా ఈ దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళుతుందని చెప్పడంలో మేము ఎంతమాత్రమూ వెనుకాడము.

కాని, ఇక్కడ ఒక్క విషయాన్ని గమనించమని కోరుతున్నాను. మీ క్యాప్టెన్ వెన్నుపోటు రాజకీయలతో మొదలు పెట్టి, ఎప్పుడైనా, ఎక్కడైనా ఏ ఒక్క త్యాగమైనా చేసాడా అని అడుగుతున్నాను. త్యాగాల అంత దూరం వద్దు. కనీసం ప్రతిపక్ష పార్టీలో వున్నపుడు ఏ ఒక్క రోజైనా, ఏ ఇరిగేషన్ ప్రాజక్ట్ గురించైనా పోరాడాడా ? ఒక్క ఇరిగేషన్ ప్రాజక్ట్ కోసం ధర్నా చేసిన చరిత్ర వుందా ?

( మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

MADAM SPEAKER : Rajasekhar Reddy Garu, you are deviating from the subject.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఏ ఒక్క రోజైనా ఒక ప్రజా ఉద్యమంలో కాని, చలో అసెంబ్లీలో కాని పాల్గొన్న చరిత్ర వుందా ? మీ మామ దయతో వచ్చిన అధికారాన్ని, మామ వెనకాల నిలబడి ఏదో ఒక ర కంగా తరలించుకునిపోయిన ఘన కీర్తిని

సంపాదించుకున్నానే తప్ప మరొకటి కాదు. రాష్ట్రం మొత్తం కాదు, దేశం మొత్తంలో ఏ మామగారు, సొంత కూతుర్ని ఇచ్చిన అల్లుడిని ఇంత కంటే **★★ లేడని చెప్పడం మీరు చూసారా ? క్యాప్టెన్ ఇంత వెన్నుపోటు దారుడైతే .........

MADAM SPEAKER : No, I will not allow anything. How much time do you want to take ? మీకు డిబేట్ మీద రిప్లై అక్కర లేదా ? ఆయన చెప్పేది ఆయన చెప్పారు, మీరు చెప్పేది మీరు చెప్పారు. What is this ? This is not proper.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : అసలు గొడవను ఎవరు ఇనీషియేట్ చేసారో చూడండి. ఎవరు ఏ మాట అంటే గొడవ వచ్చిందో ఆలోచించండి. ఆయన ఏమి మాట్లాడారో మీరు రికార్డ్స్ చూడండి.

మేడమ్ స్పీకర్ : ప్లీజ్, కూర్చోండి, ఎంతసేపు మాట్లాడతారు ? టైమ్ అనేది ఒకటి వుండాలి కదా.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పరిపాలన ఏ విధంగా సాగుతోందనే విషయం అందరికీ తెలుసు. ప్రపంచ బ్యాంకు డిక్టేషన్స్ ప్రకారం సాగుతోంది పరిపాలన. ఈ రాష్ట్ర ప్రజల యొక్క మేలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదు. సాధారణ ప్రజలు అంటున్నారు, ఈ రాష్ట్ర ప్రభుత్వ అధినేతను ప్రపంచ బ్యాంకు జీతగాడని అంటున్నారు తప్ప మరొకటి కానే కాదు. ఈ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వాధినేత దగ్గర ఎవరికైనా ఇంటర్‌వ్యూస్ కావాలంటే విదేశాల నుంచి వచ్చిన ఏ ఒక్కరికైనా ఇంటర్‌వ్యూస్ దొరుకుతాయి కాని, శాసన సభ్యులకు, మంత్రులకూ ఇంటర్‌వ్యూస్ దొరికే పరిస్థితి లేదు. ఆఖరికి సుప్రీం కోర్టు కూడా నిర్ద్వందంగా సోనీయా గాంధీ గారి జాతీయతను గురించి చెబుతూ, ఆమె భారత జాతీయురాలని చెప్పిన తరువాత కూడా ప్రక్క నుంచి దెబ్బ తీసేటట్లు ఆమె గురించి తప్పుగా మాట్లాడడం ముఖ్యమంత్రికి తగదు, ముఖ్యమంత్రి పదవికి తగదు. Therefore, I would urge upon the Chief Minister to kindly withdraw his remarks........
సా.6.00

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, నేషనల్ గేమ్స్ గురించి రాజశేఖరరెడ్డి గారు మాట్లాడిన దానికి సమాధానంగా, వారి క్యాప్టెన్ గురించి మాట్లాడారు.

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్ :- సర్కాస్టిక్‌గా మాట్లాడారు.

SHRI Y. RAMAKRISHNUDU : It is not at all sarcastic. It is not at all true. సోనియా గాంధీ గారు ఇటలీ దేశం నండి వచ్చారు. రాజ్యాంగ ప్రకారంగా సిటిజన్ షిప్ రెండు రకాలుగా ఉంటుంది. ఆర్టికల్ 5 క్రింద, దేశంలో పుట్టిన వారికి సిటిజన్ షిప్ వస్తుంది. బయట నుండి వచ్చిన వారికి ఆర్టికల్ 11 ప్రకారంగా అవార్డ్ చేస్తారు. పార్లమెంట్ సపరేట్‌గా ఒక చట్టాన్ని తయారు చేసింది. సోనియా గాంధీ గారు ఇటలీ దేశం నుండి రాలేదా. Is it not a fact. దాని గురించి చెపితే ఇంత రాద్ధాంతం చేస్తే ఎట్లా. రాష్ట్రంలో వారి పార్టీ గురించి అందరికి తెలుసు. ఈయన ఒకటంటే, ఎమ్.ఎస్.ఆర్. ఒకటంటారు. ఎమ్.ఎస్.ఆర్. ఒకటంటే మైసూరారెడ్డి గారు ఒకటి అంటారు. బహుశా ఇక్కడ జరుగుతున్న దానికి ఏదో రకంగా ఎదుటి వారిపై బురద చల్లి, తన స్థానాన్ని దక్కించుకొవడమే తప్ప మరొకటి కాదు. ఈ విధంగా ఇక్కడ ఆయన మాట్లాడలేదనుకోండి, వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు మాట్లాడలేదని అక్కడికి మెసేజ్ వెళ్లిపోతుంది. అక్కడ స్థానాన్ని రక్షించుకోడానికి, మెప్పు పొందడానికి చేసే ప్రయత్నంలో,

** Expunged as ordered by the Chair.

ఇక్కడ ఎదుటివారిపై బురద చల్లాల్సిన పని లేదు. ముఖ్యమంత్రి గారు వాస్తవాలు మాట్లాడారు. ఆవిడ ఇటలీ నుండి వచ్చారు. మీకిష్టమౌతోంది కాబట్టి భుజాలపైన మోసుకొంటున్నారు. మీరు భుజాలపై మోసుకొంటే మాకభ్యంతరం లేదు.

(అంతరాయం)

రాజశేఖరరెడ్డి గార్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇంతకు ముందు వారు మాట్లాడుతున్న ధోరణిలో ఒక పదం వాడారు. I request personally, Rajasekhar Reddy Garu to withdraw that word.

MADAM SPEAKER: I am expunging it from the record.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ :- అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఆయన మా పార్టీ గురించి, మా పార్టీ ప్రెసిడెంట్ గురించి మాట్లాడారు.

మేడమ్ స్పీకర్ :- నేను అవకాశం ఇవ్వను. మీకు రిప్లయి అక్కరలేకపోతే ఎట్లా? What is this? I will adjourn the House.

శ్రీ డి.శ్రీనివాస్ (నిజామబాద్):- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :-చాలా ముఖ్యమైన విషయాలపై క్లారిఫికేషన్స్ కావాలని సభ్యులు కోరారు. ఉదయం మైసూరారెడ్డి గారు కూడా క్లారిఫికేషన్ కావాలని అన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నేను చెప్పిన దానికి అంత రియాక్ట్ కావాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదు. సోనియా గాంధీ గారు ఇటలి నుండి వచ్చారని దేశం మొత్తంకి తెలుసు. అనవసరంగా రియాక్ట్ అవుతున్నారు.

(అంతరాయం)

( కొంత మంది కాంగ్రెస్ శాసనసభ్యులు పోడియం వద్దకు వెళ్లారు )

మేడమ్ స్పీకర్ :- ఇంతకు ముందు వై.ఎస్.రాజశేఖరరెడ్డి గార్కి మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. వారు మాట్లాడారు. I will not allow anybody. స్పీకర్‌పై మోటీవ్స్ అట్రిబ్యూట్ చేస్తే I will not agree. I will go to the agenda.

సా. 6.10

( అంతరాయం )

నేను వారికి అవకాశం ఇచ్చాను. మీరు ఇలా మాట్లాడితే ఎలా? లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు నేను అవకాశం ఇచ్చాను. రికార్డ్స్ అన్నీ వెరిఫై చేస్తాను. చేసి ఎక్కడైనా అన్ పార్లమెంటరీ వుంటటే వాటిని రికార్డుల నుంచి తొలగిస్తాను. రెఫర్ చేసిన తర్వాతనే ఎక్స్‌పంజ్ చేస్తాను. నన్ను వెరిఫై చేయనీయండి . మీ మీ సీట్లలో మీరు కూర్చోండి. హౌస్ అడ్జర్న్ చేయమంటే చేయను.

మీకు క్లారిఫికేషన్స్ అవసరం లేదా? ముఖ్యమైన సమస్యలు, ఇష్యూలు చాలా ఉన్నాయి. ముఖ్య మంత్రి గారు క్లారిఫికేషన్స్ ఇస్తారు. మీరు ఇలా చేస్తే ఎలాగండీ? మీ మీ సీట్లలో కూర్చోండి.

మీ పద్ధతి కరెక్ట్ కాదు. పోడియం వద్దకు వచ్చి మళ్లీ వారికి అవకాశం కావాలంటే అది కరెక్ట్ కాదు. నేను ఆల్ రెడీ వారికి ఇంతకు ముందు అవకాశం ఇచ్చాను.

( అంతరాయం )

శ్రీ కె.చంద్ర శేఖర్ రావు :- అధ్యక్షా, ఇప్పుడు సి.ఎల్.పి. డెప్యూటీ లీడర్ శ్రీనివాస్ గారు మా పార్టీ మీద ఆస్పర్షన్స్ వున్నాయి. నాకు ఒక నిమిషం టైము ఇవ్వండి అంటున్నారు. దానికి ఇంత రభస ఎందుకండీ?

రామకృష్ణుడు గారు మాట్లాడినప్పుడు వారి ప్రెసిడెంట్ మీద , పార్టీ మీద ఆస్పర్షన్స్ ఉన్నాయి. డెప్యూటీ లీడరు గారి రిక్వెస్ట్ ప్రకారం మీరు అవకాశం ఇచ్చినట్లైతే వారు చెప్పవలసింది చెబుతారు కదా? ఆ విధంగా సమస్య పరిష్కారం అవుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు కొన్ని ఇబ్బందులు వున్నాయి. ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ వాళ్ల లీడరు గురించి మాట్లాడితే వాళ్లు ప్రొటెస్ట్ చేశారు. ఆ విధంగా మేము ప్రొటెస్ట్ చేయకపోతే బాగులేదని వారికి అనుమానం వుంది. కాబట్టి వారికి కూడా ఒక నిముషం అవకాశం ఇవ్వండి సరిపోతుంది.

( ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ పోడియం నుంచి వెళ్లి తమ తమ సీట్లలో కూర్చున్నారు )

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, గవర్నర్స్ ఎడ్రస్ పైన డిస్కషన్ జరుపుతూ, నిన్నటి రోజున రాజశేఖర్ రెడ్డి గారు ఒక కామెంట్ చేశారు. In my view, it was a compliment to the Chief Minister. ఏమి కామెంట్ చేశారంటేముఖ్య మంత్రి గారు బిసిసిఐ ఛైర్మన్ ఐతే మన రాష్ట్రంలో వరల్డ్ కప్ ఆట ఆడే అవకాశం వస్తుంది, దేశానికి కప్ వస్తుంది అన్నారు. I take it as a very big compliment to the Chief Minister. దానికి వారు రియాక్ట్ అయ్యారు.

సోనియా గాంధీ గారిని దృష్టిలో పెట్టుకుని కాప్టెన్ అనే భావంతో వారు ఏదైతే కామెంట్ చేశారో దానిని గురించి వారి విజ్ఞతకు వదలి వేస్తున్నాము. ఐతే ఒక విషయం చెబుతాను. మా కాప్టెన్ మూడు రాష్ట్రాల నుంచి స్కోరును ఈ రోజు 15 రాష్ట్రాలకు పెంచారు. అతి త్వరలో ఆంధ్ర ప్రదేశ్ కూడా అందులో కలవబోతోంది , దేశం కూడా ఇంక్లూడ్ కాబోతున్నది. మన ముఖ్య మంత్రి గారు కావాలంటే మా రాజశేఖర్ రెడ్డి గారు అన్న మాటలు విత్ డ్రా చేసుకుంటారు. మరి నేను ఆయనను సోనియా గాంధీ గారి గురించి అన్న మాటలను విత్ డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

( అంతరాయం )

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I want to make a submission to you. My friend's und erstanding is some thing slightly different from my understanding. No doubt, the Leader of the Opposition said that if the Chief Minister becomes the Chairman of B.C.C.I. (Board of Cricket Control of India) we will get the World Cup. But he has also mentioned another thing. He mentioned that the Chief Minister will get two Pakisthanis, one fellow from another country and probably he will get two Indians and all that. And then we will win the World Cup. This is what he said

In the Constitution of India,we have two types of citizenships viz., one under Article 5 and another Article 11. I will read the same so that you will not misunderstand it.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I want to make a submission to you. My friend's und erstanding is some thing slightly different from my understanding. No doubt, the Leader of the Opposition said that if the Chief Minister becomes the Chairman of B.C.C.I. (Board of Cricket Control of India) we will get the World Cup. But he has also mentioned another thing. He mentioned that the Chief Minister will get two Pakisthanis, one fellow from another country and probably he will get two Indians and all that. And then we will win the World Cup. This is what he said

In the Constitution of India,we have two types of citizenships viz., one under Article 5 and another Article 11. I will read the same so that you will not misunderstand it.

" The citizenship at the commencement of the Constitution, at the commencement of the Constitution, every person who has his domicile in the territory of India and ;

(a) who was born in the territory of India, or;

(b) either of whose parents were born in the territory of India; one or both, or;

(c) who has been ordinarily residents in the territory of India for not less than five years immediately preceding such commencement shall be a citizen of India. " This is about Article 5.

MADAM SPEAKER: The Legislative Affairs Minister has already told about the same.

SRI P. ASHOK GAJAPATHI RAJU: In respect of Article 11 -- " any foreign born person can apply and acquire citizenship of India. " They are citizens with equal rights but definitely not born in India and neither of their parents born in India.

They also took objection to people who are born under Article 5 and winning National Games on behalf of Andhra Pradesh. If you look at the whole thing, their concept of citizenship itself is very, very meddled. Through you, I want to bring this to the notice of this august House.

.

సా.6.20

( అంతరాయం)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఒకసారి డిబేట్ మీరు చూడండి. నిన్న వారు పాసింగ్ రిమార్క్స్ చేశారు. ముఖ్యమంత్రిగారు డెవలప్‌మెంటు యాక్టివిటిస్ పై మాట్లాడుతూ, నేషనల్ గేమ్స్ కు సంబంధించిన సబ్జెక్టు వచ్చినప్పుడు వారు (కాంగ్రెస్) ఏవిధంగా సర్కాసిస్టుగా మాట్లాడతారో మా గురించి అంటూ 'మీకెప్టెన్' అని అన్నారు. స్పోర్టివ్‌గా డిబేటు జరుగుతూ వుంది . దానికి ఏదో రాద్ధాంతం చేసి అనేక విషయాల మీద తిట్టుకుంటూ పర్సనల్‌గా ఎటాక్ వారు చేశారు.

(అంతరాయం)

ఒ.కె. డిబేట్ చేద్దాము. ఇంతకు ముందు మా మినిష్టర్లు చెప్పినట్లుగా వారికి తెలియదా? She is an Italian, she is born in Italy. Everybody knows it. దాంట్లో పొరపాటు ఏమి వుంది. ఇందిరాగాంధీ దేశానికి ప్రధాన మంత్రిగా చేశారు. మాకు ఏమి అభ్యంతరం లేదు. ఆ తరువాత రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రి పదవి నిర్వహించారు. వారుకూడా దేశానికి త్యాగం చేశారు. అయితే ఈవిడ కోడలిగా వచ్చింది. ఎవరికి అభ్యంతరం లేదు. వచ్చిన తరువాత ఇక్కడ సిటిజిన్‌షిప్ తీసుకున్నారు. ఆవిడ ఎప్పుడు సిటిజన్ షిప్ తీసుకొన్నది మీకు కరెక్టుగా తెలుసో తెలియదో నేను డేట్సుతో సహా మీకు ఇవ్వమంటే ఇస్తాను. రాజీవ్ గాంధీ గారు ప్రధాన మంత్రి అయిన తరువాత అక్కడ కూడా ఆమెయొక్క ఇంటెన్‌షన్ నేను చెప్పదల్చుకోలేదు. ఏదైనా సరే సిటిజన్‌షిప్ తీసుకున్నారు. వారు తరువాత చాలా గొప్ప పని చేశారని, ఏకంగా ఏఐసిసి లో తీర్మానం చేసి, ఈమె తప్ప మాకు దిక్కులేదని, మేము పెట్టుకున్నామని వారు అంటున్నారు. అది మీ గొప్పతనంగా చెప్పుకుంటున్నారు, అలా చెప్పుకొంటే మాకు ఏమి అభ్యంతరమేమీ లేదు. వీళ్ల ధోరణి చూస్తే ఎట్లావుంది అంటే, బ్రిటీష్ వాళ్లు ఈ దేశానికి వచ్చినప్పుడు ఈ దేశ సంస్థానాదీశులందరు కూడా వాళ్లయొక్క సంస్థానాలను కాపాడుకోడానికి, వాళ్ల ఆస్థులు, సంస్థానాలను జాగ్రత్తగా కాపాడుకోడానికి బ్రిటీషర్సుకు దాసోహం అన్నారు. నెత్తిన ఎక్కించుకొని ఈ దేశ స్వాతంత్ర్యాన్ని, గౌరవాన్ని ఎవిధంగా మట్టిపాలు చేశారో అదే పద్దతిలో వీళ్ల ధోరణిలు ఉన్నాయి. వీళ్ల అధికారం కోసం, రాజశేఖరరెడ్డిగారికి ఇంకా అధికారం కావాలి, ఆయన అక్కడే ఉండాలి, సోనియా గాంధీ మెప్పులో ఉండాలి అంటే, ఆయన్ను పొగుడుకోమనండి, కాని ఈ సభలో కూర్చొని ఎదో గొప్ప పని చేస్తున్నట్టు ఎవరినో పట్టుకొని వాళ్లు మోసుకుంటూ ఈ దేశం పైన ఆమెను రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందుకు మేము అబ్జెక్షన్ చెబుతున్నాము. ఈదేశానికి ఆమెను ప్రధాన మంత్రి చేయాలనే ప్రయత్నం చేస్తున్నారో దాన్ని మేము అబ్జెక్ట్‌చేస్తున్నాము.

ఈ దేశంలో వంద కోట్ల భారతీయలు ఉన్నారు, సిగ్గుతో తలవంచుకోవాలి. ఆమెకు కనీసం ఈ దేశ పరిస్థితులు తెలియవు, భాష తెలియదు, సంస్కృతి తెలియదు, ఒకరు రాసి ఇస్తే తప్ప చదవడం కూడా రాదు. ఆ విధంగా మీరు ఒక కాగితం రాసి ఇస్తే చదివేటటువంటి వ్యక్తిని, మీరు నాయకురాలిగా పెట్టుకున్నారు. ఆ విధంగా దిక్కుమాలిన వాళ్లు మాకు అనవసరం. కాని ఈ దేశ ప్రధాన మంత్రి, ఈ దేశానికి నాయకత్వం వహిస్తారంటే మేము ఎవ్వరం కూడా ఒప్పుకోవడానికి సిద్దంగా లేము. భారత ప్రజలు సిద్దంగా లేరు. ఆంధ్రప్రదేశ్ సంగతి అయితే దేవుడు ఎరుగు, ఆ విషయాన్ని మర్చిపోవద్దని మీకు తెలియచేస్తున్నాను. మీలాంటి వాళ్ల వల్ల, మీ పార్టీ భుస్థాపితం కావచ్చు. ఆమె ఏనాటికి ఈ దేశానికి ప్రధాన మంత్రి అయ్యే ప్రసక్తేలేదన్న సంగతిని మీరు మర్చిపోవద్దు అని తెలియచేసుకుంటున్నాను. మీరు మోయండి, మీరు పాలేరుగా కండి, మీరు ఆమెను భుజాన ఎత్తుకొని ఊరేగించండి మాకు అభ్యంతరం లేదు. కాని ఆమెతో మా నాయకుడ్ని పోల్చడమే మాకు అభ్యంతరకరం అని చెప్పి మీకు మరొకసారి గుర్తు చేస్తావున్నాను.

SRI D. SRINIVAS: How are you allowing him, Madam?

**( At this juncture, the Hon'ble Members belonging to the congress party rushed in to the Well of the House. )**

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇంతకుముందే చంద్రశేఖరరావుగారు చెప్పారు. ఒక విషయం మనం గమనించాలి గవర్నర్ ప్రసంగానికి సంబంధించిన ధన్యవాదాలతో అభినందించడం, కాంగ్రేసు వారి వైపు నుంచి వచ్చిన తరువాత దానిని సమాప్తి చేయడం అన్న అనవాయితీతో వస్తున్నది.

(అంతరాయం)

సా.6.30

(ఈ సందర్భంగా కాంగ్రెస సభ్యులు ''సోనియాగాంధీ నాయకత్వం వర్థిల్లాలి'', ''వెన్నుపోటు రాజకీయాలు నశించాలి'',''అధికార దుర్వినియోగం నశించాలి'', ''బియ్యం దొంగలు నశించాలి'',
''నీరు-మీరు, దోపిడి-దోపిడి'' అని నినాదాలు చేశారు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సభ ఎవరి జాగీరు కాదు. సభ మీ నాయకుని సొమ్ము కాదు. శ్రీనివాస్ మాట్లాడుతుంటే రెండు నిమిషాల్లో ఆపేశారు. ఒక మంత్రి కాదు ఇద్దరు మంత్రులు మాట్లాడారు. హోంమినిస్టర్ రెచ్చగొడతాడా? ఇమ్మీడియెట్‌గా ఆయనపై కేసు పెట్టాలి. He is liable to be penalised. హోంమినిస్టర్ అంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడతాడండీ? హోంమినిస్టర్ ఇంత బాధ్యత లేకుండా ఉంటే ఎట్లా? He is liable to be penalised. వీరందరూ మంత్రులెట్లా అయ్యారో నాకర్థంకావటంలేదు.

శ్రీ పై. రామకృష్ణుడు: ముఖ్యమంత్రిగారు చెప్పినదానికి రాజశేఖరరెడ్డి 40 నిమిషాలసేపు మాట్లాడారు. వారు మాట్లాడిన దానిమీద నేను మాట్లాడాను, హోంమినిస్టర్‌గారు మాట్లాడారు. ఫర్‌దర్‌గా ఎక్స్‌టెండ్ చేయటం మంచిది కాదు. దయచేసి మెంబర్స్ అందరూ కూర్చోండి. గవర్నర్స్ అడ్రస్ మీద రిప్లై కంప్లీట్ అవుతుంది. ఇప్పటికే 6.35 అయినది. ఇంతకంటే ఏమి కావాలో అర్థంకావటంలేదు. ''కాంగ్రెస్‌పార్టీ ఐక్యత వర్థిల్లాలి'' అని స్లోగన్స్ ఇస్తున్నారంటే it indicates that there is no unity in Congress. ఏదిఏమైనప్పటికీ we have to complete the rest of the agenda. I personally request the Hon'ble Members to resume their seats and allow the Chief Minister to reply.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, జరిగిన చర్చ మీద .......................

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: అధ్యక్షా, ..................

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను అప్పీలు చేస్తున్నాను. శ్రీనివాస్‌గారు మాట్లాడతామని అంటున్నారు. మీరు వెళ్లి కూర్చుంటే శ్రీనివాస్‌గారు మాట్లాడతారు. మీ డెప్యూటి లీడర్ మాట్లాడినా వినటానికి మీకు ఓపిక లేకపోతే మేమేమి చేయలేము. మాకేమి అబ్జక్షన్ లేదు. అనవసరంగా హౌస్‌ను స్టాల్‌చేయవద్దు. మీ డెప్యూటి లీడర్‌ను చెప్పమనండి. డెఫినెట్‌గా వారిని చెప్పమనండి.

( ఈ సందర్భంగా వెల్‌లో ఉన్న శ్రీ ఎన్. దివాకరరావు, మరికొందరు కాంగ్రెస్ శాసనసభ్యులు ''ఆ వర్డ్ విత్‌డ్రా చేసుకోమనండి'' అని నినాదాలు చేశారు)

ఏమి మాట్లాడతారు మీరంతా? లీడర్ ఆఫ్ ది హౌస్‌గా నేను అప్పీలు చేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. మాట్లాడటానికి వారి డెప్యూటి లీడర్ లేచారు. వారి లీడర్‌ను చెప్పమనండి, వారి డెప్యూటి లీడర్‌ను చెప్పమనండి. అంతేగాని హౌస్‌ను స్టాల్ చేయటం మంచిది కాదు.

శ్రీ ఎన్. దివాకరరావు: ఒక మహిళగురించి ఇష్టం వచ్చినట్లు ఎట్లా మాట్లాడతారు? మైక్ ఉంటే ఆవిధంగా మాట్లాడతారా?

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. రెండు నియోజకవర్గాల ప్రజలు ఆమెను ఎన్నుకున్నారు.

(డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి, శ్రీ డి. శ్రీనివాస్‌ల కోరికపై కాంగ్రెస్ గౌరవసభ్యులందరూ తమతమ సీట్లలో ఆసీనులయ్యారు)

శ్రీ నోముల నరసింహయ్య: పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MADAM SPEAKER: Under what rule?

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, Rules 17, 18 and 19 of our Rules are very clear. గవర్నర్స్ అడ్రస్‌పై ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించి మనం మాట్లాడేప్పుడు విధానాలకు మాట్లాడుకోవటం మంచిది కాని వ్యక్తిగత దూషణలు దురదృష్టకరం.

సా. 6.40

అధ్యక్షా, ఈ చర్చ సందర్భంలో వ్యక్తిగత దూషణలు, విమర్శలు చోటుచేసుకోవడం దురదృష్టకరం . కాబట్టి ఆ విషయాలను వదిలేసి మన డిబేటును కొనసాగించవలసిన అవసరం వుందని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా నేను మాట్లాడుతున్నప్పుడు ఎవరిని దూషించకుండా మా లీడరు గారు సీ.ఎం గారిపై చేసిన కాంప్లిమెంటును రిఫర్ చేశాను. దానికి జవాబు ఇచ్చారు. The issue was closed. తరువాత రెవెన్యూ మినిస్టరు గారు constitution నురెఫర్ చేస్తూ మాట్లాడారు. అంతకుముందే ఫైనాన్స్ మినిస్టరు గారు ఆ వ్యవహారం చేశారు. అప్పటికే ఆ issue close అయిపోయింది. మా కెప్టెన్ అనుకోండి, మా నాయకురాలు అనుకోండి శ్రీమతి సోనియాగాంధి గారి గురించి వారు చేసిన కామెంటుకు జవాబు ఇచ్చాను. Issue was closed with that. అప్పుడు నేను ముఖ్యమంత్రి గారికి రిక్వెస్టు కూడా చేశాను. ఒక వేళ మా లీడరు BCCI ఛైర్మన్‌షిప్ గురించి మాట్లాడి వుంటే విత్‌డ్రా చేసుకుంటారు. మీరు కూడా సోనియాగాంధి గారి గురించి మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకోమని చెప్పాను. ఇంతలో.... all of a sudden....హోమ్ మినిస్టర్ గారు లేచి మాట్లాడడం మొదలుపెట్టారు. మేము మాట్లాడతున్నప్పుడు మైకులు కట్ అవుతాయి. మాకు మాట్లాడడానికి అవకాశమివ్వరు. కాని మినిస్టర్లు లేచేటప్పటికి మైకులు వచ్చేస్తాయి. అప్పుడు హోం మినిస్టరు గారు ఈ దేశ ప్రతిపక్ష నాయకురాలి గురించి, అందునా ఒక స్త్రీ అన్న విషయం కూడా మరిచిపోయి అంత నిర్దాక్షిణ్యంగా మాట్లాడడం సమంజసం కాదు. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డరును కాపాడవలసిన హోం మినిస్టరు గారే అసెంబ్లీలో ఆవిధంగా ప్రొవొకేటివ్‌గా మాట్లాడి రెచ్చగొట్టడం ఎంతవరకూ న్యాయమో ఆలోచించాలి. ఒక స్త్రీగురించి అంత నిర్దాక్షిణ్యంగా, అమానుషంగా, మానవత్వం లేకుండా మాట్లాడడం మంచిది కాదు. ఆమె ఒక స్త్రీ మాత్రమే కాదు. ఒక శక్తి. లక్షలాది, కోట్లాది మంది ప్రజలు ఆమె నాయకత్వాన్ని ఆదరించడం చూసి తెలుగుదేశం పార్టీ వారు బిజేపి వారు భయంతో దద్దరిల్లిపోతున్నారు. మా నాయకురాలి గురించి నిర్దాక్షిణ్యంగా అమానుషంగా మాట్లాడినందుకు హోం మినిస్టరు గారు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను. ఆయన క్షమాపణ చెప్పేంతవరకూ మేము ఊరుకోము.

(ఈ దశలో కొంతమంది కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియమ్‌వద్దకు వెళ్లి " హోమ్ మినిస్టర్ రాజీనామా చేయాలి....."

" హోమ్ మినిస్టర్ రాజీనామా చేయాలి....." అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, శ్రీనివాస్ గారు మాట్లాడుతూ వారి నాయకురాలిని చూసి మేము దద్దదిరిల్లిపోయామని బెదిరిపోయామని చెప్పారు. అందుకే వారి పార్టీ వారు కలకత్తాలో ఏమి మాట్లాడారు, అ తరువాత మళ్లీ ఢిల్లీలో ఏం మాట్లాడారో ఒకసారి గుర్తుచేసుకుంటే బాగుంటుంది. వాళ్లు పార్టీ వాళ్లే తాము అలా చేయబట్టే బిజేపి కి పరువు పెరుగుతుందని ఒకరికొకరు మాట్లాడుకున్నారు.అంటే కాంగ్రెస్ పార్టీ వాళ్ల పనుల వల్లే బీజేపీకి పరువు పెరుగుతున్నదని అనుకుంటున్నారు. అయితే బిజేపికి స్వంత సిద్ధాంతాలవల్ల, స్వంత బలం వల్లనే పరువు పెరుగుతుంది కాని, వారి వల్ల కాదు. గుజరాత్‌లో ఎన్నికల రిజల్ట్స్ వచ్చిన తరువాత కూడా వారికి ఇంకా స్పృహ రాకపోతే మేము ఏం చేస్తాము? ఈ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించారు. అటువంటిది ఈ దేశంలో ఎవరూ పనికి రానట్లు, ఎవరూ లేనట్లు ఒక విదేశానికి చెందిన వనితను ప్రధాన మంత్రిగా అంగీకరించడానికి ఈ దేశప్రజలు ఎప్పుడూ సిద్ధంగా లేరు. అలా చేసినట్లయితే ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన వారి ఆత్మలకు క్షోభ కలుగుతుంది. వారి పార్టీ వారైన శరద్ పవార్ సంగ్మా గారలు ఆ పార్టీని ఎందుకు వదిలిపెట్టి వెళ్లారు? ఒక విదేశస్తురాలు ప్రధానమంత్రి కావడానికి వీలులేదనే ఉద్దేశ్యంతో ఆ విధంగా చేశారు. మీకు అంతగా ఎవరూ లేకుంటే మీ నాయకురాలుగా మీ నెత్తినపెట్టుకోండి. అంతేకాని, వంద కోట్ల జనాభా వున్న మన దేశంలో ఇంకెవరూ దొరకనట్లు ఒక విదేశస్తురాలిని తీసుకువచ్చి ప్రైం మినిస్టరుగా ప్రజల నెత్తిన రుద్దడానికి మీకు హక్కు లేదు. ఇప్పటికే మనం రెండు వందల సంవత్సరాలు విదేశీ పాలనలో గడిపి వారిని తరిమి కొట్టడం జరిగింది. అలాంటిది ఈ దేశంలో ఎవరూ లేనట్లు ఒక విదేశస్తురాలిని అరువు తెచ్చుకొని ప్రైం మినిస్టరుగా చేయవలసిన దుస్థితి ఈ దేశ ప్రజలకు పట్టలేదు. వాళ్లయితే పాకిస్తాన్ నుండి ఆటగాళ్లను తీసుకువచ్చి ఆడించారని విమర్శిస్తున్నారు. వాళ్లు మాత్రం ఒక విదేశస్తురాలిని ప్రైమ్ మినిస్టర్‌గా తీసుకురావడానికి ప్రయత్నాలు చేయవచ్చా?

(అంతరాయం )

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు కొంతమంది స్పీకర్ పోడియమ్ దగ్గరకు వెళ్లి ''పెట్రోల్ బంకుల దొంగలు నశించాలి" ''భార్యల పేరు మీద పెట్రోల్ బంకులను పొందిన దొంగలు నశించాలి'' అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా మనం చర్చించవలసిన విషయాలు ఏమిటి? చర్చిస్తున్న అంశాలేమిటి? ఒకరినొకరు బురద జల్లుకునే విషయాలు చర్చిస్తూ సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. సభను పక్కదోవ పట్టిస్తున్నారు. ఈనాడు రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులున్నాయి. మనుషులు తాగడానికి నీరు లేదు. పశువులు తాగడానికి నీరు లేదు. వాటికి మేత కరువైంది. రాష్ట్రంలో ఇంకా ఎన్నో సమస్యలున్నాయి. అలాంటి అత్యవసర విషయాలమీద శ్రద్ధ పెట్టకుండా సభా చర్చలను పక్కదారి పట్టిస్తున్నారు. విలువైన సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా దీనిని ఇంతటితో ముగించడం మంచిది. సభలో ఇంతకుముందు జరిగినవాదప్రతివాదాల సందర్భంగా చోటు చేసుకున్న సంభాషణలవిషయానికి వస్తే హోం మినిస్టరు గారు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్య మంత్రిగారు, ఇంద్రసేనా రెడ్డి గారు ఇంతకు ముందు సభలో మాట్లాడిన మాటలన్నిటినీ తొలగించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్: మేడమ్ స్పీకర్, ఒక నిమిషం మాట్లాడడానికి అవకాశమివ్వండి. అమ్మా, ఒక సారి మైకు ఇవ్వమ్మా, ప్లీజ్.................

(ఈ సందర్భంగా శ్రీ డి. నాగేందర్ మైక్‌ను విరిచారు)

MADAM SPEAKER: The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 6.49 P.M.)

(సభ తిరిగి గం.7.47 ని.లకు సమావేశమైంది )
(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, ఐఎస్ఐ ఏజంట్ ఎల్.కె. అద్వానీ డౌన్, డౌన్ అని నినాదాలు చేశారు. )

(అనంతరం బి.జె.పి. సభ్యులు భారత్ మాతాకి జై అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మెంబర్స్‌ను అప్పీల్ చేస్తున్నాను. వాళ్ల లీడర్ ఎవరైతే వున్నారో ఆయనను మాట్లాడమనండి. ఈవిధంగా హౌస్ ఆర్డర్‌లో లేకుండా వుండడం మంచిది కాదు. వాళ్ల అభిప్రాయం ఏమిటో చెప్పమనండి, అది ప్రజలకు వెళుతుంది. ప్రజలు కూడా ఆలోచిస్తారు. I appeal to all the Hon'ble Members to maintain dignity. హౌస్‌లో ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడం కరెక్ట్ కాదు. హౌస్ నడవడానికి దయచేసి అందరూ సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు)ః హౌస్‌లో లేనటువంటి వారి గురించి ఆవిధంగా మాట్లాడడం ఎంతవరకు సబబు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను కాంగ్రెస్ పార్టీ లీడర్‌ను, డెప్యూటీ లీడర్‌ను కోరుతున్నాను. వాళ్ల అభిప్రాయం చెప్పమనండి. వాళ్లు ఏమి చెప్పదలుచుకున్నారో చెప్పమనండి, తర్వాత డిస్కస్ చేయవచ్చు .

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు వుయ్ డిమాండ్ అపాలజీ ఫ్రమ్ హోం మినిస్టర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.)
రా.7.50

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః సభలో జరిగిన విషయాలన్నీ తెలుసు. గవర్నరు ప్రసంగంపై చర్చకు మా పార్టీ వ్యతిరేకం కాదు. కేవలం హోం మంత్రిగారు మాట్లాడిన దానిమీద మా అభ్యంతరం, మా పార్టీకి సంబంధించిన లీడర్ ఈ హౌజ్‌లో లేరు.......

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టుకొని మాట్లాడితే గౌరవంగా ఉంటుంది. మీ మెంబర్స్‌ను ఆర్డర్‌లో పెట్టుకొని మాట్లాడండి. అప్పాలజీ అడగడం వరకుఓ.కె., కాని సభ ఇలా వున్నప్పుడు వేరే మాటలు చెప్పడం కరెక్ట్ కాదు....

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

కాంగ్రెస్ సభ్యులు ః మీరు ఎట్లా మాట్లాడారు?.....

డా. ఎం .వి. మైసూరారెడ్డి ః లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడిన తరువాత నేను మాట్లాడవద్దంటే ఎట్లా? పజలచే ఎన్నుకోబడిన వ్యక్తి, నార్త్ ఇండియానుంచి, సౌత్ ఇండియానుంచి – రెండు చోట్లనుంచి పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికలలో నిలబడి గెలిచిన వ్యక్తి, ప్రజలు ఒప్పుకొన్న వ్యక్తి ఆమె. ఈ సభలో లేని అలాంటి వ్యక్తిని గురించి ఆమెను దూషించే విధంగా హోం మినిస్టరుగారు మాట్లాడడం చాలా అవమానకరం . సీనియర్ మంత్రి అయివుండి సభా గౌరవాన్ని కూడా పాటించకుండా మర్యాద లేకుండా మాట్లాడారు. ఆయనను ఈ సభకు క్షమాపణ చెప్పమనండి. .

శ్రీ వై. రామకృష్ణుడు ః మనకు సాంప్రదాయాలు ఉన్నాయి, రూల్స్ ఉన్నాయి. లీడర్ ఆఫ్ ది హౌజ్ లేచి చాలా జనరస్‌గా లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఏదైనా వుంటే చెప్పవచ్చునని చెప్పడం జరిగింది. అందువల్ల అపొజిషన్ లీడర్‌గారు కూడా జనరస్‌గా ముందుకువచ్చి మా ఫీలింగ్స్ ఇవి అని చెపితే బాగుంటుంది. ముందు వారి మెంబర్స్‌ను కూర్చోబెట్టి లీడర్ లేచి మా ఫీలింగ్స్ ఇట్లా వున్నాయని చెపితే బాగుంటుంది. అంతేకాని ఇలా వయలేట్ చేయడం మంచిది కాదు. వారి లీడర్ లేచి ఏం చెపుతారో

చెప్పిన తరువాత దానిమీద మా ఒపీనియన్ కూడా చెపుతాం . మా ఒపీనియన్ కూడా చెప్పిన తరువాత హౌజ్‌ను రన్ చేయడానికి అందరం కృషిచేయాలి. హౌజ్‌ను రన్ చేయడంలో ఒక్కొక్కసారి డెడ్‌లాక్ ఏర్పడినప్పుడు హౌజ్‌ను రన్ చేసుకొనడానికి ఒక సిస్టం వుంటుంది. మేము అప్పీల్ చేసినా కూడా అపొజిషన్ లీడర్ కామ్‌గా కూర్చోవడం చరిత్రలో ఎక్కడా లేదు. Therefore, through you, I would like to appeal to Sri Rajasekhar Reddy Garu, to kindly react on this issue. Let him express his opinion. మిగతా లీడర్స్ కూడా మాట్లాడవచ్చు.

( Congress Party Members, who were standing
at the podium raised the slogun " Let him
apologize first. Then only we can discuss other things")

శ్రీ వై. రామకృష్ణుడు : హోం మినిస్టరుగారు మాట్లాడిన దానిమీద క్షమాపణ చెప్పాలని అడుగుతున్నారు. If that is the stand taken by the Members of the Congress Party, దీనిపై మేము స్పందించేముందు రాజశేఖర్‌రెడ్డిగారిని క్షమాపణ చెప్పాలని అడుగుతున్నాము. ఎందుకంటే వారు మాట్లాడుతూ 'వరల్డ్ బ్యాంక్ జీతగాడు' అనే వర్డ్ వాడారు. అదేవిధంగా ** ★★ అనే పదం వాడారు. ఎప్పుడు కూడా శాసనసభలో ఇలాంటి పదాలు వాడరు, అలాంటి వాటిని ప్రతిపక్ష నాయకులు వాడారు. ఆ రెండు పదాలను విత్‌డ్రా చేసుకొని రాజశేఖర్‌రెడ్డిగారిని అప్పాలజీ చెప్పమనండి. ఆ తరువాత హోం మినిస్టరుగారు మాట్లాడిన దానిలో ఏమైనా తప్పు వుంటే ఆయన కూడా అప్పాలజీ చెపుతారు.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : ★★ అని వాడిన పదాన్ని విత్‌డ్రా చేసుకోవాలంటే ఎన్.టి. రామారావుగారు పైనుంచి క్రిందికి రావాలి. అది నా పదం కాదు. అది ఆయనగారు వాడిన పదం . ఇక రెండో పదం ''జీతగాడు '' అన్న పదం కూడా నాది కాదు. ప్రజలు ఈవిధంగా నిన్ను జీతగాడు అంటున్నారు, ఆవిధంగా నువ్వు జీతగాడు కాకూడదు అన్నాను. ఇందులో నాది కొంచెం కూడా తప్పులేదు. ★★ అన్న పదం ''జామాతా దశమ గ్రహః'' అన్న కేసెట్లో నేను చూపిస్తాను. ఆ కేసెట్లో రామారావుగారు స్వంత అల్లుడిని, బిడ్డను ఇచ్చిన అల్లుడిని ''ఇంతకంటే ★★ మరొకడు లేడు'' అని అన్నారు. నేను అన్నది కానేకాదు ఇది. నేను రామకృష్ణుడిగారికి మనవి చేస్తున్నాను, దానిని విత్‌డ్రా చేసుకోవాలంటే రామారావుగారు ఇక్కడికి వచ్చి విత్‌డ్రా చేసుకోవలసిందే, నా చేతులలో లేదు అది.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, కొంత మంది నిజ స్వరూపాలు కొన్ని సందర్భాలలో బయటకు వస్తాయి. ఇప్పుడున్న క్లిష్ట పరిస్థితులలో రాజశేఖర్‌రెడ్డిగారి నిజ స్వరూపం బయటకు వస్తోంది. బయట ఏం మాట్లాడుకొన్నారో, రాజశేఖర్‌రెడ్డిగారుగాని, మిగతావారు గాని బయట చాలా మాట్లాడుకొని వుంటారు. కాని బయట ఎవరు ఏం మాట్లాడుకొన్నారన్నది ఈ సభకు సంబంధం లేదు. ఇక్కడ కనీస సభ్యత పాటించాలి, రూల్స్‌ను పాటించాలి, సంస్కారాన్ని పాటించాలి. సభ్యతగా మాట్లాడవలసిన బాధ్యత ప్రతిపక్ష నాయకుడికి ఉంది.....

(అంతరాయం)

బయట ఎవరో ఏదో మాట్లాడారు కాబట్టి ఇక్కడ కూడా అదే మాట్లాడతాం అంటే మనకు రూల్స్ ఉన్నాయి, సాంప్రదాయాలు ఉన్నాయి, ఇక్కడ సభ్యత ఉంది, సంస్కారం ఉంది. ఆ ప్రకారంగా బిహేవ్ చేయాలి తప్ప సభ్యత, సంస్కారం లేకుండా ఈ సభలో మాట్లాడడానికి లేదు. నిజంగా సభ్యత, సంస్కారం పాటించాలి అనుకొంటే రాజశేఖర్‌రెడ్డిగారు ఫస్ట్ అప్పాలజీ చెప్పాలి.....

** Expunged as ordered by the Chair

(''హోం మినిస్టర్ అపాలజీ చెప్పాలి'' అని కాంగ్రెస్ పక్ష సభ్యులనుంచి నినాదాలు)

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఒక సందర్భంలో ఇక్కడ ఇష్యూ క్లోజ్ అయిపోయింది, ఇష్యూ క్లోజ్ అయిపోయి ఇక ముఖ్యమంత్రిగారిని రిప్లయ్ ఇవ్వమని మీరు చెప్పిన తరువాత మళ్లీ సీనియర్ మంత్రిగారు మైక్ అడిగి రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం, దుర్భాషను వాడడం జరిగింది. దానిగురించి మేము క్లియర్‌గా చెప్పాం.

శ్రీ వై. రామకృష్ణుడు : గౌరవ స్పీకర్‌గారి ముందు నేను ఒక సజెషన్‌ను ఉంచదలచుకొన్నాను. రాజశేఖర్‌రెడ్డిగారు ఏం మాట్లాడిందీ, హోం మినిస్టర్‌గారు ఏం మాట్లాడిందీ ఒక ఐదు నిమిషాలు టేప్ వినండి, ఇద్దరు మాట్లాడిన దానిలో ఏమైనా అన్‌పార్లమెంటరీ మాటలు వుంటే తొలగించండి. మీరు తప్పు మాట్లాడారుఅని చెప్పి అపాలజీ చెప్పించండి. We have no objection for that.

MADAM SPEAKER : I will verify the records.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మేముగాని ప్రొసీడింగ్స్‌లో ఇన్‌వాల్వ్ కావాలనుకొంటే ఒక్క విషయం మనవిచేస్తున్నాను. ప్రొసీడింగ్స్ కావడానికి, బిజినెస్ నడపడానికి మీ పార్టీపై ఎక్కువ బాధ్యత వుంటుంది, అందుకు సహకరించవలసిన బాధ్యత మాపై వుంది. కాని వారు అందుకు విరుద్ధంగా వ్యవహరించి మమ్మల్ని రెచ్చగొట్టారు, మా స్టాండ్ చాలా క్లియర్‌గా ఉంది. ఈ హౌజ్‌కు సంబంధం లేని వ్యక్తి, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఈ దేశానికి అపొజిషన్ లీడర్ అయిన మహిళ గురించి అసభ్యంగా కామెంట్ చేసినందుకు అప్పొలజీ చెప్పిన తరువాతే ఇక్కడ ప్రొసీడింగ్స్‌ను నడిపించుకొందాం, అంతవరకూ మేము చేసేది ఏమీ లేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, 35 నిమిషాల పాటు లీడర్ ఆఫ్ ది అపొజిషన్ లీడర్ ఆఫ్ ది హౌజ్ అయిన ముఖ్యమంత్రిగారిగురించి ఏవిధంగా మాట్లాడారో చూడండి. తరువాత నేను ఏం మాట్లాడానో కూడా చూడండి...

రా.8.00

నేను ఏమి మాట్లాడానో అదికూడా చూడండి? నన్ను పాలేరు అన్నారని వారు చెప్పుతూ వున్నారు . మమ్మల్ని కించపరిచే విధంగా మాట్లాడినట్లు చెప్పుతున్నారు . తమరు రికార్డు చూడండి? సింగిల్ వర్డు డెరిగెటరి,అన్‌పార్లమెంటరి వుంటె విత్‌డ్రా చేసుకోవడానికి నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు . వారు ఏమి మాట్లాడారు ఏ విధంగా చెప్పారు , ఎట్లా వర్ణించారు ? నేను ఏమి మాట్లాడినా .... I have no objection. Anything unparliamentary or any word uttered by me which has hurt any individual, you can remove them from the records. Ðéþ* పార్టీ యొక్క సిద్ధాంతం ప్రకారం, మేము నమ్ముకున్న దాని ప్రకారం కొన్ని ఇష్యూస్‌పైన చెప్పాము .

డా . ఎం .వి . మైసూరారెడ్డి :– రాజశేఖరరెడ్డిగారు మాట్లాడిన తరువాత నేను మాట్లాడాను . ఈ సమస్య ఎప్పుడు వచ్చింది అంటె, రాజశేఖరరెడ్డిగారు స్పోర్ట్స్ గురించి జోక్‌గా ఒక విషయం చెప్పారు . రాజశేఖరరెడ్డిగారు చెప్పిన దానికి కౌంటర్‌గా చెప్పే బాధ్యత గాని, సామర్ధ్యంకాని ముఖ్యమంత్రిగారికి వుండాలి . ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు మా లీడరుగారు లేరు, సోనియాగాంధిగారు లేరు . జాతీయ పార్టీకి లీడరుగా వుండి, ఈ హౌసులో లేని వ్యక్తి గురించి ఎందుకు కామెంటు చేయాలి .అంత సామర్ధ్యంతో తిప్పి కొట్టే సమర్ధత లేదు మీ లీడరుగారికి – ముఖ్యమంత్రిగారికి . మీరు ఎందుకు

మాట్లాడారు మా లీడరుగారి గురించి? ఇక్కడ లేని వ్యక్తి గురించి ఎందుకు మాట్లాడారు? వుండి వుంటె, మాట్లాడవచ్చు . ఏమైనా కామెంటు చేసిందా? మీరు కావాలని వాదోపవాదాలు పెట్టుకున్నారు . గ్రౌండును క్రియేట్ చేసింది మీరు . మీరు లీడరుగా వుండి , మీరు చెప్పలేకపోయారు . సమర్థంగా తిప్పికొట్టలేక ........

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు రికార్డు చూడండి – మీ లీడరును గాని, సోనియాగాంధిగారిని గాని ఎక్కడా చెప్పలేదు . రికార్డు చూడండి మీ కెప్టెన్ ఎవరు?

(అంతరాయం )

యు గొ త్రూ రికార్డు.

(అంతరాయం )

DR. M.V. MYSURA REDDY : Tell me, if that is the case, whom have you mentioned as our captain ?

శ్రీ వై. రామకృష్ణుడు :– శాసనసభలో రకరకాలుగా ప్రస్తావనలు వస్తాయి . సొల్యూషన్ కూడా పొలిటికల్ పార్టీ లీడర్లు కొనుక్కొంటారు . 3–4 సజెషన్స్ – సొల్యూషన్స్ చెప్పాను . ఏ సొల్యూషన్ వద్దు – ఇక్కడే కూర్చుంటాము అంటె అది సంప్రదాయం కాదు . Therefore, I would like to request all the Members, through you, to kindly raise upto the occasion and allow the proceedings to go on.

MADAM SPEAKER : First of all, I would like to verify the records and now I am adjourning the House for the same for ten minutes.

**( The House then adjourned at 8-05 PM for ten minutes.)**

(సభ తిరిగి రా . 9.10 ని.లకు సమావేశమైంది .)
(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు . )

(సభ సమావేశము కాగానే మళ్లీ కాంగ్రెసు శాసనసభ్యులు పోడియంలోకి వెళ్లి దేశ్‌కి నేతా కైసా హో, సోనియాగాంధి జైసా హో – అంటూ నినాదాలు చేశారు .

(అంతరాయం )

మేడమ్ స్పీకరు :- శ్రీ నర్సింహయ్యగారు, శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు కూడా రికార్డు విన్నారు . రాజశేఖరరెడ్డిగారు మరియు హోం మినిష్టరుగార మాట్లాడిన దానిని విత్‌డ్రా చేసుకుంటె బాగుంటుంది . నేను ఎక్స్పంజ్ కూడా చేసాను . Again I will expung from the records.....

(హోం మినిష్టర్‌గారు అపాలొజి చెప్పాలని కాంగ్రెసు సభ్యులు డిమాండు చేశారు . )

శ్రీ డి . శ్రీనివాస్ :- ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను . మేము కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ప్రకారం గవర్నరగారి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పాల్సిన అవసరం వుందని రెస్పాన్సిబిలిటితో ఇష్యూను క్లోజ్ చేశాము . తరువాత, అధికార పక్షం వారు అందులో, హోం మినిష్టరుగారు అనవసరమైన మాటలు మాట్లాడి he has stood in the House. Then, how the proceedings of the House will go? ఈ రకంగా వ్యవహరిస్తుంటె, ఒక నేషనల్ లెవిల్‌లో వున్న నాయకురాలు, ఈ హౌసులో మెంబరుగా లేనివారు, సమాధానం చెప్పలేనివారి, ఇష్యూ తీసుకొని ఇలా మాట్లాడడం సమంజసం కాదు . కనుక దానికి అపాలొజి చెప్పండి . Till such time, there is no question of going on with the proceedings of the House.అంతవరకు లేదు .

(అంతరాయం)

శ్రీ పై . రామకృష్ణుడు :- హౌసును ఎడ్జరన్ చేసిన తరువాత మీ సమక్షంలో మేము కూడా రికార్డు విన్నాము . హోం మినిష్టరుగారు రెండు మాటలు మాట్లాడారు – రాజశేఖరరెడ్డిగారు రెండు మాటాలు మాట్లాడారు . ఇవి అన్ పార్లమెంటరీ అనే

ఫీలింగు మెంబర్సులో వుంది . మీకు కూడా వుంది . కాబట్టి, ఆ వర్డ్సును రాజశేఖరరెడ్డిగారు మరియు హోం మినిష్టరుగారు విత్‌డ్రా చేసుకోవాలి . విత్‌డ్రా చేసుకుంటె హౌసును నడిపించవచ్చు .

(అంతరాయం )

శ్రీ డి . శ్రీనివాస్ :- చీఫ్ మినిష్టర్‌గారు మాట్లాడుతూ, మీ కెప్టెన్ ఎవరు అని అన్నారు . వినాలి అధ్యక్షా . The whole world has heard it. Everybody has seen it on T.V.అసలు ఇష్యూ స్టార్టు అయింది అక్కడ నుంచి . దాంట్లో మేము రియాక్టు అయిన తరువాత క్లోజ్ అయిన తరువాత మాట్లాడడం జరిగిందా . నేను ఒక్క మాట కూడా అనలేదు . ముఖ్యమంత్రిగారు మాట్లాడారు . తరువాత హోం మినిష్టరగారు లేచి ఈ పనికి రానిది మాట్లాడారు . అసందర్భంగా అనవసరంగా సంబంధం లేని మా నాయకురాలి గురించి మాటల వ్యవహారం చేసిన తరువాత ఈరోజు రికార్డుల నుంచి ఎక్సుపంజ్ చేస్తున్నామని అంటున్నారు . విత్‌డ్రా అనే మాటలు మాట్లాడుతున్నారు . That has been expunged and it is announced by the Hon'ble Speaker. After the issue is closed something has cropped up unnecessarily. Therefore, we demand apology. After that only the proceedings of the House will go on. టివిలో చూస్తున్నారు . రేడియోలో వింటున్నారు . హోంమినిష్టరుగారు అసందర్భంగా , ఇష్యూ క్లోజ్ అయిన తరువాత , అన్నవసరంగా మాట్లాడారు. కాబట్టి హోం మినిష్టరుగారు అపాలొజి చెప్పితే ...

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- నర్సింహయ్యగారు, ఇంద్రసేనారెడ్డిగారు వున్నారు . రికార్డు విన్నారు .

శ్రీ డి . శ్రీనివాస్ :- ఒక విషయం అమ్మా ... నేను మాట్లాడిన తరువాత మీరు ఏమి చేశారంటె, సి .ఎం . మాట్లాడిన దానిని, రాజశేఖరరెడ్డిగారు మాట్లాడిన దానిని that has been expunged అని చెప్పారు.

మేడమ్ స్పీకరు :- రికార్డు అంతా విన్నాను .

(గౌ . కాంగ్రెసు సభ్యులందరూ పోడియంవద్ద మళ్లీ అపాలొజి చెప్పాలని నినాదాలు చేశారు . )

శ్రీ వై. రామకృష్ణుడు :- శాసనసభా గౌరవాన్ని కాపాడాలి . స్పీకరు స్థానంలోంచి అధ్యక్షుల వారు ఆదేశించిన దానికి మీరు ఎబైడ్ కావాలి . మళ్లీ ఇలాంటి పనులే చేస్తాము అంటె, ఈ విధంగానే చేస్తామంటె, ఏ సంప్రదాయం అవసరం లేదు . .....

(అంతరాయం )

శ్రీ టి . దేవేందర్‌గౌడ్ :- మేడమ్ స్పీకర్, మేము మాట్లాడింది తమ ఛాంబరులో విన్నాం . మీరు కూడా విన్నారు . వారు మాట్లాడుతుంటె, మీము మాట్లాడుతుంటె, దాంట్లో కంటిన్యుయేషన్‌లో దిక్కుమాలినవారు, పాలేరు – అనే రెండు వర్డ్సు తమరు విత్‌డ్రా చేసుకోవాలని చెప్పారు . నాకు అభ్యంతరం లేదు . I do not want to hurt anybody. ఇంటెన్షనల్‌గా హర్టు చేయాలని అభిప్రాయం నాకు లేదు . ఒక పొలిటికల్ ఇష్యూ కింద దీనిని కంటిన్యూ చేయడం న్యాయం కాదు .

డిబేట్ జరిగిన ంత మాత్రాన, మా పొలిటికల్ స్టాండును, అభిప్రాయాన్ని నేను స్పష్టంగా చెప్పాను . ఆ సందర్భంలో రెండు వర్డ్స్ నేను అన్నాను . I am withdrawing and I have no intention of hurting anyone.

(అంతరాయం)

డా . ఎం .వి . మైసూరారెడ్డి :- అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డర్ .....

శ్రీ వై. రామకృష్ణుడు :- హోంమినిష్టరుగారు జనరస్‌గా లేచి ఆయన మాట్లాడిన రెండు మాటలను విత్‌డ్రా చేసుకున్నారు . మీకు జనరాసిటి లేదు . అది కూడా లేదు . ఏమి లేదు . హౌసును స్టాల్ చేయడమే ప్రధానమైన ఉద్దేశ్యం ఇటువంటి సందర్భంలో మళ్లీ మైసూరారెడ్డిగారు పాయింటు ఆఫ్ ఆర్డర్ రేజ్ చేయడం మంచిది కాదు . ఇటువంటివి వర్తింపచేయడానికి వీలు లేదు . Let Mysoora Reddy ask other Members to sit.

రా9.20

SRI Y. RAMAKRISHNUDU: Let Mysoora Reddy ask other Members to sit.

(Interruptions)

మేడమ్ స్పీకర్:- ఏమిటండీ? వారు చెప్పారు కదా? మినిస్టర్ ఫర్ హోమ్ విత్‌డ్రా చేసుకున్నారు కదా? What more do you want?

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- మేడమ్ ఇప్పుడు సమస్య ---

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- నేను ఎలా చేయను. మినిస్టర్ ఫర్ హోమ్ విత్‌డ్రా చేసుకున్నారు కదా. ఇంకా ఏమి కావాలి? మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, నేను ఒక విషయం చెబుతాను.

మేడమ్ స్పీకర్:- మినిస్టర్ ఫర్ హోమ్ విత్‌డ్రా చేసుకున్నారు కదా. ఇంకా ఏమి కావాలి?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇది యంగ్ ఇండియాలో 1927 ఆగస్టులో మహాత్మాగాంధీ చెప్పారు. ఇది ఒకసారి వింటే అందరికీ వర్తిస్తుంది. A servant of the people should never fear or give way to bitterness if he finds himself a victim of misunderstanding whether unintentional or wilful. The acts of men who have come out to serve or lead have, always, been misunderstood since the beginning of the world and none can help it. To put up with this mis-representation and to stick to ones guns come what might. This is the essence of the gift of the leadership. ఇది మహాత్మాగాంధీ ఎప్పుడో చెప్పారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆ పరిస్థితులలో ఉంది.

(అంతరాయం)

దయచేసి మీరు వినాలి. ఇది మీకు వర్తిస్తుంది. అందరికీ వర్తిస్తుంది. ఇది కరక్టుగా మీ లీడర్‌కి వర్తిస్తుంది. ఆ విధంగా ఎన్ని తిట్టినా మేము భరించవలసిన అవసరం ఉంది. ప్రజల కోసం భరిస్తున్నాము తప్ప ఒక మ్యాగ్నానిమస్‌గా మా హోమ్ మినిస్టర్ గారు

ఇప్పుడు రెండు వర్డ్స్ స్పీకర్ గారు చెప్పారంటే వాటిని మ్యాగ్నానిమస్‌గా విత్‌డ్రా చేసుకున్నారు.  అదే ఒక లీడరు ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉండే వ్యక్తి ఇది తప్పు అని ఫ్లోర్ లీడర్స్ డిసైడ్ చేసిన తరువాత కూడా, మీరు విత్‌డ్రా చేసుకోలేదు అంటే, అంత పౌరుషంగా మీరు తిడుతున్నారు, ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో ఈ ప్రవర్తన ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం అర్థం చేసుకుంటారు. మీరు ఏ విధంగా మాట్లాడుతున్నారో ఇది గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది.  మనం అసెంబ్లీలో ఉన్నాము.  లైవ్‌లో పోతున్నది. ప్రజలు మొత్తం చూస్తున్నారు.  మీ సిద్ధాంతాలు మీరు చెప్పండి.  మా సిద్ధాంతాలు మేము చెబుతాము.  కాని ఏదైతే వ్యక్తులను అవమానపరచే విధంగా లేకపోతే ఏదో బలం ఉందని నోటికి వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదు.  ఇవన్నీ ప్రజల కోసం నేనము భరించడానికి సిద్ధంగా ఉన్నాను.  అధ్యక్షా, నేను మిమ్ములను కోరుతున్నాను.  ఏదైతే గవర్నరు గారి యొక్క Motion of Thanks ఉన్నదో దానిని పాస్ చేయవలసిందిగా కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

(తీవ్ర అంతరాయం)

MADAM SPEAKER:  There are 21 amendments given notice by the Members to the motion of the thanks on Governor's Address.  I put them to vote Now, the question is:

"Add the following at the end:

"It is regretted that no specific mention is made in the Governor's Address about drought relief."

"Add the following at the end:

"It is regretted that no mention is made in the Governor's Address about growing unemployment and concrete steps to be taken."

"Add the following at the end:

"It is regretted that no mention is made in the Governor's Address about the measures for development of backward regions and on pending irrigation projects."

"Add the following at the end:

"It is regretted that no mention is made in the Governor's Address about specific steps to contain corruption."

"Add the following at the end:

"It is regretted that no mention is made in the Governor's Address about the Government assets sale."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about specific measures taken for drought relief, supply of drinking water and fodder, steps to prevent migration of rural people under distress, issue of white and non-white ration cards to eligible people, and opening of gruel centres in the worst drought affected areas to save the lives of helpless people."

"Add the following at the end:

"It is however regretted that no mention has been made in the Address about

continuing suicides of farmers and handloom workers and the steps taken to prevent their recurrence."

"Add the following at the end"

"It is however regretted that no mention has been made in the Address about leasing or franchising of 33 KV sub-stations and other sub-stations of Transco, which is imposing heavy burdens on the consumers."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about the steps taken to help rural artisans facing very severe crisis due to structural adjustment policies and recurrent drought situation during the last 3 to 4 years."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about shift of the Government policy to raise revenue through collection of user charges by various Government departments, autonomous bodies and public sector undertakings of the State Government."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made about Government inability to actually implement any food for work programme and showing earlier completed works as new programmes during the last 3 months despite suffering of the people for lacks of work in the worst drought affected areas."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about the action on recommendations of Justice Punnaiah Commission on atrocities and caste discrimination of daliths in the State."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about constitution of special machinery for effective implementation of mid-day meal scheme for school children on a permanent basis as in Tamil Nadu."

"Add the following at the end:

"It is however regretted that no mention has been made in the Address about the reduction of price of milk procured and G.O issued for collection of user charges for even drawing water from the bore-wells."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about special package for development of backward regions and steps contemplated."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about the passage of comprehensive legislation for the welfare of agricultural workers."

"Add the following at the end"

"It is, however, regretted that no mention has been made in the Address about the steps proposed to improve the conditions of workers in the unorganized sector and those under contract employment."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about filling up of vacant posts including backlog posts reserved for SCs, STs and B.Cs in various Government departments, local bodies and State autonomous institutions.

"Add the following at the end:

"It is, however, regretted that policy of the Government regarding social reservations in private enterprises and steps taken to implement have not been spelled in the Address."

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about conduct of elections to various cooperative institutions, which have been pending since a long time.

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the Address about increase of police atrocities and torture against various sections, white-collar crimes and law and order problems and steps taken to curb the same."

(Pause)

The amendments were negatived.

MADAM SPEAKER: The question is:

"That an Address be presented to the Governor as follows:

'That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this X Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 17.2.2003."

(Pause)

The motion was adopted.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8i.30 A.M tomorrow ie., 22.2.2003.

(The House then adjourned at 9.25 P.M to meet again at 8.30 A.M on Saturday, the 22nd February, 2003.)

- - -